శ్రీ రుద్రాభిషేక మహోత్మ్యము

Vol:- 1





శ్రీరుద్రాభిషేక మాహాత్మ్యము

[నమక చమకాంధ్ర భాష్యము]

అర్థపంచక సహితము

[యజ్ఞ, శివ, విజ్ఞానశాస్త్ర, శాక్తాద్వైతపరము]

శ్రీ విద్యారణ్యాది భాష్యవిషయసహితము

ప్ర ద మ భా గ ము

గ్రం థ క ర్త

సాహిత్య విద్యాప్రవీణ, భాషాప్రవీణ

తె లి కి చె ర్ల రా జే శ్వ ర శ ర్మ

వేదశాస్త్ర పండితుడు, విశ్రాన్త ప్రధానాంధ్రోపాధ్యాయుడు

మునిసిపల్ హైస్కూల్ - శ్రీకాకుళం (జిల్లా)

ప్రకాశకులు :

తెలుగు సారస్వత సంఘము

శ్రీహరికోట.

కాపీరైటు

వెల: రూ. 45-00

(రెండుభాగములు కలసి)

PLACED ON THE SHELF
Date. 29/8/76

సర్వస్వామ్యములు : గ్రంథకర్తవి
ప్రథమముద్రణము : 19[illegible]
ప్రతులు : 12[illegible]
ఇందు ఉచితముగ నొసంగబడినవి : 100

ANNAMA[illegible] MANDIRAM

సంకేతములు :

1 వి. భా. : విద్యారణ్యభాష్యము
2 శ. భా. భా. } శక్తిభావ్యరభాష్యము
టీక
3 విష్ణు } స్వతంత్రరచనలు
4. వివరసంస్కృతి
విజ్ఞానశాస్త్రవరము
5. వి. సూ. భా. విష్ణుసూరిభాష్యము
6. వివరణము స్వతంత్రము

Q23:4146
35M82

ప్రాప్తిస్థానము :
T. RAJESWARA SARMA
Phase II. House No 1005
SRIHARIKOTA 524 124
Nellore Dist [A.P.]

ముద్రణ:
కళాచిత్ర ప్రింటర్స్
సూళ్ళూరుపేట - నెల్లూరుజిల్లా.

SRI VENKATESWARA
CENTRAL LIBRARY &
RESEARCH CENTRE
Acc. No 29285
Date....
TIRUPATI.

This book is published with the financial assistance of Tirumala Tirupati Devasthanams under their scheme aid to publish religious books.

శ్రీ కాంచీ కామకోటి పీఠాధిపతులు
జగద్గురు శ్రీమచ్చంద్రశేఖరేంద్ర సరస్వతీ,
శ్రీమజ్జయేంద్ర సరస్వతీ — స్వామివార్లు.

॥ శ్రీః ॥

ఆశీస్సులు

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్య, శ్రీమచ్ఛంకర భగవత్పాద ప్రతిష్ఠిత, శ్రీ కాంచీ కామకోటి పీఠాధిప జగద్గురు శ్రీమచ్చంద్రశేఖరేంద్ర సరస్వతీ శ్రీ పాదాదేశానుసారేణ శ్రీమజ్జయేంద్ర సరస్వతీ శ్రీపాదైః క్రియతే నారాయణ స్మృతిః॥

"వేదో ధర్మమూలమ్" అను సూక్తి ననుసరించి మన ధర్మగ్రంథములు వేదములని తెలియుచున్నది. వానిలో యజుర్వేదము శుక్ల కృష్ణ భేదమున ద్వివిధము. తైత్తిరీయశాఖలో శ్రీకృష్ణ యజుర్వేద సంహితలో సప్తకాండములు కలవు. వానిలో చతుర్థకాండమున పంచమ ప్రశ్నమున "నమకము", సప్తమ ప్రశ్నమున "చమకమును" జెప్పఁబడినవి. వీనికి రుద్రమను నామము కలదు. నమకమున మధ్యను వచ్చినది "నమస్సోమాయానువాకము". అందులో మధ్యను "నమశ్శివాయ" అను పంచాక్షర మంత్రము కలదు. రుద్రమున శ్రీ పరమేశ్వరుడు భగవంతుడుగా, సర్వవ్యాపక స్వరూపుడుగాఁ జెప్పఁబడెను. సర్వాన్తర్యామిగా వివరింపఁబడెను. ఈ రుద్రమును అర్థసహితముగా జపించినచో అది అమితఫలము నొసంగును. మహామహిమాన్వితమగు రుద్రమునకు విద్యారణ్య భాస్కరాచార్య విష్ణుసూర్యాములు మొదలగు మహానుభావులు పెక్కు వ్యాఖ్యలు వ్రాసిరి. ఈ రుద్రమునకు సర్వులకు సులభగ్రాహ్యమగునట్లు సంస్కృత వ్యాఖ్యల నాధారముగా గైకొని సులభశైలిలో అర్థ తాత్పర్య విశేష విషయసహితముగా, శ్రీ తెలికిచర్ల రాజేశ్వరశర్మగారు ఆంధ్రమున రచించిన ఈ మహాగ్రంథమును స్థాలీపులాకన్యాయముగా జదివించి ఆలకించినారము.

శ్రీ సనత్సుజాతీయమును శఙ్కరభాష్య సహితముగా ఆంధ్రీకరించి ముద్రించిన వీరి గ్రంథమును ఇంతకుమున్నే చదివితిమి. ఆంధ్రభాషలో రచించి ఆంధ్రులకు విజ్ఞానదాయకముగా మహోపకార మొనర్చిన వీరి కృషి శ్లాఘనీయము. మత సామరస్యముతోబాటు ఆధునిక విజ్ఞాన విషసూచకముగా ఆంధ్రమున, రుద్రభాష్యమును రచించుట, అద్భుతానందకరము. ఇది వైదిక విజ్ఞాన శాక్తాద్వైత జ్ఞాన దాయకముగూడ నగుట శ్లాఘ్యము. విష్ణుపరముగా అర్థమును వ్రాసి అద్వైతాసక్తిని వీరు కల్గించినారు. బహుభాష్య విషయసహితముగ విరాటోద్యోగ పర్వములను విరచించినారుట ముదావహము. వైదిక విజ్ఞానదాయకముగ సౌరారుణరహస్యాది గ్రంథములను రచించి శ్రీ శర్మగారు వానిని సైతము లోకమునకొసంగి, ఆంధ్రప్రజానీకమునకు అనేక తత్త్వార్థములను, ధర్మగ్రంథ తత్త్వములను దెలియజేయుదురు గాక. ఈ విధముగా లోకమున కుపయోగపడుటకు దగిన శక్తిని, ఆయురారోగ్యాదులను ఈ గ్రంథకర్త రాజేశ్వరశర్మగారికి పరమేశ్వరుడొసంగి, శ్రేయస్సును జేకూర్చునుగాక యని ఆశీర్వదించుచున్నాము.

ఇతి నారాయణస్మృతిః

యాత్రాస్థానము
పాలఘాటు
తే 15-5-'82
దుందుభినామ సంవత్సర
వైశాఖ బహుళ అష్టమి ఆదివారము

జగద్గురు శ్రీశ్రీశ్రీశ్రీమదభినవ విద్యాతీర్థస్వామివారు
శ్రీ శృంగేరి జగద్గురు మహాసంస్థానము - శారదాపీఠము - శృంగేరి

ఆశీస్సు

తమరు ఒసంగిన అర్థపంచక సహిత శ్రీ రుద్రాభిషేక మాహాత్మ్యము మద్రాసులో యాత్రాస్థానమున అందినది. శ్రీవారి సన్నిధినుంచగా వారు ఆ గ్రంథమును అచ్చటచ్చట నవలోకించి చదివిరి. గ్రంథకర్త కృషిని ప్రశంసించినారు. ఇట్లే ఉత్తమమైన వేదార్థప్రకాశక గ్రంథములను ప్రకటించుచు శ్రీహరికోట తెలుగు సారస్వత సంఘమువారు ఆంధ్రలోకమునకు మేలు చేకూర్చుదురు గాక యనియు, గ్రంథకర్త లోకమునకు వేదవిజ్ఞానమును అందిచ్చుచు, అభివృద్ధిని చెందును గాక యనియు, శ్రీవారు ఆశీర్వదించిరి.

నారాయణశాస్త్రీ

యాత్రాస్థానము
మద్రాసు - జనవరి నెల 1982

శ్రీశ్రీశ్రీ జనార్దనానంద సరస్వతీస్వామివారు

శంకరమఠము - విశాఖపట్టణము

(సలక్షణ ఘనాపాఠీ, వేదార్థప్రకాశక

శ్రీ కుప్పా లక్ష్మణావధానిగారు పూర్వాశ్రమ నామధేయము)

మౌఖికాభిప్రాయము

తే 19—2—1982

శ్రీ జనార్దనానంద సరస్వతీ స్వాములవారికి శ్రీ రుద్రాభిషేక మాహాత్మ్య గ్రంథమును ఒసంగగా వారు స్థాలీపులాకన్యాయముగా జదివి చెప్పిన విషయము ఏమనగా "వేదోక్త ధర్మరక్షణ ప్రచారములకు ఉపయుక్తమగునట్లు ఈ గ్రంథము చాల శ్రమతీసికొని రూపొందించినారు. మీ బృహత్తర పరిశ్రమకు నేను చాల ఆనందించితిని. "తిస్ర ఉత్తరా ఆహుతీర్జుహోతి" అనుచోట "ఉత్తరాహుతులను" అని చెప్పవలెను. "బ్రహ్మవిద్యా రూపత్వాత్ ఉపనిషన్మంత్రరాశిః ప్రశ్నః" అనుచోట "ప్రశ్నః" అను పదమునకు ప్రపాఠకము అని యర్థము"; అని వారు వాక్రుచ్చినారు. ఈ వాక్యములను వారి ఛాయాచిత్రము చెంతను అచ్చొత్తించుటకు అనుమతి నొసంగిరి. ఇది వారు సన్న్యాసదీక్ష కవిరుద్ధముగా మౌఖికముగా నొసంగిన అభిప్రాయము.

ఇతి. శమ్. ఓమ్.

శ్రీ నమక భాష్య స్మారక చిహ్నము

గ్రంధకర్త అత్తమామలు

బ్రహ్మశ్రీ మోషేకుర్తి వేంకటసత్యనారాయణశాస్త్రిగారు,

వారిసతీమణి శ్రీమతి సుభద్రమ్మగారు

— శ్రీ గురుభ్యోనమః —

శ్రీ సామవేదం సూర్యనారాయణశాస్త్రి

సాహిత్య విద్యాప్రవీణ, ఉభయభాషా ప్రవీణ

విశ్రాంత సంస్కృతోపాధ్యాయుడు   శ్రీకాకుళం

యం. హెచ్. స్కూల్.   26-3-82.

-: సమ్మోదవచనము :-

"తత్త్వాన్యుపదేష్టుముత్తమగురూన్ దత్వానుగృహ్ణాతినః"

శ్రీ వేంకటాధ్వరిః

పాఠకమహాశయులారా!

పరమకారుణికుడగు భగవానుడు స్వస్వరూపజ్ఞానరహస్యముల నుపదేశించుగురువర్యులను మనకు లభింపజేయుచు మనల ననుగ్రహించుచున్నాడని శ్రీ వేంకటాధ్వరుల సూక్తినీగ్రంథరాజము స్మరింపజేసినది.

మనము పురాతన నానాజన్మకర్మఫలముల ననుభవించుటకనేక జన్మములను బొందుచున్నాము. సుకృత విశేషమువలనే జననమున జ్ఞానము కలుగునో వెంటనే ముక్తులగుదుము. ఇందులకు "జ్ఞానేన మోక్షమాప్నోతి" మొదలగు ప్రమాణములెన్నియో గలవు. అంతవరకు "పునరపిజననం పునరపిమరణం పునరపి జననీ జఠరేశయనమ్" అను శ్రీమచ్ఛంకర భగవత్పాదులవచనానుసారము సంసారచక్రమున పరిభ్రమింపవలసినదే. జ్ఞానయోగులు విచారణచే ఈసుఖదుఃఖాత్మకమగు సంసారము తమకు ప్రకృతి సంబంధమువలనగలిగినదని తాము యథార్థముగ అసంగచిద్రూపులమని తమకు ప్రకృతి సంబంధములేశగూడ లేదని శ్రవణమనన నిధిధ్యాసనములచే అనుభవమును సంపాదించి ముక్తులగుదురు. మఱికొందఱు దృఢమగు వైరాగ్యముకలవారై "త్వమేవశరణంమమ" అని చిత్తము స్వేష్టదేవతాయత్తము గావించి తత్స్వరూపమును భావించుచు ఆతనిగుణములను జింతించుచు అర్థజ్ఞానముతో తన్నామసంకీర్తనము జేయుచునందేనిమగ్నులయ్యెదరు. స్థూలభక్తియేయిట్టి సూక్ష్మభక్తినిగలిగించును. అప్పుడు భగవంతుడువారి హృదయమునందే నివసించును. "నాహంవసామివైకుంఠే" అని గదా భగవద్వచనము. వారిహృదయమున నివసించి "తేషామజ్ఞానజంతమః" నాశయామ్యాత్మ

భావస్థోజ్ఞానదీపేనభాస్వతా” అని గీతాచార్యులు భక్తులరక్షించు విధములు చెప్పినారు.

భాగవతములో "సాధవోహృదయంమహ్యంసాధూనాంహృదయంత్వహమ్।
మదన్యత్తేనజానన్తినాహంతేభ్యోమనాగపి” అని కలదు.

మఱియు "సాక్షాత్తత్త్వమసీతివేదవచసాయోబోధయత్యాశ్రితాన్।
అని భక్తులకు మహావాక్యబోధను తానేచేయునని,

"స్వాత్మానం ప్రకటీకరోతిభజతాంయోభద్రయాముద్రయా”
అనీయుదక్షిణామూర్తిస్తోత్రమున భక్తులకభయమొసంగుచు, ఆత్మస్వరూపమును ప్రకటించును; అని కలదు. కాన భక్తినిరపాయమగుఉత్తమమార్గము. కాని అదియు నందఱికిగలుగదు.

“నమాందుష్కృతినోమూఢాఃప్రపద్యన్తేనరాధమాః।
మాయయాపహృతజ్ఞానా ఆసురంభావమాశ్రితాః”

మాయచేవారిజ్ఞానముదొంగిలింపబడినట్లు జ్ఞానములేనివారై మూఢులుక్రూరకర్మములను జేయుచు తృప్తినొందుదురుగాని నన్ను శరణుపొందరు; అని ఒకచోట, మఱియు, మఱియొకచోట

“తానహంద్విషతఃక్రూరాన్ సంసారేషునరాధమాన్।
క్షిపామ్యజస్రమశుభానాసురీష్వేవయోనిషు॥”

అట్టివారెన్నిజన్మలెత్తినను నన్నుపొందలేరు. వారునాకుశత్రువులనికోపముతో భగవానుడు పల్కెను. కావున మనము మాయనుదాటుటకు భగవంతుని సేవించుటకంటె మఱియొకదారిలేదు. “మమమాయాదురత్యయా” అనియు, “మామేవయే ప్రపద్యన్తేమాయామేతాంతరన్తితే” అనియు శ్రీ కృష్ణభగ

వానులు సెలవిచ్చినారు. కావున భక్తితో సేవించివాని అనుగ్రహమును సంపాదింపవలెను. దానికి అనేకజన్మకృతపాపము ప్రతిబంధకమగుచున్నది. దురితక్షయద్వారా పరమేశ్వరప్రీతిని సంపాదింపవలెను. అందులకు స్వాశ్రమధర్మాచరణము అవశ్యకర్తవ్యము. చిత్తశుద్ధియు ప్రయత్నపూర్వకముగా సంపాదింపవలెను. దానికై మనపూర్వులు సదాచారసంపత్తిని నిత్యకర్మానుష్ఠానమును జరుపుకొనుచు నహంకారమమకారములవీడుటకై "ధియోయోనః ప్రచోదయాత్" అని మనస్సునకు నింద్రియములకు నేకాగ్రతను సంపాదించెడివారు. అనిత్యము అసుఖము అయినలోకమును బొంది వ్యామోహపడక సచ్చిదానందరూపుని సేవించెడివారు. సత్కర్మాచరణపరులు భగవత్స్వరూపమును తనకంటెవేరుగా భావింతురు.

"సర్వేవేదాయత్పదమామన్తి" సర్వవేదవాక్కులు ఆపరమాత్మనే చెప్పుచున్నవి. ఆపరమేశ్వరుడు యజ్ఞాత్మక స్వరూపుడు. శ్రుతిస్మృతి విహితములగు యజ్ఞములు పవిత్రకర్మరూపములు. అందుచేనవి పరమేశ్వరరూపములు "యజ్ఞోవైవిష్ణుః" అని తైత్తరీయము, "అహంక్రతురహంయజ్ఞః" అని భగవద్గీతావచనము "యజ్ఞో యజ్ఞపతిర్యజ్వా యజ్ఞాంగో యజ్ఞవాహనః యజ్ఞభృద్యజ్ఞకృద్యజ్ఞీ యజ్ఞభుగ్యజ్ఞసాధనః" అని శ్రీ విష్ణుసహస్రనామ స్తోత్రములోను చెప్పబడినది కాన యజ్ఞములు యజ్ఞాంగములును భగవంతుడే. భేదభక్తిలో తన ఉపాస్యదైవతమునకు స్వరూపకల్పనముచే తన చిత్తముదాని యందు స్థిరపడును కరచరణాద్యవయవములందు పూజలు చేయగల్గును. నిరంతరధ్యానముచే తన చిత్తము ద్రవించును. అప్పుడందాదైవతస్థానము లభించును. దానితో అభేదభక్తియు నేర్పడును. మొదట భేదభావమున్నను క్రమముగా చిత్తశుద్ధినిబట్టి అభేదభక్తిగా నయ్యది మారును. కాన భగవన్నామ జపము, అభిషేకము, హోమము, మొ॥ ప్రక్రియలుగల ఈగ్రంథరాజము, కర్మయోగులకు, భక్తులకు, జ్ఞానులకు నుపయోగపడుచున్నదని సుస్పష్టము.

జ్ఞానేన మోక్షమాప్నోతి భక్తిః జ్ఞానాయ కల్పతే।

కృష్ణప్రసాదాద్భక్తిస్స్యాత్తస్మాత్సేవ్యో హరిస్సదా॥

అనుటవలన మనయందున్న అసురభావము తొలగుటకు భగవత్సేవ దానివలన భగవదనుగ్రహము తరువాత పరాభక్తి దానివలన జ్ఞానము, జ్ఞానమువలన మోక్షముగలుగుటకి రుద్రాభిషేకమాహాత్మ్యమను గ్రంథమన్నివిధముల సహాయపడుచున్నది.

కరుణాకరుడగు పరమేశ్వరుడు తన అంశలైన జీవులను దుస్తరాపార సంసారసాగరమునుండి తరింపనెంచియెన్నోయుపాయములను కల్పించెను. వానిలో ప్రధానమైనదివేదవాఙ్మయము. కాని అది సంస్కృతపండితులకు శాస్త్రజ్ఞులకుగూడ దురవగాహము. అందుచే సాయణాది మహర్షులు వేదములకు భాష్యములవ్రాసిరి. అయినను సామాన్యులుగూడ దానిని గ్రహించి ఉపయోగించుకొనవలెనని శ్రీ తిరుమలదేవస్థానమువారు వానికర్థాదులను పండితోత్తములచే తెనుగునవ్రాయించి ప్రచురింపఁజేయుచున్నారు.

ఇట్టి సత్సంకల్పము తమంతట తమకేకలుగగా "భక్తిపరులగు శ్రోత్రియులు నిత్యకర్మానుష్ఠానమున ఆదరముచే అంధప్రాయముగానైనను పారాయణము అభిషేకముహోమము, మొ॥ వానికి విధ్యుక్తమని నమకచమకములను గ్రహించుటనుజూచి, అర్థజ్ఞానముతో వీరుజరుపు[illegible]యని తలంచి, చి. నాశిష్యుడు రాజేశ్వరశర్మ "శ్రీ రుద్రాభిషేకమాహాత్మ్య" మను పేర, శ్రీ నమకచమకభాష్యాంధ్ర వివరణముతో యజ్ఞ—శివ—విష్ణు శాక్తాద్వైత-విజ్ఞానశాస్త్రపరములగు నర్థములవివరించుచు, (అర్థపంచక సహితముగా) గ్రంథరాజమును సకలజనోపయోగముగారచించినాడు. కాన ఇది మహోత్తమగ్రంథరాజమై యొప్పుచున్నది.

ఈ గ్రంథకర్తసదాచార సంపత్తిగల శ్రోత్రియకుటుంబమున జన్మించెను. బాల్యమునుండి సద్గుణములతో పెరుగుచుండెను. వీరిసుగుణములలో భగవద్భక్తితోబాటు తల్లిదండ్రులయెడ భక్తియునగ్రగణ్యమే. ఉపనయనముకాగానే పితృపాదులనుండియు గురువరేణ్యులనుండియు మంత్రదీక్షను గ్రహించి దేవతోపాసన నారంభించిన మహాభక్తుడు. అవ్యాహతముగా పరీక్ష

లందుత్తీర్ణుడయి ప్రాచ్యవిద్యావిశారదద్వయాంకితుడాయెను. శ్రీ కాకతీయోన్నత పాఠశాలకు ప్రధానాంధ్రోపాధ్యాయుడై శ్లాఘ్యముగా పదవిని నిర్వహించుచు వాసిగాంచెను. ఏకాంతసమయములందు అత్యంతాసక్తితో వేదవిద్యనభ్యసించెను పరోపకారమునకు వైద్యము బహూపకారియని దానిని అభ్యసించెను నిరంతరకృషిచే సిద్ధుడై వ్యాసమహర్షి విరచితమైన మహాభారతమందలి వనస్పతిజాతీయమును ఆమూలాగ్రముగా పరిశీలించి, చక్కని తెనుగున అందఱికి నందుబాటులోనున్నట్లు వివరణపూర్వకముగా ఉద్గ్రంథమును రచించెను. ఇప్పుడు వీరీమహాగ్రంథమును అర్థపంచక సహితముగా భాష్య వివరణములతో తీర్చిదిద్ది ప్రచురించి కృతార్థుడాయెను. ఈవిధముగా శ్రుతిమాత ప్రసాదమును పొందినందులకు నాకు సమ్మోదము ఇక గ్రంథమును గూర్చి, గ్రంథరచనను గూర్చి నిరూపించు కొన్ని యంశములను జూపెదను. గంభీరమును అతివిశాలమునగు నిందలివిషయములన్నియును ముఖ్యములే. ప్రతిమంత్రమునకు నర్థతాత్పర్యములు కలవు. సాయణాచార్యభట్టభాస్కర భాష్యముల వివరణము చక్కగా సాగినది విశిష్టవిమర్శయుతముగా అర్థపంచకము, పురశ్చరణము ధ్యానశ్లోకతాత్పర్య విశేషములు పాఠకుల హృదయములకు హత్తుకొనునట్లు విరచింపబడెను. పెక్కువిషయముల సంకలనము గ్రంథమును విస్తరింపజేసెను. మఱియు బీజాక్షరసంపుటికొక ప్రత్యేకతకలదు. మంత్రములలోని బీజాక్షరములను, వానియధిదేవతలను, వారి శక్తులను తెలియజేయుచు మంత్రజపమువలన గల్గుసిద్ధులను విశదీకరించెను. మంత్రములలోని నామములకు అనేక నిఘంటువులను బట్టియు, వ్యాకరణ శాస్త్రముననుసరించియు. వివిధార్థములు, వాని వ్యుత్పత్తులును విశదపఱచబడినవి. అర్థాన్తరములు, విశేషములు బాగుగా పొందుపఱచబడినవి. మంత్రములనెన్ని పర్యాయములు జపింపవలెనో వానిఫలములెట్టివో ఏయేవస్తువులతో, హోమములెట్లు జరుపవలెనో అను ప్రక్రియలు స్పష్టముగాగలవు. రుద్రాది పదముల వ్యుత్పత్తినిబట్టి యనేకార్థములను దెలియజేసెను. పాపక్షయము, ఐహికాముష్మిక సౌఖ్యము, రోగనివృత్తి, గ్రహారిష్టశాంతి, శత్రుజయము,

భగవత్సాన్నిధ్యము, భగవత్సారూప్యము, మోక్షము సిద్ధించుప్రక్రియలు అద్భుతముగా వివరింపబడినవి. సమారాధిత దక్షిణామూర్తియగు నీతడు తన సంపూర్ణశేముషీ వైభవముచే గ్రంథము రుద్రాధ్యాయమేయయినను ప్రతినామమునకు శివకేశవపరములయిన రెండర్థములను సప్రమాణముగా నిరూపించి, కృతార్థుడాయెను. గ్రంథమందంతటను శ్రుత్యర్థముల నిరూపించుటకు స్మృతులు, భగవద్గీతా విష్ణుసహస్రనామస్తోత్రములనుండి ప్రమాణములనే కాక, భాగవతాది పురాణములనుండియు, భారవి కాళిదాసాది కవుల కావ్యములనుండియు, వేయేంశతకములనుండియు ప్రమాణములనిచ్చుచు తన బహుగ్రంథపాండిత్యమును వెల్లడిచేసెను.

రుద్రుడే పరమాత్మయనియు, అతనిరూపాంతరములే, మూర్తిత్రయమనియు, దిక్పాలురనియు, పంచభూతములనియు, సూర్యచంద్రులనియు, త్రిభువనములనియు, నిదియదియననేల వ్యక్తావ్యక్తములన్నియు రుద్రుడే అనియుపనిషత్ప్రతిపాదితార్థము తరచితరచి, యపరోక్షముగావించెను. శక్తిత్రయము అది శక్తికంటె భిన్నముకాదుగదా! మూలప్రకృతి స్వరూపమును దానిరూపాంతరములను నిస్సందేహముగా నిరూపించెను.

ఒకే పరమాత్మ ఇంద్రమిత్రాదిరూపములగలడనియు, అతనినే అనేకవిధనామముల చెప్పుచున్నారను విషయము ఋగ్వేదాంతర్గత సారమున

"ఇంద్రంమిత్రంవరుణమగ్నిమాహురథోదివ్యః ససుపర్ణోగరుత్మాన్।
ఏకం సద్విప్రాబహుధావదన్తి అగ్నింయమంమాతరిశ్వానమాహుః"

అని కలదుకదా!

7 వ మంత్రార్థమున రుద్రుడే ఆదిత్యుడని, అతనికి భక్తిపూర్వకముగా నమస్కారములనర్పించిన, బోదకాలు, మూర్ఛ, కేన్సర్, ॥మొ॥వి; అరుణపారమంత్రములతో ప్రార్థనముచేసిన, బొల్లిమచ్చలు, కుష్ఠువ్యాధిమొ॥ నివారింపబడునని చెప్పబడెను. సూర్యరశ్ములు రుద్రుని అనుచరులని ధ్యానించుట, స్తుతించుట జీవుల కర్తవ్యమనియు జెప్పబడెను. ఆయానామబీజాక్షరనిగదితవస్తుసంపుటీకరణముచే, వ్యోమనౌకలన్వేషించుట, నూతనసృష్టిగావించుట, వాయుస్తంభనము, భూమిలోఁగలలోహతైలాదివసువుల

గని పెట్టుట జరుగనని చెప్పబడెను. ఏయేమంత్రముః జపముచే అణిమాది సిద్ధిసాధనము, లంబినీయోగమునవాయుస్తంభనము, సావిత్రియొక్కయు గణపతియొక్కయు సాక్షాత్కారము, శక్త్యుపాసనము, భూతవైద్యము ఇంద్రియజయము, సకలైశ్వర్యసంపాదనము, మొ॥ ఫలితములేర్పడునో వివరింపబడెను ఇట్టివిసహస్రాధిక విశేషములుగలవు చ. వి గ్రహింపవలయునుగాని వ్రాయవలనికాదు. ఈ ఉత్కృష్టగ్రంథస్థరహస్యములు సూర్యరశ్ములవలె, సముద్రరత్నములవలె సంఖ్యాతీతములని ఈతడు వ్రాసిన గ్రంథమువలన సందఱు ఎఱుంగుదురుగాక.

మఱియు "భిన్నరుచిర్హిలోకః" అనునట్లు ఇందుగల విశేషములలో అతివిశేషము, రహస్యములలో నతిరహస్యమైనదిగనా, శ్రీ విష్ణుసూరి కృత భాష్యము. అయ్యదియెంతో రుచికరము. కావుననే. చి. శర్మతుదిని ప్రత్యేక శ్రద్ధతో నుంచినాడు జీవుడు కర్మయోగియై, భక్తుడై, ఉపాసకుడై, తుదక భేదభావమున నద్వైతియగునుగదా! ఒకస్థితికివచ్చిన అభేదభక్తునకు అయ్యది సుబోధమగుననుకొందును. తపనగల సత్పురుషులు సంగ్రహింపవలెనుగదా!

ఇందెన్నో రహస్యములుగలవు. వానినన్నింటిని ప్రథమానువాకము మొ॥తుదివఱకు తెనుగున గ్రంథకర్త మనకందించినాడు. మనమద్దానిని మననముచేయుటయే వానికృషికిఫలము. మనకు ఋణవిముక్తి. ఇంతటితో పాఠక సోదరుల సెలవుతీసికొనుచున్నాను.

వీని ధర్మపత్ని అన్నిటవీనికి సహకరించు సద్ధర్మచారిణి; పవిత్రశీల, సత్కులసంజాత పెద్దల తపస్సు వీని సత్కుటుంబమునకు అభివృద్ధిని, భగవదనుగ్రహమును, సకల శుభసంపదలనిరంతరము చిరకాలమును ప్రసాదించుగాక.

నా శిష్యుడు చిరంజీవి శర్మ ఇట్టి సద్గ్రంథములను పాఠకలోకమునకింకను వ్రాసియిచ్చుటకు సర్వేశ్వరుడు చిరాయురారోగ్యైశ్వర్యాది సకల శుభములను వీనికి ప్రసాదించుగాక. ఇదియే నాసమ్మోదవచనము.

ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః ఇట్లు

సా॥ సూర్యనారాయణశాస్త్రి

సంపూర్ణ గ్రంథోద్ధారకులు

శ్రీ B. T. A. రామాచార్యులు గారు, శ్రీమతి వెంకటలక్ష్మమ్మగారు, వారి చిరంజీవులు.



కళాప్రపూర్ణ

డా. దివాకర్ల వేంకటావధాని

ఎమ్. ఏ. (ఆనర్స్) పిహెచ్. డి.

అభిప్రాయము

వేదశాస్త్ర పండితులు, సాహిత్యవిద్యాప్రవీణ, భాషాప్రవీణ బిరుదాంకితులు, అధీతయజుర్వేదులు, ఆంధ్రపండితులుగా పనిచేసి విశ్రాంతి నొందినవారు నైన, బ్ర. వే. శ్రీ తెలికిచర్ల రాజేశ్వరశర్మగారు రచించిన శ్రీ రుద్రాభిషేక మాహాత్మ్యమను పేరుగల నమకచమకాంధ్రభాష్యము నందందు పఠించి యానందించితిని. శ్రీ శర్మగారాంధ్రగీర్వాణములందు మంచి పండితులగుటయేకాక యజుర్వేదమునంతను సంప్రదాయసిద్ధముగా నధ్యయనము కావించిన పుణ్యాత్ములు. వారు మూడు నాలుగేండ్లక్రింద రచించి ప్రచురించిన సనత్సుజాతీయాంధ్రభాష్యమును పఠించి వారి ప్రతిభా పాండితీ పాటవముల కచ్చెరువందియుంటిని. అట్టివారిప్పుడు నమకచమకముల కర్థపంచక వివరణపూర్వకముగా నాంధ్రమున భాష్యము సంతరించుట వేదార్థ జిజ్ఞాసువులైన యాంధ్రుల సుకృత విశేషము.

వేదత్రయిలో నడిమిది యజుర్వేదము. అందు నడిమిదైన చతుర్థ కాండమున నమకచమకములున్నవి. శివుడు పరబ్రహ్మ స్వరూపుడు. అతనికిఁ గల పెక్కునామములు చతుర్థీ విభక్త్యంతములుగను నమశ్శబ్ద పురస్సరములుగను

నమకమున చెప్పబడినవి. నమకము నుపనిషత్తుగా భావించు సంప్రదాయము కూడ నున్నది. "చమే, చమే" అని పఠించువారికి కావలసిన వస్తువులన్నియు పేర్కొనబడియుండుటచే చమకమునకా పేరు సార్థకమైనది. యజుర్వేదము నంతను అధ్యయనము చేసినను చేయకపోయినను, పలువురు ప్రాధాన్యమునుబట్టి నమకచమకములనైన నధ్యయనము చేసి, తన్మంత్ర పఠనపూర్వకముగా రుద్రాభిషేక మొనరించి ధన్యాత్ము లగుచుందురు. నమకచమకముల అధ్యయనముచలన బ్రహ్మహత్యాది మహాపాపములుకూడ పటాపంచలై పోవునని పెద్దలు చెప్పుదురు.

సాయనాచార్యులవారు వేదముల కన్నిటికిని భాష్యము రచించియుండిరి. భట్టభాస్కరులు యజుర్వేదమునకు రచించిన భాష్యముకూడ లభించుచున్నది. విష్ణుసూరి నమకచమకములకు ప్రత్యేకముగా భాష్యము వెలయించియుండెను. ఇవన్నియు సంస్కృతమున రచింపబడియుండుటచే విద్వదేకవేద్యములు. సాయనాచార్యులవారు యజుర్వేద మంత్రములకున్న బహుళార్థముల నెఱింగియు వేదాంతార్థము విగూఢమగుటచే సామాన్యులకు దురవగాహముగా నుండునను నుద్దేశమున యజ్ఞపరమైన అర్థమునుమాత్రము వివరించియుండిరి. "జ్ఞానహేతుత్వమత్యస్యతథోపనిషదీరిత"మ్మని వారు భాష్యమున నుడివియున్నారు. అన్యులర్థాంతరములను కూడ విశదీకరించి లోకోపకారము కావించియున్నారు. వేదశబ్దము "విద్" ధాతువునుండి యేర్పడినది. అది దాని సర్వజ్ఞానమయత్వమునకు తార్కాణము. వేదములను వల్లించు వారచ్చటచ్చట కనిపింతురు. కాని తదర్థవేత్త లంగుళీ సంఖ్యేయులుగా నుందురు.

శ్రీ రాజేశ్వరశర్మగారు భాష్యములన్నియు పఠించి నమకచమకములకుగల యర్థము నాంధ్రభాషలో వివరించియున్నారు. అందును వానికి యజ్ఞపరముగను, శివపరముగను, విష్ణుపరముగను, విజ్ఞానశాస్త్రపరముగను, శాక్తాద్వైతపరముగను కూడ నర్థములను, విశదీకరించుట వారివంటి మహాపండితులకు తప్ప నన్యులకు సాధ్యముకాని పని. సాధారణముగా పండితులకు విజ్ఞానశాస్త్రములో పరిచయ ముండుట అరుదు. అట్లే విజ్ఞానశాస్త్రవేత్తలకు సంస్కృతభాషా పరిచయ ముండుటయు మిక్కిలి యరుదు. అందుచే వేదములందిమిడియున్న విజ్ఞానశాస్త్ర విషయములు అస్ఫుట స్ఫురితములుగనే యుండిపోయినవి. శ్రీ శర్మగారు

విజ్ఞానశాస్త్రవేత్తలనుండి మాయాశాస్త్రములకు సంబంధించిన విషయముల నెఱింగి యీ భాష్యమునందు సమన్వయము కావించియున్నారు. ఇది యెంతయు ప్రశంసింపదగిన విషయము. ఈ ప్రయత్నము విజ్ఞానశాస్త్రవేత్తల దృష్టినికూడ వేదములవైపు మళ్ళించుననుటలో సందేహము లేదు. శ్రీ శర్మగారు భాష్యమునందు భాగవత భారతాది గ్రంథములనుండియు, కాళిదాసాదుల కావ్యములనుండియుకూడ సందర్భోచితముగా పెక్కు పద్యములను శ్లోకములను ఉద్ధరించియున్నారు. ఇది వారి బహుగ్రంథపఠనమునకును, పాండితీసౌందర్యమునకును పరిశోధన పాటవమునకును నిదర్శనము.

ఆంధ్రభాష్యమున తొలుత ప్రతిపదార్థమును తాత్పర్యమును, తరువాత సాయనాచార్య భాష్యగత విషయములను, పిమ్మట భట్టభాస్కర భాష్యగత విషయములును వివరింపబడినవి. అవసరమైనచోట్ల ధ్యానశ్లోకములుద్ధరింపబడినవి. ఈ శ్లోకములందలి విశేషణములుకూడ మంత్రములందలి విశేషణముల అర్థమునే వివరించుచుండును. శ్రీ శర్మగారు పురశ్చరణ విధానమును ఆయా నామములందుగల బీజాక్షరవిన్యాసమునుగూడ వ్యక్తముచేసియున్నారు. నమకమునందలి వివిధ నామములకు వారు నిఘంటు నిర్దేశపూర్వకముగా కావించిన బహుళార్థ వివరణము సమంజసమును పాండితీస్ఫోరకమునైయున్నది. ఒక్క రుద్ర శబ్దమునకే భాష్యకారులెన్నో యర్థములను చెప్పియున్నారు. శ్రీ శర్మగారు వానినన్నిటిని సర్వసుబోధముగా వివరించియున్నారు. కొన్నిచోట్ల భాష్యకారులు సంగ్రహముగా నర్థముచెప్పి యూరకుందురు. అట్టియెడ శ్రీ శర్మగారు స్వప్రతిభోచితముగ నాయా భాగములందిమిడియున్న గంభీరార్థమును వ్యక్తముచేసి యున్నారు. "నమస్తేఽస్తు భగవన్విశ్వేశ్వరాయ" మున్నగునవిందుకు దృష్టాంతములు. కొన్ని మంత్రములకు వినియోగమునుకూడ వారు తెల్పియున్నారు. ఆ విధముగా హోమాదుల నొనరించుచో వాంఛితార్థప్రాప్తి కలుగుట నిస్సంశయము.

గ్రంథాంతమున శ్రీ శర్మగారు శ్రీ విష్ణుసూరి భాష్యమును ఆంధ్రీకరించియున్నారు. ఇది శాక్తాద్వైత పరమైనట్టిది. విష్ణుసూరికృత భాష్యార్థమును చక్కగా నాకళించుకొన్నవారికి అజ్ఞానము తొలగును. సంసార బంధములు పాయును. జననమరణ కారణములగు కర్మబంధములు విచ్ఛిన్నములగును.

వారు యోగనిష్ణాతులై, మోక్షము నొందుదురు. దేనిని జపించినచో అమృతత్వము కల్గునని యడిగిన జాబాలికి యాజ్ఞవల్క్యుడు శతరుద్రీయముచేనని సమాధానము చెప్పెను. నమకము శతరుద్రదేవతాకమగుటచే దానికి శతరుద్రీయమను నామము కల్గినది.

ఈ విధముగా శ్రీ శర్మగారు కావించిన కృషి సర్వాంధ్ర జన శ్రేయో దాయకమైనది. వారు తాము తరించుటయే కాక తోడివారికిని తరణోపాయము చూపినారు. పరోపకారాయ సతాం విభూతయః. వారు భయభాషలందును మేటి పండితులగుటచే, నీ కార్యము నింత నిర్దుష్టముగను సమగ్రముగను చేయజాలిరి. వారి భాష వారి హృదయమువలెనే నిర్దోషమును నిరాడంబరమును నిర్మలమునై యున్నది. సాయనాచార్యులవారి గురువు విద్యాతీర్థ మహేశ్వరుడని చెప్పుదురు. ఆ పదమునకు శ్రీ శర్మగారు పరబ్రహ్మపరముగా కూడ నర్థము చెప్పియున్నారు. "గురుస్సాక్షాత్ పరబ్రహ్మ" అని కదా అభిజ్ఞుల సూక్తి. శ్రీ శర్మగారు "వేద వేద్యే పరేపుంసి" అను శ్లోకమున వేదమే ప్రాచేతసుని ముఖమున రామాయణ ముగా వెలుపడినదని చెప్పబడి యుండుటచే రామాయణముయొక్క వేదత్వమును వేదమంత్ర నిర్దేశపూర్వకముగా నిరూపింప యత్నించుచున్నారట. అది తప్పక చేయదగిన పని. వారికే సాధ్యమైనపని. ఈ విధముగా బ్రహ్మవాచ్యములైన వేదములందలి అర్థమును సర్వ సుబోధమొనరించుచు జగత్కల్యాణమునకు తోడ్పడుచున్న శ్రీ శర్మగారి ప్రయత్నములను నిర్విఘ్నముగా నెఱవేర్ప పరమే శ్వరుని ప్రార్థించుచు వారికి ఆశీస్సు లొసగుచు విరమించుచున్నాను.

విదుషా మగ్రగణ్యేన
శ్రీ రాజేశ్వర శర్మణా
కృతా వేదాంధ్రవాగ్వృత్తిః
జీయాదా చంద్ర తారకమ్

ఉస్మానియా విశ్వవిద్యాలయము
హైదరాబాదు

దివాకర్ల వేంకటావధాని
విశ్రాంతాంధ్రాచార్యుడు

SRI VENKATESWARA CENTRAL LIBRARY & RESEARCH CENTRE
29285
TIRUPATI.

Dr. D. Arka Somayaji,
M A, Ph D,

Secretary
Hindu Dharma Rakshana Samstha
Recipient of Presidential Award
as a Sanskrit Scholar
and
Retd Principal
D N R College, Bheemavaram

బ్రహ్మశ్రీ పండితవర్యైః శ్రీమద్రాజేశ్వరశర్మభిః సంప్రతి శ్రీహరికోట నివాసిభిః రచితం శ్రీ రుద్రాభిషేక మాహాత్మ్యం బహోష్ఠవేషు మయాపరిశీలితమ్. గ్రంథోఽయం శ్రీ శర్మభిః కృతం మహాంతం పరిశ్రమం వ్యనక్తి. బహవో విషయాః హృదయంగమతయా ప్రతిపాదితాస్తత్ర. బహుముఖ పండితాః ఇమే శర్మాణః ఇతి నిశ్చప్రచమ్ - భగవాన్ పరమశివః ఇమాన్ పండిత ప్రకాండాన్ బహూనేతాదృశాన్ గ్రంథాన్ నిర్మాతుమను గృహ్ణీయాదిత్యాశీ సమానః

ధూళిపాళోపాభిధః అర్కసోమయాజీ

హిందూ ధర్మ రక్షణ సంస్థ
తిరుపతి
20-3-82

ANNAMACHARYA KALA MANDIRAM
TIRUPATI.
No....... Dt.........
LIBRARY

విషయసూచిక

మొదటిభాగము

1. అభిప్రాయములు — గ్రంథకర్త పీఠిక
2. కృతిసమర్పణము — స్మరణము
3. ప్రార్థన
4. శ్రీ సాయనాచార్య కృతోపోద్ఘాతము 3
5. శ్రీ భట్ట భాస్కరాచార్య కృతోపోద్ఘాతము 6
6. 1 - 15 మంత్రముల అర్థములు. వరుసగా పేజీలు
22, 30, 33, 39, 42, 48, 58, 66, 76, 85, 90, 100
108, 111, 114
7. రుద్రశబ్దార్థ వివరణము 23
8. శివధనుస్స్వరూపము - ఆతని శరీర భేదము 27
9. "గిరిశన్త" పద వివరణము 35
10. ఓంకార పద వివరణము 23,37,46
11. త్రిపుర, గిరిత్ర, గిరిశ పద వివరణములు 38 - 45
12. విద్యుచ్ఛక్తి పుట్టుక 44
13. దైవ్య, భిషక్, యాతుధాన పద వివరణములు 50 - 55
14. సూర్యుడు శివస్వరూపుడు - ప్రభావము 59 - 75
15. గోప శబ్దార్థ వివరణము 69 - 74
16. అనావృష్టి నివారణము 74, 75
17. ఇంద్ర పర్జన్యులు రుద్రస్వరూపులు 77 - 82
18. అపుత్రులు పుత్రవంతులగుదురు 83
19. భగవచ్ఛబ్ద నిర్వచనము 86, 88
20. శివుని ధనుస్సు; అంపపొది; వాని స్వరూపము 87 - 95

21.	శమను; భ్రమద్వయము; సత్; అననేమి?	95 - 97
22.	పదునైదు మంత్రములందలి విశేషములు	112
23.	అజగవ పద విశేషము	114
24.	మృడపదము దూరదర్శనాది శక్తిప్రదము	124
25.	అధివక్తృ నామముచేఁగల్గు విజ్ఞానము	132 - 134
26.	దైవ్యనామ విశేషములు	136 - 139
27.	బభ్రునామమందలి అగ్ని వాయు సూర్య శక్తులు	146
28.	సహస్రాక్ష నామ విశేషము	152 - 154
29.	కపర్ది. మహాదేవ త్రయంబక నామ విశేషములు	157 - 165
30.	త్రికాగ్నికాల - కాలాగ్ని రుద్ర నామములు	168 - 172
31.	నీలకంఠులు శివకేశవులు	173
32.	హిరణ్యబాహు నామ విశేషము - అగ్నిగోళ సంచారాది విజ్ఞానశాస్త్ర విషయసూచకము	184 - 188
33.	సేనాని (కుమారస్వామి) శివకేశవస్వరూపుడు	188
34.	ఇంద్రాది దిక్పతులు శివవిష్ణు స్వరూపులు	190
35.	నౌకానిర్మాణశక్తి సూచకము	192
36.	వృక్ష హరి కేశ నామములచే కిరణజన్య సంయోగక్రియ వృక్ష జీవన విధానము తెలియును	193 - 197
37.	పశుపతినామము నిధినిక్షేప విజ్ఞానాది విషయసూచకము	199
38.	లేఁతగడ్డిలో గల శివశక్తి	201
39.	సస్పింజర నామ విజ్ఞానము	201 - 203
40.	త్విషీమన్నామోపాసకులు అపమృత్యు వినాశకులు	204
41.	పథీనాంపతినామము భూజలాంతరిక్ష సంచారజ్ఞానప్రదము	205
42.	భూతప్రేత పిశాచాది బాధానివారణశక్తి	209
43.	యజ్ఞోపవీత ప్రభావము	214, 215
44.	పుష్టి భేదములు - ప్రోజక్టులు నిర్మించు శక్తి	217 - 220
45.	పంచబ్రహ్మ వాచకములు పంచముఖములు	226
46.	ఆతతావి నామ విశేషము	227 - 229

47.	క్షేత్రములు - శివలింగ భేదములు - కృత్రిమవర్ష జ్ఞానము	230 - 234
48.	శివకేశవులు సూతులు - అందలి అంతరార్థము	235 - 239
49.	వనానాంపతి నామము - సముద్ర పరిశోధన శక్తి	244
50.	స్థ + పతి—శిల్పి—స్థాపత్య వేదావిష్కర్త	250 - 254
51.	మంత్రి - పంచకృత్య పరాయణుడు - వాస్తుశాస్త్రజ్ఞాని	256
52.	వాణిజుడు - దక్షిణామూర్తి - హయగ్రీవుడు	260
53.	భక్తరక్షణము - భూమి విస్తరణశక్తి	267
54.	వరివశ్శబ్ద వాచ్యములు	271
55.	ఊపిరితిత్తుల రోగనివారణము - షట్ప్రాణ నివారణము	281
56.	శిబి చక్రవర్తి మున్నగువారిలోఁగల శక్తి	296
57.	కకుభులు వీణాదండమువలె ప్రధానులు	307
58.	గుప్తచోరుల శిక్షణ	310
59.	శ్రీరామార్జునులు - సూర్యకిరణశక్తి మున్నగునవి	315
60.	గుప్తప్రకట చోరులు జంతువృక్షాదులలో గలరు	316
61.	సముద్ర ఖని పరిశోధన శక్తి	320
62.	పరీక్షిత్తును బ్రతికించిన శక్తి	327
63.	సృకము - వజ్రాయుధము	331
64.	యోగాభ్యాసము - కామగమనాదిశక్తి	334
65.	కులుంచపతి నామములోఁగల చమత్కారము	344
66.	విషాణ్వాది ప్రమాదరక్షణము	352
67.	స్థల జల వాయు మార్గ శత్రునాశకము	358
68.	అశ్వనామ విశేషము	371
69.	తృతీయానువాకమున పరమేశ్వరుని క్రియాధిపత్యము	
70.	త్రిమూర్తులలో శివుని సంహారశక్తి	379
71.	గణపతి - శివకేశవ స్వరూపుడు	388
72.	విరూపులందును విశ్వరూపులందునుగల శివకేశవ శక్తి	389
73.	శిల్పులు - విశ్వకర్మలు - కుమ్మరులు - కమ్మరులు	401
74.	జలోదరమును - కుష్ఠును - బొల్లిని నివారించుశక్తి	410

75.	వామనావతారులు శివకేశవులు	436
76.	పృథివీచక్రధ్యానము	477
77.	అగ్నిస్థానోపవనార్హత	489
78.	షష్ఠానువాకోపాసనాఫలము	495
79.	దుందుభ్యనామమహిమ	497
80.	ఆహననము-వంశదండము, సుదర్శనచక్రము	498
81	దూతలైన అగ్నిహనుమంతులు శివకేశవులే	503
82.	ఆయుధభేదము	507
83.	గ్రహాంతరయానశక్తి	511
84	కేన్సరును నిర్మూలించుశక్తి	513, 514
85.	భూగర్భపరిశోధనశక్తి	521
86	సోమనామమహిమ	538
87.	శంగనామోపాసనచేలభించుశక్తులు	540
88	అణుశక్తిని-ఉదజనశక్తినికనుగొనుట	545
89.	ఖండాంతరవేధిస్వరూపులు	546
90.	తారనామవిశేషము	551
91.	సూర్యకిరణశక్తిసంపాదన	573
92	కింకిలలోగల శివకేశవశక్తి	582
93.	కపర్ది-వ్యుప్తనామార్థవివరణము	584
94.	లోపనివారణలు పరిహారులు	601
95.	పర్ణ్యనామము త్రిసువర్ణపలాశవృక్షసూచకము	605

96.	ఊపగురమాణనామము సర్వరోగవినాశకము	608
97.	అక్షిదన్నామము దక్షరావణసుగ్రీవాది కథాసూచకము	610
98.	కిరికనామము 33 కోట్ల దేవతలను దెల్పును	616
99.	విచిన్వత్కనామముచే జలాంతర్గామిసృష్టితెలియును	620
100.	సువర్ణోత్పత్తిశక్తి	624
101.	దశమానువాకమునఁగలఫలశ్రుతి	625 To 668
102.	గర్తసదపదవిశేషార్థము	654, 655
103.	శివకేశవప్రార్థన	670 To 692

-: శ్రీ రుద్రనామానుక్రమణిక :-

అకారాదిగ

ప్రథమ ద్వితీయభాగములలో

		పుటలు
1.	నమో ఽ ధి వక్త్రే	131, 924
2.	,, అరుణాయ	143, 925, 1036
3.	,, అన్నానాంపతయే	210. 944
4.	,, అహంత్యాయ	240, 946
5.	,, అసిమద్భ్యః	335, 961
6.	,, అవ్యద్భ్యః	357, 964
7.	,, అశ్వేభ్యః	370, 966
8.	,, అశ్వపతిభ్యః	370, 966
9.	,, అరథేభ్యః	395, 969
10.	,, అగ్రియాయ	445, 1007
11.	,, అజిరాయ	448, 1012
12.	,, అవస్వన్యాయ	453, 1016
13.	,, అపరజాయ	461, 1018
14.	,, అపగల్భాయ	464, 1019
15.	,, అవసాన్యాయ	477, 1020
16.	,, అవభిందతే	486, 1022
17.	,, అవట్యాయ	521, 1030

18.	,,	అవర్ష్యాయ	523, 1030
19.	,,	అగ్రేవధాయ	544, 1039
20.	,,	అవార్యాయ	565, 1043
21.	,,	అలాద్యాయ	570, 1043
22.	,,	అవగురమాణాయ	607, 1054
23.	,,	అభిఘ్నతే	609. 1054
24.	,,	అంధసస్పతే	627, 1060
25.	నమ	ఆతతావినే	227, 946
26.	,,	ఆక్రందయతే	284, 949
27.	,,	ఆవ్యాధినీనాంపతయే	303, 958
28.	,,	అరణ్యానాంపతయే	328, 960
29.	,,	ఆతన్వానేభ్యః	349, 964
30.	,,	ఆయచ్ఛద్భ్యః	353, 964
31.	,,	ఆసీనేభ్యః	360, 965
32.	,,	ఆవ్యాధినీభ్యః	379, 967
33	,,	ఆశవే	447, 1012
34.	,,	ఆశుషేణాయ	483, 1021
35.	,,	ఆశురథాయ	484, 1022
36.	,,	ఆహనన్యాయ	498, 1025
37.	,,	ఆయుధినే	507, 1027
38.	,,	ఆతప్యాయ	529, 1031
39.	,,	ఆతార్యాయ	569, 1043
40	,,	ఆఖిదతే	610, 1054
41.	,,	ఆనిర్హతేభ్యః	620, 1058
42	,,	ఆమీవత్కేభ్యః	622, 1058

43.	,,	ఇషుధిమతే	314, 959
44.	,,	ఇషుమద్భ్యః	347, 962
45	,,	ఇషుకృద్భ్యః	347, 411, 982
46.	,,	ఇషుమతే	434, 1006
47	,,	ఇరిణ్యాయ	578, 1045
48	,,	ఈధ్రియాయ	528, 1031
49	,,	ఉపవీతినే	214, 944
50	,,	ఉర్వర్యాయ	473, 1020
51	,,	ఉగ్రాయ	542, 1038
52	,,	ఉత్తరణాయ	568, 1043
53	,,	ఉలప్యాయ	601, 1053
54.	,,	ఉచ్చైర్ఘోషాయ	280, 949
55	,,	ఉష్ణీషిణే	342, 962
56	,,	ఉగణాభ్యః	381, 967
57.	,,	ఊర్మ్యాయ	452
58.	,,	ఊర్వ్యాయ	603, 1053, 1014
59.	నమః	కపర్దినే	457 427, 584, 1005
60	,,	కాలాగ్నిరుద్రాయ	170
61.	,,	కక్షాణాంపతయే	262, 948
62.	,,	ఓషధీనాంపతయే	276, 949
63	,,	కృత్స్నవీతాయ	289, 949
64.	,,	కకుభాయ	306, 958
65	,,	కులుంచానాంపతయే	344, 962
66	,,	కులాలేభ్యః	406, 980
67.	,,	కర్మారేభ్యః	406, 988

68. ,, కనిష్ఠాయ 458, 1018

69. ,, కక్ష్యాయ 481, 1021

70. ,, కవచినే 490, 1023

71. ,, కాట్యాయ 512, 1028, 1051

72. ,, కూప్యాయ 520, 1030

73. ,, కూల్యాయ 562, 1042

74. ,, కింశిలాయ 581, 1049

75. ,, కిరికేభ్యః 614, 1054

76. ,, ఖల్యాయ 474, 1020

77. ,, గిరిశన్తాయ 124,

78. ,, గిరిత్రాయ 127,

79. ,, గిరిశయాయ 130, 1006

80. ,, గిరిచరాయ 343, 962

81. ,, గృత్సేభ్యః 384, 968

82. ,, గృత్సపతిభ్యః 384, 968

83. ,, గణేభ్యః 387, 968

84. ,, గణపతిభ్యః 387, 968

85. ,, గిరిశాయ 130,

86. ,, గోష్ఠ్యాయ 586, 1049

87. ,, గృహ్యాయ 588, 1050

88. ,, గేహ్యాయ 590. 1050

89. ,, గహ్వరేష్ఠాయ 592, 1051

90. ,, జగతాంపతయే 224, 945

91. ,, జిఘాంసద్భ్యః 332, 961

92. ,, జాగ్రద్భ్యః 363, 965

93.	,,	జ్యేష్ఠాయ	457, 1017
94.	,,	జఘన్యాయ	466, 1019
95.	,,	తామ్రాయ	142, 1036
96.	,,	త్రయంబకాయ	164,
97.	,,	త్రిపురాంతకాయ	166,
98.	,,	త్రికాగ్నికాలాయ	168,
99	,,	త్విషీమతే	202, 942
100.	,,	తస్కరాణాంపతయే	316, 959
101.	,,	తిష్ఠద్భ్యః	365, 966
102.	,,	తృంహతీభ్యః	382, 967
103	,,	తక్షభ్యః	404. 979
104.	,,	తీక్ష్ణేషవే	506, 1027
105.	,,	తారాయ	551.
106.	,,	తీర్థ్యాయ	561, 1042
107.	,,	తల్ప్యాయ	589, 1050
108.	,,	ద్రైవ్యాయ	136,
109.	,,	దిశాంపతయే	190, 940
110	,,	ద్వీప్యాయ	445, 1017
111.	,,	దుందుభ్యాయ	496, 1023
112.	,,	దూరేవధాయ	546, 1039
113.	,,	దేవానాంహృదయేభ్య	615, 1058
114.	,,	ద్రాపే	627, 1060
115	,,	దరిద్రతే	627, 1060
116	,,	ధావతే	293, 950
117.	,,	ధన్వావిభ్యః	347, 962

118	,, ధావద్భ్యః	365, 966
119.	,, ధన్వాకృద్భ్యః	411, 982
120.	,, ధృష్ణవే	500, 1026
121.	,, నీలగ్రీవాయ	149, 425, 1004
122.	,, నీలకంఠాయ	173
123.	,, నిషంగిణే	308. 313, 958, 959
124	,, నిచేరవే	325, 960
125.	,, నక్తంచరద్భ్యః	337, 961
126	,, నిషాదేభ్యః	408, 981
127.	,, నీప్యాయ	514, 1023
128.	,, నాద్యాయ	518, 1029
129.	,, నివేష్ప్యాయ	594, 1051
130.	,, నీలలోహితాయ	627, 1060
131.	నమః ప్రథమాయ	134, 446, 1007
132.	,, పశూనాంపతయే	198, 942
133.	,, పథీనాంపతయే	204, 942
134.	,, పుష్టానాంపతయే	217, 945
135.	,, పత్తీనాంపతయే	286, 949
134.	,, పరివంచతే	321, 960
135.	,, పరిచరాయ	326, 960
136	,, ప్రకృంతానాంపతయే	339, 961
137.	,, ప్రతిదధానేభ్యః	351, 964
138.	,, పుంజిష్ఠేభ్యః	408, 981
139.	,, పశుపతయే	198, 423, 1004
140.	,, పూర్వజాయ	460, 1018

141. ,, ప్రతిసర్యాయ 496, 1019
142 ,, ప్రతిశ్రవాయ 482. 1021
143 ,, ప్రమృశాయ 501, 1026
144 ,, దూతాయ 502, 1026
145. ,, ప్రహితాయ 504 1026
146. ,, ప్రపథ్యాయ 511, 1028
147. ,, పార్యాయ 564, 1043
148 ,, ప్రతరణాయ 567, 1043
149. ,, ప్రవాహ్యాయ 576, 1045
150. ,, ప్రపథ్యాయ 580, 1048
151. ,, పులస్తయే 585, 1049
152 ,, పాంసవ్యాయ 595, 1052
153 ,, పర్ణ్యాయ 605, 1053
154. ,, పర్ణశద్యాయ 606, 1053
155. ,, ప్రఛ్ఛిదతే 611, 1054
156. ,, ఫేన్యాయ 574, 1044
157. ,, బభ్రవే 145
158. ,, బభ్లుశాయ 207, 948
159. ,, బృహతే 438, 1007
160. ,, బుధ్నియాయ 467, 1019
162. ,, బిల్మినే 489, 1022
163. ,, బిషతే 140
164. ,, భవస్య హేత్యై 221, 945
165. ,, భువన్తయే 267, 948
166. భవాయ 420, 983

167.	,,	భీమాయ	524 1039
168.	,,	మృత్యుంజయాయ	174
169.	,,	మంత్రిణే	256, 948
170.	,,	ముష్ణతాంపతయే	333, 961
171.	,,	మహద్భ్యః	391, 969
172.	,,	మృగయుభ్యః	413, 982
173.	,,	వీధుష్ణమాయ	433, 10.6
174.	,,	మధ్యమాయ	463, 1019
175.	,,	మయోభవే	554, 1041
176.	,,	మయస్కరాయ	557, 1041
177.	,,	మృడాయ	122
178.	,,	యామ్యాయ	471. 1020
179.	,,	రుద్రాయ	119, 945. 1104
180.	,,	మహాదేవాయ	162
181.	,,	రోహితాయ	247, 947
182.	,,	రేష్మియాయ	531, 1031
183.	,,	రజస్యాయ	593, 1052
184	,,	రథిభ్యః	395, 969
185.	,,	రథేభ్యః	397, 970
186	,,	రథపతిభ్యః	397, 976
187.	,,	రథకారేభ్యః	404, 979
188.	,,	విశ్వేశ్వరాయ	160
189.	,,	వివ్యాధినే	208, 943
190.	,,	వనానాంపతయే	243, 947
191.	,,	వృక్షాణాంపతయే	255, 947

192.	,,	వాణిజాయ	250, 948
193.	,,	వారివస్కృతాయ	271, 949
194	,,	వంచతే	319, 959
195	,,	విసృజద్భ్యః	355, 964
196.	,,	విధ్యద్భ్యః	358, 965
197	,,	వివిధ్యన్తీభ్యః	359, 967
198	,,	వ్రాతేభ్యః	385, 968
199	,,	వ్రాతపతిభ్యః	385, 968
200.	,,	విరూపేభ్యః	389, 968
201	,,	విశ్వరూపేభ్యః	389, 968
202	,,	వ్యుప్తకేశాయ	427, 1005
203	,,	వామనాయ	436, 1007
204	,,	వర్షీయసే	439, 1007
205	,,	వృద్ధాయ	442, 1007
206.	,,	వన్యాయ	478, 1021
207.	,,	వర్మిణే	487, 1022
208	,,	వరూథినే	488, 1022
209.	,,	వైశంతాయ	519, 1030
210	,,	వర్ష్యాయ	522, 1030
211	,,	మేఘ్యాయ	525, 1030
212.	,,	విద్యుత్యాయ	526, 1031
213.	,,	వాత్యాయ	530, 1031
214.	,,	వాస్తవ్యాయ	533, 1032
215.	,,	వాస్తుపాయ	534, 1032
216.		వృక్షేభ్యః	192, 941, 1040

217.	,,	విక్షీణకేభ్యః	618, 1058
218	,,	విచిన్వత్కేభ్యశ్చ	619, 1058
219	నమః	శివాయ	155, 558, 1042
220	,,	శంకరాయ	179 1041
221.	,,	శయానేభ్యశ్చ	361, 963
222.	,,	శ్వనిభ్యః	413, 982
223.	,,	శ్వభ్యః	415, 982
224.	,,	శ్వపతిభ్యశ్చ	415, 982
225	,,	శర్వాయ	423, 1004
226.	,,	శితికంఠాయ	425, 1004
227.	,,	శతధన్వనే	429, 1006
228	,,	శిపివిష్టాయ	431, 1006
229	,,	శీఘ్రియాయ	449, 1013
230.	,,	శీభ్యాయ	450, 1013
231.	,,	శ్లోక్యాయ	476, 1020
232.	,,	శ్రవాయ	481, 1021
234.	,,	శూరాయ	485, 1022
235.	,,	శ్రుతాయ	491, 1023
236.	,,	శ్రుతసేనాయ	493, 1023
237.	,,	శంగాయ	540, 1038
238.	,,	శంభవే	553, 1041
239.	,,	శివతరాయ	560, 1042
240.	,,	శష్ప్యాయ	572
241.	,,	శుష్క్యాయ	598, 1044, 1052
242.	,,	లోప్యాయ	600 1052

243	,,	సుమంగళాయ	147
244	,,	సహస్రాక్షాయ	152, 1005
245.	,,	సర్వేశ్వరాయ	175
246.	,,	సదాశివాయ	177
247.	,,	సేనాన్యే	188, 940
248	నమస్సస్పింజరాయ		200, 942
249	,,	సూతాయ	235, 946
250	,,	స్థపతయే	250, 947
251.	,,	సత్వానాంపతయే	295, 950
252.	,,	సహమానాయ	301, 957
253.	,,	స్తేనానాంపతయే	310. 958
254.	,,	స్తాయూనాంపతయే	322, 960
255.	,,	సృకావిభ్యః	330, 960
256.	,,	స్వపద్భ్యః	363. 965
257	,,	సభాభ్యః	368, 966
258	,,	సభాపతిభ్యః	368, 966
259.	,,	సేనాభ్యః	399, 976
260.	,,	సేనానిభ్యః	399, 976
261.	,,	సంగ్రహీతృభ్యః	401, 979
262.	,,	సంవృధ్వనే	443, 1007
263.	,,	స్రోతస్యాయ	454, 1017
264	,,	సోభ్యాయ	468, 1019
265.	,,	స్వాయుధాయ	508, 1028
266.	,,	సుధన్వనే	509, 1028
267.	,,	స్రుత్యాయ	510, 1021

268.	,,	సూద్యాయ	51`, 1023
269.	,,	సరస్యాయ	517, 1029
270.	,,	సోమాయ	53`, 1032
272.	,,	సికత్యాయ	575, 1044
273.	,,	సూర్మ్యాయ	604, 1053
274.	,,	నమోహిరణ్యబాహవే	184, 938
275.	,,	హరికేశేభ్యః	192, 941, 1040
276.	,,	హరికేశాయ	212, 944
277.	,,	హన్త్రే	548, 1039
278.	,,	హనీయసేచ	549
279.	,,	హ్రదయ్యాయ	593, 1051
280	,,	హ్రస్వాయ	4 5, 1007
281.	,,	క్షేత్రాణాంపతయే	230, 946
282.	,,	క్షుల్లకేభ్యః	393, 969
283.	,,	క్షత్తృభ్యః	401, 979
284.	,,	క్షేమ్యాయ	471, 1020
285.	,,	క్షయణాయ	58`, 1049
286.	,,	నివ్యాధినే	302, 058
287.	,,	హరిత్యాయ	599, 1052

సూచన:- పునరుక్తనామములను విడుచుటచే 13 నామముల సంఖ్యతగ్గినది.

-: కృతి సమర్పణము :-

"మహాదేవస్వరూపస్య వేంకటేశస్యచార్పణమ్!"

(1) శ్లో॥ శ్రీ వేంకటేశశ్చకలావనీశః కలాయుగే భక్తజనార్థదాతా!
సవివరుద్రోహరిరబ్జజాతస్సంహార సంరక్షణ సృష్టికర్తా॥

(2) శ్లో॥ మహాదేవో భూతరూప సూర్యచంద్రాగ్నిరూపభాక్।
చేతనా చేతనాకారో నమస్తేప్రథిదోఽభవత్॥

(3) శ్లో॥ దక్షగర్వాపహారీసన్ చమకేప్రతిపాత॥
సర్వజీవన సంపత్తి ప్రదాతేతి నిరూపిత॥

(4) శ్లో॥ కలౌవేంకటరూపస్సన్ భక్తప్రార్థనతోషిత॥
దదాతిసర్వంభక్తానాం మార్కండేయాది రక్షక॥

(5) శ్లో॥ తస్యభార్యామంగమాంబా శక్తిత్రయవిలాసినీ।
శ్రీవాణీ గిరిజారూపైస్నిత్యం భక్తైస్సుసేవితా॥

(6) శ్లో॥ వేంకటేశోమహాదేవో దక్షిణామూర్తిరూపభాక్।
దదౌమేరచనాశక్తిం ఆంధ్రసంస్కృతభాషయోః॥

(7) శ్లో॥ యత్ప్రసాదాదహం లక్ష్మీకాంతాకామేశ్వరాత్మజః।
రాజేశ్వరఖ్యోరుద్రస్య మాహాత్మ్య మలిఖంముదా॥

(8) శ్లో॥ రుద్రాధ్యాయస్య పఠనం అభ్యాసంకృతవానహో।
ఇతిమత్వాశ్రీనివాసః కృతవాన్ గ్రంథముద్రణమ్॥

(9) శ్లో॥ కృతినాథస్త్రిభాగస్య గ్రంథస్యాస్య సదాశివః।
నృసింహసూర్యరూపోయః కులదైవమభూన్మమ॥

(10) శ్లో॥ యస్సాంబశివనామాభూత్ భక్తశ్శ్రీరామరుద్రయోః।
రచితోఽయం మహాగ్రంథస్తస్యకాంక్షాచికీర్షయా॥

(11) శ్లో॥ మోడేకుర్తికులేజాతః సత్యనారాయణాభిధః।
శ్వశురశ్శాస్త్రివర్యోమే మహావిద్వచ్ఛిరోమణిః॥

(12) శ్లో॥ అహంసాంబశివాఖ్యశ్చ తస్యజామాతరావుభౌ।
తస్యస్మారక చిహ్నోఽద్యోభాగో గ్రంథస్యనిశ్చితః॥

(13) శ్లో॥ ఈశ్వరాన్వయసంజాతః సత్యనారాయణాత్మజః।
సూర్యనారాయణాఖ్యోమే జీవనారోగ్యదాయకః॥

(14) శ్లో॥ తస్యస్మారకచిహ్నోఽయం ద్వితీయోభాగఈరితః
మయావిలిఖితోనూనం చమకార్థప్రకాశకః॥

(15) శ్లో॥ ఈశ్వరాన్వయసంజాతః సత్యనారాయణాభిధః।
జ్ఞానవిద్యాప్రదాతామే దాతౄణామగ్రణీస్సుధీః॥

(16) శ్లో॥ శ్రీశ్రియానందనాథాఖ్యః శ్రీవిద్యాప్రథితోగురుః।
మహాగ్రంథప్రణేతాచ మహోపాసకశేఖరః।
తస్యస్మారక చిహ్నోఽయం శాక్తాద్వైతార్థభాగభాక్॥

(17) శ్లో॥ బుక్కపట్నం తిరుమలాఖ్యకులవారధి చంద్రమాః
నృసింహాచార్యవర్యస్య పుత్రో నిష్కామకర్మకృత్॥

(18) శ్లో॥ ఆనందరామనామాయం శఠమర్షణగోత్రభాక్।
శ్రీవేంకటేశభక్తోఽయం ద్రవ్యమార్థిత్యసందదౌ॥

(19) శ్లో॥ రుద్రాభిషేకమాహాత్మ్యగ్రంథ ముద్రాణకారణం।
గ్రంథోయశ్చాంధ్రభాషాయాం రచితాశ్శంకరాజ్ఞయం॥

(20) శ్లో॥ రామాచార్యం రామకృష్ణం మిత్రంతందాతృమండలం।
ఆప్తవర్గం బంధువర్గం వేంకటేశ్వరరూపభాక్॥

(21) శ్లో॥ పాయాత్సదాశివోరుద్రో మత్కుటుంబంచమాంసదా।
ఆయురారోగ్యసంధాతా భక్తాభీష్టప్రదాయకః॥

గ్రంథకర్త దంపతులు



శ్రీ తెలికిచర్ల రాజేశ్వరశర్మగారు
వారిసతీమణి
శ్రీమతి వెంకట పద్మనాభమ్మగారు

A1

—: శ్రీ సరస్వత్యై నమః :—

—: శ్రీ మేధాదక్షిణామూర్తయే నమః :—

నివేదనవ

— శ్రీకాకుళవాసి, శ్రీహరికోట నివాసి : శర్మ.

శ్లో॥ సదాశివసమారంభాం శంకరాచార్యమధ్యమాం।
అస్మదాచార్యపర్యన్తాం వందే గురుపరంపరామ్॥

"జన్తూనాం నరజన్మ దుర్లభమ్" అని శంఖారావముగావించినారు సద్గురువులు శ్రీ శంకరాచార్యులవారు. "నాజననంబున్ సఫలంబుఁజేసెదఁ బునర్జన్మంబులేకుండగన్" అని యెలుగెత్తిచాటినాడు భక్తశిఖామణిపోతన్న. కావునఁ బ్రతిమానవునకును బహుజన్మపుణ్యలభ్యమైన మానవజన్మతోఁ బునర్జన్మలేకుండ జేసికొనుటకుఁ బ్రయత్నించుటయేకదా! ముఖ్యకర్తవ్యము. అందులకు (1) వైదికధర్మమార్గపరత్వమును (2) ఆత్మానాత్మవివేచనమును ముఖ్యసాధనములు. ఆసాధనములను జేఁబట్టినవాడే "నానాచ్ఛిద్రఘటోదరస్థితమహాదీపప్రభాభాస్వరమైన" జ్ఞానమునార్జించుకొనఁగలడు. "యస్తు

విజ్ఞానవాన్ భవతియుక్తేనమనసాసదా। సతుతత్పదమాప్నోతియస్మాద్భూయో నజాయతే” అనుకఠోపనిషత్సూక్తిని ఆకళించుకొని, ఇంద్రియనిగ్రహుడై బ్రహ్మప్రాప్తికిఁ బ్రయత్నింపఁగలడు. అందుచే మానవుడు మూర్ఖులలక్షణమైన సతతనిద్రను విడనాడి, మేల్కాంచి, భారతుడై = జ్ఞాననిరతుడై "రుద్రోవా ఏషోఽగ్నిః” అను శ్రుతిలోఁజెప్పినట్లు అగ్నియైన రుద్రుని ఆరాధింపవలెను. ఈ విషయమునే "ఉత్తిష్ఠతమాస్వప్త, అగ్నిమిచ్ఛధ్వంభారతాః" అనెడి యారుణమంత్రము ప్రబోధించినది. పై విషయములను పెద్దలవలనవిని, వేదం = బ్రహ్మాణంవేదయతీతివేదః" అను వ్యుత్పత్తినెఱింగి, బ్రహ్మవస్తు ప్రతిపాదకవేదములుగల రుద్రమును నా 19. వ. యేటనభ్యసించి, ప్రతి దినము పారాయణముచేయ దొడగితిని. రుద్రమనగా, "నమకము, చమకము." అది అధిలోకము; అధిజ్యోతిషము; అధివిద్యము; అధిప్రజము; అధ్యాత్మమును. అది నిగమాభరణము; కృష్ణయజుర్వేద సంహితలోఁ జతుర్థ కాండమున 5, 7 ప్రశ్నలలోఁగలదు. దాని ప్రభావమే, వేదమందలి అన్ని పన్నములందును వివరింపఁబడినది. బ్రహ్మాండమందలి భాషలన్నింటను అందలి విషయమే వివిధరూపముల వివరింపఁ బడినదనుట అతిశయోక్తి కానేరదు. "ఉత్తముల మహిమనీరుకొలది తామరనుమ్మీ” అను పింగళి సూరన్నగారి సూక్తి నిత్యసత్యము. అధికారిభేదము ననుసరించియు, వేద పాఠకుని పాటవమునుబట్టియు ఉత్తమమైనవేదముయొక్క మహిమపాఠకులకు దెలియుచుండును. వారిలో వృద్ధిచెందును. తామరకు నీరువలె పాఠకులకుఁ బాటవము అవసరముకదా! విజ్ఞానఖనులగు వేదములందు రుద్రుని విషయము ప్రత్యక్షరమునందునుగలదనుట నిస్సంశయము రుద్రుడే అగ్నియై ఆయువు నొసంగును అతడే ఆదిత్యుడై ఆరోగ్యమును, సోముడై అన్నమును, దక్షిణా

మూర్తియై విద్యలను, విష్ణువై రక్షణను, బ్రహ్మయై సృజనశక్తిని జీవుల కొసంగును. గణపతియై సర్వకార్యవిఘ్ననివారకుడగును. షణ్ముఖుడై విజేత యగును. దేవమనుష్యాదుల కార్యనిర్వహణమున, దూతలగు,అగ్ని,హనుమ, శ్రీ కృష్ణుడు మున్నగువారిలోఁ దేజస్విగానుండి క్షేమమును జేకూర్చును. అతడే పాపాత్ములకు భయంకరుడై, భక్తులకు భయవినాశకుడగును. అతడు చేతనాచేతనస్వరూపుడగుటచే సకలజీవులకును సకలమునొసంగును.

ఇంద్రాదిదేవతలందును, లతావృక్షాదులందును, రత్నాద్యచేతనము లందును మహాశివుని మహిమకలదు కావున మానవులు ఏమికావలెనన్నను శ్రీ రుద్రాభిషేకముగావించి శివునకు లక్షపత్రిపూజలు ఒనరించెదరు. ప్రతి మానవుడు తొలుత స్థిరాసనుడై, స్థిరచిత్తుడై జ్యోతిర్మయవిష్ణుశంకర చిత్రము నెదుటనిడుకొని చెక్కుచెదరని చూపుతోఁజూచుచు ధ్యానించవలెను. పిమ్మట చిత్రమునుఁజూడక కనులుమూసికొని ధ్యానించవలెను పిమ్మట కాన వచ్చువస్తువలందెల్ల శంకర విష్ణువుల స్వర్ణతేజంబున ధ్యానించవలెను. ఇట్లు సగుణుడుగా తొల్తధ్యానించి, పిమ్మట నిర్గుణునిగాఁ దేజోరూపునిగా ధ్యానించ వలెను. "సమంకాయశిరోగ్రీవమ్'' మున్నగు గీతాసూక్తులలో జెప్పినట్లు సమాధిలోనుండి మానసిక పూజను సదాశివునకు సమర్పించవలెను. ఇట్టి నిష్ఠ, తిష్ఠకుదురుటకే ఆసనములు నిర్ణయింపబడినవి. ఆహారనియమములు ఏర్పఱుపబడినవి ''అలంకారప్రియోవిష్ణురభిషేకప్రియశ్శివః'' అను సూక్తిలో విష్ణువును అలంకరింపవలెననియు, శివునకు అభిషేకము గావింపవలెననియు జెప్పఁబడెను. అందుచేతనే సకలజనులును శ్రీ రుద్రాభిషేకముచేసెదరు. ''శ్రీ'' అనగా ప్రణవము ఓంకారము. శ్రీ అనగా లక్ష్మి. రుద్రుడనగా శివుడు

కేశవుడు అభిషేకము అనగా స్నానము స్నానమునకు వలయు జలము ప్రకృతి. ఆదిశక్తి. శ్రీ రుద్రాభిషేకమున శక్తిశివులను, లక్ష్మీనారాయణులను ఏకాకారులఁ గావించి లింగమును పూజించుట జరుగునన్నమాట, శ్రీ రుద్రాభిషేకమునకు, జలము, క్షీరము, తైలము, తేనె, తిలలు, శ్వేతతండులములు, పెఱుగు, ఆవునేయి, చెఱకురసము, నారికేళజలము, శర్కరవినియోగించెదరు. కొబ్బరి, అరటి, వడపప్పు, పంచదార, పలువిధములగు ఫలములును నైవేద్యముగా పరమ శివునకు సమర్పించెదరు. మారేడుపత్రి, తులసిదళములు, పలువిధములగు పూలుతెచ్చి పూజించెదరు. బంగారు వెండినగలతో, రత్నాలంకారములతో మహాదేవుని అలంకరించెదరు. నవగ్రహబాధానివృత్తికి నవరత్నములతో శివుని అలంకరించెదరు. కావుననే మానవులు రత్నాభరణములను దాల్చెదరు శ్రీ రుద్రాభిషేకమాహాత్మ్యమును దెలిసికొనుటకు, ఆయావస్తువుల మహిమను ఇంచుకంత తెలిసికొనవలెనుగదా! అవి జీవులకెట్లుపకరించునో తెలిసికొందముగాక. "భావప్రకాశిక" మున్నగు వైద్యశాస్త్రగ్రంథమును పరిశీలించి నచో శ్రీ రుద్రాభిషేకవస్తుమహిమ వైజ్ఞానికముగా వ్యక్తమగును. అదేమన?

(1) అపామార్గము (శ్వేతము, రక్తవర్ణము) ఇదియే ఉత్తరేణి ఇది దన్తవ్యాధులను నిర్మూలించును.

(2) అరటి. ఇది మధురపదార్థము. కఫహరము రక్తపిత్తదాహక్షయ వాతరోగనివారకము. మాంసకృత్తులను వృద్ధిచేయును.

(3) అరటిదూంపమూత్రవ్యాధిహరము. కేశములను నలుపుచేయును.

(4) ఆవుపాలు-పెఱుగు-నేయి ఇవి అగ్నిదీపనకరములు శుక్రధాతు

వృద్ధికరములు. వాతనాశకములు, మూర్ఛకు పాండురోగాదులకు నివారకములు, ఆయుర్వృద్ధికరములు.

(5) తిలలు ఉష్ణకఫపిత్తహరములు. చర్మవాతరోగనివారకములై, స్థైర్యబలవృద్ధికరములై జీర్ణశక్తినిచ్చును.

(6) కొబ్బరి:-శైత్యకరము. జఠరాగ్నిదీపకము శూలవ్యాధినివారకము అపస్మారాదిరోగఘ్నము.

(7) చెఱకురసము మధురము, శీతలమునై, కఫవాతమూర్ఛాదిరోగహరమగును. బలముచేకూర్చును.

(8) ప్రతిసన్న్యవృద్ధికరము. ఉష్ణకరము వాతఘ్నము.

(9) తేనెవిషబాధాహరము.

(10) రజతము వాతపిత్తప్రమేహాదిరోగనాశకము.

(11) స్వర్ణము రక్తవృద్ధికరము క్షయవ్యాధినివారకము, ఊపిరితిత్తుల జబ్బులను దొలగించును.

(12) తామ్రము మధురము. శీతము, ఇంద్రియపటుత్వకరము. నేత్రరోగహరము. ఇట్లు పరిశీలించినచో శివపూజాద్రవ్యములన్నియు ఇంద్రాది దేవతాణుశక్తి సంపన్నములై, జీవులదేహములందు అణురూపమునగల దేవతల శక్తులను వృద్ధిచేయునని తెలియును. అందుచేతనే శ్రీ రుద్రాభిషేకమున కంతటిశక్తికలదని జనులెల్లరు తెలిసికొనియెదురుగాక గ్రంథవిస్తరభీతిచే

ఈ విషయమును ఇంతటితో ముగించుచున్నాను. ఈ విషయములన్నియును రుద్రమునఁగలవు. మతసామరస్యమునకు శ్రీ రుద్రము ఆటపట్టు ఆధ్యాత్మిక విద్యకు ఆకరము. విజ్ఞానశాస్త్ర విషయములకు నిలయము. తన్నునమ్మి ఆరాధించువారికి మోక్షదాయకము. కావుననే ఐదు అర్థములతో రుద్రమును యథాశక్తి వివరించి ఆంధ్రమున వ్రాసితిని. ప్రాంశులభ్య ఫలమునకు ఆశించు వామనుడువలె హాస్యాస్పదుడనగుదునేమోయను, నాయొక్క శంకను ఆరుద్రుడే తొలగించినాచే ఈ గ్రంథమును ఆంధ్రమున వ్రాయించి తన మహిమను దానే లోకమునఁ బ్రకటించినాడు.

వేదమంత్రములందు ఆధ్యాత్మికజ్ఞానముతోఁబాటు సకల ప్రాపంచిక విషయములునుగలవు. పెఱుగును గవ్వమునఁదఱచి అందలి వెన్ననుదీసి మఱిగించి ఘృతమును గ్రహింతురు. అటులనే వేదమంత్రార్థములను బహు ప్రమాణములననుసరించి గ్రహించవలెను. "స్మృతిః ప్రత్యక్షమైతిహ్యం। అనుమానశ్చతుష్టయమ్" అను శ్రుతిలోఁజెప్పినట్లు. స్మృతిని, ప్రత్యక్షానుమానములను ఐతిహ్యములననుసరించి, అంతరార్థములను గ్రహించవలసియున్నది. "శక్తిగ్రహంవ్యాకరణోపమానకోశాప్తవాక్యైః వ్యవహారతశ్చ। సాన్నిధ్యతశ్శబ్దవిదోవదన్తి" అను ముక్తావళి సూక్తిలో జెప్పినట్లు వ్యాకరణమును, ఉపమానమును, కోశాప్తవాక్యములను, వ్యవహారమును, సాన్నిధ్యమును ఆధారముగాఁగైకొనియు, అర్థములను గ్రహించవలసియున్నది. అంతేకాదు శ్రీ మమ్మటాచార్యుడు స్వవిరచిత కావ్యప్రకాశికలో బేర్కొనినట్లు "సంయోగము, విప్రయోగము, సాహచర్యము" మున్నగు 14మార్గములననుసరించియు జాతిపదము యొక్కయు అర్థమును నిర్ణయించవలెను. అందుచే నేను పైన

నివేదనము

బేర్కొనినట్లు ఐదు అర్థములను యథాశక్తి వివరించిచూపితిని,పాఠకులీ విషయ
ము ను గ్రహించి, నన్నుక్షమింతురుగాక.

శ్లో॥ శరణం సద్గురుచరణం నిగమాభరణం భవాబ్ధిసంతరణం।
యత్పరిచరణం కరణమనిష్టనివృత్తేరభీష్టప్రాప్తేః॥

సద్గురుచరణము సర్వులకును శరణము (రక్షకము) గురుచరణసేవ అనిష్ట
ముల నివారించి, అభీష్టము నొసంగును. సంసార సముద్రమును దాటఁగల
జ్ఞానమునొసంగును. విద్యాజీవన దాతలు ఈశ్వరాంశసంపన్నులుకదా! వారి
నామస్మరణము పాపపరిహారకమును విధ్యుక్తధర్మమునుగదా! కావున
ఇప్పట్టున నాగురువుల నామములను, జీవనదాతలనామములను స్మరించు
చున్నాను. మా తండ్రిగారు శ్రీ కామేశంశాస్త్రిగారే నాకు ప్రప్రథమ ప్రధాన
గురువులై సంస్కృతాంధ్రభాషాభ్యాససౌధనిర్మాణమునకు పునాదిఱాయి
వేసినారు. పిమ్మట సాలూరునందలి వేదసమాజపండితులైన శ్రీ పప్పు
సుబ్బయ్యశాస్త్రిగారు, శ్రీ సామవేదం సూర్యనారాయణశాస్త్రిగారును కావ్య
నాటక పరిజ్ఞానమును జేకూర్చినారు. తర్వాత విజయనగర మహారాజావారి
సంస్కృతకళాశాలలో సాహిత్యాచార్యులైన శ్రీ కట్టిశ్రీరామమూర్తి శాస్త్రిగారు
వ్యాకరణాలంకారశాస్త్రాదులబోధించి, నాకు ఇంచుకంతజ్ఞానమును జేకూర్చి
నారు. వేసవికాలపు సెలవులలో శ్రీ ఈశ్వర సత్యనారాయణశర్మగారు నాచే
వేదాన్త విద్యాగ్రంథపఠనముచేయించి, తమ మనుమడు, డాక్టరు చి. సీతా
రామధన్వన్తరితో మైత్రిచేకూర్చి, మా యిరువురికిని విద్యాపరిదాతృమంత్రము
నుపదేశించినారు కళాశాలావిద్యాభ్యాసము ముగిసినపిమ్మట, ఇంటికడనే

నివేదనము

యుండి భాషాప్రవీణపరీక్షకు జదువుచున్ననాచే శ్రీ త్రిరిణిగంటిరామమూర్తి గారు రుద్రాదివేదభాగములను అధ్యయనము చేయించినారు. అప్పటినుండి 19 సం॥ ప్రాయముగలనేను నిత్యము రుద్రపారాయణము ఆచరించుచున్నాను శ్రీ ఈశ్వర సూర్యనారాయణశర్మగారు శ్రీ గొనేడి వెంకటరావు డాక్టరు గారును ప్రోత్సహింపగా శ్రీ వేమూరి రామచంద్రశాస్త్రిగారు (కమీషనర్) నాకు శ్రీకాకుళనగరమున M. H. స్కూలులో తే 1915-8-5 దీని ఆంధ్ర పండితోద్యోగము నొసంగినారు. వీరు ముప్వురునునాకు జీవనదాతలు. ఉద్యోగనిర్వహణకాలమున ఆప్తబంధువులు శ్రీ నాగవరపు సుబ్బారావుగారు (M. A; B. E. D.) ఆంగ్లభాషను గణితశాస్త్రమునుబోధించినన్ను ఆంగ్లభాషా పరీక్షలలో నుత్తీర్ణులగావించినారు పిమ్మట 50 సం॥ ప్రాయముననేను సలక్షణ ఘనపాఠి, ప్రభుత్వ సమ్మానితుడునగు బ్రహ్మశ్రీ. గంటి సూర్య నారాయణావధానిగారియొద్దను, శ్రీ కృష్ణయజుర్వేదమును సంపూర్ణముగా సలక్షణముగా అభ్యసించితిని. పైన బేర్కొనిన నాగురువర్యులను,జీవనదాతలకును, నాశతాధిక నమోవాకములను సమర్పించుచున్నాను.

సంస్కృతభాషలో శ్లోకరూపమున గవితనల్లుటయలవడినను గర్మానుసారిణియైన బుద్ధి ఉద్యోగజీవనముననన్ను జొనిపి, పరులకు ఉచిత విద్యాబోధన, నాచేఁజేయించినది. పెక్కురు పలువిధములైన పరీక్షలకువలయు విషయములను నాచెంత నేర్చుకొని కృతార్థులైరి అంతలో "గద్యంకవీనాం నికషంవదన్తి" అను వామనసూక్తిస్మరణకు వచ్చినది. వచనరచనగావింప వలెననెడి బుద్ధిపొడమినది. అందుచే, నానలుబదవయేట ఆంధ్రవచన రచన కుపక్రమించి, సంస్కృతమహాభారతమునందలి విరాటపర్వమును అష్టభాష్య విషయసహితముగను, ఉద్యోగపర్వమును పంచభాష్యవిషయసహితముగను శిష్టవ్యావహారికభాషలో వ్రాసితిని. ఉద్యోగపర్వాంతర్గతమగు శ్రీసనత్సుజాతీయమును (షడ్భాష్యాంధ్రానువాదసహితమును) గ్రాంధికబాషలో బ్ర. శ్రీ వే మూతంద్రిగారికోరికననుసరించివ్రాసితిని. ఇట్లుండమాతోటల్లుడు

ఆస్తికభక్తశిఖామణి, నవలారచయిత శ్రీ ఖండవిల్లి సాంబశివరావుగారు, శ్రీ రుద్రమునకు అర్థతాత్పర్యములను వ్రాసియిమ్మనికోరిరి. అప్పుడించుకంత యాలోచించితిని. ఉపనిషత్తులకును సంస్కృతాంధ్రభాషలందలి కావ్యనాటకములకును జెందినగ్రంథములెన్నియోపలువురు పెద్దలచే వ్రాయబడినవి. కాని రుద్రమునకు మాత్రము ఆంధ్రభాషలో వివరణము విపులముగా వ్రాయఁబడలేదు. దానిని వ్రాయుట మంచిదని మహాదేవుడునన్ను ప్రేరేపింపగా వ్రాసితిని. దైవాజ్ఞ అనుల్లంఘనీయముకదా! శ్రీ రుద్రాంధ్రభాష్యమును అర్థపంచకముతో మహాగ్రంథముగావ్రాసితిని. ఇవేకాక, స్తోత్రమాల [సతాత్పర్యము] రామాయణ సదారము [ద్వైతపరము] లలితాశ్రమచరిత్ర [వైజాగ్] సౌరారుణరహస్యములు అను గ్రంథములను సైతము వ్రాసితిని నావిద్యాభ్యాసఫలమును గురుజీవనదాతల నామస్మరణపూర్వకముగా పెద్దల యెదుటనుంచుట నావిధికదా యనివ్రాసితిని. చదువరులు క్షమింతురుగాత.

కాలానుగుణముగా నేనెవ్వడనో నాగోత్రాదులేమో తెలుపవలెనుగదా! మాయింటిపేరు తెలికిచర్లవారు. రాజేశ్వరశర్మయనునది నాతల్లిదండ్రులు నాకిడిననామధేయము. మాదికౌండిన్యసగోత్రము. లక్ష్మీకాంతాకామేశ్వర నామాంచితులు నాతల్లిదండ్రులు. నాకు పిల్లనిచ్చినమామగారు బ్రహ్మశ్రీ మోడేకుర్తి వెంకటసత్యనారాయణశాస్త్రిగారు. మా తండ్రిగారు సంస్కృతాంధ్రభాషాపండితులై, జ్యోతిషధర్మశాస్త్రవేదాన్తశాస్త్రపండితులై పేరుగాంచినారు. మామామగారు వ్యాకరణాదిశాస్త్రములలో మహాపండితులై వెలసినారు. అంతేకాదు. వారు విజయనగరంజిల్లాలోని జామిగ్రామమునఁగల శుక్లయజుర్వేద సంస్కృతపాఠశాలాప్రధానాధ్యాపకులై శతాధికపండిత శిష్యులను తయారుచేసి ఆంధ్రదేశమున నలుదిక్కుల విలసిల్లఁజేసినఘనులు. ఇరువురు మహాపండితుల యండదండలనందుకొనుట నాపూర్వజన్మపుణ్యఫలము.

నాపితరులస్మారక చిహ్నముగా వ్రాసిన "శ్రీ సనత్సుజాతీయము" మాకులదేవత శ్రీ రాజరాజేశ్వరీదేవికంకితము గావింపబడినది ఈ రుద్రాభిషేకమాహాత్మ్యము శ్రీ శ్రీనివాసస్వరూపమహాదేవునకంకితమొనర్చబడినది. దీనికి చెందిన విషయములు కృతిసమర్పణశ్లోకములందు వివరింపబడినవి. తే 1977-7-1 దీని ఆంధ్రపండితోద్యోగమునుండి విశ్రాంతినొందిన నేను బహుకుటుంబికుడనైన కారణమున నాజ్యేష్ఠపుత్రుడు. చి. T. R. K. కామేశ్వరరావు ఉద్యోగిగా నున్న కారణమున వానిచెంతనుండఁగోరి, రాకెట్టుకేంద్రమైన ఈ శ్రీహరికోటకు శ్రీకాకుళమునుండి సకుటుంబముగా వచ్చేసితిని. అవసరమగునపుడు అడవియామలకము అంబుధిలవణముతో చేరునుగదా! నేనిటకువచ్చునరికి నా ప్రియశిష్యమిత్రులును శ్రీకాకుళపురప్రముఖులును ఈ గ్రంథముద్రణకు 5 వేలు సాయమొనర్చిరి వైజాగులోని డి.జి.ఎస్.పి. ఆఫీసులో, A. S. W.గా నున్న నాయాప్తబంధువులు చి. D. నారాయణమూర్తి బావగారు నిష్కల్మషాభిమానముతో శ్రీ B. తిరుమలరావుగారు, Ghief Engineer శ్రీ రామశేషాద్రిగారి వంటి ఆస్తిక శిఖామణుల పరిచయభాగ్యము చేకూర్చి, వారిచే మూడున్నరవేలుసాయముచేయించిరి. ఈసహాయకుల నామములను కృతజ్ఞతాసూచకముగా గ్రంథము చివరచేర్చితిని.

ఇల్లలికినమాత్రన పండుగగునా? ఈధనము కూడబెట్టిన మాత్రాన గ్రంథముద్రణఫలమబ్బునా? ఈ పాత్రము వెల్గులోనికివచ్చుటెట్లు? అనెడి యాలోచనలో మునిగియున్న నన్ను శ్రీ మహాదేవుని మహిమ శ్రీహరికోట వాస్తవ్యులైన విద్యావంతులయొద్దకుఁబెట్టినది. "విద్వానేవ విజానాతి విద్వజ్జన పరిశ్రమమ్" అన్నారుకదా! పెద్దలు. తొల్త శ్రీ Gh. V. రమణరావుగారు.

నివేదనము

శ్రీ V. రామకృష్ణారావుగారింట నిత్యము సమావిష్టమగువృద్ధమిత్రమండలితో నన్ను జేర్పినారు. సూదంటురాయివలె శ్రీ V. రామకృష్ణారావుగారు నన్నాకర్షించి, సర్వమత సమన్వయమగునట్లు నాచే గొన్ని నెలలపాటు శ్రీ భగవద్గీతోపన్యాసము చెప్పించి, నాకు ప్రాణమిత్రులైరి శ్రీరామాచార్యులు గారివంటి పెద్దప్రభుత్వోద్యోగులు నాయుపన్యాసమునాలకించు సన్నివేశము కల్పించిరి. వారితో నాకు పరిచయముచేకూర్చిరి. అంతటితోఆగక, ఈనా రుద్రాభిషేకమాహాత్మ్య గ్రంథముద్రణకు దాము విరివిగా, విరాళమిచ్చి, వృద్ధమిత్రులనుండియు పెద్ద పెద్ద ప్రభుత్వోద్యోగులనుండియు విరాళములను స్వీకరించి 2 వేల నిధినిప్రోగుచేసియిచ్చిరి వారికివే నాకృతజ్ఞతాభివందనములు. ప్రాచీనదేవాలయోద్ధరణమువంటి ఘనకార్యములనాచరించు శ్రీమాన్ చి. ఆనందరామాచార్యులుగారితో గ్రంథముద్రణవిషయమును ముచ్చటించగా వారు నాప్రాణమిత్రులు శ్రీ రామకృష్ణారావుగారికోర్కను మన్నించి ఈనాగ్రంథముద్రణ కార్యనిర్వహణమునకు బద్ధకంకణులైరి. వారు ఈ విషయమును శ్రీ శ్రీ శ్రీ T. T. D. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ P. V. R. K. ప్రసాద్‌గారితో వివరించి చెప్పగా, వారు సరళహృదయులు, సత్కార్యాచరణదీక్షాపరులు నగుటచే చక్కగా నాలకించి, వెనువెంటనే ఈ గ్రంథముద్రణకు శ్రీ T. T. D. వారి గ్రంథముద్రణనిధినుండి సహృదయంతో విరాళము నిప్పించిరి. వారికిని నాశతాధికకృతజ్ఞతాభివందనములను సమర్పించుచున్నవాడను. అంతతో ఊరుకొనక చి. ఆచార్యులుగారు దాతలచేసైతము ధనమునిప్పించిరి. గ్రంథముద్రణకైనవ్యయములో 2/3 వంతుధనము చి. ఆచార్యులుగారు సమకూర్చినదేయని చెప్పకతప్పదు. కృతజ్ఞతా సూచక

ముగా దాతల నామధేయములను దాతల పట్టికలో జేర్చువారికి నాయభినందనలను సమర్పించుచున్నాను.

ఇప్పట్టునఁ గృతజ్ఞతాసూచకముగా ఆశీఃపూర్వకముగా ఋత్విక్కులకు, చి. ఆచార్యులుగారి పరిచయము చేకూర్చుట నావిధి కావున వారి విషయమును వ్రాయుచున్నాను నా యుపన్యాసమునకు శ్రోతలుగా విచ్చేసిన చిరంజీవి రామాచార్యులుగారు పరిచితులుగా, దాతలుగా, ఆప్తులుగా, హితులుగా మార్పుచెంది, వేదభాగముల నభ్యసించు కారణమున ఈనాడు నాకుఁ బ్రియశిష్యమిత్రులై చిరంజీవులుగా నాచే బిలువబడుట విశేషము. వీరింటి పేరు బుక్కపట్నం తిరుమల. అనంద రామాచార్యులుగారన్నది వీరి నామధేయము వీరు శఠమర్షణగోత్రోద్భవులు. శ్రీ రాజ్యలక్ష్మి లక్ష్మీనరసింహాచార్యులనెడి పుణ్యదంపతుల పుత్రులు. తిరుపతిలో నుండెడి వీరి వంశపు మూలపురుషులు శ్రీ కాళహస్తి రాజాస్థానపండితులై ముక్కుతిమ్మనార్య మహాకవివలె రాజపుత్రికతోబాటు హరణముగా నూజివీడు సంస్థానమును జేరిరి. రాజాదరణముచే విజయవాడ సమీపమునఁగల ఊరుటూరు అగ్రహారమును బహుమతిగా బొందిరి వీరి తండ్రిగారు 1941 సం॥న బెజవాడలో కో ఆపరేటివ్ ఆఫీసరుగా బనిచేయు కాలమున చి. ఆచార్యులుగారు అట జన్మించిరి. వీరికి 4 గురు సోదరులును, ఒక సోదరియుగలరు. ఉద్యోగరీత్యా విచ్చేసిన వీరి తండ్రిగారితోబాటు వీరును దమ 6 వ యేట వయసులో శ్రీకాకుళమండల ముఖ్యపట్టణమగు శ్రీకాకుళమునకు విచ్చేసి గుడివీధిలో నుండెడివారట. తెనాలిలో తమ మేనమామగారింటనుండి విద్యనభ్యసించినారు. 1962 సం॥న హైదరాబాదులో B.Com., పట్టభద్రులైనారు. గుంటూరు వాస్తవ్యులైన శ్రీ మాడభూషి వెంకటాచార్యులుగారి ద్వితీయ పుత్రిక చి సౌ. వెంకటలక్ష్మి

నివేదనము

నామధేయవతి వీరికి ధర్మపత్ని. ఈనాడు వీరు శ్రీహరికోటలో పర్చేజి ఆఫీసరుగా పనిచేయుచునే ఇచటను దేవాలయ నిర్మాణసంఘసభ్యులుగానుండి దేవాలయనిర్మాణముచేయించుచున్నారు. బహుకుటుంబికులైన వీరికి ఆస్తికత, సత్కార్యాచరణదీక్ష, పరోపకారబుద్ధి, సమదృష్టి ఉగ్గుపాలతో లభించిన సుగుణములు. సంగీత విద్వాంసులు శ్రీ పారుపల్లి సుబ్బారావుగారికి శిష్యులై అతిబాల్యమునుండి సంగీత విద్యనభ్యసించి, నాటకములందు నటించుచు బెక్కు రజతపతకములను బహుమతిగా గైకొనిరి. నాటకములందు భక్తతుకారామ్, హరిశ్చంద్రుడు శ్రీనివాసుడు మున్నగుపాత్రలధరించి, నటించి,నాటక నిర్వహణచే సంపాదించిన ద్రవ్యముతో సత్కార్యములు చేయుట వీరికి పరిపాటియైనది. శ్రీ వెంకటగిరి మహారాజావారి సంస్థానమునకు జెందినట్టియు సూళ్ళూరుపేట తాలూకాలో గల మన్నారుపోలూరియందలి శ్రీకృష్ణదేవాలయమున ధ్వజస్తంభపునఃప్రతిష్ఠ, కుంభాభిషేకముచేయించినారు. అప్రక్కనే గల మంగళంపాడిగ్రామమందలి శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయ మహామండపనిర్మాణకార్యమును గొనసాగించినారు. ఈనా రుద్రాభిషేకమాహాత్మ్య గ్రంథమును సూళ్ళూరుపేటలో గల శ్రీ R. M. అంజనేయులుగారి కళాచిత్ర ముద్రణాలయమున ముద్రింపించినారు. వీరికిగల నిష్కపట భక్తిభావమునకు మెచ్చి, శ్రీమన్మహాదేవుడు నల్గురు పుత్రికలు మాత్రమేగల వీరికి సుందర వేణుగోపాలనామక సుపుత్రుని ప్రసాదించి, ఈ పవిత్రదంపతులకు మహానందముచేకూర్చినాడు. ఈపిల్లవాని జాతకచక్రము ఆయురారోగ్యైశ్వర్య విద్యాధికారాది సంపత్తిగల్గియున్నదని జ్యోతిష్కులువాక్రుచ్చినారు. వీరికి పరమేశ్వరుడు ఆయురారోగ్యైశ్వర్యవంశాభివృద్ధులను జేకూర్చి సంరక్షించుగావుతన్.

శ్రీ రుద్రాభిషేకమాహాత్మ్యము

శ్రీరామాచార్యప్రసాదుల సమ్మేళనము శ్రీహరికోటకు అపూర్వశోభావహము. శ్రీ P. V. R. K. ప్రసాద్‌గారు I. A. S. ఆఫీసర్లు అయినను గర్వరహిత జ్ఞానసంపన్నులు. సత్కార్య సమాచరణదీక్షాబద్ధకంకణులు. హిందూధర్మ ప్రచారకాగ్రేసరులు. వేదవిద్యాపోషణతత్పరులు. కావుననే అసంఖ్యాక దేవాలయములను వేదవిద్వాంసులతో విరాజిల్లజేయుచున్నారు శ్రీనివాస మండపముతో సత్రములతో విరాజిల్లు గ్రామనగరములే వీరి ఘనతను వేనోళ్ళచాటుచున్నవి. వైదిక ధర్మప్రచారమునకు వీరుచేసట్టిన ప్రణాళికలు లెక్కకుమిక్కుటములు. కావుననే నావంటివారి గ్రంథరాజములెన్నియో వీరి సహాయమున వెలుగులోనికివచ్చినవి. ఈనాడు వీరు శ్రీహరికోటను శ్రీరుద్రాభిషేకమాహాత్మ్యముతో విరాజిల్లజేయుటయేకాక, దేవాలయాది నిర్మాణము తోడను ఐశ్వర్యవంతము చేయుచున్నారు. పరమేశ్వరుడు వీరికి కుటుంబసమేతముగానుండి నాకృషిని ప్రోత్సహించిన శ్రీ రావుల సూర్యనారాయణమూర్తిగారిని (పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్) ఆయురారోగ్యాదులనొసంగి సంరక్షించుగావుతన్.

కళాచిత్ర ముద్రణాలయస్థాపకులైన శ్రీ R. M. అంజనేయులుగారు చక్కని విజ్ఞానముకలవారు. తమ ప్రెస్సు చిన్నదైనను ఈ మహాగ్రంథ ముద్రణను సాహసించిచేపట్టినారు. వీరి పుత్రులు మువ్వురిలో ప్రకాశ, భాస్కరనామధేయులును, కూర్పరియైన విద్యాసాగరనామకుడును గ్రంథ ముద్రణమును చక్కగాసాగించి, శ్రీ అంజనేయులుగారికి అమితసహాయము

నివేదనము

ఆచరించుచున్నారు వీరికి మహాదేవుడు ఆయురారోగ్యైశ్వర్యముల నొసంగి సంరక్షించుగావుతన్.

శ్రీ సనత్సుజాతీయమును, శ్రీ రుద్రాభిషేకమాహాత్మ్యమును ముద్రితములై తప్పక వెలుగులోనికివచ్చునని యాశీర్వదించిన, లౌకికసాధువులైన, దివంగతులైన శ్రీ మాతండ్రిగారికివే నా నమోవాకములు. విద్యాజీవనదాతలకివే నా యభివందనములు. కోరినదేతడవుగా ఆశీస్సులను అభిప్రాయములను ఒసంగిన పీఠాధిపతులకు, స్వాములకును సాష్టాంగనమస్కారముల నర్పించుచున్నాను. చక్కని యభిప్రాయములనొసంగి, నన్నాశీర్వదించిన బ్రహ్మశ్రీ అర్కసోమయాజులుగారికిని, శ్రీ వెంకటావధాన్లుగారికిని, గురువులు శ్రీ S. సూర్యనారాయణశాస్త్రిగారికి నా నమస్కారములను సమర్పించుచున్నాను. ఈ గ్రంథమును తనదిగాభావించి, నడుముకట్టి ద్రవ్య మా ర్జిం చి, ఆప్యాత్తించిన, చి. ఆనందరామాచార్యులు గారికి ఇతోఽధికాభివృద్ధి కల్గుగాకయని యాశీర్వదించుచున్నాను. శ్రీ T. T. D. నుండి ద్రవ్య సహాయమందజేసిన శ్రీ ప్ర సా ద్ గా రి కి వే నా యభివందనములు. ద్రవ్యసహాయమందజేయించిన, చి. నారాయణమూర్తి బావగారికిని, వారికోరిక చేదాతలను ప్రోత్సహించి సాయపడిన, చి. B. తిరుమలరావుగారికి నివే నా శుభాశీస్సులు. నా మిత్రులకు శ్రీ రామకృష్ణాదులకివేనాయభినందనలు. గ్రంథముద్రణకు ధనసహాయమొనరించినట్టియు, శ్రీకాకుళనగరస్థులైన పెద్దలకు నమస్కరించుచు, చి. నాశిష్యమిత్రుల నాశీర్వదించుచున్నాను. చక్కగా సాహసించి ముద్రించిన, చి ఆంజనేయులుగారికిని ముద్రణకార్యకారులకు నివేనాయాశీస్సులు. విద్యాజీవనదాతల చిత్రములను కృతజ్ఞతాసూచకముగా ఇందు ముద్రించుచు, దాతలనామములను గ్రంథాంతమునఁబొందుపఱచినాను.

శ్రీ రుద్రాభిషేకమాహాత్మ్యము

గ్రంథరచనలోను, ముద్రణలోను దొరలినలోపములను దెలియఁ జేసినచో మలిముద్రణమున సవరించుకొనగలనని పాఠకలోకమును సవినయముగాఁ బ్రార్థించుచున్నాను. తప్పొప్పులపట్టిక ననుసరించి సవరించుకొని చదువవలసినదిగా నాప్రార్థన.

ఇట్లు

బుధజన విధేయుడు

విశ్రాంతప్రధానాంధ్రో
పాధ్యాయుడు
శ్రీహరికోట
I. S. R. O.
తే 1-3-1982 దీ

తెలికిచెర్ల రాజేశ్వరశర్మ
వేదశాస్త్రపండితుడు
సాహిత్యవిద్యాప్రవీణ, భాషాప్రవీణ.

తెలుగు సారస్వతసంఘం (శ్రీహరికోట) కార్యాచరణ సభ్యులు:

(ఎడమనుండి) సర్వశ్రీ వి. వెంకటేశ్వర్లు, రామవయ్యానాయుడు, వి. రామకృష్ణారావు, టి. రావేశ్వరశర్మ, వి. వెంకటసుబ్బయ్య, సి.వి. రమణరావు గార్లు.

సమ్మోదము

తెలుగు సారస్వత సంఘము - శ్రీహరికోట

~(•)~

ఆర్యులారా!

నేను వేమూరి వెంకటసుబ్బయ్యను. విశ్రాంతోపాధ్యాయుడను. వీరు నా మిత్రులు (1) వి. రామకృష్ణారావుగారు. (రిటైర్డ్ అడిటర్ ఎగ్రికల్చర్స్) (2) సి. వి. రమణరావుగారు (రిటైర్డ్ టీచరు) (3) బి వెంకటేశ్వరరావు గారు (4) రాఘవయ్యనాయుడుగారు. మేము ఉద్యోగులైన పిల్లలమూలమున శ్రీహరికోటకు పలుప్రాంతములనుండి వచ్చేసి, కలిసి, మిత్రులమైతిమి. వృద్ధులమైనకారణమున ఒకచోటనుచేరి సద్గోష్ఠి జరుపుకొనుచున్నారము. ఇట్లుండ శ్రీ కొండూరి నరసింహంపంతులుగారు (రిటైర్డ్ లేండ్‌మార్టుగేజి బేంకి మేనేజరుగారు) కావలినుండి ఇట నున్నకొడుకువెంతనుండవచ్చేసిరి. వీరు అంగ్లమునగల అద్వైతవేదాన్తగ్రంథము నెల్లపఠించి, విజ్ఞానులై, అధ్యాత్మికవిజ్ఞానమర్థించిన మాకు సాయం సమయమున, మా మిత్రులు, శ్రీ రామకృష్ణారావుగారి మేడపై జ్ఞానబోధచేయదొడగిరి ఇంతలో 1979 ఫిబ్రవరిలో తమ పుత్రునివెంతనుండవచ్చిన, ఈ శ్రీ తెలికిచెర్ల రాజేశ్వరశర్మగారితో మా మిత్రులు, శ్రీ రమణరావుగారు పరచయ మొనర్చుకొన్నట్లు మాకు తెలియజేసిరి మేమెల్లరము శ్రీ శర్మగారి చెంతకువెళ్ళి సంభాషించునపుడు మాటలలో వీరి ఘనతను తెలిసికొంటిమి. వీరుకేవలము విశ్రాంతినొందిన ప్రధానాంధ్రోపాధ్యాయులేకాదు, వేదశాస్త్రపండితులు. శ్రీ సనత్సుజాతీయాది మహాగ్రంథరచయితలు. ఉపన్యాసకులుకూడ మా నరసింహంపంతులుగారి కోరికపైని, వీరు వేదమహత్వమునుగూర్చి 4 దినములు ఉపన్యసించిరి. అది

మొదలు వీరితో మా వృద్ధమండలికి మైత్రి ఏర్పడినది. పిమ్మట మామిత్రుని మేడపైనే ప్రతిదినము సాయంకాలమున సమావిష్టులమగుచు, షణ్మతవిషయములతో శ్రీ భగవద్గీతను వివరించి చెప్పగోరితిమి కోరినదే తడవుగా శుభముహూర్తమున ఆరంభించి వీరు గీతనగూర్చి చెప్పదొడగిరి గీతాశ్రవణాసక్తులైన ఉద్యోగుల కోరికపైని ప్రతిదినము, సాయంకాలమున 7 గం. నుండి $8\frac{1}{2}$ గం. వరకును గీతనుగూర్చి ప్రబోధించుచు, దానికి చెందిన ఉపనిషద్విషయములను సైతము వివరించి చెప్పుటకు 11 నెలలు పట్టినది దానితో శ్రీహరికోటవాసులైన స్త్రీపురుషులకును, ఉన్నతోద్యోగులకును వీరిపైని గీతాగురువులను సద్భావమేర్పడినది.

మా మిత్రులు శ్రీ రామకృష్ణారావుగారు ఆస్తికులు; విజ్ఞానులు. దేవాలయము ఆశ్రమపాఠశాల నిర్మింపజేసినఘనులు నిష్కామముగా గీతోపన్యాసకులైన, శ్రీ శర్మగారిపట్ల ఘనగౌరవముకలవారు. ముఖములు చూచుకొనిన వేళావిశేషముచే శ్రీ శర్మగారికి ప్రాణమిత్రులైరి విరాళగ్రహణమునకును, సన్మాన స్వీకారమునకు విముఖులైన శ్రీ రాజేశ్వరశర్మగారి ఋణము తీర్చుకొనుటయెట్లాయని ఆలోచించు శ్రీ రామకృష్ణారావుగారు, శ్రీ శర్మగారి కోరికపైని వారురచించిన శ్రీ రుద్రాభిషేకమాహాత్మ్యగ్రంథ ముద్రణ కార్యమును జేపట్టిరి. మదరాసులోని ప్రెస్సులకేగి తెలిసికొనగా ఈ గ్రంథ ముద్రణకు షుమారు రు. 20 వేల ఖర్చుఅగునని తెలిసినది ఇపుడు 30 వేలు పైగా ఖర్చుఅయినది శర్మగారిగ్రంథముద్రణకు శ్రీకాకుళమున, వైజాగులోను లభించిన రు. 8 వేలనువారినుండిగైకొని, శ్రీరామకృష్ణారావుగారు శ్రీహరికోటలోని శ్రోతలగు దాతలనుండి 3 వేలు గ్రహించగా మొత్తము రు 11 వేలు అయినది. ఇదిచాలదే? సహాయకులెవరా? అని ఆలోచనలోనుండగా శ్రీ బి. టి. వి. రామాచార్యులుగా మా మిత్రుల స్ఫురణకువచ్చిరి గీతాశ్రోతలలో, శ్రీ రామాచార్యులుగారొకరు. కొండనుతలక్రిందనిడుకొనిరాళ్ళకు వెతుకసేల

ఆచార్యులుగారు స్వయముగా దాతలు. ఆస్తికులు. విజ్ఞానవంతులు. బాల్యమ్మునుండియు నాటకములు ప్రదర్శించి, వచ్చినద్రవ్యముతో సత్కార్యములనాచరించుస్వభావముకలవారు. శ్రావ్యమగు కంఠము, చక్కని సంగీతజ్ఞానముకలవారు తాము హరిశ్చంద్రుడు, భక్తతుకారాము మున్నగు పాత్రలు స్వీకరించి, నటించి ప్రజలమెప్పుపొంది, స్వర్ణరజతపతకముల నందినఘనులు. స్వశ్రమార్జితవిత్తముతో. మన్నారుపోలూరు, మంగళంపాడి గ్రామములందలి విష్ణుదేవాలయముల నుద్ధరించినఘనులు. నిష్కాములు. పరోపకారనిరతులు. ప్రస్తుతము శ్రీహరికోటలో దేవాలయనిర్మాణము గావించు మహామహులు కాన వారినీ గ్రంథముద్రణకార్యము నెరవేర్ప నర్థించుట యుక్తమని తలంచి, శ్రీరామకృష్ణారావుగారు, శ్రీ శర్మగారినితోడ్కొని వారిచెంతకేగి, పైవిషయమును తెలియజెప్పిరి. తోడనే ఆచార్యులుగారు గ్రంథముద్రణ ద్వారా సరస్వతీసేవచేయ బద్ధకంకణులైరి.

శ్రీ ఆచార్యులుగారు, శ్రీ శర్మగారి పై నిష్కపటాభిమానముచూపుచు, క్రమక్రమముగా వేదవిద్యనేర్చుకొని వారికి శిష్యులై అఖండగురుభక్తిని నిరూపింపదొడగిరి. ఇటులనే మఱికొందఱు ఉద్యోగులును వేదవిద్య నేర్చుకొనుచుండిరి.

శ్రీ ఆచార్యులుగారిసహాయ మనుసరించియే, మేము శ్రీహరికోటలో తెలుగు సారస్వతసంఘమును స్థాపించి, కరపత్రములను అచ్చొత్తించితిమి. ఈ సంఘమునకు నేను కార్యదర్శిని మా గురువు శ్రీశర్మగారు చైర్మేన్; శ్రీరామకృష్ణారావుగారు కోశాధికారులు. మిగిలిన మువ్వురును డైరక్టర్సుగా నున్నారు, సూళ్ళూరుపేటలోగల "కళాచిత్ర" ప్రెస్సులో శ్రీ రుద్రాభిషేక మాహాత్మ్యమును ముద్రించుటకు నిర్ణయించి, ప్రెస్ యజమానులైన శ్రీ ఆర్. ఎం. అంజనేయులుగారికి, 1980 మార్చిలో ఈగ్రంథమునొసంగితిమి. ఏమి పుణ్యవిశేషమో? గ్రంథమహత్త్వమేమో మాకు తెలియదు. శ్రీ ఆచా

ర్యులుగారు గురుభక్తిపరాయణులై, శర్మగారిపరోక్షమున, శ్రీ వేంకటేశ్వరు లకు మ్రొక్కులిడి, శ్రీ టి. టి డి. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసాద్‌గారితో మాటాడి, శ్రీ టి. టి. డి. ద్రవ్యనిధినుండి ఈ గ్రంథముద్రణకు రెండు భాగములకు 10వేలు అర్థికసంపత్తిని సమకూర్చిసహకరించినారు. శ్రీ ప్రసాద్ గారికి శతాధికవందనములను సమర్పించుచున్నాము. ప్రసాద్‌గారు నిర్మల మనస్కులు. సత్కార్యాచరణదక్షులు వారి మహిమకొనియాడనలవికానిది. ఇక ఆచార్యులుగారి ప్రయత్నము అత్యద్భుతము రు. 1116 ఒసంగుగ్రంథో ద్ధారకులు రు. 516 లు ఇచ్చు మహారాజపోషకులు, రు. 116 లిచ్చు రాజ పోషకులు ఎందరువచ్చినదీ చదువరులకే తెలియును. శ్రీ ఆచార్యులుగారి అమృతవాక్కులు చెవులపడినదే తడవుగా, దాతలు తంపము పేర చెక్కులంపు టకు వెనుదీయలేదు. అప్పుల అభివృద్ధినికోరవలెనేకానిపొగడరాదు. మహా దేవస్వరూపుడైన శ్రీ వేంకటేశ్వరుడు ఆచార్యులుగారికి అన్నివిధముల అభి వృద్ధిని చేకూర్చునుగాక.

హనుమంతునియెదుటనా! కుప్పిగెంతులు. మాకు ఈనాడుమిత్రులును గురువులునగు శర్మగారియెదుటనా! మామాటలు. వారిఘనతను వారిగ్రంథ ములే లోకమునకు తెలియజేయును. వారి పాండిత్యమును వారి రచనాపాటవ మును తెలియజేయుశక్తిమాకేది? ఒకమాటనువారి చెవినివేసినచో దానికెన్ని అర్థములను చెప్పగలరో 'వినితెలిసికొనవలసినదే. అభిప్రాయదాతల వాక్కు లచే గ్రంథముయొక్కయు, గ్రంథకర్తయొక్కయు గొప్పతనము అందఱికిని తెలియును. మేమును కవిపండితులమగుదుమేని గ్రంథకర్తల మహిమను చెప్పగలవారలమగుదుము గ్రంథాధిదేవతయగు రుద్రుడేకదా! సర్వులకును సర్వమును ఒసంగువాడు. ఆ మహాదేవుడే గ్రంథకర్తతోబాటు మమ్ములను, మాసంఘమును, దాతలను సంరక్షించుగాక యని పదేపదే ప్రార్థించుచున్నాము

మహారుద్రుని దయచే మాసారస్వతసంఘము గ్రంథప్రకాశకమయినందులకు, మహాదేవునకును, గ్రంథకర్తకును, దాతలకును, ఇవే మాకృతజ్ఞతాభివందనములు.

ఇట్లు

శ్రీహరికోట
25-7-82

వి. వెంకటసుబ్బయ్య
కార్యదర్శి
తెలుగుసారస్వతసంఘము

మ ుద్రా ప కు లు

ఆర్. ఎం. ఆంజనేయులు

కళాచిత్ర ప్రింటర్స్

సూళ్ళూరుపేట.

ముద్రాపకుల విజ్ఞప్తి

వేదశాస్త్రపండితులు, సాహిత్యవిద్యాప్రవీణ, పూజ్యులు శ్రీ రాజేశ్వర శర్మగారి "శ్రీ రుద్రాభిషేకమహాత్మ్యము"ను ముద్రించే మహదవకాశము మా కళాచిత్ర ప్రింటర్సుకు కలగడం యాదృచ్ఛికమే లేకుంటే ఎక్కడ శ్రీకాకుళము! ఎక్కడ శ్రీహరికోట! శ్రీ శర్మగారు తాత్కాలికంగా శ్రీహరికోట నివాసులు కావడం, వారు యీ బృహద్గ్రంథాన్ని ముద్రించే సంకల్పంలో నుండగా రాకెట్ కేంద్రంలో ఉన్నతోద్యోగంలోవున్న శ్రీ B. T. A. రామాచార్యులుగారు వీరి సంకల్పానికి సహకరించి యీ గ్రంథముద్రణనుచేయ వలసినదిగానన్ను కోరినప్పుడు ఇంతటి గురుతరమైన బాధ్యతను స్వీకరించి సక్రమంగా నెరవేర్చగలమా? అనే సందేహం నాలో కలిగింది. కానీ శ్రీ రామాచార్యులుగారు, శ్రీ రామకృష్ణరావుగారు, శ్రీ శర్మగారు, ఆశీస్సులతో నన్ను భుజంతట్టి ప్రోత్సహించారు. ఆ ప్రోత్సాహబలమే నాలో ఎంతో వుత్సాహాన్ని కలిగించింది. ఈ ముగ్గురుమూర్తుల ఆశీస్సుల ప్రభావమే నాకు రక్షాకవచమై యీ గ్రంథముద్రణకు ధైర్యాన్ని ప్రసాదించింది.

రెండు ఫారముల ముద్రణ జరుగగానే శ్రీ శర్మగారు ప్రూపులు దిద్దే భారాన్ని సైతం నామీదనే వదిలారు. ఇదివారికి నామీదవున్న అచంచలమైన విశ్వాసానికి అభిమానానికి తార్కాణం!

గ్రంథముద్రణపూర్తయి పెద్దల అభిప్రాయసేకరణ ముద్రణ అవుతున్నసందర్భంలో గ్రంథకర్త శ్రీ శర్మగారు యీ గ్రంథాన్నిగూర్చి నీ అభిప్రాయం వ్రాయమని నన్ను ఆదేశించారు. యీ మహద్గ్రంథాన్నిగూర్చి అభిప్రాయం వ్రాయగలిగిన అర్హతనాలో లేకపోయినా నేనంటే ఎంతో అభిమానంచూపే పెద్దలు శ్రీ శర్మగారిమాటను కాదనే ధైర్యంనాలో లేదు.

అందునా కవులు నిరంకుశులుకదా, అందుచే వారివాక్కును వేదవాక్కుగా భావించి యీ రుద్రాభిషేకమహాత్మ్యమనే గ్రంథమును గురించికాక యీ గ్రంథముద్రణకు అవకాశముకలిగిన సంఘటనలను గురించి మాత్రమే నాలుగుమాటలు వ్రాయడం ధర్మమని యీ సాహసానికి పూనుకున్నందుకు పండితప్రకాండులైన పెద్దలు మన్నింతురుగాక!

ఈ బృహద్గ్రంథాన్నిగూర్చి తమ అమూల్య ఆశీస్సులను, అభిప్రాయాలను అందజేసిన జగద్గురువులు శ్రీకంచికామకోటి పీఠాధీశ్వరులు, శ్రీశృంగేరి శారదా పీఠాధిపతులు, విశాఖ శంకరమఠం శ్రీ జనార్ధనానందసరస్వతి స్వాములులాంటి హిందూధర్మ ప్రబోధకులు, పండితప్రకాండులైన కళాప్రపూర్ణ డా॥ దివాకర్ల వేంకటావధానిగారు, హిందూధర్మరక్షణ సంస్థ కార్యదర్శి శ్రీ అర్కసోమయాజీగార్లలాంటి ఉద్దండ పండితులు వెలిబుచ్చిన అభిప్రాయాల సరసననాబోటి అల్పజ్ఞుని అభిప్రాయం ప్రకటించడం హాస్యాస్పదంగా వుంటుందని నాభావన అందుకే ఇది అభిప్రాయంకాదు. కేవలం విజ్ఞప్తి మాత్రమేనని సవినయంగా మనవిచేస్తున్నాను.

పూర్వపురోజులలో రాజులపరిపాలనలో ఎందరో మహోద్దండ పండితులైన కవులుండేవారు వారి సాహిత్యపోషణాభారాన్ని రాజులు భరించి వారిని ప్రోత్సహించేవారు అందువల్లనే ఎన్నో మహోన్నతమైన ప్రాచీన గ్రంథాలు మనకీనాడు లభించే అదృష్టం కలిగింది.

రాజ్యాలుపోయాయి ఎందరో రాజులు కాలగర్భంలో కలసిపోయారు కానీ వారి సంస్కృతీ సంస్కారాలు మాత్రం చరిత్రపుటలలో మనకు మిగిలిపోయాయి "ఎదురైనచో తన మదకరీంద్రము(డిగ్గికేలూత యొసగియెక్కించు కొనియె" అంటూ మహాకవి అల్లసాని పెద్దనామాత్యులు రాయలవారి నిర్యాణానంతరం "బ్రతికియున్నాడ జీవచ్ఛవంబనగుచు" అని వాపోయాడు.

ఈనాడు సాహితీసమరాంగణుడైన శ్రీ కృష్ణదేవరాయలు లేకపోయినా అష్టదిగ్గజాలవంటి కవిశ్రేష్ఠులు మాత్రంవున్నారుదేశంలో, కానివారికి ఆదరణే శూన్యమైనది.

ఇది ప్రజాయుగం, ప్రజలే యీ నాడు రాజులుగా రాజ్యాలు పరిపాలిస్తున్నరోజులు, కావున కవులకు కళలకు ప్రోత్సాహం. ప్రజలు, ప్రజా ప్రభుత్వాలే కల్పించాల్సినరోజులవి.

అందుకు నిదర్శనంగానే శ్రీహరికోట జనారణ్యంలో సాహితీ పిపాసుకులైన పెద్దలు కలసి "తెలుగుసారస్వత సంఘము" అనేసాహితీసంస్థను నెలకొల్పడం ఎంతో శుభసూచకం, దానికితోడు కలియుగదైవం శ్రీ వెంకటేశ్వరస్వామివారినిలయమైన తిరుమల తిరుపతి దేవస్థానములపాలకవర్గం వారునేడు సాహిత్యపోషకులై ఎన్నో అమూల్యములైన గ్రంధముల ముద్రణలకు ఆర్థికసహకారమందజేయడంఎంతో ముదావహము, శ్రీవేంకటేశ్వరస్వామి ఈనాటి కవుల పాలిటకామధేనువై అలనాటి శ్రీకృష్ణదేవరాయలవలె ప్రోత్సాహమందిస్తూ అభయహస్తంతో ఆదుకుంటున్నారనుట అతిశయోక్తి కాదు! దేవాలయపాలకవర్గము, కార్యదీక్షాతత్పరులైన కార్యనిర్వాహణాధికారుల ప్రోత్సాహము నేటికవులకెంతో అండదండలుగావుండడం విశేషమని భావిస్తూ శ్రీహరికోట "తెలుగుసారస్వతసంఘం" ప్రప్రథమంగా శ్రీశర్మగారి "శ్రీ రుద్రాభిషేకమహాత్మ్యము" ముద్రణకు శ్రీకారంచుట్టి విజయం సాధించినట్లే భవిష్యత్తులో అనేక గ్రంధరాజములకు శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో వెలుగును ప్రసాదించి కవులకు, కళలకు నిలయమై సాహితీ వినీలాకాశంలో వింతకాంతులు విరజిమ్ముతూ విజ్ఞానజ్యోతులను ప్రసరింపజేసి తెలుగు ప్రతిభను విశ్వవిఖ్యాతిగావించేందుకు కృషిచేయగలదని విశ్వసిస్తూవారికి శ్రీ వేంకటేశ్వరస్వామి కృపాకటాక్షములు పరిపూర్ణంగా లభించాలని శ్రీవారిని ప్రార్థిస్తున్నాను. భవదీయుడు

ఆర్. ఎం. ఆంజనేయులు

సూళ్ళూరుపేట కళాచిత్ర ప్రింటర్స్

శ్రీః

—: శ్రీ మేధా దక్షిణామూర్తయేనమః :—

—: శ్రీ మహా దేవాయనమః :—

శ్రీ రుద్రాభిషేకమాహాత్మ్యము

—: అర్థపంచక సహితము :—

: ప్రార్థన :

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం।
ప్రసన్నవదనంధ్యాయేత్ సర్వవిఘ్నోపశాన్తయే.

శ్లో॥ శారదా శారదాంభోజవదనా వదనాంబుజే।
సర్వదా సర్వదాస్మాకం సన్నిధిః సన్నిధింక్రియాత్॥

శ్లో॥ గురవే సర్వలోకానాం, భిషజే భవరోగిణాం।
నిధయే సర్వవిద్యానాం దక్షిణామూర్తయేనమః॥

శ్లో॥ అప్రమేయత్రయాతీత నిర్మలజ్ఞానమూర్తయే।
మనోగిరాం విదూరాయ దక్షిణామూర్తయేనమః॥

శ్లో॥ శుక్లాం బ్రహ్మవిచార సారపరమా
మాద్యాంజగద్వ్యాపినీం।
వీణా పుస్తకధారిణీమభయదాం
జాడ్యాంధకారాపహాం।

హస్తే స్ఫాటిక మాలికాం విదధతీం
పద్మాసనే సంస్థితాం।
తాంవందే పరమేశ్వరీం భగవతీం
బుద్ధి ప్రదాం శారదామ్॥

శ్లో॥ వందే శంభుముమాపతిం సురగురుం
వందే జగత్కారణం।
వందే పన్నగభూషణం మృగధరం
వందే పశూనాం పతిం।
వందే సూర్యశశాంక వహ్నినయనం
వందే ముకుందప్రియం।
వందే భక్తజనాశ్రయంచ వరదం
వందే శివం శంకరమ్॥

శ్లో॥ యోదేవస్సవితాస్మాకంధియో ధర్మాదిగోచరాః।
ప్రేరయేత్తస్యయద్భర్గః తద్వరేణ్యముపాస్మహే॥

శ్లో॥ సదాశివ సమారంభాం శంకరాచార్య మధ్యమాం।
అస్మదాచార్య పర్యన్తాం వందే గురు పరంపరామ్॥

శ్లో॥ నమఃపుంసే పురాణాయ పూర్ణానందాయ విష్ణవే।
నిరస్తనిఖిలధ్వాన్త తేజసే విశ్వహేతవే॥

శ్లో॥ నమ ఆచార్యేభ్యో బ్రహ్మవిద్యా సంప్రదాయకర్తృభ్యః॥

: శ్రీ మేధా దక్షిణామూర్తయేనమః :

ఓం నమో భగవతే రుద్రాయ

హరిః ఓమ్

శ్రీ రుద్రస్య సాయణాచార్య కృతోపోద్ఘాతః

శ్లో॥ యస్య నిశ్వసితం వేదా, యోవేదేభ్యోఽఖిలం జగత్।
నిర్మమే తమహం వందే, విద్యాతీర్థమహేశ్వరమ్॥ 1

తాత్పర్యము :- పరమాత్మయొక్క ఉచ్ఛ్వాసనిశ్వాసములే వేదములు. ఆతఁడు వేదములద్వారా అఖిల జగంబులను, వాని విషయములను వివరించెను. ఆతఁడే సకలవిద్యలకును తీర్థుఁడు. (అనగా సద్విషయములనుపదేశించువాఁడు) కాన తచ్ఛబ్దవాచ్యుఁడగు మహేశ్వరుని నేను నమస్కరించుచున్నాను.

శ్లో॥ ఇష్టకాచితయస్సర్వా। శ్చతుర్థేహి సమాపితాః।
రుద్రాధ్యాయే పంచమేతు। చిత్యగ్నౌ హోమఉచ్యతే॥ 2

తా॥ ఇష్టకలు, చితులు, అనునవన్నీ చతుర్థాధ్యాయమున పూర్తి చేయఁబడినవి. చిత్యగ్నియందు జేయు హోమము, దాని విధానమును ఐదవదగు రుద్రాధ్యాయమున జెప్పబడుచున్నవి.

శ్లో॥ కర్మప్రకరణే పాఠాత్। కర్మాంగత్వమపీష్యతే।
జ్ఞానహేతుత్వమప్యస్య। తథోపనిషదీరితమ్॥ 3

తా॥ కర్మ ప్రకరణమున పఠించుట వలన రుద్రమునకు గర్మాంగత్వమును ఇష్టమగుచున్నది. (అంగీకరింపఁబడుచున్నది.) "ఈ రుద్రము జ్ఞానమునకు హేతువు;" అను విషయముకూడ ఉపనిషత్తులో జెప్పఁబడినది. రుద్రము ఉపనిషత్తుగను జెప్పబడెను

శ్లో॥ కింజప్యేనామృతత్వంనో। బ్రూహీత్యుక్తోమునిర్జగౌ।
శతరుద్రీయకేణేతి। జాబాలా ఆమనన్త్రిహి॥ 4

తా॥ ఏమి జపించుటచే మాకు అమృతత్వము (మోక్షము) లభించునో చెప్పుమని యడిగిన జాబాలిమునికి, శతరుద్రీయముచే ముక్తి లభించునని యాజ్ఞవల్క్యముని చెప్పెను. అందులకు జాబాలులు అంగీకరించిరి.

శ్లో॥ స్మృత్యాగమ పురాణేషు। రుద్రాధ్యాయ ప్రశంసనం।
బహ్వస్తి తద్విస్తరేణ। రుద్రకల్పేఽభిధాస్యతే॥ 5

తా॥ స్మృతులు, ఆగమములు, పురాణములు, అనువానియందు, రుద్రాధ్యాయముయొక్క ప్రశంస ఎక్కువగా గలదు. అది విస్తారముగా రుద్రకల్పమందు జెప్పబడెను.

శ్లో॥ ఇహకర్మాంగతా యాదృక్। వర్ణితా బ్రాహ్మణేనతాః।
బోద్ధుం శబ్దార్థమాత్రస్య। వివృతిఃక్రియతేస్ఫుటా॥ 6

తా॥ బ్రాహ్మణమున, రుద్రమునకు జెందిన కర్మాంగత్వము సంపూర్ణముగా వర్ణింపబడినది. ఆవిషయ మెఱుగుటకు, శబ్దార్థ మాత్రమునకు వివరణము స్ఫుటముగా జేయబడుచున్నది.

కల్పము :— హోతఉదఙ్ముఖుడై, ఊలవ గంజి తోడను, అడవి నువ్వుల గంజితోడను, అడవి గోధుముల గంజితోడను, శతరుద్రీయమునకు జెందిన హోమము చేయవలెను. లేదా, ఊలవలతోనో, అడవి నువ్వులతోనో, అడవి గోధుముల పిండితోనో, నేతితోనో, నేతిలో ముంచిన మేడి పుల్లల తోడను, దర్భపుల్లతోడను, యవధాన్యము తోడను, హోమము చేయవలెను. లేదా, మేకపాలతోడను, లేడిపాలతోడను, జిల్లేడాకులతోడను, హోమము చేయవలెను. ఉత్తరపు దిక్కుగాగాని, ఉత్తరాపర దిక్కుగాగాని, చివరలు వచ్చునట్లు, దర్భల నుంచి, నీరు జల్లవలెను, దర్భను స్వయముగా దుంచి వేయవలెను. (పరిచారము ననుసరించి, చేయవలెను. ,,నమస్తే రుద్రమన్యవ''

అనేడి అనువాకములను, మూఁడుగా విభజించియు, ప్రథమానువాకమునుండి మొదలిడియు, (జేయవలెను. ,,నమస్త క్షభ్యః'' అను దానిని, జాను ప్రమాణమున ధరించవలెను. ,,రథకారేభ్యశ్చ'' అనుదానితో మొదలిడి, నమస్స్వా యుధాయ'' అనువరకుఁగల వానిని, నాభిప్రమాణమున హోమము చేయవలెను. మిగిలిన వానిని ముఖప్రమాణమున హోమము చేయవలెను. ,,సహస్రాణి సహస్రశః'' అనునది మొదలుగా (బదియనువాకములతో హోమము చేయవలెను. పిమ్మట అన్వారోహములను హోమము చేయవలెను.

,,నమోరుద్రేభ్యోయేపృథివ్యామ్'' అని జానుప్రమాణమున ధరించిన వాఁడై ,,నమో రుద్రేభ్యోయేఽన్తరిక్షే'' అనువానిని, నాభి ప్రమాణమున, ,,నమో రుద్రేభ్యోయేదివి'' అనువానిని ముఖప్రమాణమున, హోమముచేసి, వానినే యజమానిచే (జదివించి, విపరీతములైన ఈ ప్రత్యవరోహములను, హోమముచేసి, సంచరమున (బశువులకు జిల్లేడు ఆకులను విడువవలెను. తన ద్వేషులకును సంచరమున ఉంచవలెను.

~X~



శ్రీ రుద్రాధ్యాయస్య భట్టభాస్కర కృతోపోద్ఘాతము

మహారుద్రాయనమః. "ఓమ్" ప్రణవస్వరూపుడైన మహారుద్రునకు నమస్కారము. అటుపిమ్మట అగ్ని ఋషిగాగల అగ్నికాండమునే ఆరాధింపవలెను. ఆ తుదిగానున్న ఇష్టకము నందు "నమస్తే రుద్రమన్యవ" అనెడి అనువాకముతో శతరుద్రీయమును హోమము చేయవలెను. "రుద్రోవా ఏషయదగ్నిః సఏతర్హిజాతః" అను బ్రాహ్మణము పై విషయమునకు ప్రమాణము.

రుద్రుడే ఈయగ్ని. రుద్రుడు అగ్నియై జన్మించెను అని పైవాక్యము యొక్క అర్థము. "రుద్రోవా ఏషయదగ్నిః తస్యైతే తనువౌ ఇత్యాదిః" అగ్నియైన రుద్రునకు ఇవన్నియు శరీరములు, అని పై వాక్యమునకర్థము. పై రెండు శ్రుతులును, రుద్రుడు అగ్ని స్వరూపుడనుటకు ప్రమాణములు.

"అజాక్షీరేణ జుహోతి గ్రామ్యాణాం, పశూనాం పయసా జుహుయాత్" ఇత్యాది బ్రాహ్మణమ్. "అర్కపర్ణేన జుహోతీతి" "అంగిరస్సువర్గం లోకం యన్తః": ఇత్యాది బ్రాహ్మణమ్. అనెడి బ్రాహ్మణ శ్రుతులచే, మేకపాలతో హోమము: చేయవలెను. గ్రామీణములైన పశువుల పాలతో హోమము చేయవలెను. జిల్లేడాకులతో హోమము చేయవలెను. అని హోమప్రక్రియ గూర్చి చెప్పబడెను. దానినాచరించు వారికి స్వర్గలోకము ప్రాప్తించుననియు జెప్పబడెను. అప్పటి ప్రయోగమునకు జెందిన క్రమము చెప్పబడుచున్నది. ఎట్లన?

ఉత్తరాభిముఖుడై, ముఖప్రమాణమున ధరించుచు ,,నమస్తే రుద్ర మన్యవే'' అనుదానిని ప్రతిపద్యాన్తమునఁజేర్చి, పలికి, ద్వితీయ చతుర్థాను వాకములను గుర్తించిన తర్వాత ,,నమః ఉత్యాభ్యః'' అని స్వాహాకారము చేయవలెను. తర్వాత తూర్పుగా అవరణముంచి, నాభిప్రమాణమున ధరించుచు ,,సంగ్రహీత్యభ్యశ్చవ'' అనుదానితో అవశిష్టము నొంది పలుకవలెను. పంచమ షష్ఠ సప్తమానువాకములను గుర్తించిన పిమ్మట ,,నమోవర్యాయచ'' అనుదానితో స్వాహాకారము చేయవలెను. తర్వాత దక్షిణముగా అవరణ ముంచి, జానుప్రమాణమున ధరించుచు, ,,నమోవర్యాయచ'' అనుదానితో అవశిష్టము నొంది పలుకవలెను. అష్టమ నవమైకాదశములను గుర్తించిన తర్వాత ,,యఏతావంతశ్చ'' అనుదానితో స్వాహాకారము చేయవలెను.

,,త్రేతావిభక్తంజుహోతి'' ,,ఇయత్యగ్రేజుహోతి'' అను బ్రాహ్మణ వచనమననుసరించి, ముమ్మిధముల విభజించియు, ఏకభాగమును హోమము- చేయవలెను. ఈ విధమున తొంబదియారు మంత్రములు గలవు. పిమ్మట బడమరగా దిరిగి, గుల్ఫ ప్రమాణమున ధరించుచు, ,,నమో రుద్రేభ్యోయే పృథివ్యామ్'' అను మంత్రముతో హోమమొనర్చి, పై మంత్రమును యజ మానిచే బలికించవలెను. ,,తిస్రఉత్తరా ఆహుతీర్జుహోతి'' అను బ్రాహ్మణ మున, ఉత్తర ముఖముగానుండి, మూడుసార్లు ఆహుతులను హోమము చేయవలెనని కలదు. ,,ఏతావైదేవతాస్స్వర్గ్యాయా ఉత్తమా'' అను మంత్ర ముతో నాభిప్రమాణమున ధరించుచు, ,,నమో రుద్రేభ్యోయేదివి'' అను మంత్రముతో హోమమొనర్చి యజమానిచే బలికించవలెను.

ఈ రుద్రాధ్యాయమునకు భగవానుడైన రుద్రుడే ఋషి. అగ్నికాండ ఋషియే ఛందస్సు, మహావిరాట్టైన శంభుడే దేవత. ప్రతి మంత్రమునకు జెందిన ఋష్యాదులు, వ్యాఖ్యానమయమున జెప్పబడగలవు. ఈయజ్ఞ సంయుక్తము కాని, లేక, యజ్ఞ సంయుక్తములైన ప్రయోగములుకాని కల్పము లగును. శ్రుతి స్మృతి పురాణాదులలో బ్రసిద్ధములును, భావకుయకరములును,

మోక్షధర్మ ప్రతిపాదకములును, ధనారోగ్యాయుర్దాయాదుల నొసగుటయను ఫలములు పెక్కులుకలవు. వానిలో గొన్నింటిని జెప్పుదుము. ప్రతిమంత్రము నకు జెందిన ప్రయోగ విశేషములు, మున్ముందు జెప్పబడగలవు.

"అథ హైనం బ్రహ్మచారిణఊచుః; కింజప్యేనైవామృతత్వమశ్నుతఇతి"
బ్రూహీతి: సహోవాచ యాజ్ఞవల్క్యః; శతరుద్రీయేణేతి"

బ్రహ్మచారులు యాజ్ఞవల్క్యుని గాంచి, అయ్యా! ఏమి జపించిన అమృతత్వము (మోక్షము) లభించునో చెప్పుడని యడిగిరి. శతరుద్రీయముచే మోక్షము లభించునని యాజ్ఞవల్క్యుడు వారికి సమాధానమొసగెనని, జాబాలోపనిషత్తులో గలదు

"పితానిహవా అమృతస్య నామధేయానిభవన్తి;
ఏతైర్వా అమృతో భవతీతి" కైవల్యోపనిషత్॥

ఈనమకమండలి నామములన్నియును, అమృతుడైన పరమాత్మ నామములు. వీనిచేతనే మోక్షము లభించునని, ముక్తుడగుననియు, గైవల్యోపనిషత్తులో గలదు.

"యశ్శత రుద్రీయ మధీతేసోఒగ్నిపూతో భవతి;
స్వర్ణస్తేయాత్పూతోభవతి; సురాపానాత్పూతోభవతి;
బ్రహ్మహత్యాత్ పూతోభవతి; కృత్యాకృతాత్పూతోభవతి;
తస్మాద విముక్తమాశ్రితోభవతి; అత్యాశ్రమీసర్వదాసకృద్వాజపేత్;
అనేన జ్ఞానమాప్నోతి; సంసారార్ణవనాశం, తస్మాదేవం విదిత్వైనం
కైవల్య ఫలమశ్నుతే; కైవల్య ఫలమశ్నుతఇతి". కైవల్యోపనిషది.

శతరుద్రీయమును అధ్యయనమొనర్చినవాడు, (అభ్యసించి, నిత్యము పఠించు వాడు) అగ్నివలె బవిత్రుడగును. స్వర్ణచౌర్యమనెడి మహాపాతకమొనర్చినను బవిత్రుడగును. సురాపాన దోషము తొలగించుకొని పవిత్రుడగును. బ్రాహ్మణ హత్య అనెడి మహాపాతకమునుండియు విముక్తుడై పవిత్రుడగును.

నిత్యకృత్యముల నాచరింపకుండుట యనెడి దోషము తొలగించుకొని పవిత్రు డగును. అందువలన అవిముక్తుడైన (శాశ్వతముక్తుడైన) పరమాత్మనాశ్రయించినవాఁడగును. బ్రహ్మచర్యాద్యాశ్రమముల నతిక్రమించువాడై, ఎల్లపుడు నొకమారైనను శతరుద్రీయమును జపించినచో జ్ఞానము పొందును. శత రుద్రీయ పాఠకుఁడు సంసార సముద్రమును నశింపఁజేసికొనఁగలడు. అనగా జనన మరణరూప సంసారము తొలగినవాఁడగును. అందువలన ఈ మహత్వ మెఱిగి, కైవల్యఫలమును అనగా మోక్షమును దప్పక పొందును; అని కైవల్యోపనిషత్తులోఁ జెప్పబడెను. (1) నమకము (2) చమకము (3) పురుష సూక్తము (4) శ్రీసూక్తము (5) దుర్గాసూక్తము, అను వానిని జపించుటయు, వానితో రుద్రాభిషేకమొనర్చుటయును, శతరుద్రీయాధ్యయనమే అగును.

ఆహశాతాతపః :—

"స్తైయంకృత్వా గురుదారాంశ్చగత్వా, మద్యంపీత్వా,
బ్రహ్మహత్యాంశ్చకృత్వా।
భస్మచ్ఛన్నో, భస్మశయ్యాశయానో, రుద్రాధ్యాయీ
ముచ్యతే సర్వపాపైః॥" ఇతి

దొంగతనము చేసియు, గురు భార్యను బొందియు, కల్లు త్రాగియు, బ్రాహ్మణులను సంహరించియు, మానవుఁడు మహాపాతకములను బొందుచున్నాడు. అట్టి వాఁడును భస్మనుదేహమున బూసికొని, భస్మనే పాన్పుగావించి, దానిపై నిద్రించియు, శ్రీనమక చమకములను నిత్యము పఠించినచో, ఆ పాపముల నుండి విముక్తుడగును; అని శాతాతపుఁడు పల్కెను.

ఆహచయాజ్ఞవల్క్యః :—

"సురాపస్స్వర్ణహారీచ రుద్రజాపీజలేస్థితః।
సహస్రశీర్షజాపీచ ముచ్యతే సర్వకిల్బిషైః॥"

కల్లు త్రాగుటచే, బంగారమును అపహరించుటచే పాతకుఁడైన మానవుఁడు కూడ నీటనుండి, శ్రీనమక చమకములను, బుషభ సూక్తమును జపించినచో, సర్వపాపముల నుండి విముక్తుఁడగును.

"శుక్రియారణ్యక జపో, గాయత్ర్యాశ్చ విశేషతః।
సర్వపాపహరా హ్యేతే రుద్రైకాదశినీ తథా,"
వేదమేకగుణంజప్త్వా, తదహ్నైవవిశుధ్యతి।
రుద్రైకాదశినీంజప్త్వా, తదహ్నైవవిశుధ్యతీతి॥

శుక్ల యజుర్వేద మందలి ఆరణ్యక భాగమును జపించుట, గాయత్రినిజపించుట, పదునొకండుసార్లు రుద్రాధ్యాయమును పఠించుట, అనునివి సర్వపాపములను హరించును. ఒకే దినమున వేదమును బూర్ణముగా పఠించువాఁడు ఆదినము ననే విశుద్ధుఁడగును. అట్లే ఒకే దినమున రుద్రాధ్యాయమును పదునొకండు సార్లు జపించువాఁడు ఆదినముననే విశుద్ధుఁడగును, అని యాజ్ఞ్యవల్క్యుఁడు పలికెను.

ఆహశంఖః :—

"సువర్ణస్తేయీ, రుద్రాధ్యాయీ ముచ్యత ఇతి"

బంగారమపహరించుట మహాపాపము. అట్టి పాపమాచరించినవాఁడును, రుద్రాధ్యయనమొనర్చినచో ముక్తుఁడగును.

ఆహతురత్వంగిరసౌ :—

"ఏకాదశ గుణాన్వాపి, రుద్రానావృత్య ధర్మవిత్।
మహాపాపైరపిస్పృష్టో ముచ్యతేనాత్రసంశయః"

ధర్మవేత్త పదునొకండు పర్యాయములు, రుద్రమంత్రములైన నమకచమకము లను ఆవృత్తిచేసి, పఠించినచో, మహాపాపములతో స్పృశింపఁబడినను,

ముక్తుఁడగును. ఈ విషయమున సందేహము లేదు; అని అత్రియును, అంగిరసుఁడును బల్కిరి.

వాయుప్రోక్త పురాణే :—

"యశ్చరుద్రాన్ జపేన్నిత్యం, ధ్యాయమానో మహేశ్వరం।
యశ్చసాగర పర్యన్తాం సశైలవనకాననాం।
సర్వాత్మ గుణోపేతాన్ సువృక్ష జలశోభితాం।
దద్యాత్కాంచన సంయుక్తాం భూమించౌషధిసంయుతాం।
తస్మాదప్యధికంతస్య సకృద్రుద్ర జపాద్భవేత్।
మమభావం సముత్సృజ్య, యస్తురుద్రాన్ జపేత్సదా।
సతేనైవచదేహేన, రుద్రస్సంజాయతే ధ్రువం।
జపేనానేన విప్రేంద్రాన్, నృపాశ్చాన్యే ద్విజాతయః।
హిత్వైవ సంకలంపాపం గతాశ్శివపురంపురా।
అహంచ పరమేశస్య సామీప్యం లబ్ధవాన్ తథేతి॥"

మహేశ్వరుని ధ్యానించుచు, రుద్రములను (నమకచమకములను) నిత్యము జపించువాఁడు ముక్తుఁడగును. భూమిపై (బర్వతములు, తోటలు, మహారణ్యములును గలవు. భూమి మహావృక్షములతోడను, జలము తోడను, శోభిల్లియున్నది. దాని నిండ బంగారు గనులు గలవు. ఓషధులు మిక్కుటముగాఁగలవు. అట్టి భూమండలమును, ఆత్మగుణోపేతులైన అనగా సుగుణ సంపన్నులైనవారికి అందటికిని దానముగా నొసంగవలెను. అట్టి భూమి నంతటిని సంపూర్ణముగా నొసంగిన దాత, రుద్రమంత్రములను ఒక్కసారి జపము చేసిన, తానిచ్చిన భూమికంటె అధికముగా భూమిని (బొందఁగలడు మమకారమును(నాదియను భావమును) బాగుగా విడనాడి, నమకచమకము లను, సదా జపించుఁవాడు, ఆ దేహముతోడనే రుద్రుఁడై జన్మించును. అది నిశ్చయము. ఈ రుద్రజపముచే విప్రోత్తములు, రాజులు, ఇతరులైన

ద్విజన్ములును(వైశ్యులు) సకల పాపములను బోగొట్టుకొని, పూర్వము శివపుర మైన కైలాసమును బొందిరి. నేనును అట్లే శివసాన్నిధ్యరూప ముక్తిని బొందితిని; అని వాయుపురాణమునఁగలదు,

"నమకం చమకంచైవ పురుషసూక్తంతథైవచ।
నిత్యంత్రయంప్రయుంజానో బ్రహ్మలోకేమహీయతే"

తా॥ నమకము, చమకము, పురుషసూక్తము, అను మూడింటిని, నిత్యము అచరణలో నుంచి, పఠించువాఁడు బ్రహ్మలోకమున మహాత్వము నొంది యుండును.

"నమకం చమకం హోత్రాన్ పురుష సూక్తం జపేత్సదా।
ప్రవిశేత్స మహాదేవం గృహం గృహపతిర్యథా"

తా॥ నమకమును, చమకమును, చిత్రిపన్నమును, బురుష సూక్తమును, నిత్యము జపించువాడు, ఇంటి యజమాని ఇంటిలోఁ బ్రవేశించినట్లు, మహా దేవునిలోఁ బ్రవేశించును. అనగా శివసారూప్యమనెడి ముక్తిని బొందును.

"భస్మ దిగ్ధ శరీరస్తు భస్మశాయీ జితేంద్రియః।
సతతం రుద్రజాప్యోఽసౌపరాంముక్తిమవాప్స్యతి"

తా॥ భస్మమును దేహమున బూసికొని, భస్మమున శయనించి, జితేంద్రి యుడై, సతతమున నమక చమకములను జపించువాడు, పరమమైన ముక్తిని అనగా శివసాయుజ్యమును బొందఁగలడు.

"రోగవాన్ పాపవాంశ్చైవ రుద్రం జప్త్వా జితేంద్రియః।
లోగాత్పాపాద్వి నిర్ముక్తో హ్యతులం సుఖమశ్నుతే"

తా॥ రోగవంతుఁడు పాపవంతుఁడునైనవాఁడు, జితేంద్రియుడై, నమకచమక ములనుజపించి, రోగహీనుఁడై, పాపహీనుడై, సాటిలేని మోక్షసుఖమును బొందును; అని వాయుపురాణమునఁ గలదు.

అహశంఖః :—

"రహసికృతానాం మహాపాతకానామపి శతరుద్రీయం ప్రాయశ్చిత్తమితి"

రహస్యముగాఁ జేసిన మహాపాతకములను సైతము పోఁగొట్టుకొనుటకు శత రుద్రీయమే ప్రాయశ్చిత్తమని, శంఖుఁడు వక్కెను.

అహాపస్తంబః :—

"యస్యరుద్రః ప్రజాఃపశూన్వాభిమన్యేత, ఉదఙ్ప
రేత్య రుద్రాన్ జపన్చరే దిత్య యజ్ఞసంయుక్తః కల్ప ఇతి"

రుద్రములను జపించువాఁడు సంతానమును, పశువులను బొందును; అని కల్పమునఁ జెప్పఁబడెను.

ఈశానయజ్ఞేచ :

"అత్రరుద్రాన్జపేత్ ప్రథమోత్తమౌవేతి"

అయంచ బ్రహ్మవిద్యా రూపత్వాత్ ఉపనిషన్మంత్రరాశిః ప్రశ్నః"
ఉపనిషత్తు బ్రహ్మవిద్యా రూపము, అనగా బ్రహ్మవిద్యను బ్రతిపాదించును. రుద్రములుసంహితలోనివికదా? అవి ఉపనిషత్తులలోఁజేరునా? బ్రహ్మవిద్యను బ్రతిపాతించునా? సంహిత, ఉపనిషత్తు, అనువానిలో నేది ప్రథమము? ఏది ఉత్తమము?? రుద్రములను జపించవలెనందురు కదా? ఏమిచేయుటయని ప్రశ్న ఒదవెను.

"అతఏవ రహస్య ప్రకరణే అమ్నాయతే బ్రాహ్మణ విని
యోగానురోధేనత్వత్రవ్యాచక్ష్మహే। ఏక శతమ
ధ్వర్యు శాఖాస్తాసు సర్వాసుచేయం రుద్రోపనిషదామ్నాయతే।
శతంరుద్రాదేవతా అస్యేతి శతరుద్రీయ ముచ్యతే
శతంరుద్రార్థశ్చేతిభప్రత్యయః। అనయాచ రుద్రో

పనిషదాబ్రహ్మ విద్యా ప్రతిపాద్యతే"

దానికి సమాధానమిట్లు కలదు

వేదభాగాలలో సంహిత ప్రథమమునఁ గలదు. బ్రాహ్మణము ద్వితీయ భాగము. ఉపనిషత్తు తృతీయ భాగము. మూడింటికినీ సమిష్టిగానే వేదమను సంజ్ఞ కలదు. మూడింటను బ్రహ్మపదార్థ బోధకలదు. రుద్రములనెడి ఈ నమక చమకములు సంహితలో 4వ అష్టమునఁగలవు. అయినను వీనికి రుద్రోపనిషత్తు అనియు నామము గలదు. అందుచేతనే రహస్య ప్రకరణమున ఈ విషయము వివరింపఁబడినది. బ్రాహ్మణ వినియోగానురోధముతో (బ్రహ్మ పదార్థబోధలో ఇది వినియోగింపఁబడునను తలంపుతో) ఇట విమర్శించి, విశేషించి చెప్పుచున్నాము. పరికింపగా అధ్వర్యు శాఖలు నూటయొకటి (101) కలవు. వానిలో అన్నింటియందును ఈ రుద్రోపనిషత్తు చెప్పఁబడుచున్నది. బ్రహ్మపదార్థబోధచే దీనికి ఉపనిషత్తుఅను సంజ్ఞయుఁగలదు. దీనికి సూర్వుప రుద్రులు దేవతగాఁ గలరు. కాన ఇది శతరుద్రీయమను నామమునఁ జెప్ప బడుచున్నది. ఈ రుద్రోపనిషత్తుచే బ్రహ్మవిద్య ప్రతిపాదింపఁబడుచున్నది.

"బ్రహ్మణశ్చత్రీణి రూపాణిసంతి
ఏకం కార్యరూపం సర్వోపాదానతయాసర్వాత్మకమ్.
ఇతరత్ పురుషాఖ్యం సృష్టిస్థితి సంహారనిమిత్తమ్
ద్వయమప్యా విద్యకమ్
అన్యత్ పరంరూపం, నిర్గుణం,నిరంజనం, సత్యజ్ఞానానందలక్షణమ్."

పరబ్రహ్మకు మూఁడు రూపములు కలవు. వానిలో నొకటి కార్యమైన జగ ద్రూపము (బ్రహ్మాండరూపము) కలది. కార్యమైన జగత్తులోఁ బరమాత్మ, ఉపాదాన కారణముగా (ప్రధాన కారణముగా) సకల వస్తు స్వరూపముగాఁ గలడు. రెండవదైన పరబ్రహ్మరూపము పురుషుఁడను పేరుకలది. అదియే జగత్తుయొక్క సృష్టి స్థితి లయములకు నిమిత్తమైయున్నది. పరమాత్మకుఁగార్య కారణరూపముగా నేర్పబడిన ఈ రెండును అవిద్యా ప్రభావముచేఁగల్గినవే.

ఈ కార్యకారణరూపములు రెంటింటికంటె అతీతముగా, నిత్యముగానున్న మూలతత్వరూపము."పరము" అనుసంజ్ఞకలది. అది సత్వరజస్తమోగుణరహితము కాన నిర్గుణము. నిరంజనము (లోకసంబంధము లేనిది). తామరాకుపై నీరు వలె ఉండునది. ఆ మూలతత్వ రూపము "సత్యము, జ్ఞానము, ఆనందము" అను మూడును లక్షణములుగాఁ గలిగియున్నది.

తదేత దృషిణాప్యుక్తమ్, "విశ్వం భూతం భువనం, చిత్రం, బహుధా జాతం,జాయమానంచయత్। సర్వోహ్యేషరుద్రః" ఇతి.

ఆ పరమాత్మయే ప్రకృతిననుసరించి, విశ్వమాయెను. అందుఁ జిత్రములైన భువనములు కలవు. అవియును బరమాత్మయొక్క రూపాంతరములే. వానిలోఁ జీమ మొదలు, బ్రహ్మ వరకు బహువిధ జీవకోట్లు కలవు. ప్రాణరహిత వస్తువులు కలవు. వాటన్నిటిలోఁ బరమాత్మ అణురూపమునఁ గలడు. ప్రకృతి మహిమచే అనేక విధములఁ బుట్టినాడు. పుట్టుచున్నాడు. అదంతయు నాతని క్రీడ. కావున ఈకానవచ్చునదంతయు రుద్రుఁడే; అని ఋషిచేఁ జెప్పఁబడెను.

"యోదేవానాం ప్రథమంపురస్తా ద్విశ్వాధియో రుద్రోమహర్షిః" ఇతిచ,

రుద్రుఁడే దేవతలలోఁ బ్రథముఁడు. ఆతడే ఈ సమస్త విశ్వమును ఆయెను; అని చెప్పెను.

"సంసారీ చిదచిద్వ్యన్యః క్వచిత్క్వచిదనావిలం।
జయత్యనాదినిధనో మహాదేవో మహార్ణవః" ఇతి.

సంసార హీనుడైన పరమాత్మ మాయాసంబంధముచే సంసారియాయెను. ఒకప్పుడు చిత్తుకంటెను, అచిత్తుకంటెను అన్యుఁడుగా నుండెను. ఒకప్పుడు జనన మరణరూపమలము లేక నిర్మలుఁడైయుండెను. అద్యంతములు లేనివాడై సర్వోత్కృష్టుడై యుండెను. ఈ కానవచ్చు జగత్తు, మహార్ణవము కూడ ఆ మహా

దేవుఁడే అనియుఁజెప్పఁబడెను.

"మూర్త్యష్టక మధిష్ఠాయబిభర్తీదంచరాచరం।
ఆత్మత్రయ మధిష్ఠాయ, సృష్ట్యాది ప్రకరోతిసః॥

మహాదేవుఁడే, (1) ఆకాశము, (2) వాయువు, (3) అగ్ని, (4) నీరు, (5) పృథివి, (6) సూర్యుఁడు, (7) చంద్రుఁడు, (8) సోమయాజి, అను నెనిమిది మూర్తులను అధిష్ఠించి, ఈచరాచర ప్రపంచమును భరించుచున్నాడు. బ్రహ్మ విష్ణు మహేశ్వరులనెడి మూఁడాత్మలను అధిష్ఠించి, సృష్టి స్థితి లయము లను అతఁడే చేయుచున్నాడు.

"తత్రయోఽసౌసంహార కర్తాతంసర్వదాదేవోఽధితిష్ఠతి।
కార్యకాలే, త్వన్యా, సా, చ, దేవస్య, ఘోరా, తనూః; అన్యాశివా॥"

సృష్టి స్థితి సంహారములలో సంహారమనెడి క్రియను సదా ఆచరించు దేవుఁడు, ఈ మహాశివుఁడే. ఆతడే సంహారమూర్తిని అధిష్ఠించియున్నాడు. పరమాత్మ కారణము ఈ బ్రహ్మాండమంతయు, అతని కార్యము. ఈ సృష్టికార్యమాచ రించు కాలమున, ఆ దేవదేవుని శరీరము "ఘోరా" అను పేరుతోఁగలదు. కారణరూపముతోనున్నపుడు అతని శరీరము "శివా" అను పేరుతో గలదు.

యథోక్తమ్; "రుద్రోవా ఏషయదగ్నిః,
తస్యైతే తనువౌ, ఘోరాన్యా, శివాన్యేతి"

ఈ యగ్ని రుద్రుఁడే. ఆతనికి ఘోర, శివ, అను నామధేయములతో రెండు శరీరములు కలవు.

"యచ్ఛత రుద్రియంజుహోతి, యైవాస్య ఘోరాతనూః,
తాంతేన శమయతీత్యాదిచ"

శతరుద్రియముతో, "ఘోర" అను పేరుగల శివుని శరీరము గూర్చి, హోమము చేయుదురు. ఆ శతరుద్రియము తోడనే, అఘోర అను నామము గల శరీరమును శాంతింపఁజేయుదురు.

"శక్తిశ్చ సర్వదా త్రివిధా సంహారకారిణీ తస్య॥
సంహారకర్తృప్రవృత్తయో, దేవస్య ఘోరాస్తనవః
తాసు భయ శంకా, తస్మాత్ ప్రథమేనానువాకేన,
తాదృశం, దేవం, క్రుద్ధం ప్రసాద్య, తస్యైవ సంహారకరణానివ,
నమ ఇత్యాదిభిః, నమస్కృత్య ప్రసాదయతి."

సంహారకారిణి యన్నగు నామములతోనున్న మహాదేవుని శక్తులు మువ్విధములు. సంహారకారి యన్నగు నామములతోనున్న మహాదేవుని శరీరములును గలవు. వానికి "ఘోర" అను నామము గలదు. వాని విషయమున భయమును, జంకును భక్తులకుఁగలవు. అందువలననే ప్రథమాను వాకముతోఁ క్రుద్ధుఁడైన ఆ మహాదేవుని స్తుతించి, తమపై దయకల్గునట్లు భక్తులు కావించుకొందురు. "నమస్తే రుద్ర"యన్నగు మంత్రములతో మహా దేవుని క్రోధమును ఉపసంహరింపఁజేయుదురు. అందుచే. ఆ మంత్రములతో దేవుని నమస్కరించి, భక్తులు ఆతనిని ప్రసన్నుని గావించుకొనుచున్నారు. ఆ విషయమే

"యైవాస్య ఘోరాతనూః తాంతేన శమయతి"

అను మంత్రమునఁ జెప్పఁబడెను.

"యద్వసోర్ధారాంజుహోతి"

అను మంత్రముతో "శివ" అను నామముగల శివుని శరీరమును, ఉపసంహ రించి, భక్తులు, ఆతనికి దృప్తినిగావించుచున్నారు.

"నమో హిరణ్యబాహవే" అను మంత్రముతో ఆరంభమైన ద్వితీయాను వాకము మొదలుగాఁగల ఎనిమిది యనువాకములతో, మహాదేవుని విశ్వ రూపమును, స్తుతించి, నమస్కరించుచున్నారు. ఇట్లు ఆచరించుటచే మహా శివుఁడు మిక్కిలి ప్రసన్నుఁడగుచున్నాడు. పిమ్మట 10,11, అనువాకములతో అభయ మొసగుమని శివుని యాచించుచున్నారు. ఇదియే మహావాక్యార్థము.

ప్రథమానువాకముతోఁ గ్రోధమందిన దేవుని బ్రసన్నునిఁ గావించి, పిమ్మట ఎనిమిదనువాకములతో, దేవుడేయధిష్ఠానము నధిష్ఠించికలఁడో తెలియని వారై, సమస్త చరాచర ప్రపంచమును అతని యధిష్ఠానమేయను శంకతో నమస్కరించి, తుదియనువాకములతో అభయమొసంగుమని భక్తులు ప్రార్థించినట్లు కొందఱు చెప్పిరి. ఏమైననేమి?

స్వయం ప్రకాశమానుఁడైన మహాశివుఁడు పరమ స్వాతంత్ర్యము కలవాఁడు. అందుచేఁ గొంచెము కొంచెము ప్రకృతి నధిష్ఠించి, జగత్తునకుఁ జెందిన నిగ్రహానుగ్రహములను ఆచరించుచున్నాడు; అని చెప్పవచ్చును. అది యుక్తముగానున్నట్లున్నది. ఏమన?

(1) యక్ష రూపమున ఆవిర్భవించి, దేవతలను వ్యామోహపఱచెను.

(2) విటవేషమును దాల్చినవాఁడై భార్యలతోఁగూడి, రమించి ఋషులను వ్రతమునుండి తొలగించెను.

(3) కిరాత వేషమును దాల్చినవాఁడై పాండుపుత్రుఁడైన అర్జునునితో యుద్ధక్రీడ సల్పెను.

(4) భైరవ బీజ శరీరముతో ఎట్లో వేషముదాల్చిన పార్వతీదేవితో సహక్రీడించి, గజాననుని జనింపఁజేసెను.

(5) ఇంద్ర రూపముతో ఒకానొక భృత్యుని సమీపించి, తపసు నుండి తొలగింపఁదలంచెను.

(6) అర్భకుని రూపముతోఁ పార్వతీదేవి తొడపైఁ గూర్చుండి యుండెను.

(7) గుప్తగూఢ రూపముతో ఒకానొక ఋషికి జ్ఞానముపదేశించెను,

(8) ఉన్మత్త వేషభూషితుఁడై, దేవోత్త మునికి, అలంకృతమైన తన జననమును జగత్కారణముగా ప్రదర్శించెను.

(9) నేరముచేసిన కారణమున దనను దాను జంపుకొనఁగోరిన ఒకానొక భృత్యుని, ఆ పని నుండి నివారించుటకు బట్టలనుతుకు జాతినుండి ప్రభవించెను.

(10) నేల కన్నమునుండి జారిన హవిస్సును, ఒకానొకని కక్కడనే ప్రత్యక్షమై భుజించెను.

ఇట్లు తనకిష్టమైన వివిధవేషములను, వివిధ రూపములను స్వీకరించి, క్రీడించు దేవదేవునియొక్క విలాసమై, ఈయైశ్వర్యమంతయు ప్రవర్తించుచున్నదని తోచుచున్నది. అందుచే భక్తులు ఈతని విశ్వరూపప్రభావమును, రెండు నుండి యెనిమిదనువాకములు పూర్తియగు వఱకును స్తుతించి, నమస్కరించిరి.

"చరితాని విచిత్రాణి గుహ్యాని గహనానిచ।
బ్రహ్మాదీనాంచ సర్వేషాం దుర్విజ్ఞేయోఽసి శంకర!"

తాత్పర్యము :— శంకరా! నీ చరిత్రములు విచిత్రములు. రహస్యములు. చాలా గహనముగా (క్లిష్టముగా) నున్నవి. అందుచే బ్రహ్మాదు లందఱికిని దెలిసికొన శక్యము కాకయున్నవి. -అని పెద్దలచేఁజెప్పఁబడెను.

—: ఉపోద్ఘాతము సమాప్తము :—



—: శ్రీ మేధా దక్షిణామూర్తయేనమః :-



SRI VENKATESWARA CENTRAL LIBRARY & RESEARCH CENTRE,
TIRUPATI.

శ్రీరుద్రాభిషేక మాహాత్మ్యము

:: శ్రీ నమక-చమక భాష్యాంధ్ర వివరణము ::

:: అర్థపంచకసహితము ::

1) యజ్ఞపరము, 2) శివపరము, 3) విష్ణుపరము,

4) శాక్తాద్వైతపరము, 5) విజ్ఞానపరము.

ANNAMACHARYA KALA MANDIRAM
TIRUPATI.
No.........

1వ మంత్రము :

నమస్తే రుద్ర మన్యవ ఉతోత ఇషవే నమః।
నమస్తే అస్తుధన్వనే బాహుభ్యాముతతే నమః॥

అర్థము :—

హే రుద్ర! = ఓ ఈశ్వరుడా!, తే = నీదగు, మన్యవే = కోపమునకు, నమోఽస్తు = నమస్కారము అగుగాక. ఆ కోపము మా వైరుల పట్లనే ప్రసరించుగాక. మావట్ల ప్రసరింపకుండుగాక, ఉత = అంతేకాదు, తే = నీయొక్క, ఇషవే = బాణమునకు, నమోఽస్తు = నమస్కారమగుగాక. అటులనే, తే = నీయొక్క, ధన్వనే = ధనస్సునకు, నమోఽస్తు = నమస్కారమగుగాక, ఉత = అంతేకాదు, తే = నీయొక్క, బాహుభ్యాం = ధనుర్బాణ సహితమైన హస్తములకు, నమోఽస్తు = నమస్కారమగుగాక. ఈ సమస్తము వైరులపట్లనే తప్ప నాపట్ల ప్రవర్తింపకుండుగాకయని అభిప్రాయము.

తాత్పర్యము :—

స్వా.భా. :— ఓ రుద్రుడా! నీ కోపమునకు నమస్కారము. ఆ నీకోపము నా బాహ్య శత్రువులపైని, నా యాంతరంగిక శత్రువులైన కామక్రోధాదులపైని ప్రవర్తించునుగాక. అనగా నన్ను బాహ్యశత్రుహీనునిగా, అరిషడ్వర్గహీనునిగా, చేయుదువుగాక. అంతేకాదు, నీ బాణమునకు, నీ ధనుస్సునకు, ధనుర్బాణ సహితములైన నీ బాహువులకును, ఇదే నా నమస్కారము .

భ.భా. భాష్యము :— పై మంత్రమునకు గశ్యపుడు ఋషి. రుద్రుడు దేవత. అనుష్టుప్పు ఛందస్సు. ఇది మొదలు పంచమంత్రములు ప్రత్యేక కృతములు.

విశేషములు :—

"ఓం, స్వాహా, స్వధా, వషట్, నమః" అనునవి పంచ బ్రహ్మలకు నామములు. వాఙ్మనః కాయములచే ఆరాధించు భక్తులకు వశుఁడగుటను, సంపాదించు నమశ్శబ్దము, పరబ్రహ్మతత్త్వమునకు అపర నామధేయము.

(1) రోదయతీతి రుద్రః = అంత కాలమున అంతటిని ఏడిపించు వాడని యర్థము.

ఈ రుద్ర శబ్దమునకుఁబౌరాణికార్థములు పెక్కులు కలవు. అవేవన?

(2) రుత్ = నాదాంతే, ద్రవతి, ద్రావయతీతివా, రుద్రః = నాదాస్తమున ద్రవించువాడు, ద్రవింపఁజేయువాఁడు; అనగా మార్కండేయాది భక్తుల మొఱవిని, మనసు కరగుటచే, దయచూపి, రక్షించి, ఆనందపఱచువాడు.

(3) రుత్యా = వేదరూపయా = వేదస్వరూపమైన రుతిచే ధర్మాదు లను లోకమున కందించి, వ్యాపింపఁజేయువాడు. అనగా మహాదేవుఁడు వేద ములద్వారా లోకములందు ధర్మములను వ్యాపింపఁ జేసెనన్నమాట.

(4) రుత్యావా గూఢయావాచ్యం ప్రాపయతి = అనగా వేదములు శాస్త్రములు, పురాణములు, కావ్యములు, స్తోత్రములు, మున్నగునవన్ని యును. వాఙ్మయములే. వానిద్వారా, వేదవాచ్యమైన, అలౌకిక బ్రహ్మస్వరూప మును, బ్రకృతి విషయములను, లోకమునకుఁ దెలియజేయువాఁడు మహా దేవుడే.

(5) రుత్యా ప్రణవరూపయా స్వాత్మానంప్రాపయతి = అనగా బ్రణవరూపమునఁదన స్వరూపమును బ్రకటించి, పొందించువాఁడు. ప్రణవ మనగా ఓంకారము. "అ+ఉ+మ్" పై మూడక్షరములును, విశ్వతైజస ప్రాజ్ఞులనఁబడు బ్రహ్మ విష్ణు మహేశ్వరులను దెలియఁజేయును.

"అకారోనయతే విశ్వముకారశ్చాపితైజసం।
మకారశ్చ తథాప్రాజ్ఞం, నామాత్రా విద్యతేక్వచిత్॥"

అనెడి మాండూక్యోపనిషద్వాక్యము పైవిషయమునే ప్రకటించును.

(6) రుదోరౌతీతి; సత్యేరో రూయమాణోద్రవతి, ప్రవిశతిమర్త్యాన్ = రౌతి. అనగాఁ దాండవసమయమున, సప్తస్వరమయమును, నాదబ్రహ్మ రూపమునగు, ధ్వనిగావించువాఁడని యర్థము. లేక, సత్యము నందు, అనగాఁ బరబ్రహ్మలో, జీవులనుగర్మఫలానుభవాంతమునఁజేర్చువాఁడు లేక సృష్ట్యారంభవమున బ్రహ్మయందలి మాయశక్తి, వృషభరూపయై అనగా జీవభూతయై, స్వయంప్రకాశమానయై, మహానాదమొనర్చుచు, మర్త్యులను, అనగా మరణస్వభావులైన జీవులను జేరును; అనియుఁ జెప్పవచ్చును.

"చత్వారిశృంగాః, త్రయో అస్యపాదా, ద్వేశీర్షే, సప్తహస్తాసోఅస్య।
త్రిధాబద్ధో వృషభోరోరవీతి, మహాదేవో మర్త్యాగ్ంఆవివేశ"

అను శ్రుతియుఁ బై విషయమునే బ్రకటించుచున్నది. ఎట్లన?

పరబ్రహ్మయే మహాదేవుఁడు. అనగా స్వయంప్రకాశమానుడు. అతనిలో గల శక్తియే, మూలప్రకృతియే వృషభము "శక్తిశక్తి మంతులకభేదమూ" అను న్యాయమున, శక్తిమంతుఁడైన మహాదేవుఁడే, శక్తియైన వృషభమె అతిశయనాదమొనర్చుచు, జీవులలో జేరునన్నమాట.

అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధిమేపరాం।
జీవభూతాం మహాబాహోయయేదంధార్యతే జగత్॥

అను గీతాసూక్తిలోఁజెప్పిన పరాప్రకృతియే వృషభము. అదియే జీవభూతమై జగత్తును ధరించుచున్నది. ఆ వృషభము, ఇలా, పింగళా, సుషుమ్నానాడుల తోడను, సత్వరజస్తమోగుణములతోడను, బద్ధమైయున్నది. అదియే రోరూయమాణమగుచు, మర్త్యులను బ్రవేశించినది; అని పైశ్రుతి తెలియఁజేయుచున్నది.

(7) రుక్ అనగా తేజస్సు. "భూమ్నినిత్యయోగేవారప్రత్యయః" అను సూత్రముచే, రప్రత్యయముచేరి, వర్ణవ్యావృత్తి జరుగగా 'రుద్రః' అను

పదమేర్పడెను. అందుచే రుద్రుడనగా తేజశ్శాలి అనియర్థమేర్పడెను.

(8) రోధిక, బంధిక, మోహిక, అను శక్తులు కలవాడై భక్తులను దర్పింపజేయును. ఆనందపఱచును గాన రుద్రుడాయెను.

(9) "రుదం సంసార దుఃఖం ద్రావయతి" అనగా సంసార దుఃఖమును తొలగించువాడని యర్థము.

"అశుభ ద్రావకో రుద్రోయజ్జహార పునర్భవం।
తస్మాచ్ఛివస్తతో రుద్రశబ్దేనాత్రాభిధీయతే॥"

అను సూక్తియుఁబైవిషయమునే వ్యక్తముసేయుచున్నది. ఎట్లన? శివుఁడు తననుగొల్చువారి యశుభములను దొలగించి, వారి పునర్జన్మను హరించువాడు కావున రుద్రుఁడాయెనని తెలుపుచున్నది.

(10) రుతః = శబ్దం, రాతి = దదాతీతిప్రాణో రుద్రః శబ్దము నొసంగువాఁడు కావున రుద్రుఁడు ప్రాణస్వరూపుఁడాయెను.

(11) "రుతిం = శబ్దంవేదాత్మానం బ్రహ్మణేదదాతి కల్పాదౌ" కల్పాదిలో వేదరూపమైన శబ్దమును బ్రహ్మకొసంగుసుగావున రుద్రుఁడాయెను.

"యోవైవేదాంశ్చప్రహిణోతితస్మై" అను సూక్తియు బైవిషయమునే ప్రకటించుచున్నది. పైనఁజేర్కొన్న శక్తులున్న కారణమున, నమన్వరూపుఁడైన అనగా బ్రహ్మస్వరూపుఁడైన రుద్రునకుఁ దొలుత నమస్సులు ఆచరింపబడెను.

భక్తుఁడు పరమశివుని మన్యువునకుఁ దొల్త నమస్కరించెను. మన్యువు అనగా క్రోధము. శివుని క్రోధము అణుశక్తి వంటిది. దానికి గుఱియైనవాడు మన్మథునివలె భస్మమగుదురు. శివుని క్రోధమెత్తిగినవారు కావున మన్మథ

దహనానంతరము దేవతలెల్లరు విచ్చేసి, "క్రోధం ప్రభో సంహర సంహర" అని విలపించినట్లు మహాకవి కాళిదాసు పేర్కొనినాడు. భక్తులపట్ల క్రోధమును ఉపసంహరింపవలసినదిగాఁ బ్రతిమానపుడు ప్రార్థించును. పిమ్మట శివుని శరంబునకు నమస్కారము సమర్పింపఁబడెను. శివుని శరము సోముఁడు, అనగాఁ జంద్రుఁడు అని "తఇషుగ్ం సగ్ంస్కృత్వాగ్నిమనీకగ్ం సోమగ్ం శల్యం విష్ణుం తేజనమ్" అనుమంత్రమువలనఁ దెలియుచున్నది. పైమంత్రము వలన శివునకు అగ్ని సైన్యముగను, చంద్రుఁడు శరముగను, విష్ణువు తేజన ముగనున్నట్లు తెలియుచున్నది.

"తస్యా అగ్ని రనీకమాసీత్, సోమశ్శల్యో విష్ణుస్తేజనం, వరుణః పర్ణాని" అను సూక్తియుఁ బైవిషయమునే స్పష్టపఱచుచున్నది.

"ఓషధయస్సంవదన్తే సోమేన" అను శ్రుతివలన సోముడు ఓషధీశుఁడని తెలియుచున్నది. ఏ సస్యమైనను జంద్రకిరణ ప్రసారము చేతనే ఆహారమును గైకొనును. సస్యబీజములు సూర్యకిరణ ప్రసారముచే గట్టిపడును. పంట కాలమున సూర్యచంద్రకిరణ ప్రసారములేకున్నచో సస్యములన్నియును బొల్లు గింజలతో నిండును. "ఓషధీభ్యోఽన్నం" అను శ్రుతిలోఁజెప్పినట్లు ఓషధుల నుండియే, చెట్లు, లతలు, చేలు మున్నగువానినుండియే ప్రజలకాహారము లభించును. లేకున్నచోఁ బ్రజలు అన్నహీనులగుదురు. సూర్యుని తేజస్సే చంద్రునిలోఁజేరును. అందుచేఁ జంద్రకిరణ ప్రసారమే లేకున్నచోఁబ్రకృతి యంతయును అనారోగ్యభూయిష్ఠమగును. అట్టి సోముఁడు శివుని శరము కావున, సోమునిలోని శక్తులన్నియును శివుని శరంబునఁ గలవన్నమాట. అందుచే సోమాత్మకమైన శివ శరంబు సృష్టిరంతటికిని, ఆహారారోగ్యముల నొసంగుగాక; అని శివుని శరంబునస్మరింపఁబడెను.

"ఇషవేనమః" అని నమః పదము ఇషుపదముతో జోడించుటచే బ్రహ్మశక్తి సంపన్నమగు శివుని శరంబని తెలియుచున్నది,

"క్షోణీరథోహరిశ్శరః" అను సూక్తిచే శివుని శరంబైన నారాయణ తేజస్సు కలదని తెలియుచున్నది.

పిమ్మట పరమశివుని ధనస్సునకు నమస్కారము సమర్పింపఁబడెను. "హుంకారేణైవధనుషా" అను కాళిదాస సూక్తియు శివునకు హుంకారమే ధనస్సు అని తెలియుచున్నది. అట్టి హుంకారముచేఁ బెక్కురు రక్కసులు శివునిచే సంహరింపఁబడిరి.

హుంకారమందలి ఉకారమకారములు తైజసప్రాజ్ఞులను సూచించును. అనగా విష్ణువును, శివుని తెలియఁజేయును. అందుచే హుంకారము శివకేశవ శక్తిసంపన్నము. అది శివ ధనుస్సు కావున దానిని నమస్కరించిరి.

"కనకశైలో దేవస్యధనుః" అను పౌరాణిక సూక్తిచే శివునకుఁ ద్రిపుర సంహార సమయమున, బంగారు కొండయగు మేరువు ధనుస్సాయెను. మేరువులోఁగల వస్తులన్నియు శివధనుస్సులోఁగలవన్నమాట. పృథుచక్రవర్తి పరిపాలనలో ధర్మము నాల్గుపాదములతో నడచిన కారణమున భూభార మధికమాయెను. ఆ భారము తగ్గించుకొనుటకై భూమి గో రూపము దాల్చగా, హిమవంతుడు దోగ్ధకాగా మేరువు దూడ ఆయెను. భూమిలోఁగల సకలవస్తువులను సాక్షాన్మేరువులోఁ జేరెను. అందుచే మేరురూప ధనుస్సులోఁగల వస్తువులు తమకు లభింపవలెనన్న యాశతో భక్తులు శివ ధనుస్సును నమస్కరించిరి.

మహాభారతమునందలి—

సకృత్వా ధనురోంకారం సావిత్రీంజ్యాంమహేశ్వరః।
హయాంశ్చ చతురోవేదాన్ సర్వదేవ మయోరథః॥"

అను శ్లోకమును బరిశీలించినచో మహాదేవుని రథము, సర్వదేవమయమనియు, నాల్గువేదములశ్వములాయెననియు, సావిత్రి వింటిత్రాడాయెననియు, ఓంకా

రము ధనుస్సు అమైననియుఁ దెలియుచున్నది. ఓంకారము త్రిమూర్త్యాత్మకము సృష్టి స్థితి లయములు గావించుటకు ఇచ్ఛాక్రియాజ్ఞాన శక్తులు మూఁడును ధనుస్సులోనున్నవన్నమాట. అనగాఁ ద్రిమూర్తుల నావరించియుండు, మూల ప్రకృతియే శివధనుస్సు అని తెలియుచున్నది. ఓంకార రూపుఁడగు రుద్రుఁడు పురుషుఁడు. ధనుస్సునందలి త్రాడు ప్రకృతి. కావున శక్తిసహిత పురుషునకే నమస్కారములను సమర్పించినట్లు తెలిసికొనవలసియున్నది.

పిమ్మట శివుని బాహువులకు నమస్కారములు అర్పింపఁబడెను. బాహువులు రెంటిలో ఒకటి శరమును, రెండవది శరాసనమును బట్టుకొని యుండును. శరము నారాయణుడు, శరాసనము ప్రకృతియు నగుటచే, నారాయణుని రక్షణ శక్తి ఒక బాహువునకుఁ, బ్రకృతిశక్తి వేరొక బాహువునకుఁ గలవు. పంచభూతములు మనస్సు, బుద్ధి, అహంకారము అను నెనిమిదియును బ్రకృతి భేదములే.

"భూమిరాపోఽనలో వాయుఃఖంమనో బుద్ధిరేవచ।
అహంకార ఇతీయంమేభిన్నా ప్రకృతి రష్టధా॥"

అను గీతాసూక్తి పైవిషయమునకుఁ బ్రమాణము. కావున అట్టి ప్రకృతి వలనఁ బ్రమాదములు వాటిల్లకుండ నారాయణునిచే రక్షింపఁజేయవలసినదిగా రుద్రుని, భక్తుఁడు ప్రార్థించెను.

సకల వ్యసనములకు మూలమైన మన్యువు తొల్తనమస్కరింపఁబడెను. అటుపిమ్మట భయహేతువగు శరాసనమును, శరాసనధారులగు బాహువులును నమస్కరింపఁబడెను. పైవిషయములను బరిశీలించినచో శివుఁడు, వ్యష్టి రూపుఁడును, సమష్టిరూపుఁడునై యుండునని తెలియుచున్నది.

పురశ్చరణము :—

పైమంత్రమును శ్రీ దక్షిణామూర్తి సన్నిధిని 11 వేలు జపమావర్తించినచో సకలపాపములు నశించును. ఆ మంత్రముచే లక్షసార్లు జపించినచో

నష్ట జన్మకృత పాపము నశించును. ఆ దక్షిణామూర్తి చెంతనే అగ్నిని ప్రతిష్ఠించి, ఘృతపాయసహోమ మాచరించినచో శైవ సాక్షాత్కారము జరుగును. పై మంత్రపఠనమున కర్హతలేనివారు ఈ క్రింది శ్లోకమును పఠించుటయు, జపించుటయును మంచిది.

ధ్యానము :—

శ్లో॥ ఆకర్ణకృష్టధనుషిజ్వలన్తీం
దేవీమిషుంభాస్వతి సంధధానం।
ధ్యాయేన్మహేశం, మహనీయవేషం
దేవ్యాయుతం యోధతనుంయువానమ్॥

తాత్పర్యము

మహాశివుడు మెఱయుచున్న ధనుస్సును చెవుల వరకులాగి, అందు జ్వలించుచున్నట్టి దేవీస్వరూపమైన బాణమును సంధించెను. అతడు మహనీయ వేషుడు. దేవీ సహితుడు. యోధ వేషధారి, యువకుడు. అట్టి మహాశివుని ధ్యానించవలెను. ఇందు రుద్రుడు యోధ శరీరుడు.

విశేషము :

యోధులకు తన శత్రువులను జయింపవలెనను తలంపుండును. అందుచే వారిపై, మన్యువు (అనగా) కోపముండుట సహజము. దానిని తన బాహ్యాన్తర్గత శత్రువులపైనేకాని, తనపై ప్రసరింపజేయరాదని భక్తులు శివుని ప్రార్థింతురు. మంత్రమందలి "నమస్తే.................. ....మన్యవే" అను వాక్యమందలి భావము, శ్లోకమందలి "యోధతను" పదముచే సూచింపబడెను. మంత్రమందలి "ఇషవే, ధన్వనే" అను పదములందలి విషయము, శ్లోకమందలి "ధనుషి, ఇషు" అనుపదములచే సూచింపబడెను. ధనుర్బాణములు బాహువులచేగదా దాల్చబడును. కావున మంత్రమందలి "బాహుభ్యాం" అనుపదమందలి భావము "ఆకర్ణకృష్ట-సందధానమ్" అనెడి శ్లోకస్థ పదములచే సూచింపబడెను. కావున ఈ శ్లోకము జపార్హమని తెలియుచున్నది.

2వ మంత్రము :

యాత ఇషుశ్శివతమా శివం బభూవ తే ధనుః।
శివా శరవ్యా యా తవ తయా నో రుద్ర మృడయ॥

అర్థము :—

హే రుద్ర! = ఓ శివుడా!, తే = నీయొక్క, యా = ఏ, ఇషుః = బాణము, శివతమా = మిక్కిలి శాంతముగలది, బభూవ = ఆయెనో, తథా = అట్లే, తే = నీయొక్క, యా = ఏ, శరవ్యా = అమ్ములపొది, కలదో, అది, శివా = శాంతిపొందినది, బభూవ = ఆయెను, తయా = శాంతించిన, ఆశరము తోడను, ధనుస్సు తోడను, నః = మమ్ములను, మృడయ = సుఖపెట్టుము భక్తులపట్ల వానికి ప్రవృత్తిలేదు కాన, అవి శాంతము లైనట్లే.

తాత్పర్యము :.

సా.భా. :— ఓ రుద్రుడా! నీ బాణము చాలా శాంతమైనదాయెను. నీ ధనుస్సు శాంతమైనదాయెను, నీ యమ్ములపొది శాంతమైనదాయెను కావున శాంతించిన శరముతోడను, శరాసనము తోడను, అమ్ములపొది తోడను, మమ్ములను సుఖపెట్టుము.

వి.భా, భాష్యము :— పై మంత్రమునకు అత్రేయుండు ఋషి. శంకరుడు దేవత. అనుష్టుప్పు ఛందస్సు. శివుని శర, శరాసన, శరధులు మూడును, కేవల హస్తాలంకారమాత్రములు కాక, భక్తులకు సుఖకారులు కావలెనని, దీనిమూలమున ప్రార్థింపబడెను. ఇందలి "శరవ్య" పదము ధృతాద్యాయుధ సమూహపరముగా గూడ కలదు.

"ధనిశ్శమీవాంస్పృథుభాగం యుతీషి" అను శ్రుతిలో శరవ్య పదము కలదు. "శృణాతేర్హింసాకర్మణః" అను సూత్రమునను ననుసరించి, "శృణాతి" అను

క్రియనుండి శరపదముద్భవిల్లెను. శరువు అనగా ఆయుధము. సమూహార్థమున "య" ప్రత్యయము చేరగా "శరవ్య" అను పదమేర్పడెను.

"అవసృష్టా పరాపత శరవ్యే బ్రహ్మసగ్ంశిత" అను శ్రుతి ననుసరించి పాశాద్యర్థముగల "శరు" పదమునకు "య" ప్రత్యయమూ చేరగా, శరవ్య పదమేర్పడెననియుఁ జెప్పవచ్చును. అప్పుడు శరవ్య పదమునకుఁ బాణమర్థముగాఁ జెప్పవలెను. శరములకు పాత్రమైనది. అనగా ఆధారమైనది. కావున శరవ్యయనగా అమ్ములపొదియని చెప్పవచ్చును. సర్వశరములును శివములు. శుభకరములు అగుటచే, శరాధారమైన "శరవ్య" సైతము శుభకరము కావలెనని ప్రార్థన. అచేతనములును జేతన కార్యకర్తలే యనుటకు "గ్రామః ప్రసీదతు" అనగా గ్రామము అనుగ్రహించుగాక యను ప్రయోగమే కారణము

"అఘోరేయ ఇషుధిస్తవారే అస్మిన్నిధేహితమ్" అను మంత్రమున, శివుని ఇషుధికి (అమ్ములపొదికిని) శివశక్తికలదని నిరూపించుటచే ఇట శివుని శరవ్యయు అమ్ములపొదియు, భయహేతువు కారాదు; శాంతముగా నుండవలెనని ప్రార్థింపఁబడుచున్నది. శివుని శరధి, అంపపొది మహాసముద్రము. మహాసముద్రస్థశక్తులన్నియును శివుని శరధిలోఁగలవు, కాన, సముద్రరూపమైన శరధి ప్రార్థింపబడెను.

శర, శరాసన, శరధులు మూఁడును "త్రిపుటి" త్రిపుటియే ప్రకృతి. కావునఁ బురుషుఁడగు శివునితోఁబాటు ప్రకృతియును భక్తునిపట్ల, శాంతముగా నుండవలెనని గావించిన ప్రార్థన ఇందు సూచింపఁబడెను.

పురశ్చరణము :—

దేశమును కాలింపు నృపాలుఁడు తన దేశమందలి దుర్భిక్షమును నివారింపుటకై పై మంత్రమును జపించి, తిలగుడమిశ్రితమైన చరువుతో హోమము చేయవలెను. పైవిధమునచేసినచో దేశము సుభిక్షమగును.

పై మంత్రార్థముగల ఈ శ్లోకమును జపించి, శివుని ధ్యానించుట మంచిది.

ధ్యానము :

శ్లో॥ ధ్యాయేద్దేవం సుస్మితం స్యందనస్థం।
దివ్యాసార్థంతేజసాదీప్యమానం।
ఇష్వేష్వాసాలంకృతాభ్యాం కరాభ్యాం।
హరాకారం స్తూయమానం సురాద్యైః॥

తాత్పర్యము :

ఇందు రుద్రుడు హరాకారుడుగా వర్ణింపబడెను. ఆతడు దేవి సహితుడై, స్యందనమునందుండెను. చిఱునవ్వు మోము గలవాడై, దివ్యతేజంబున వెలుగుచుండెను. ఆతని హస్తములు శరశరాసనములతో నలంకరింపబడెను. ఆతడు దేవతాదులచే స్తుతింపబడుచుండెను. అట్టి దేవుని ధ్యానింపవలెను.

విశేషము :

రుద్రుడు పురుషుడు. ఆతని హస్తములందలి శరశరాసనసంఘము ప్రకృతి స్వరూపములు. నారాయణరూప శరధరుడగుటచే, శివకేశవ తేజంబులు ఏకాకారముగానున్నవన్నమాట. మంత్రమందలి "ఇషుః, ధనుః, శరవ్యా" అనుపదముల భావము శ్లోకమందలి "ఇష్వేష్వాసాలంకృతాభ్యాం" అను పదముచే సూచింపబడెను. హరాకారుడైనను శివుడు సుస్మితుడై యుండెనని వర్ణించుటచే ఆతని శరశరాసన సంఘము శివములు, అనగా శాంతములై యున్నవని తెలియుచున్నది. మంత్రమందలి "మృడయ" అను పదమందలి భావము శ్లోకమందలి "స్తూయమానం" అను పదముచే సూచింపబడెను. సుఖము చేకూర్చుమనియేకదా, భక్తులు శివుని స్తుతింతురు. పైవిధమున మంత్రభావము ఇమిడియుండుటచే ఈ శ్లోకము జపార్హమని తెలియుచున్నది.

3వ మంత్రము :

యాతే రుద్ర శివాతనూరఘోరాపాపకాశినీ,

తయా నస్తనువా శన్తమయా గిరి శంతాభిచాక శీహి॥ ఇతి

అర్థము :—

"రుద్రోవా ఏషయదగ్నిః" అను శ్రుతిలో శివునకు, శరీరద్వయ మున్నట్లును, అందొకటి "ఘోర" రెండవది "శివ" అను నామములతో ఒప్పుచున్నట్లు తెలియుచున్నది. హింసించు శరీరము ఘోరనామకము. అను గ్రహించు శరీరము శివనామకమని తెలిసికొనవలసియున్నది. హేరుద్ర = ఓ శివ!, తే = నీ యొక్క, యాతనూః = ఏ దేహము, శివా = అనుగ్రహించునో అది అఘోరా = అఘోరనామముకలది అనగా శివయైనది. ఏ శరీరము, అపాపకాశినీ = పాపమును బ్రకాశింపఁజేయదో, అనగాఁ బాపపరిహారకమో, అ శరీరము ఘోరనామకమైనది. హేగిరిశన్త = కైలాసగిరియందుండి, ప్రాణు లకు సుఖముచేకూర్చువాఁడా! శంతమయా = అతిశయముగా సుఖముచేకూర్చు, తయా = అ, తనువా = శరీరముతో, నః = మమ్ములను, అభిచాకశీహి = సుఖములతో, బ్రకాశించువారిగాఁజేయుము.

తాత్పర్యము :—

సా. భా. :— రుద్రోవా ఏషయదగ్నిస్తస్యైతేతనువౌ, ఘోరాన్యా శివాన్యేతి "అను సూక్తిలో రుద్రుఁడు అగ్నిస్వరూపుఁడు. అతనికి, "ఘోరా, శివా" అను రెండు శరీరములుగలవు. అని చెప్పఁబడెను. కావున శివునకు రెండుదేహము లున్నట్లుతెలియుచున్నది. అందు మొదటిది ఘోర, అనగా హింసించునది. రెండవది శివ, అనగా అనుగ్రహించునది. అని తెలియుచున్నది

ఓ రుద్రుఁడా! మమ్ములను అనుగ్రహించు నీ శివమను శరీరము మా పట్ల, అఘోరమై అనగా అహింసాత్మకమై యుండుఁగాక. ఆ నీశరీరము మా పట్ల, హింసారూపమైన, అనిష్టమును బ్రకాశింపఁజేయకుండునుగాక. ఇట పాపమనగా హింసారూపమగు అనిష్టము ఓ పరమశివా! నీ శరీరము మమ్ములను స్వయముగా హింసింపకుండుటయే కాదు. పరుల వలన ఏ యనిష్టము కలుగనీయక, కాపాడవలెను. మమ్ములెవరును హింసింపకుండ కాపాడవలెను. మాకేపాపములు అంటనీయక, కాపాడవలెను. మాలో నేవేని పాపములు, లోపములును ఉన్నచో, తొలిగింపుము. వానిని బహిర్గతములు కానీయకుము అని మేము నిన్ను ప్రార్థించుచున్నాము.

శం = సుఖం తనోతీతి-శంతమ్; అనగా సుఖమును జేకూర్చునదియని యర్థము. ఓ దేవా! నీవు కైలాసగిరియందుండియే, నిత్యము ప్రాణులకు సుఖము చేకూర్చువాఁడవు. కావున నీవు గిరిశంతుఁడను నామముకల్గెను.

ఓ గిరిశంతా! అత్యంత సుఖకారిణి యగు నీ శరీరముతో, మమ్ములను బ్రకాశవంతులఁ గావింపుము. చల్లని నీ తేజస్సు, మాపైఁ బడినచో మేము సుగాంతివంతులము కాఁగలము అని ప్రార్థించెను.

భ. భా. భాష్యము:— పై మంత్రమునకు గార్గ్యుఁడు ఋషి. శంభువుదేవత స్వరాడనుష్టుప్పులు ఛందస్సులు శివుని శాంత శరీరము సాయుధము, నిరాయుధమని ద్వివిధముగా వర్ణింపఁబడెను. అయ్యా! నీ శరీరము అభయము హేతువు. అంతేకాదు. అఘోరమైనది. భయమునే కాదు, స్వపర భయహేతువులను సైతము తొలగించు శక్తి దానికిఁగలదు. కావుననే నీ దేహమును, "శివా, అఘోరా" అని మేము కొనియాడుచున్నాము. పాపమనగా వ్యసనము, దుఃఖమున్నచోట మాపైఁగల దుఃఖమును తొలగించుటయే కాదు. దుఃఖహేతువులైన మావ్యసనములను సైతము, వ్యక్తము కానీయక కాపాడుము తండ్రీ! వ్యసనములు పైబడినచో సంఘములో మాకు మతి

గౌరవము ఉండదుగదా! నీవు పాప వినాశహేతు భూతుఁడవుగదా! చేయు పాపములను హరించి, పాప ఫలములను మా కంటనీయకుమి తండ్రీ! నీ నామము స్మరించినంతనే, మాకుఁగల ఆగామి సంచిత ప్రారబ్ధకర్మలు నశించు నను నమ్మిక, ఆశ మాకుఁగలవు. నీవు నిరతిశయానంద స్వభావుఁడవు. కావున నీశంతను శరీరము మర్త్యులకు అతిశయ సుఖము నొసఁగుగాక. మఱల మఱల మమ్ములను గాంతివంతులఁగావింపుము. నీయనుగ్రహ దృష్టి మాపైఁ బ్రసరింపఁజేయుము.

గిరిశంతుఁడనగాఁ గైలాస గిరిపై నుండి ప్రాణులకు సుఖము కలుగఁ జేయు వాఁడనియేకాదు. గిరి యనగా మేఘము. అందుండి సత్యము వర్షింపఁ జేయుచుఁ బ్రాణులకుఁ బర్జన్య రూపమున సుఖశాంతులను జేకూర్చుచున్నాఁడు.

"అన్నాద్భవన్తి భూతాని పర్జన్యాదన్న సంభవః
యజ్ఞాద్భవతి పర్జన్యః"

అను గీతాసూక్తిని బరిశీలించినచో, అన్నమైన బ్రహ్మ నుండి భూతములుద్భవించినవి. పర్జన్యుని వలన (మేఘము వలన) ఆహారరూపమైన అన్నముద్భవించినది, యజ్ఞ స్వరూపుఁడైన విష్ణువు నుండి పర్జన్యుఁడుద్భవించెననియుఁ దెలియుచున్నది. విష్ణువునుండి యేర్పడిన పర్జన్యుఁడే, విష్ణువుచే జన్మింపబడిన భూతములను గాపాడుచున్నాడన్నమాట. "కారణగుణాః కార్యే సంక్రమన్తి" అనగాఁ గారణ గుణములు కార్యమునందు సంక్రమించునని యర్థము. ఇటుఁ గారణుఁడైన విష్ణువు యొక్క గుణములు కార్యమైన పర్జన్యునియందు సంక్రమించినవి. ఆగుణములు రక్షణక్రియయందుఁ బొడసినవి. క్రియాశక్తి సంపన్నుఁడైన విష్ణువే జ్ఞానశక్తి సంపన్నుడైన శివుఁడాయెను. ఆశివుఁడే పర్జన్యుఁడై వర్షించి, సస్యములఁబెంచి, ఆహారమొసఁగి, ప్రాణులను గాపాడుచున్నాడని తెలియుచున్నది.

అంతేకాదు, గిరి యనగా వాక్కు అనియర్థము. వేదరూపమైన వాక్కు నందు శివుఁడు అర్థరూపమున నుండి ప్రాణులకు సుఖమును జేకూర్చుచున్నాడు.

వేదరూపమైనవాక్కు అనగా "తత్త్వమసి" వాక్యముచేఁ దెలియు బ్రహ్మ పదార్థము. అదిమూల ప్రకృతికి ఆధారము. దానినుండి (1) భూమి, (2) నీరు (3) అగ్ని, (4) వాయువు, (5) ఆకాశము, (6) మనస్సు, (7) బుద్ధి, (8) అహంకారము, అనెడి అష్టప్రకృతులువెలసినవి. వానినుండీ జగత్తు ఏర్పడినది. ఈ విషయమే

"భూమిరాపోఽనలో వాయుః ఖం మనో బుద్ధిరేవచ।
అహంకార ఇతీయంమే భిన్నాప్రకృతిరష్టధా।
అపరేయమితస్త్వన్యాం ప్రకృతింవిద్ధిమేపరాం।
జీవభూతాం మహాబాహో యయేదంధార్యతేజగత్॥"

అను గీతాసూక్తివలనఁదెలియుచున్నది. ఈ మూలప్రకృతి సహిత పురుషుఁడే రుద్రుఁడు. ఆతడే లోకకల్యాణహేతువు. ఈ విషయమునే కాళిదాస మహాకవియుఁదనరఘు వంశకావ్యమున-

"వాగర్థావివసంపృక్తౌ వాగర్థప్రతిపత్తయే।
జగతఃపితరౌవందే పార్వతీ పరమేశ్వరౌ॥

అను పద్యమున "వాగర్థ" పదముచే వ్యక్తపఱచినాడు. ఇందలి వాక్పదముచే శివుఁడును, అర్థపదముచేఁ పార్వతియును సూచింపఁబడిరి. వారిద్దఱియొక్క అవినాభావసంబంధరూపమగు అర్ధనారీశ్వరత్వమే సంపృక్తపదముచే సూచింపఁబడెను. వారేజగత్పితరులై లోకసుఖము చేకూర్చుచున్నారన్నమాట

ఇంతేకాదు. ఈ మహారుద్రుఁడే ప్రణవమైన "ఓంకారమున" నుండి, ధ్యేయరూపమున, నిరతిశయ బ్రహ్మానంద రూపసుఖముచేకూర్చుచున్నాడు. ఓంకారము, విశ్వతైజసప్రాజ్ఞులసమష్టిరూపము. త్రిమూర్త్యాత్మకము. ఈ విష

యము ఇంతకుముందు వివరింపఁబడెను. "హరి, రామ" అను రెండుపదములును ఓంకారములే. ఓంకారపవిత్రము శివలింగపురాణములందు, వాల్మీకి రామాయణమున, వివరింపఁబడెను. ఓంకారధ్యానముచేఁ గల్గునదేఆనందము. శివరామవిష్ణురూపములను గన్నులారఁజూచుచు, వారిచరిత్రలనేపఠించుచు, ఆలకించుచు, తదేకధ్యానముననుండిరేని, అట్టిభక్తులకుఁదప్పక,మోక్షానందము లభించును. మార్కండేయుఁడు, హనుమంతుఁడు, ప్రహ్లాదుఁడు, మున్నగు వారెల్లరును ఓంకారోపాసకులే. ఇట్టితత్త్వధ్యానమునకే, జ్ఞానమార్గము, తపోమార్గము, యోగమార్గము, కర్మమార్గము, భక్తిమార్గము మున్నగు మార్గములు తోడ్పడుచున్నవి. ఆయా మార్గముల నాశ్రయించుభక్తులకు, ఓగిరిశంత! నీ శాంతతనువుతోఁ గ్రొత్తశోభచేకూర్పుము; అని గావించినప్రార్థన ఇందుసూచింపఁబడెను.

పురశ్చరణము :-

పై మంత్రముతో గోశాంతిచేయవలెను. గోవులసాలమధ్యభాగమున ఒకమూరెడుపరిమాణముగల, అగ్నికుండమునునిర్మింపవలెను. అందు అగ్నిని బ్రతిష్ఠించి, దానిలో అపామార్గసమిధలను (ఉత్తరేణిసమిధలను) దధిమధుఘృతములలోముంచి, పదివేలసంఖ్యతో హోమముచేయవలెను. ఈ మంత్రముతోడనే మఱొక గోశాంతిని జేయవచ్చును. ఎట్లన?

బ్రాహ్మణులచే అభిమంత్రితమైన ఘటజలమును, సుగంధద్రవ్యములతోనింపవలెను. పిమ్మట పైమంత్రమును, నూరువేలుజపించి, ఆ నీటిని ఆవులపై జల్లవలెను. పిమ్మట పైమంత్రార్థముగల శ్లోకముతో మహాదేవుని ధ్యానింపవలెను.

ధ్యానము:-

శ్లో॥ స్మేరాననం చంద్రకళావతంసం
గంగాధరం శైలసుతాసహాయం।
త్రిలోచనం భస్మభుజంగ భూషణం
ధ్యాయేత్పశూనాం పతిమీశితారమ్॥

తాత్పర్యము :-

ఇందు మహాదేవుడు గోశాంతి కరమహాంతముగాఁ బశుపతిగా వర్ణింపబడెను. గంగాధరుఁడైన శివుని శిరంబునఁ జంద్రకళ చూడామణిగానుండెను. అతనిమోము చిఱునవ్వుతో నిండియుండెను. అతనికిఁ బర్వత పుత్రికయైన పార్వతితోడుగా నుండెను. అతడు ముక్కంటియై భుజగభూషణుఁడై విరాజిల్లెను, అతడే పశువులకు అనగా జీవులకెల్ల పతియగు! అని ధ్యానింపవలెను.

విశేషము :

ఈ మంత్రమునఁ జెప్పఁబడిన "ఘోర" "శివ" అను రెండు శరీరములును పార్వతిగా, గంగగారూపొంది, ఆ పరమశివునే అంటిపెట్టుకొని యున్నవి. గంగా పార్వతీ సహితుఁడైన శివుఁడు ఇందుఁ జక్కగా వర్ణింపఁబడెను. అపమృత్యు పరిహారమునకై ధ్యానింపఁబడు దుర్గయే, ఇందలి శైల సుతయని తెలిసికొనవలెను. ఇట వర్ణింపఁబడిన గంగయే, అపాపకాశినియని తెలిసికొనవలసియున్నది. ఇట భక్తులే పశువులుకాగ శివుఁడు పశుపతిగా వర్ణింపఁబడెను. ఇట గోశాంతియనగా భూశాంతియనియు దెలిసికొనవలసియున్నది.

4వ మంత్రము :

యామిషుంగిరి శన్త హస్తే బిభర్ష్యస్తవే।

శివాంగిరిత్ర! తాంకురు మాహిగ్ంసీః పురుషంజగత్॥

అర్థము

హే గిరిశన్త = ఓ రుద్రుఁడా! యాం = ఏ, ఇషుం = బాణమును, అస్తవే = శత్రువులపైఁ జిమ్ముటకు, హస్తే = చేతియందు, బిభర్షి = దాల్చుచున్నావో, హేగిరిత్ర = ఓ కైలాసగిరిని రక్షించువాఁడా!, తాం = ఆచేతఁదాల్చిన బాణమును, శివాం = మాపట్ల శాంతమైనదిగా, కురు = చేయుమా; పురుషం = మాదగుమనుష్యజాతిని, జగత్ = మనుష్యవ్యతిరిక్తమైన స్థావర జంగమ ప్రపంచమును, మాహింసీః = హింసింపకుము.

తాత్పర్యము :—

సా. భా. :— ఓగిరిశంత! రుద్ర! వైరులపైఁ జిమ్ముటకు, నీవుచేత బాణమును దాల్చితివి. కైలాసగిరిని, పాలించు ఓ రుద్రుఁడా! శత్రువులను శిక్షించుటకుఁ జేతఁ దాల్చిన నీయాబాణమును, మాపైఁ జిమ్మక, దానిని శాంతముగలదిగా నుంచుము. పురుషులమగు మమ్ములను, మనుష్యవ్యతిరిక్తమై, స్థావరజంగమములతోనిండిన యీ జగత్తును హింసింపకుము తండ్రీ అని ప్రార్థించెను.

భ. భా. వ్యాఖ్యము:— పై మంత్రమునకు గౌతముఁడు ఋషి గోషాముఁడని కొందఱందురు. రుద్రుఁడుదేవత. అనుష్టుప్పు ఛందస్సు.

త్రిపురాసురసంహారసమయమున, శివుఁడు దాల్చిన ఘోరతనువు "యామిషుంగిరిశంత" "శివేనవచసాత్వా" అను రెండుమంత్రములచేస్తుతింపఁబడి, ప్రసన్నమూర్తిగామార్పఁబడెను. ఇట "త్రిపుర" పదమునకుఁ త్రిపురుఁడను రక్కసుఁడేకాక, వేరొకయర్థమునుగలదు. అదేమన! "పురమేకాదశద్వారమ్" "నవద్వారేపురేదేహే" అను మంత్రములననుసరించి, పురశబ్దమునకు దేహమనియునర్థముకలదు. అపక్షమునఁ త్రిపురములనగా మూఁడుదేహములని యర్థము. అవియే "అండాండ, పిండాండ, బ్రహ్మాండము"లనెడి ప్రకృతి దేహములు స్థూలసూక్ష్మకారణదేహములును బైత్రిపుటితోఁబాటు ఒక త్రిపుటియే అవి బ్రహ్మసృష్టిలోఁ బ్రకృతిదేహములు. అవి మాయాప్రభావముచే, విజృంభించి, పురుషుఁడైన పరమాత్మచే ఉపసంహరింపఁబడినవి. అండాండాదుల సంహారమునకు బాణమేలయనగా. అందు అసురసంపదకుఁ జెందిన రక్కసులెందఱోకలరు. వారందఱిని, లయముగావింపవలసిన బాధ్యత మహాదేవునిది. అందుచే అతఁడు సోమరూపమైన శరమును జేతఁదాల్చి, వారందఱిని హతమార్చెను. అట్టి శరమును భక్తులమగు మాపై విడువక, దానిని శాంతింపఁజేయుము. అని శివుడు ప్రార్థింపఁబడెను.

"అస్తవే" అనుపదమునకు వైరులవిషయమున అనియర్థము. దేవతల ప్రార్థనచే హస్తవ్యస్తైన రక్కసులపైఁ జిమ్ముటకు మహాదేవుఁడుచేతిలో శరము దాల్చెను. దేవరాక్షస సంఘర్షణము సృష్ట్యాదినుండియుగలదు. ఆదేవరాక్షసుల సంపదలుగీతలో 16 వ అధ్యాయమున చక్కగా వివరింపఁబడినవి. దానిని బరిశీలించినచోఁ బ్రతిజీవియందును దైవాసురసంపదలుగలవు. వానిసంఘర్షణము నిత్యము జరుగుచునేయున్నది. అట్టి సంపదలలో రాక్షసంపదనణంచుటయు, దైవీసంపదనువృద్ధిచేయుటయును చిత్తశుద్ధియవసరము. అట్టి చిత్తశుద్ధికిఁ బ్రాణాయామప్రక్రియ పరమసాధనము. ప్రాణాయామప్రక్రియలో "ఇళాపింగళాసుషుమ్నా" నాడులకుఁజెందినప్రక్రియపరమోత్కృష్టము. వానిలో నొకటి సోమదేవతాకమైన నాడి. ఆదియే శివునిచేతిలోని సోమరూపశరముచే

సూచింపఁబడినది. అట్టి శరమును మాపట్ల శక్తినొసఁగునదిగా నియోగింపు మని శివుఁడు ప్రార్థింపబడెను.

నీ భృత్యులందఱును సాధువులే. కావున వారిని గాపాడుము తండ్రీ! నీ సృష్టిలోఁ బురుషులతోఁబాటు జంగమప్రపంచమునఁ జేరుగోమహిష్యాదు లునుగలవు. అవియే మంత్రమందలి "జగత్పదముచే" సూచింపఁబడినవి. అట్టి జగత్తును సైతము రుద్రా! హింసింపకుము. దానిని సాధుజనుల కనుకూల ముగా నుంచుము. జగంబున జంగమములతోఁబాటు స్థావరములైన వృక్షల తాదులునుగలవు. అవన్నియు ఓషధులకోటిలోఁజేరును. "ఓషధీభ్యోఽన్నమ్" అను శ్రుతిలోఁ జెప్పినట్లు అవి జంగమ ప్రపంచమునకుఁగావలసిన యన్నము నొసంగును. వాటికన్నిటికిని ప్రభువు సోముఁడు. అతఁడే వృక్ష లతాదులను బెంచువాఁడు. అట్టి సోముఁడు నీచేత "ఇషు" రూపముననుండెను. కావున ఆ సోమరూప శరముతోఁ బురుషులను జగత్తును గాపాడుము తండ్రీ! అని రుద్రుఁడు ప్రార్థింపఁబడెను.

ఇట "గిరిత్ర" శబ్దమునకు అర్థము కైలాసగిరియందు నివసించుటచే దానిని మన్నించి కాపాడువాడని చెప్పుదురు. అంతేకాదు, ప్రకృతి కనుకూల ముగా వర్షింపజేయుటకై రుద్రుఁడు గిరియైన మేఘముననుండి లోకమును గాపాడుచున్నాడు. కాన అతనికి "గిరిత్ర" అను పేరు సార్థకమాయెను. గిరి సదృశ రథమును గాపాడువాఁడనియు గిరిత్ర పదమునకు అర్థము కలదు. గిరి యనగా రథము. దాని యవయవములే దేవతలు. వారిని గాపాడువాడు కావున రుద్రుఁడు గిరిత్రుఁడాయెను. త్రిపురాసుర సంహారమున శివునకు భూమి రథమాయెను. భూమి ప్రకృతి స్వరూప. ప్రకృతియందలివారే దేవతలు కాన, వారు రథావయవములైరి. అందుచేఁ బ్రకృతి ప్రకృత్యంగముల రక్ష ణము శివునకవశ్య కర్తవ్యము.

అంతేకాదు. "గిర్" అనగా వాక్కు వాక్కులను రక్షించువాఁడుకొన గిరిత్రుఁడాయెను. "పరా, పశ్యంతి, మధ్యమా, వైఖరీ" అనివాక్కులు నలు విధములు. వాక్కు వికారములే విద్యలు. విద్యలనొసఁగువాఁడు, విద్యలకు నిధి, దక్షిణామూర్తి స్వరూపుఁడైన మహాదేవుఁడు. అతఁడు భక్తులకు యథాభి ప్రేతముగా విద్యలనొసఁగును. సోమకాసురుఁడు, వేదాదివిద్యలనెల్ల అపహరింపగా, మునులెల్లరు మూగలై శిష్యులుగా నిల్చియుండ, యువకుఁడు, వటవిటపి సమీపవాసియు, విద్యానిధియునగు, దక్షిణామూర్తి, వారికి వాక్కులను విద్యల నొసఁగెనని

"వృద్ధాశ్శిషా గురుర్యువా"
"వటవిటపిసమీపే భూమిభాగేనిషణ్ణం
సకలమునిజనానాం జ్ఞానదాతారమారాత్ ।
త్రిభువనగురుమీశం దక్షిణామూర్తిదేవం ।
జననమరణదుఃఖచ్ఛేద దక్షంనమామి"

అను సూక్తులవలనఁ దెలియుచున్నది. అట్టి మహామహిమసంపన్నుఁడైన శివుఁడం తన శరంబున స్థావరజంగమాత్మక ప్రపంచమును హింసింపక, రక్షిం వలసినదిగా మహాశివుఁడు ప్రార్థింపఁబడెను.

5వ మంత్రము :

"శివేనవచసాత్వా గిరిశాచ్ఛావదామసి ।
యథానస్సర్వమి జ్జగదయక్ష్మగ్ంసుమనా అసత్"

అర్థము :—

హేగిరిశ = కైలాసవాసివైనశివా! త్వా = నిన్ను అచ్ఛా = పొందుటకు, శివేన = మంగళకరమైన, స్తుతిరూపమైన, వచసా = వాక్కుతో, వదామసి = ప్రార్థించుచున్నాము. యథా = ఏ ప్రకారమున, నః = మాదగు, సర్వం

ఇత్ = సమస్తమైన, జగత్ = జగంబును, మనుష్యపశ్వాదికమైన జంగమ జాతమంతయును, అయక్ష్మ = రోగరహితమును, సుమనాః = చక్కని మనస్సుతోఁగూడి నదియును, అసత్ = అగుగాక.

తాత్పర్యము :-

సా. భా:— మహాశివ! నీవు కైలాసమున నివసించుచున్నావు. నిన్ను జేరుటకు మంగళకరమైనస్తుతులొనర్చుచు, ప్రార్థించుచున్నాను. మాదగు ఈ సర్వజగత్తు, మనుష్యపశ్వాది జంగమములతో నిండియున్నది. ఈ జంగమ ప్రపంచమునీరోగమై సౌమనస్యసంపన్నమగునట్లుఁ గావింపుము తండ్రి !

భ. భా. భాష్యము:— పై మంత్రమునకు గౌతముఁడు ఋషి. రుద్రుఁడు దేవత. అనుష్టుప్ ఛందస్సు.

ఇందలి గిరిశశబ్దమునకుఁ గైలాసగిరియందు శయనించువాఁడను నర్థము సుప్రసిద్ధమైయున్నగి. అంతేకాదు గిరికి = మేఘమునకు ఈశుఁడనియుఅర్థము గలదు. పృషోదరాదిగణమునఁ జేరుటచే "గిరీశ" అనునది "గిరిశ" అను పదముగామారినది. "పర్జన్యోవర్షతి" అనుశ్రుతిచే నీటిని వర్షించువాఁడు పర్జన్యుఁడని తెలియుచున్నది.

"ధూమజ్యోతిస్సలిలమరుతాం సన్నిపాతఃక్వమేఘః" అను కాళిదాసకృత మేఘసందేశసూక్తిచే "ధూమము, అగ్ని, నీరు, గాలి" అను నాల్గింటికలయికచేఁ బర్జన్యము ఏర్పడునని తెలియుచున్నది. పై నాల్గింటిలో అగ్నిజలవాయువులు మూడును శివునియష్టమూర్తులలోఁ జేరినవి. కాన గిరికి = పర్జన్యునకు ఈశుఁడని చెప్పుట సమంజసముగానున్నది. జగత్సంహారకర్తయగు శివుని మూర్తులగుటచే సర్వకాలము ప్రకృతిలో విజృంభించు, అగ్నిని, నీటిని, గాలిని, అరికట్టుట విజ్ఞానవేత్తలకును అశక్యమే, అగ్ని జీవులహృదయమందు "జఠరముగా" సముద్రమున "బడబగా", అటవులందు "దావము"గా, మేఘములందు "విద్యుత్తు"గాఁ గానవచ్చుచున్నది. అది అణుస్వరూపము. దానినరికట్టుట,

రుద్రునికిఁ దక్కయేరికినిశక్యము కాదు. కావుననే రుద్రుని స్తుతించి, అగ్నిప్రమాదమునరికట్టుకొనుట ముఖ్యము. శివుఁడు అణుస్వరూపుఁడు. అగ్నిఅణుస్వరూపము. అణువును అణుపుతప్ప, వేరొకటి చల్లార్పలేదు.

"అణోరణీయాన్ మహతోమహీయాన్
ఆత్మాస్యజంతోర్నిహితోగుహాయాం।
తమక్రతుః పశ్యతివీతశోకోధాతుః
ప్రసాదాన్మహిమాన మాత్మనః"

అను శ్రుతి పై విషయమునే వ్యక్తముసేయుచున్నది. అగ్నినిఁజల్లార్చుటకు జలమవసరము. అట్టి జలముకూడ శివునిమూర్తియే. జలముగంగారూపమున, శివజటాజూటమునఁగలదు. అందుచే శివుఁడు గంగాధరుఁడాయెను. అగ్నియు జలమునుండియే ఉద్భవించునను, సంగతి "అప్సుజ్యోతిః ప్రతిష్ఠితమ్" అను శ్రుతివలనఁదెలియుచున్నది. పై విషయమునే కాళిదాసమహాకవియు "నప్రభాతరళం జ్యోతిరుదేతివసుధాతలాత్" అను శాకుంతల సూక్తిలో నిరూపించినాడు. ఎట్లన? ప్రభాతరళమైనజ్యోతి (విద్యుచ్ఛక్తి) వసుధాతలమునుండి (భూమినుండి) పుట్టదు. నీటినుండిపుట్టును; అనిసూచించినాడు.

శివమూర్తియైన జలముకూడ శివమూర్తియైన అగ్నినుండియేపుట్టును, అను విషయము, "ఆకాశాద్వాయుః, వాయోరగ్నిః, అగ్నేరాపః, అనుశ్రుతివలనను, జ్యోతిష్యాపః ప్రతిష్ఠితాః" అనుశ్రుతివలనను తెలియుచున్నది. కావున జలప్రమాదము అగ్నివలనను, అగ్నిప్రమాదము జలమువలనను ఉపశమించునే కాని, వేరొకదానిచే ఉపశమింపవు. కావున జలాగ్నిప్రమాదములురెండును, శివునిచే దప్ప, వేరొక్కనిచే నివారింపఁబడవు.

పర్జన్యనిర్మాణసాధనములలో నొకటగువాయువుకూడ శివునియష్టమూర్తులలోనొకడైయున్నారు. వాయువుజలాగ్నులకుఁదోడై, ప్రకోపింపఁజేయుటయేగాక తానునుజలాగ్నులచేతనే ప్రకోపించును. జలాగ్నులలో

వాయువు కలదనువిషయము "ఆకాశాద్వాయుః" అను శ్రుతివలనఁ దెలియు చున్నది. ఈనాటి విజ్ఞానశాస్త్రపరిశోధకులుకూడ, అగ్నిలోఁగలవాయువే, ధూమరూపమున వెలువడుచున్నదని చెప్పుచున్నారు. వాయువికారమే ధూమము, ధూమాగ్ని జలవాయుసంయోగమే పర్జన్యము. పర్జన్యప్రభువే రుద్రుఁడు. ఆ రుద్రుఁడే ఈ మంత్రమందలి "గిరిశ" శబ్దముచే నిరూపింపఁ బడెను.

గిరిశపదము నకు వాక్కులకుఁ బ్రభువనియు అర్థముకలదు. రుద్రుఁడు వాక్పతి. అంతేకాదు. వేదములకునుబతియే. కావుననే శివుఁడు, వేదములన్ని యును అపహరింపఁబడినసమయమున దక్షిణామూర్తియై విద్యలెల్లనొసఁగెనని ఇంతకుమున్నే వ్రాసియుంటిని.

గిరియనగా వేదములకు మూలమైన ప్రణవము. దానికిని మహాదేవుఁడే ప్రభువు. శివునకుఁగేశవునకును ఉపాసనలో, సృష్టిరక్షణకార్యములలో భేదము కలదుకాని వాస్తవికముగాభేదములేదు. ఈ విషయమునే శివాయ విష్ణు రూపాయ, శివరూపాయ విష్ణవే. "అను సంధ్యావందనసూక్తి నిరూపించు చున్నది. దీనినాధారముగాఁగొనియే, కవిబ్రహ్మతిక్కన, హరిహరాద్వైతమత మును స్థాపించి, మతకలహములనడంచినాడు. ఆ విషయమునే ఆంధ్రవిరాట పర్వారంభమున.

"శ్రీయనగౌరినాఁబరగు చెల్వకుచిత్తమువల్లవింపఁగ।
ధ్యాయితమూర్తియై హరిహరంబగురూపముదాల్చి విష్ణురూ
పాయనమశ్శివాయయనివల్కెడి భక్తజనంబు వైదిక
ధ్యాయితకిచ్చమెచ్చుపరతత్త్వముఁ గొల్చెదనిష్టసిద్ధికై."

అను పద్యమునందు ఇమిడ్చిచూపినాడు.

ఇంతయేల "హరిహర" పదముల యర్థమును గమనించితిరేని, ఏమి యును భేదముకానరాదు. కావున శివసహస్రనామములెల్ల విష్ణుపరముగాను, విష్ణుసహస్రనామములెల్ల శివపరముగాను జెప్పవచ్చుననుఊహపొడముచున్నది

పరికింపగా "ఓంకారమునకు," "హరిపదమునకు," శ్రీకారమునకును భేదములేదు. అందుచేతనే వేదమంత్రోచ్చారణారంభమున "శ్రీగురుభ్యోనమః హరిఓమ్" అని పల్కెదరు. పైమూడింటిని ప్రణవమనియే పెద్దలుచెప్పుదురు. ప్రణవమునకు ప్రభువగుటచే ప్రభుశక్తులన్నియును ప్రణవమున గలవన్న మాట. ఇదియే ఇందలి విశేషము.

అప్పరమశివుని, శివవచస్సులతో శిష్టులును, భక్తులును స్తోత్రము చేయుదురు. మహాదేవుని గుణసంకీర్తనపరము లైన వాక్కులన్నియును గల్యాణకరములే. అవన్నియును స్తోత్రరూపము లే. వాక్కులు రెండురకములు. (1) శివములు (2) అశివములు, అని. అశివములునరక హేతువులు. శివములు శుభంకరములును, ముక్తిదాయకములును. అట్టి శివవచస్సులే (1)పరా (2) పశ్యంతీ, (3) మధ్యమా, (4) వైఖరీ అని నలువిధములు గానున్నవి. వీనిలో "పరా, పశ్యన్తీ," అనువాక్కులురెండును ముక్తిదాయకములు. శివంకరములైన వాక్కులతో స్తోత్రముచేయుట, మానసిక, శారీరిక వాఙ్మయ తపస్సులు మూడింటిలో వాఙ్మయతపస్సునకు జెందును. ఆ విషయమే

"అనుద్వేగకరంవాక్యం సత్యంప్రియహితంచయత్ ।
స్వాధ్యాయాభ్యసనంచైవ వాఙ్మయంతపఉచ్యతే॥

అను గీతాసూక్తిలో వివరింపబడెను. ఎట్లన? వాక్కులు ఉద్వేగము కల్గింపరాదు. సత్యములై, ప్రియములైయుండవలెను. అవి స్వాధ్యాయాభ్యసనమునకు పయోగపడవలెను. ఇట్టి వాక్కులన్నియు శివవచస్సులేయగును.

"ఐశ్వర్యమీశ్వరాదిచ్ఛేత్" అనుసూక్తిలో ఈశ్వరునినుండి, ఐశ్వర్యమును గోరవలెననికలదు. ఈశ్వరుడుసమగ్రైశ్వర్యగుణసంయుక్తుడు అందుచే ఐశ్వర్యకాంక్షి, ఈశ్వరుని శివవచస్సులతో స్తోత్రముచేయవలెను.

"ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్" అనుసూక్తిలో భాస్కరునినుండి ఆరోగ్యమును గోరవలెననికలదు. అట్టి సూర్యుడు శివుని అష్టమూర్తులలో నొకడు. అను విషయము "సూర్యాచంద్రమసౌసోమయాజీచేత్యష్టమూర్తయః" అను

సూక్తిచేఁదెలియును. కావున సూర్యశివులశక్తులు సమానములు. అందుచే శివుఁడు సకల జగత్తులకు ఆరోగ్యప్రదుఁడు కావలెనని తలంచి, శివుని, శివ వచస్సులతో స్తోత్రముచేయుట మంచిది. అశివవచస్సులతో స్తోత్రముచేసినచో శివుఁడా గ్రహించును. ఈ విషయము మాత్వారుద్ర! చుక్రుధా మనయోభిర్మా దుష్టతీ వృషభమానహూతి" అను మంత్రమున రుద్రుడా! మమ్ములను, నీకోధపాత్రులఁ గావింపకుము. దుష్టవాక్కులతోఁ గావించు నమస్కృతులకు అగ్రహింపకుము; అని చక్కగా నిరూపింపఁబడెను. అందుచే శివవచస్సులతో నిన్ను స్తోత్రము చేయుదును; అనిభక్తుఁడు ప్రార్థించును

జగత్తు స్థావరజంగమాత్మకము. భార్యా పుత్రాదులు, పశుపక్ష్యాదులును జంగమకోటికిఁ జెందుదురు. వృక్షపర్వతాదులు స్థావరకోటికిఁజెందును వాటికన్నిటికిని రోగములుకలవు. ఓ రుద్రా! వాటినన్నిటిని దొలగించి, వృక్షసంపదను, పశుసంపదను, పర్వతస్థ వస్తుసంపదను, వృద్ధిచేయుము. మానవులను ఆరోగ్యవంతులఁ గానింపుము. నీవు మావట్ల శోభనమనస్కుఁడవగుట యేకాక, మాయందఱికిని సౌమనస్యమును, మనోనైర్మల్యమును జేకూర్పుము తండ్రీ!. మనస్సునకుఁ గలమలినత్రియమును దొలగించి, భక్తులమగు మాకుఁ జిత్తశుద్ధినిఁ జేకూర్పుము, అని మహారుద్రుఁడు ప్రార్థింపఁబడెను.

పునశ్చరణము :-

పై రెండుమంత్రములను 21 దినములు జపియించి, పునశ్చరణచేసినచో, అకాలమరణముతొలగును. రాజులు తమ రాష్ట్రవాసులను అకాలమరణమునుండి రక్షించుటకు, సిద్ధుఁడైన బ్రాహ్మణునిచే జపముచేయింపవలెను రాజులులేని యీరోజులలోఁ ప్రజాప్రభుత్వమే దేవాదాయశాఖాధిపతులను, శాసించి, వారిచే జపాదులుచేయించుటయుత్తమము. జపానన్తరమునఁ దిల వ్రీహి గోధూమయవలతోడను, దధిమధుఘృతములతోడను, లక్షహోమమును జేయించుట చాలమంచిది. తొమ్మిది దినము లదీక్షచే, ఉపద్రవనాశము

అష్టదినదీక్షచే అకాలమరణాదుల నిర్మూలనము జరుగును.

ధ్యానము :-

"సాంగ్రామికేణవపుషా ప్రవిరాజమానం।
దృప్యత్సురత్రయ తృణాశనిమందహాసం।
దైత్యాది ధక్షు మచలేశ్వరచాపపాణిం
ధ్యాయేత్ పురారి మమరౌఘ రథాధిరూఢమ్"

తాత్పర్యము :-

మహారుద్రుఁడు యుద్ధసన్నద్ధుఁడగుటచే అందుఁదగిన శరీరముతో శోభిల్లుచుండెను. గర్వించు సురత్రయమును దృణాశనులైన పశువులుగా భావించి, మందహాసమొనరించుచుండెను. దైత్యులను సంహరింపఁదలచి, పర్వతరాజైనమేరువునేచాపముగాఁ జేతఁదాల్చియుండెను. త్రిపురాసురునకు శత్రువై వానిని సంహరించెను. దేవసంఘమునే రథముగాభావించి, యధిష్ఠించెను. అని శివుని ధ్యానించెను. ఇందలి "దైత్య, అమర" అను పదములచే దుష్టులు, ఇష్టులును సూచింపఁబడిరి. దుష్టశిక్షణకు ఆయుధములు అవసరము కావుననే రుద్రుఁడు, చేతఁజాపమునుదాల్చి, రథారూఢుడై సాంగ్రామికవేషము దాల్చెను. పై మంత్రమందలి "ఇషుం, అయస్మగ్ం" అనుపదములకు, జెందినభావము "చాప, అమరౌఘ" అనెడి శ్లోకస్థ పదములచే సూచింపఁబడెను. సురలైనను దృప్తులైనచో హాస్యాస్పదులగుదురు. అదిసత్కార్యకాదు. కావుననే రుద్రుఁడు వారిని జూచి, మందహాసము చేసెననియు, హేయము గాఁ దలంచెనను విషయము "దృప్యత్సురత్రయతృణాశనిమందహాసమ్" అనెడి శివగత విశేషణము చే వ్యక్తమగుచున్నది.

6వ మంత్రము :

"అధ్యవోచదధివక్తా ప్రథమోదైవ్యోభిషక్ ।
అహీగ్శ్చసర్వాన్ జంభయన్ సర్వాశ్చయాతుధాన్యః"॥

అర్థము :—

హే రుద్ర! = ఓ రుద్రుడా! అందఱిలోన నీవే అధికుఁడవని చెప్ప బడుచున్నావు. కాన నిన్ను, అధివక్తా = అధివక్తవని, అధ్యవోచత్ = లోకము చెప్పెను, దేవానాంమధ్యే = దేవతలమధ్యను, ప్రథమః = నీవేముఖ్యుడవు, దైవ్యః = స్వయముగా దేవతలను పాలింప సమర్థుఁడవు, భిషక్ = ధ్యాన మాత్రముచే సర్వరోగములను ఉపశమింపఁజేయు వైద్యుఁడవు, సర్వాన్ = సమస్తమైన,అహీగ్ శ్చ = సర్పవ్యాఘ్రాదులను, సర్వాః = సకలమైన,యాతుధా న్యశ్చ = రాక్షసజాతులను, జంభయన్ = నశింపజేయువాడవును అగుచున్నావు

తాత్పర్యము :-

సా.భాష్యము :— మహాదేవా! మాయందఱిలో "నీతఁడే అధికుఁడని", నిన్నుద్దేశించి చెప్పుటచే నీవే అధివక్తవైతివి. దేవతలలో నీవే ప్రథముఁ డవు; ముఖ్యుఁడవుకదా! నీవు దైవ్యుఁడవు. అనగా దేవతలనెల్ల స్వయముగా పాలింప సమర్థుఁడవు. నిన్ను దలంచినంతనే సర్వరోగములునుపశమించును. కాన నీవు చికిత్సకుఁడవు. సర్వ సర్పములను, వ్యాఘ్రాదులను,సర్వరాక్షసు లను నశింపఁజేయువాఁడవుకదా! కావున మమ్ములను గాపాడుము తండ్రీ!

భ.భా భాష్యము :— పైమంత్రమునకుఁ గణ్వుడు ఋషి. శంభువు దేవత. అనుష్టుప్ ఛందస్సు. "నమస్తే రుద్రమన్యవ" అను మంత్రము మొదలు "శివేనవచసాత్వా" అను వరకుఁగల మంత్రము లైదును ప్రత్యక్ష కృతములు. ఈ మంత్రము మొదలు "నమోఅస్తు నీలగ్రీవాయ" అనువరకు గల మంత్రములు నాల్గును, పరోక్షకృతములు.

"బ్రాహ్మణాయాధిబ్రూయాత్" అను మంత్రమున బ్రాహ్మణునుద్దేశించి నీవధికుఁడవని చెప్పినట్లు కలదు. దానిని పరిశీలించినచో శివుఁడే దేవతలలో నెల్ల అధికుడని తెలియుచున్నది. ఈశ్వరుఁడష్టైశ్వర్యసంపన్నుఁడు. "అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తిప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము" అనునవి అష్టైశ్వర్యములు. శివుఁడష్టైశ్వర్యములను భక్తులకొసఁగఁగల సమర్థుఁడు. అందుచే భక్తులపట్ల శివుడు అధివచన స్వభావుడు. అధివచన సమ ర్థుఁడును. అతడు పశువులను అనగా జీవులను అధికారిగానుండి, శాసించి, పలుక సమర్థుఁడు కాన అధివక్త ఆయెను. ఈశ్వరుఁడాయెను. శివేతరులు అందఱును అనీశ్వరులే. వారు అధికులమని పల్కితిరేని హాస్యాస్పదులగుదురు.

పరమశివుఁడే సృష్టికిఁబ్రథముఁడు. ఈ విషయమే "అహమాదిర్హి దేవానామ్" అను గీతాసూక్తిలో అహంపదార్థమైన పరబ్రహ్మయే దేవులకెల్ల ఆదియైనవాఁడని చెప్పబడెను. "ఆదిదేవోమహాదేవః" అని విష్ణుసహస్రనామమున సైతము విష్ణుపరము గాఁ బేర్కొనఁబడెను. అపరబ్రహ్మయే ఇందుఁబేర్కొనఁబడిన రుద్రుఁడు. దేవభవుఁడు అనగా స్వయంప్రకాశమానుఁడై స్వయముగా వెలసినవాఁడు కానదైవ్యుఁడాయెను. లేకదేవుఁడైన పరమాత్మనుండి వెలసినవాఁడు కాన దైవ్యుఁడు ఆయెనని చెప్పవచ్చును. రుద్రుఁడే సృష్టిస్థితిలయ కార్యనిర్వహణకై, బ్రహ్మాండమున బ్రహ్మవిష్ణుమహేశ్వరరూపమున బ్రభవిల్లెను. కానదైవ్యుఁడాయెను. కూర్మోంగానీవసర్వశః" అను సూక్తిలో జీవితావసరములకై కూర్మము అంగములనెల్ల బైటఁబెట్టి, కార్యాన్తమునముడుచుకొనును. అట్టే పురుషుఁడు సృష్ట్యవసరమునఁ దనలోని ప్రకృతిని బైటపెట్టి, సృష్ట్యన్తము న దానిని దనలోనికిఁ గైకొనుచున్నాడు. అని చెప్పఁబడెను. దానిని గమనించి పెద్దలు "ఆరోపదృష్టితో పురుషుఁడే" ప్రకృతియని చెప్పుచున్నారు. అతఁడే దైవ్యుఁడు.

దేవనమునందు అనగాఁ గ్రీడాదులలో సుఖరూపవనగలదు. కాన దైవ్యుఁడాయెను; అని చెప్పవచ్చును. పురుషుఁడైన పరమాత్మ దృష్టిలో సృష్టియొక క్రీడ. ప్రకృతిసంయోగమొకక్రీడ. అట్టి క్రీడలోఁ గల్గునానందము సత్త్వగుణమయసుఖము. అదియేతైత్తరీయమునఁ జెప్పిన మానుషానందము "యోదేవదేవానామానందః" అను మంత్రమున, దేవులలో అనగా దేవనములలోఁ గల ఆనందము దేవుఁడని కలదు. అదియే ఇందుదైవ్యశబ్దముచేఁ జెప్పఁబడెను. "దేవనందేవః" అని భాష్యమునఁ జెప్పఁబడెను. జగత్సృష్టిరూపమైన మానుషానందము అశాశ్వతము. దీనినేపోతనామాత్యుఁడు తన భాగవతమునఁ గృష్ణావతారఘట్టమున "పుట్టువులేని నీకభవ! పుట్టుటక్రీడయకాకపుట్టుటే" అను పద్యము న శ్రీ కృష్ణరూపజననము క్రీడయని వివరించిచెప్పెను.

అంతేకాదు. రుద్రుఁడు దైవ్యుఁడు, అనగా విజిగీషలో జయరూపుఁడు. శత్రువులను జయింపఁ గోరికయుదేవనమే. అందు జయముపొందువాఁడు

SRI VENKATESWARA CENTRAL LIBRARY & RESEARCH CENTRE TIRUPATI. 29288

దైవ్యుఁడు. విజిగీషలోని విజయము క్షత్రియ ధర్మము. త్రిమూర్తులలో విష్ణువునకుఁజెందినది విజిగీష. అదితైజసశక్తియన్నమాట.

"శౌర్యంతేజోధృతిర్దాక్ష్యం, యుద్ధేచాప్యపలాయనందానమీశ్వర భావశ్చక్షత్రకర్మ స్వభావజమ్" అనుగీతాసూక్తిలోని" యుద్ధేచాప్యపలాయనమ్" అనుపదముచే బోధితమైన విషయమే (యుద్ధమున వెన్నుచూపి పఱుగెత్తకుండుటయే) విజయము. రుద్రుఁడు జయరూపుఁడని చెప్పుటచే శివునిలో శివవిష్ణుశక్తిసంపన్నమైన తేజస్సుకలదు. శివకేశవులిరువురును ఒకటేయని తెలియుచున్నది. కావున సుఖముకాని, విజయముకానికావలెనన్నచోఁ బైమంత్రమును జపించితీరవలెనని తెలియుచున్నది.

అంతేకాదు. దైవ్యుఁడనగా, వ్యవహారమున వివిక్తరూపుఁడని తెలియుచున్నది. వివిక్తమనగా రహస్యము వివిక్తరూపుఁడనగా రహస్యరూపుఁడని యర్థము. అనగా రుద్రుని నిజస్వరూపము, దృగ్గోచరముకాదు. అదియే సువర్ణతేజోరూపమగు పరబ్రహ్మమన్నమాట. "సువర్ణజ్యోతిః" అనుతైత్తిరీయమంత్రముచేఁ బైవిషయము సువ్యక్తమగును.

దైవ్యుఁడనగా ద్యోతనమునఁ బ్రకాశరూపుఁడని తెలియుచున్నది. అదిత్యుఁడ దైవ్యుఁడు. శివుని అష్టమూర్తులలో ఒకఁడు కావున రుద్రుఁడు సూర్యరూపుఁడై ఆకాశమునఁ బ్రకాశించుచున్నాడని యర్థము. "తేజసామపితేజస్వీ" అను సూక్తిలోఁ జెప్పినట్లు, తేజస్సులలోఁదేజస్వియై దైవ్యరూపమున రుద్రుడు ప్రకాశించుచు, లోకములను బ్రకాశింపఁజేయుచున్నాడని తెలియుచున్నది. "జ్యోతిషామపితజ్జ్యోతిః" "జ్యోతిషాంరవిరంశుమాన్" అను గీతా సూక్తులచేఁ బై విషయము ప్రస్ఫుటమగుచున్నది.

దైవ్యుఁడనగా స్తుతిలోస్తుత్యరూపుఁడని తెలియుచున్నది. ఇదియే విష్ణుసహస్రమందలి "స్తవ్యఃస్తవప్రియః స్తోత్రంస్తుతిస్తోతా, రణప్రియః" అను సూక్తివలనఁ దెలియుచున్నది. అనగా స్తుతి, స్తుత్యుఁడు, స్తవ్యుఁడు, స్తోత్రము కూడ విష్ణువే. అనగా సర్వ వ్యాపకుఁడైన శివుడే అన్నమాట. పరమాత్మను

దెలియఁజేయు వేదవేదాన్తములు, పురాణములు మునగునవన్నియు, బ్రహ్మ విష్ణు మహేశ్వరుల స్తుతులే. వానిలో స్తుతింపఁదగు పరమాత్మయే స్తుత్యుఁడు. అట్టి స్తుత్యుఁడైన రుద్రుఁడు దైవ్యుఁడుగా ఇందుఁ బేర్కొనబడెను. భక్త శిఖామణి పోతన్న—

(1) చేతులారంగ శివునిఁబూజింపడేని,
నోరు నొవ్వంగ హరికీర్తినుడువడేని,
దయయు సత్యంబు లోనుగాఁదలపడేని,
కలుగ నేటికిఁదల్లుల కడుపుచేటు"

(2) "శ్రీనాథు వర్ణించు జిహ్వా జిహ్వా"

అను తనసూక్తులలో నీవిషయమునే చక్కగా వివరించి చూపినాడు.

రుద్రుఁడు గతిలో గన్తవ్య రూపుఁడు; లేక వాయురూపుఁడనియుఁ దెలియుచున్నది. గతి అనగా ఉత్తమగతి, మోక్షము. గన్తవ్యుఁడు అనగాఁ జేర దగినవాఁడు. పరబ్రహ్మ. అట్టి పరబ్రహ్మయే రుద్రుఁడు. "గతిర్భర్తా, ప్రభుస్సాక్షీ" అను విష్ణు సహస్ర సూక్తిలో "గతి" పదము విష్ణుపరముగాఁగలదు. దానిని శివపరముగా సైతము చెప్పవచ్చును. కావున "గతి, గన్తవ్యుఁడు"అను రెండు పదములును బరమాత్మ వాచకములే. రుద్రుఁడును బరమాత్మయే. కాన గతి గన్తవ్య రూపుడైన రుద్రుడు దైవ్య పదముచే ఇందుబోధింపబడెను దైవ్యుఁడైన రుద్రుడు వాయురూపుడై సర్వాంతర్యామిగానుండెను.

అంతేకాదు, దివ్యజ్ఞానోప పన్నులైన దేవతలలో రుద్రుఁడు ముఖ్యుడు. ఈ విషయమే "ఆదిత్యానామహం విష్ణుః" అను విభూతియోగ శ్లోకమునఁ జెప్పబడెను.

మహాదేవుడు ఇందు భిషక్కుగాఁగూడ పేర్కొనబడెను. భిషక్కు అనగా వైద్యుడు. జీవుల కంటికి, వ్యాధులు, సంసారము, అధ్యాత్మికాధి భౌతికాధి దైవికములనెడి తాపములును, మిక్కిలి బాధాకరములు. అవి సప్త వ్యసనములవలె జీవులను గష్టములపాలుచేయును. అకష్టములనెల్లఁదొలగించు చికిత్సకుడే రుద్రుడు. కావున జీవులపాలిట భిషక్కు అయెను.

"భిషక్తమంత్వాభిషజాంశ్శృణోమి" అను మంత్రమున- ఓ దేవా! నిన్ను వైద్యులలోనెల్ల, గొప్ప వైద్యునిగాఁదలంచుచున్నాను; అని పేర్కొనెను విష్ణు సహస్రనామములలో, విష్ణుపరముగా "భిషక్" అనుపదము "త్రిసామా, సామగస్సామనిర్వాణంభేషజంభిషక్" అను సూక్తిలోఁ బేర్కొనఁబడెను. "భియాసాదయితా = భిషక్ "(భి+షక్)" అనగా భయమును నశింపఁజేయు వాఁడని యర్థము. రుద్రుఁడు భక్తులైన మార్కండేయాదుల భయమును బోగొట్టువాడు కాన "భిషక్" అయెను.

"భయకృత్ భయనాశనః" అను విష్ణు సహస్రనామములలో, విష్ణువు భయనాశనుడుగాఁ బేర్కొనబడెను. ఆ విష్ణువే, ఇట రుద్రుఁడు, కావున శివునకును, "భిషక్" అను నామము ఎంతయుఁ దగియున్నది. "భీతౌ సజ్జతే = ప్రాప్యతే" అను నర్థమును గ్రహించినచో, భీతి కల్గునపుడు, కుంతీదేవి చెప్పినట్లు భగవంతునే ధ్యానించి, భీతిని బోగొట్టుకొనెదము. గజేంద్రుఁడు మకరము వలన గష్టము వాటిల్లినపుడు

"లావొక్కింతయులేదు, ధైర్యము విలోలంబయ్యెఁ బ్రాణంబులా।
తావుల్ దప్పెను, మూర్ఛవచ్చెఁదనువున్ డస్సెన్, శ్రమంబయ్యెడిన్।
నీవే తప్పనితఃపరంబెఱుగ, మన్నింపన్ దగున్ దీనునిన్।
రావే యీశ్వర! కావవే వరద! సంరక్షింపు భద్రాత్మకా॥"

అని దేవుని బ్రార్థించి, కష్టమును బోగొట్టుకొనెను. కావున శివకేశవులిరువురును భీతి సమయముచే భయనాశకులై ప్రాప్యులగుచున్నారు, కావున భిషక్ పదము శివుని పట్ల సమంజసముగా నున్నది.

"దేహభేదనైస్సీదతి = సజ్జతి, అను గృహ్ణాతివాభిషక్" అను నర్థమును బరిశీలించినచో, దేహములను భేదించి, అనుగ్రహించువాఁడు కావున, రుద్రుఁడు భిషక్కాయెను అని తెలియుచున్నది. మహాశివుఁడు తన భక్తులైన, వ్యాఘ్రాసుర, గజాసురుల దేహములను బరిమార్చి, వారి చర్మములను వస్త్రములుగావించుకొని, తనతో వారికి, సన్నిహిత సంబంధము చేకూర్చి. అనుగ్రహించెనని, శివపురాణ కథలవలనఁ దెలియుచున్నది.

అంతేకాదు, రుద్రుడే విష్ణువు కావున, అతడు శ్రీరాముడై అవతరించి శాపముచే, ఱాయిగానున్న అహల్యకు దనపాదస్పర్శచే, శిలారూపమును దొలగించి, నిజరూపమునొసంగి, అనుగ్రహించెనని, రామాయణ కథ వలన దెలియుచున్నది. సకల సర్పములను సంహరించి, రక్షించువాడు శివుడు. సర్పములు స్వయముగా ప్రాణులచెంతకువచ్చి, జంతువులను హింసించునవి కావున, వానికి "అహి" అనెడి నామము వచ్చినట్లు, "ఆగత్య హింసంతి జంతూనితి అహయః" అను వ్యుత్పత్తిచే దెలయుచున్నది. సర్పములు జీవులకు మృత్యుదాయకములు. శివుడు మృత్యుంజయుడు కాన, సర్పములనెల్ల అతడు సంహరించి, జీవులను గాపాడును.

"ఊరక సజ్జనుండొదిగియుండినసైన, దురాత్మకుండునిష్కారణమో ర్వలేక, యపకారముసేయుట, వాని విద్యగా"అని భాస్కర శతకమున జెప్పినట్లు, సర్పములు దురాత్మకములు; అనగా దుష్టస్వభావములు. కాన వాని నుండి శివుడు రక్షించవలెను.

"నమో అస్తు సర్పేభ్యోయేకేచపృథివీమను।
యేఅంతరిక్షే, యేదివి, తేభ్యస్సర్పేభ్యోనమః"

అను కేతు మంత్రార్థమును గమనించినచో, సర్పములు పృథివియందు, అంతరిక్షమునందు, స్వర్గమునందును గలవనియు, వానికి నమస్కారమనియు జెప్పినట్లు తెలియును.

జాతకములందుగల రాహు కేతు గ్రహముల కాలమున సాధారణముగా గష్టములు సంభవించుట కలదు. అక్కష్టములు తొలగించుకొనుటకు, రాహు కేతు గ్రహముల జపములుచేయుదురు. అపమృత్యుపరిహారమునకై, త్ర్యంబక జపముచేయుదురు. అపమృత్యుహరుడు శివుడు. అందుచేతనే, శివాభిషేకము చేయుదురు. శివుడే ప్రణవము. (ఓంకారము) నమశ్శబ్దముకూడ ఓంకారమే. కావుననే ప్రతినామమునకును మొదట "ఓం" అనియు, చివర "నమః" అనియు పదములను జేర్చెదరు, ఆ నమః శబ్దమే "నమోఽఅస్తు సర్పేభ్యః" అను

మంత్రమున గలదు. దీనినిబట్టి, సర్పబాధ తొలగించువాడు నమస్స్వరూపు డైన రుద్రుడన్నమాట, కావుననే పై మంత్రమున, సర్వసర్ప సంహర్త శివు డని తెలియుటకే "అహీగ్‌శ్చ సర్వాన్ జంభయన్" అని చెప్పబడినది.

ఇట జంతు హింసకములు సర్పములే కాదు. వ్యాఘ్రవృశ్చికాదులును గలవు. ఇట "అహి" పదమునకు సర్వక్రూర జంతువులని యర్థమూ. వాట న్నిటిని, జంభయన్ = నశింపజేయుచు, రక్షింపవలసిన బాధ్యత లయ కారుడైన శివునిదే. శివుడు దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షింపకున్నచో "పృథివీశాంతిరంతరిక్షగ్ం శాంతిర్ద్యౌశాంతిర్దిశశ్శాంతి రవాంతరదిశాశ్శాన్తిః" అను దశశాంతులలోని మంత్రమున జెప్పినట్లు, భూమి, అంతరిక్షము, స్వర్గము, మున్నగు చోట్ల శాంతి యేర్పడదు.

మహాదేవ! క్రూరసత్వములతో బాటు, యాతుధానులనెల్ల (రాక్షసుల నెల్ల) సంహరించి, రక్షింపుము తండ్రీ! యాతుధాన్యులు సామాన్యులుకారు. "యాతయంతి = దుఃఖం యాంతీతియాతవః" అను వ్యుత్పత్తినిబట్టి, అందఱి కిని దుఃఖములు గల్గించు మాయలకు యాతువులు అనిపేరు. "యాతవః ధీయన్తే = తిష్ఠన్తిఏతేషు" అను వ్యుత్పత్తినిబట్టి యాతుధానులు అనగా, మాయ లకు నిలయమైన రాక్షసులని యర్థము. రాక్షసులు నిర్నిమిత్తముగా లోక ములను బీడించుట, త్రిపురాసుర, రావణాదుల చరిత్ర వలన మనలకు దెలి సిన విషయమే. శివకేశవాత్మకుడైన రుద్రుని వలననే పదునాల్గు భువనంబుల వారికిని రాక్షస బాధలు తొలగినవి. ఆ రాక్షసులు దుర్గుణములే. వారి మాయలే, సృష్టిలోగల అసుర సంపద. అట్టి యాసుర సంపదలనుదొలగించి, జీవులకు దైవీ సంపదల నొసగువాడు శివుడే. కావున శివా! యాతుధానులనెల్ల సంహరింపుమని నరులు నిత్యము శివుని ప్రార్థించవలెను.

మృత్యుంజయా! ప్రత్యక్షముగా జీవులనెల్ల హింసించి, అశాంతిని జేకూర్చు, వృశ్చికాదులను సింహ వ్యాఘ్ర చోరాదులను, సంహరించి, రక్షిం పుము. అంతేకాదు, పరోక్షముగా లోకములను బీడించు మాయావులైన రక్షః పిశాచాదులను, అపస్మారాదిరోగములను, నశింపజేసి, మమ్ములనురక్షింపుము

భయపడకుడు. మిమ్ములనెల్ల రక్షింపఁగలను" అని అభయమొసగి, దేవా! మమ్ములను రక్షింపుమని రుద్రుఁడు ప్రార్థింపబడెను.

పురశ్చరణము

కృచ్ఛ్రవ్రతమాచరించి, శాకమూలయవచరుభోజనుఁడై పగలు అవశ్యకులతో అవిరోధముగా మెలగుచు, పంచదినములు పైమంత్రమును జపించి, పురశ్చరణగావించి, రాజు భూమిని రక్షింపవలెను, సర్వరక్షణకై తెల్లావాలను, బియ్యమును, దూర్వాలను, యవలనుఆజ్యములో దడిపి, అగ్నిలో అష్టసహస్ర హోమము అచరింపవలెను. రాజు దీర్ఘాయుష్మంతుఁడగుటకు, తిల గుడయవపయోసుశ్రితమైన చరువుతో అష్ట సహస్ర హోమమాచరింపవలెను. పిమ్మట త్రివిధ దక్షిణల నొసగవలెను. ఉత్తమ మధ్యమాధమ పద్ధతులలో బంగారు నాణెములను దక్షిణగా నొసంగవలెను. "అత్యల్ప దక్షిణో యజ్ఞో యజమానంశవయతే" అను వచనము వలన అత్యల్పముగా దక్షిణ నొసగినచో యజమానికి నష్టము కల్గును.

"విభవేసతియో మోహాన్నకుర్యాద్విధివిస్తరం।
నైవతత్ఫలమాప్నోతి ప్రలోభాక్రాన్తమానసః"

అను శాస్త్రవచనమును బరిశీలించినచో, లోభాక్రాన్తమానసుఁడై ధనమున్నను మోహముచే యథావిధిగా దక్షిణలనొసగకున్నచో దాని ఫలము నందఁజాలడని తెలియుచున్నది. "ఆచార్యో భగవానేవేతిమంతవ్యః" అను శాస్త్ర వచనము ననుసరించి, ఆచార్యుని భగవంతునిగా భావించవలెనని చెప్పిరి. కావ అతనికి రెండురెట్లు దక్షిణ నొసంగవలెను.

మొదట అగ్నియెదుట మంత్రకలశమునుంచి, అగ్నియందు దేవుని ఆవాహనచేసి, హోమము చేయవలెను. హోమానన్తమన రాజుపైఁ గలశోదకము జల్లవలెను. గురువును బక్కగా నాదరించు రాజునకుఁ జక్కని రక్షణ జరుగును. ఇట్లే 11సార్లు మంత్రించి, ప్రత్తి గింజలు, లవణము, ఆవాలు జల్లిన దిక్కువిడిచి, రాజు ఏదిక్కునకేగినను, వానికి వ్యాఘ్ర బ్రహ్మరాక్షసాదులవలన ఏప్రమాదమును వాటిల్లదు. ఇట్లే గర్భరోగాదులు నశించుటకును, ఈ మంత్రమునకుఁ జెందిన హోమవిధానమాచరింపవలెను, ఆవాలనేడుసార్లు అభిమంత్రించి, శిఖలో బంధించియుంచినచో రోగి ఆరోగ్యవంతుఁడగును. తెల్లావాలను ఏడుసార్లు అభిమంత్రించి, కొప్పులో ముడచి యుంచినచో బాలురకు గ్రహోచ్చాది బాధలు తొలగును.

ధ్యానము :—

> *"చంద్రార్థ మౌళింకాలారింవ్యాళయజ్ఞోపవీతినం।*
> *జ్వలత్పావకసంకాశం ధ్యాయేద్దేవంత్రిలోచనమ్॥"*

తాత్పర్యము :-

ఇందు మహాదేవుఁడు దుష్ట శిక్షణను, శిష్టరక్షణను గావింప సమర్థుడై యున్నట్లు వర్ణింపబడెను. శిష్టరక్షణకై లోకములకుఁ జల్లదనము ఁచేకూర్చుటకై శివుఁడు చంద్రుని మౌళిపై దాల్చెను. అతడు కాలారి. అనగా మృత్యుంజయుఁడు. అతడు సర్పములను యజ్ఞోపవీతముగాఁ దాల్చెను. ప్రజ్వరిల్లు పావకునితో, సమానముగానుండెను. అగ్నిని మూడవకన్నుగాఁ గల్గియుండెను. అట్టి శివుని ధ్యానించెను.

స్వయంప్రకాశమానుఁడే దేవుఁడు. అతడే సర్వాధికుఁడు. కాన జీవులకెల్ల అధివక్తగా నుండెనని దేవపదముచే వ్యక్తమగుచున్నది. జ్వలత్పావకుఁడు సువర్ణ తేజస్కుఁడు. అతనితో సరిగానున్నవాఁడు, అనగా సువర్ణజ్యోతియైన మూలవిరాట్టు రుద్రుఁడనియు, అతడే సృష్ట్యాదినున్న ప్రథముడఁని దీనిచే గోచరించుచున్నది,

బ్రహ్మ సుఖస్థాపకుఁడు. విష్ణువు విజయదాయకుఁడు, శివుఁడు కామ దుఁడు. కాన ఆనందదాయకుఁడు. పై మువ్వురును అగ్ని స్వరూపులే. అట్టి అగ్ని శివునకు మూడవకన్ను. కానఁ ద్రిలోచన పదముచే, మంత్రమందలి దైవ్యపదార్థములైన సుఖానంద విజయముల నొసంగి, స్తుత్యుఁడాయెనను విషయము గోచరించుచున్నది.

ఓషధీశుఁడైన చంద్రుని మౌళిపైదాల్చెననుటచే మంత్రమందలి, భిష క్పదార్థము గోచరించుచున్నది.

"కాలారి"యను పదముచే గోచరించు మృత్యుంజయత్వము, "అహీగ్ శ్చసర్వాన్" అను పదములచే గోచరించు మృత్యుంజయత్వము నొకటేయని తెలియుచున్నది. వ్యాళములవంటి యాతుధానులను ధ్వంసమొనర్చువాడుకాన "వ్యాళయజ్ఞోపవీతి" పదముచే మంత్రమందలి "జంభయన్ సర్వాంశ్చ యాతుధాన్యః" అను పదములచేఁ దెలియఁదగు విషయము గోచరించుచున్నది.

7వ మంత్రము :

"అసౌయస్తామ్రో అరుణ ఉతబభ్రుస్సుమంగళః।
యేచేమాగ్ంరుద్రా అభితోదిక్షు శ్రితాస్సహస్రశోవై
షాగ్ంహేడఈమహే"

అర్థము :.

యః = ఏ రుద్రుఁడు, అసౌ = ఈ మండలస్థాదిత్యరూపుఁడో, సచ = అతఁడు, తామ్రః = ఉదయకాలమున అత్యంతము రక్తవర్ణుఁడాయెను., అరుణః = ఉదయాత్పూర్వము ఇంచుకంత రక్తవర్ణుఁడాయెను, ఉత = అంతేకాదు, బభ్రుః = ఉదయానంతరకాలమున పింగళవర్ణుఁడాయెను. ఆ యా కాలములందు ఆతనిలో మిగిలిన వర్ణములు కలవు., సుమంగళః = అంధ

కారాదులను నివారించుటచే అత్యంతము మంగళ స్వరూపుఁడాయెను, యే = కిరణరూపులైన ఏయీ తరరుద్రులు, ఇమాంఅభితః = ఈ భూమిపైనంతటను దిక్షు = తూర్పు మున్నగు దిక్కులందును, శ్రితాః = వ్యాపించియున్నారో, తే = వారును, సహస్రశః = సహస్ర సంఖ్యాకులై కలరు, ఏషాం = సూర్య రూపులును, సూర్యరశ్మిరూపులునగు ఈరుద్రులకు అందఱకును, హేడః = క్రోధసదృశమైన తీక్ష్ణత్వము కలదో దానిని, అవ+ఈమహే = అవేమహే = భక్తి నమస్కారాదులతో నివారించుచున్నారము.

తాత్పర్యము :-

సా.భా. :— ఇందు రుద్రుఁడు ఆదిత్యుఁడుగా, ఆదిత్య కిరణములుగా భావింపఁబడెను. ఆదిత్యుఁడనగా సూర్యుఁడు. రుద్రాదిత్యు లిరువురును పరబ్రహ్మ స్వరూపులుగాన, రుద్రుని మండలస్థాదిత్యునిగాఁజెప్పెను. అతడు ఉదయకాలమున అత్యంత రక్తుఁడు. అనగా మిక్కిలి యెఱ్ఱగానున్నవాడని యర్థము. అతడు ఉదయాత్పూర్వము ఈషదరక్త వర్ణుఁడు, కాన అరుణుడాయెను. ఉదయానన్తర కాలమున రుద్రరూపాదిత్యుఁడు పింగళవర్ణుఁడై యుండెను. మిగిలిన వర్ణములన్నియును, అతనిలో ఆయా కాలములందుఁ గలవు. నానావర్ణుఁడైన ఆయాదిత్యుఁడ అంధకారాదులను నివారించు కారణమున అత్యంతము మంగళకరుఁడై యుండెను. రుద్రుఁడు భిషక్కుగా నుండి ఆరోగ్య ప్రదుఁడైన కారణమున ఆదిత్యుఁడుగా, ఆదిత్య కిరణములుగాఁజేర్కొనబడెను. సూర్యరశ్మి రూపులైన రుద్రులు భూమిపైనంతటను, అన్ని దిక్కులందును, సహస్ర సంఖ్యాకులై వ్యాపించియున్నారు. ఆదిత్య రూపుఁడును, ఆదిత్యరశ్మి రూపుఁడునగు, రుద్రునిలో, హేడము అనగాఁ గ్రోధసదృశమైన తీక్ష్ణత్వము కలదు. భక్తిపూర్వక నమస్కారములచే ఆ తీవ్రత్వమును నివారించు చున్నాము.

భ.భా. భాష్యము :— "అసౌయస్తామ్రః" మున్నగు మంత్రములు ద్వాదశాక్షరపంక్తి ఛందస్సునకుఁ జెందినవని కొందఱు, పంచ పదములు

గల పంక్తి ఛందస్సునకుఁ జెందినవని కొందఱందురు. "అసౌయోఽవసర్పతి" అను మంత్రము షట్పదమైన జగతీ ఛందస్సునకుఁ జెందినది. ఈ 7,8 మంత్రములకు రెండింటికిని కాలుఁడు ఋషి. మరుత్వంతుఁడనికొందఱందురు ఆదిత్యాత్మక రుద్రుఁడు వీనికి దేవత.

"అసౌయస్తామ్ర" ఇత్యనేన ఆదిత్యముపతిష్ఠతే" అను శతపథ బ్రాహ్మణోక్తి నిబట్టి పైమంత్రమున రుద్రుఁడాదిత్యాత్ముడుగా నిరూపింపఁబడుటచేఁ బైమంత్రమునకు రుద్రుని దేవతగాఁ బెద్దలు చెప్పిరి. మహాదేవునకు జగదుప సంహారమునకై అష్టమూర్తులు నిరూపింపఁబడినవి. అవియే

"పృధివీసలిలంతేజోవాయురాకాశ ఏవచ।
సూర్యాచంద్రమసౌసోమయాజీచేత్యష్టమూర్తయః"

అను సూక్తిలో వివరింపఁబడినవి. పై మూర్తులలో ఆదిత్యుఁడొకడు. "ఆకాశాద్వాయుః। వాయోరగ్నిః" అను మంత్రములోఁ జెప్పినట్లు, ఆరంభమైన సృష్టి పై యాకాశాదుల మూలముననే, ఉపసంహరింపఁబడినది. కావునఁ బైఎనిమిదియును ఉపసంహారక మూర్తులు. అందుచే రుద్రాదిత్యులొకటేయనుటలో వివాదములేదు.

రుద్రునిలోఁగల దివ్యతేజస్సు ద్వాదశాదిత్యులలోఁజేరి ప్రళయకాలమునఁ బ్రకృతి నంతటిని ఉపసంహరించుచున్నది. కావున ఆదిత్యుఁడును, ఆదిత్యరశ్మలును రుద్రరూపములై ప్రకృతిలో వ్యాపించుచున్నవి.

"ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్" అను సూక్తిలోఁ జెప్పినట్లు ఆరోగ్య ప్రదాత ఆదిత్యుఁడు. అతడే రుద్రుఁడు. కావుననే "ప్రథమోదైవ్యోభిషక్" అను మంత్రములో రుద్రుడు భిషక్కుగా జెప్పఁబడెను. ఆదిత్యరూప రుద్రుని అనుగ్రహ సంపాదనకై భక్తులు "అసౌయస్తామ్రో అరుణః" "అసౌయోఽవసర్పతి" అను రెండు మంత్రములతో రుద్రునిఁ బ్రార్థించుచున్నారు. ఆతడే రుద్రుఁడని అంగుళితోఁజూపుటకే "అసౌ" పదము చెప్పబడినది.

ఆకాశమున మెఱయు రుద్రుఁడు ఉదయసమయమున, తమస్సంపర్కముచే తామ్రవర్ణుఁడై యుండును నల్లని వస్తువులపైఁబడు తెల్లని కాంతులు తామ్రవర్ణముగా నుండును. ఈ విషయము ఉదయసమయమునఁ దూర్పు దిక్కు మొదటిభాగమునఁగల ఆకాశమును జూచితిరేని సుస్పష్టమగును. అంతే కాదు, భూచ్ఛవిసంపర్కము వలన సైతము ఉదయకాల సూర్యకాంతి ఎఱ్ఱగనే యుండును. ఉదయకాలమునకు ముందుగానున్న కాలమున సూర్యకాంతి లేత యెఱుపురంగులో నుండును. ఆకాలమున సూర్యుఁడు అరుణుడుగానుండును తర్వాత రానురాను సూర్యుడు పింగళవర్ణుఁడుగానుండును. అదియే బభ్రువర్ణము. దానినే ఎఱుపుతోఁగూడిన పసుపురంగు అందురు. ఈ బభ్రువర్ణముచేతనే సూర్యుఁడు విశ్వమంతటిని మేల్కొలిపి విజ్ఞానమునొసగును.

"విశ్వం బిభర్తి బోధప్రధానాదినా ఇతి బభ్రుః" అనువ్యుత్పత్తిచేఁ బైయర్థము వ్యక్తమగుచున్నది. సూర్యకాంతులచే రోగములను రూపుమాపు పద్ధతిని, విజ్ఞాన శాస్త్రవేత్తలు కన్గొని, ఈనాడువాడుకలోనుంచిరి. బూరగాలు జబ్బును సూర్యుని రక్తవర్ణకిరణప్రసారముచే నిర్మూలించుచున్నారు. సూర్యుని పింగళవర్ణకిరణప్రసారముచే మూర్ఛమున్నగు జబ్బులు నివారింపఁ బడుచున్నవి. సూర్యకాంతిగల విద్యుచ్ఛక్తిసాయమున "కేన్సరు" వ్యాధి (పుట్ట వ్రణముబాధ) తగ్గింపఁబడు చున్నది. ప్రకృతి వైద్యములో రోగనిర్మూలనకు సూర్యకాంతి ఉపయోగపడుచున్నది.

సూర్యుఁడురోగనాశనమొనర్చి ఆరోగ్యదాత యగుచున్నాడు. సూర్య ప్రభావస్ఫోరకములగు అరుణసారమంత్రము లను బఠించి, బొల్లిజబ్బు (తెల్ల మచ్చలు) పోగొట్టుకొనుట, అనాదికాలమునుండియు, నేటివరకునుగలదు. "మయూరుఁడు" అనుమహాకవి సూర్యశతకమును సంస్కృతమున రచించి కుష్ఠువ్యాధినిబోగొట్టుకొనినట్లు మయూరశతకమువలన దెలియుచున్నది. ఇంత యేల? సంధ్యావందనమందలి

"ఉద్యన్తమస్తంయన్తమాదిత్యమభిధ్యాయన్।
కుర్వన్ బ్రాహ్మణోవిద్వాన్ సకలంభద్రమశ్నుతే।
అసావాదిత్యోబ్రహ్మేతి బ్రహ్మైవసన్। బ్రహ్మైవేతియఏవంవేద"

అను మంత్రమును బరిశీలించినచో, సూర్యుఁడే బ్రహ్మపదార్థమనియు, అట్టి ఆదిత్యుని, సూర్యోదయ, సూర్యాస్తమయ, మధ్యాహ్న సమయములందు ధ్యానించిన, సకల భద్రములు కల్గునని తెలియుచున్నది. సూర్యుఁడు ఉదయమున బ్రహ్మ స్వరూపుఁడు; మధ్యాహ్న సమయమున రుద్రస్వరూపుఁడు; సాయంసమయమున విష్ణు స్వరూపుఁడని నిగమాదులలోఁ గలదు. ఉదయ సాయంకాల సూర్యకిరణములు బలవర్థక తేజస్సు నొసగును. మధ్యాహ్యకాల కిరణములు రోగహారియైన తేజస్సు నొసగును. సూర్యకిరణశక్తిని గ్రహించియే "సోలార్ బేటరీస్" తయారుచేసి, గోళాంతర యాత్రను నేటి వైజ్ఞానికులు సాగించుచున్నారు.

రుద్రతేజస్సు సూర్యునిలోఁ గలదు. కాన అది పాపహరము. పాప రూప రోగహరమని తలంచియే

"సూర్యశ్చ,మామన్యుశ్చ,మన్యుపతయశ్చ మన్యుకృతేభ్యః।పాపేభ్యోరక్షన్తాం యద్రాత్ర్యాపాపమకార్షం। మనసావాచా హస్తాభ్యాం। పద్భ్యాముదరేణ శిశ్నా। రాత్రిస్తదవలుంపతు। యత్కించదురితంమయి। ఇదమహం, మామమృత యోనౌ। సూర్యోజ్యోతిషి జుహోమిస్వాహా॥"

అను మంత్రముతో ఉదయమునను, "అగ్నిశ్చమామన్యుశ్చ" అను మంత్రముతో సాయంసమయమునను, సూర్యుని బ్రార్థించుచున్నారు. సూర్యుఁడు మానసిక వాచిక రోగములను, బాపములనేకాక, హస్తాది రోగములను, హస్తాదికృత పాపములను సైతము బోఁగొట్టుచున్నాడు. కావుననే ఈ మంత్రమున, రుద్రుని సూర్యునిగాఁ బేర్కొని, అతని వర్ణములను ద్రామాదులను బేర్కొని, అతనిని సుమంగళునిగాఁ బేర్కొనినారు.

సుమంగళుఁడు అనగా సర్వమంగళ సమృద్ధిగలవాఁడని యర్థము. మంగళములనగా శుభములు. అవి పాపపరిహారకములు, సర్వరోగ నివారకములు కూడ. అట్టి మంగళములను, జీవులకొసగువాఁడు కాన, సూర్యరూప

రుద్రుఁడు సుమంగళుఁడాయెను. పగటిపూట సూర్యుడు తన వర్ణములతో, ఆరోగ్యదాత, రోగపరిహారకుడునుగావచ్చును. కాని రాత్రి ఎట్లు? అని శంకింపనక్కఱలేదు. రాత్రియందు సూర్యుఁడు తనతేజస్సును అగ్నియందును అగ్నిగోళమగు చంద్రునియందును ప్రవేశపెట్టును. ఈ విషయము శ్రీ కాళిదాసుని రఘువంశ శ్లోకమునందలి "దినాంతే నిహితం తేజః సవిత్రేవ హుతాశనః" అనుదానివలనఁ దెలియుచున్నది. అందుచే రాత్రిపూట రుద్రుడు తనరూపముగల చంద్రాగ్నులద్వారా ప్రకృతి కభివృద్ధినొసగుచు, జీవుల రోగములను బాపుచున్నాడు; కాన సుమంగళుఁడాయెను.

అంతేకాదు, సూర్యకిరణములును రుద్రపదముచే బోధితములగుచున్నవి. సూర్యరశ్ములు రుద్రులు, అనగా రుద్రునితో సమాన వేషము, సమాన విభూతియును గలవిగా దేవునిచే సృష్టింపఁబడినవి. అవి దేవునకు అనుచరులుగానున్నవి అవి అన్నిదిక్కులందును వేలకొలదిగా వ్యాపించియున్నవి. అవి జగత్తులయొక్క, అనగా జగంబులందలి జీవులయొక్క పుణ్యపాప కర్మానురూపముగా, వానికాపుణ్యపాపఫలములను ఒసంగును. అందుచే శిష్టులు, వానిని, సకలజీవులను బాపపరిహారమొనర్చి, రక్షింపవలసినదిగాఁ త్రిసంధ్యలందును "ఓం నమః ప్రాచ్యైదిశే, యాశ్చదేవతా, యేతస్యాం ప్రతివసన్తి, ఏతాభ్యశ్చవోనమః" అనురీతిని అన్ని దిక్కులందు దేవతలను ప్రార్థించుచున్నారు. ఇట, దేవతలనగా, రుద్రరూప సూర్యరశ్ములని యర్థము

ఆదిత్యాత్ముఁడైన రుద్రుని, స్వభూతములే రశ్మిరూప రుద్రులై, పృథివియందంతటను వ్యాపించియున్నవి. అందుచే జీవులు నిత్యము, రుద్రరూపాదిత్యుని యొక్కయు, రుద్రరూపములైన రశ్ములయొక్కయు క్రోధరూపమైన తీవ్రతను,క్రోధమునుఅనాదరభావము తొలగించుటకై, వానిని నమస్కరించి, స్తోత్రముచేయుచున్నారు. "హేడ"అను పదమునకు, యాస్కాదినిఘంటువుల ననుసరించి, తీక్ష్ణత, అవమానము, క్రోధమూ అనెడి యర్థములున్నట్లు తెలియుచున్నది.

"శమోదమస్తపశ్శౌచమ్" "శౌర్యం తేజోధృతిః" "కృషిగౌరక్ష్య వాణిజ్యమ్" మున్నగు గీతాసూక్తులనుబట్టి అన్నిజాతులవారికిని, గొన్నికర్మలు విహితములైయున్నవని తెలియును. వానినాచరింపకుండుటయే విహితాతిక్రమణము. నిత్యకర్మాష్టకమును, బంచయజ్ఞములను నిత్యము ఆచరింపవలెను. వానినాచరింపకుండుటయు విహితాతిక్రమణమే. అంతేకాదు,

"ఆశాసంహరణంబు నోర్మియు మదత్యాగంబుదుర్దోషవాం।
చాశూన్యత్వము, సత్యమున్, బుధమతాచారంబు సత్సేవయున్।
వైశద్యంబును, శత్రులాలనము, మాన్యప్రీతియున్, బ్రశ్రయ।
శ్రీశాలిత్వము, దీనులందుఁ గృపయున్ శిష్టాళికిన్ ధర్మముల్"

అను సుభాషితమునఁ జెప్పిన ధర్మముల నాచరింపకుండుటయు, విహితాతిక్రమణమే అగును. దీనికిఁదోడుగా, నిషిద్ధ కర్మలను, దుష్కర్మలను ఆచరించుటయు, దోషమే అగును. అపుడు సృష్టిస్థితిలయకారునకు, ఆగ్రహము, అనాదరభావము, తీక్ష్ణత, జీవులపట్లకలుగును. అపుడు లయకారుడైన రుద్రుఁడు ఆదిత్యరూపమునను, ఆదిత్యాంశువుల రూపమునను జీవులను శిక్షించును. అందుచే రుద్రప్రీతికై, స్తుతినమస్కారములనాచరించి, అతనిని బ్రసన్నునిగావించుకొనవలెను.

భక్తశిఖామణి పోతన్న పై విషయమెఱిగినవాఁడు కావున భక్తులనువ్బోధించుటకై

"చేతులారంగ శివునిఁ బూజింపడేని,
నోరునొవ్వంగ హరికీర్తి నుడువడేని,
దయయు సత్యంబులోనుగాఁ దలపడేని,
గలుగనేటికిఁ దల్లుల కడుపుచేటు"

అని ఉత్తేజకరమగు పద్యమును వ్రాసినాడు. అందుచేఁ బ్రతిదినము ప్రతిమానవుఁడును త్రిమూర్త్యాత్మకుడైన సూర్యుని రక్షింపుమని

ప్రాతస్స్మరామిఖలుతత్సవితుర్వరేణ్యం।
రూపంహిమండలమృచోఽథతనుర్యజూంషి।
సామానియస్య కిరణాః ప్రభవాదిహేతుం।
బ్రహ్మహరాత్మకమంచిత్యమలక్ష్యమూర్తిమ్॥

అను శ్లోకముతోఁ బ్రార్థింపవలెను.

భావము :—

లోకమంతయు సవితయొక్క (సూర్యునియొక్క) వరేణ్యముతో (తేజస్సుతో) నిండియున్నది. అదియే అతని రూపము. ఋగ్వేదమందలి ఋక్కులే అతని మండలము; యజుర్వేదమందలి మంత్రములు అతనిశరీరము సామవేద మంత్రములు అతని కిరణములు. అతడే ప్రకృతియొక్క సృష్టి స్థితి లయములకు హేతువు., అతడు బహ్మ+అ+హర+ఆత్మకుఁడు. అనగా బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపుఁడు. అతని మహిమ అచింత్యము; ఊహా తీతము. అతని మూర్తి అలక్ష్యము. అనగాఁ జూడశక్యముకానిది. బ్రహ్మ స్వరూపుఁడైన సూర్యుని తేజస్సే ప్రకృతియందంతటను వ్యాపించి, దానిని నడిపించుచున్నది. అదియే సువర్ణజ్యోతిగాఁ దైత్తరీయోపనిషత్తులో "సువర్ణ జ్యోతిః" అని చెప్పఁబడినది ఋగ్వేదమున బ్రహ్మపదార్థముయొక్క మండల శక్తి సామూహికశక్తిగా వివరింపఁబడినది. యజుర్వేదము బ్రహ్మపదార్థ శరీర మగుటచే శరీరమునకుఁజెందిన కర్మకాండయంతయు యజుర్వేదమున వివ రింపఁబడినది. సామవేదము కిరణములగుటచే బ్రహ్మపదార్థవ్యాప్తికిఁ జెందిన విషయములు (కిరణజన్య శక్తులు) అందు వివరింపఁబడినవి. త్రిమూర్తి స్వరూపుడైన కారణమున ఆదిత్యుఁడు సృష్ట్యాదికారణభూతుఁడాయెను. అందుచే అతని ప్రభావము, ఆకారమును, అచింత్యము, అలక్ష్యము నాయెను. కావున మనము నిత్యము, రుద్రాత్మక సూర్యుని ధ్యానించి, స్తుతించి అను కూలుని గావించుకొనవలెను.

8వ మంత్రము :

"అసౌయోఽవసర్పతి నీలగ్రీవో విలోహితః।
ఉతైనంగోపా అదృశన్నదృశన్నుదహార్యః।
ఉతైనం విశ్వాభూతానిసదృష్టోమృడయాతినః॥"

అర్థము :—

యః = ఏ రుద్రుఁడు; నీలగ్రీవః = కాలకూటమను విషము దాల్చుటచే నీలవర్ణమైన గ్రీవము కలిగియుండెనో; అసౌ = ఈతఁడు; విలోహితః = విశేషమైన రక్తవర్ణము కలవాఁడై, మండలవర్తియై; అవసర్పతి = ఉదయాస్తమయ సంపాదకుఁడై ప్రవర్తించుచున్నాఁడు; ఉత = అంతేకాదు; గోపాః = వేదశాస్త్ర సంస్కారహీనులైన గోపాలురుకూడ; ఏనం = ఈయాదిత్యరూపుఁడై మండలమునఁగల రుద్రుని; అదృశన్ = చూచుచున్నారు; ఉదహార్యః = నీరమును గొనివచ్చు వనితలును, ఏనం = ఈరుద్రుని; అదృశన్ = చూచుచున్నారు; ఉత = అంతేకాదు; ఏనం = ఆదిత్యరూపుఁడగు ఈ రుద్రుని; విశ్వాభూతాని = గోవులు, బఱ్ఱెలు,మున్నగు సకలప్రాణులును; అదృశన్ = చూచుచున్నవి; సదృష్టః = వేదశాస్త్రజ్ఞులచేతను, వేదశాస్త్రములు తెలియనివారిచేతను బహువస్తువులచేతను జూడఁబడువాఁడైన, ఆ రుద్రుఁడు; నః = మమ్ములను; మృడయాతి = సుఖవంతులనుగాజేయునుగాక.

తాత్పర్యము :-

సా.భావ్యము :— మహాశివుఁడు క్షీరసముద్ర మథనమునఁ బుట్టిన గరళమును గంఠమునఁదాల్చి, నీలగ్రీవుఁడాయెను. రక్తవర్ణుఁడై, ఉదయాస్తమయములను లోకమునకు తెలియఁజేయుచు, కాలబోధకుఁడేకాక, కాలస్వరూపుఁడునై యుండెను. రుద్రుఁడు కైలాసముననున్నపుడు, వేదశాస్త్ర పరిజ్ఞాతల జ్ఞాననేత్రమునకు మాత్రమే గానవచ్చును.సామాన్యులకుఁ గానరాడు అందుచేనందఱికిని దర్శనమొసఁగుటకై రుద్రుఁడు ఆదిత్య రూపమును

దాల్చెను. కావుననే, మండలస్థుఁడైన ఆదిత్యరూపరుద్రుని, వేదశాస్త్ర సంస్కార శూన్యులైన గోపాలురుకూడ జూచుచున్నారు.

అంతేకాదు, నదీతటాకాదులనుండి నీరము గొనివచ్చు వనితలును ఆదిత్యుని జూచుచున్నారు. అంతేకాదు, గో మహిష్యాది సకల ప్రాణులును ఆదిత్యుని జూచుచున్నవి. అట్లు అందఱికిని దర్శనమొసగు, రుద్రరూపాదిత్యుఁడు సకల జీవులచేఁ జూడబడుచు, మమ్ములనందఱిని, సుఖవంతులఁ గావించుగాకయని భక్తులెల్లరు ప్రార్థించుచున్నారు.

భ.భా. భాష్యము :— రుద్రస్వరూపము ఆదిత్యమండల రూపమున అందఱికిని ప్రత్యక్షమగుటచే ఈ మంత్రమున రుద్రునిగూర్చి "అసౌ" అను పదము ప్రయోగింపఁబడెను. ఆదిత్యుడస్తమయ సమయమున, అధోమార్గమున బోవుచున్నట్లు, కనఁబడుటచే "అవసర్పతి" పదము ప్రయోగింపబడెను. నిజమునకదిలోకాన్తరగమనముకాని, అధోగమనముకాదు. అతని గమనమున అతఁడు, నీలగ్రీవుఁడుగాఁ గానవచ్చును. మహాశివుని గ్రీవము (కంఠము) కాలకూటవిషాలంకృతమైనకారణమున, నీలముగాఁ గానవచ్చును. అతని దేహము, సూర్యరూపమునఁ గానవచ్చుకారణమున, మండుచున్న అగ్నితో సమానముగాఁ గానవచ్చును. జ్వలత్పావకుఁడు, పింగళవర్ణుఁడు; సూర్యుఁడును బింగళవర్ణుఁడే. అట్టి పింగళవర్ణమే రుద్రునియందునుగలదు.

ఇటనీలగ్రీవ, విలోహితపదములురెండును, శివునకువలె, సూర్యున కును విశేషణములే. సూర్యుఁడు నీలగ్రీవుఁడెట్లాయెను? అందులకేమో!చూడుడు "గ్రసంత్యుదకమ్" అనువ్యుత్పత్తిననుసరించి, నీరమును ద్రాగునవి కానఁ, గిర ణములకు "గ్రీవ" అనునామమేర్పడెను. నీలమైన గ్రీవములు (కిరణములు) కలవాఁడునీలగ్రీవుఁడు.

"ఆపోవాఇదగ్ంసర్వం, విశ్వాభూతాన్యాపః——జ్యోతీగ్ష్యాపః" అనుమంత్రమున జ్యోతిస్సులు అనగా "తేజఃపుంజములు" జలస్వరూపములని

చెప్పబడెను. దీనినిబట్టి, తేజఃపుంజములైన కిరణములందు జలముగలదు; అనితెలియుచున్నది. సూర్యుఁడు తనకిరణములచే నేలమీఁది తేమనుగ్రహించి, తపింపఁజేసి, వర్షించుచున్నాడు. దీనిననుసరించియే భారవికవి "అభివర్ష తియోఽనుతాపయన్" తపింపఁజేయుచునే వర్షించుచున్నాడు; అనిచెప్పెను. సూర్యుడుదయము నుండియు, నీటిని గ్రహించి, అస్తమయము పొందు చున్నాడు. అపుడాతనికి, తమస్సుతో సంసర్గము కల్గుచున్నది.. తమస్సు తోడను, నీటితోడను గూడిన కారణమున, గిరణములకు లోహితవర్ణ మేర్ప డుచున్నది. అపుడు నీలగ్రీవుఁడైన సూర్యుఁడు విలోహితుఁడై కానవచ్చును.

"యోరుద్రో అగ్నౌయో అప్సుయ ఓషధీషు,
యోరుద్రో విశ్వాభువనావివేశతస్మై రుద్రాయనమోఽస్తు"

అను మంత్రమును బరిశీలించినచో, రుద్రుఁడు అగ్నియందును, నీటియందును ఓషధులయందును గలడు. అతడు సకల విశ్వములందు వ్యాపించియున్నాడు. అని తెలియుచున్నది. రుద్రుఁడే అగ్ని. అగ్నిమండలమే సూర్యుఁడు. సూర్య రూపరుద్రుఁడు జలములందును గలడు. అపుడు జలము సూర్యుని, సూర్య కిరణములను ఆవరించియుండును. అట్టి సూర్యుఁడు సర్వకాలములందును సర్వత్ర వ్యాపించును. అపుడు తమస్సంపర్కముచే, సూర్యుడును, సూర్య కిరణములును లోహితములై కానవచ్చును. ఇట్లు సూర్యుడు, ఉదయాస్తమయ ములచే, లోకయాత్ర గావించుచు, అబాలగోపాలము అందఱకును గానవచ్చు చున్నాడు.

ఇంతేకాదు, ఆదిత్యరూపుడైన దేవుని, అజ్ఞలలోఁ బ్రథములైన గోపా లురుకూడఁ గాంచుచున్నారు. వారికంటె, క్షుద్రులైన ఉదహార్యులు అనగా జలవాహికలై బ్రతుకు వనితలుకూడ, అట్టి ఆదిత్యుని జూచుచున్నారు. "నేక్షేతోద్యంతమాదిత్యమ్" అను సూక్తిలో ఉదయించు సూర్యునిఁ జూడ రాదని కలదు. ఆమాట, దృష్టిలోప రూపానారోగ్య నివారణకై చెప్పఁబడినది

కాని ప్రకృతిలో సంచరించు గోపాలురు, ఉదహార్యులైన వనితలును అజ్ఞులు కాన ఆదిత్యుని జూచుచున్నారు.

ఇట గోప శబ్దమునకుఁ గేవలము గోపాలురనియేకాదు అర్థము. "స్వర్గేషు పశువాగ్వజ్రదిఙ్నేత్రఘృణిభూజలే" అను అమరకోశ సూక్తినిబట్టి గో శబ్దమునకు (1) స్వర్గము, (2) ఇషువు, (3) పశువు, (4) వాక్కు. (5) వజ్రము, (6) దిక్కు, (7) నేత్రము, (8) ఘృణి, (9) భూమి, (10) జలము అని అర్థములు కలవు. వీనిని రక్షించువారెల్లరును గోపులే యగుదురు. (1) గోపులు = అనగా స్వర్గపాలకులు. ఇంద్రాది దేవతలన్న మాట. వారందఱును మందేహాది రాక్షసులబారినుండి తప్పించుకొనుటకు, ఆదిత్యునిఁ బ్రార్థింతురు. ఆ రాక్షసులు, సూర్యుని సైతము అరుణ ద్వీపము నుండి అడ్డుచుండ, ౘ్రిసంధ్యలందు విడుచు అర్ఘ్యప్రదానముచే వారి యడ్డంకి తొలగును. అపుడాదిత్యుడు, వారిని బ్రకృతిని గాపాడును.

గో+ప = ఇషు+ప = అనగా ధనస్సుతో ప్రజలను రక్షించువారు. రాజులన్నమాట. వారు సూర్యవంశజులు, చంద్రవంశజులు, అని రెండు విధములుగాఁగలరు. వారందఱికిని, సూర్యుఁడు, సూర్యతేజస్సుతోఁగూడిన చంద్రుఁడును ఆరాధ్యదేవతలు. "అష్టాభిశ్చసురేంద్రాణాం మాత్రాభిర్నిర్మితో నృపః" అను సూక్తినిబట్టి, రాజులతో అష్టదిక్పతుల అంశలును గలవని తెలియుచున్నది. అష్టదిక్పతులలోగల, ఈశానుఁడును, అగ్నియును, రుద్రాంశతో నున్నవారే. అరుద్రుఁడే ఆదిత్యరూపమున వెలయుచున్నాడు. అందుచే రాజులు ఆరోగ్య ప్రాప్తికై ఆదిత్యుని బ్రార్థింతురు.

గోశబ్దమునకుఁ బశువులనియు నర్థముగలదు. అపుడు "గోప" శబ్దమునకుఁ బశుపాలకుఁడనియర్థము వచ్చును. పశుపాలకుఁడనగా జీవులనురక్షించు శివుఁడనియు నర్థముకలదు. కాని ఇట "గోప" శబ్దమునకు గోపాలురనియే అర్థము చెప్పవలసియున్నది. గోపాలురు అజ్ఞులై ఆదిత్యుని వింతగాఁ జూచుచున్నారు.

"గో+ప" అనగా వాక్కులను బాలించువాఁడు; అనియర్థముకలదు. వాక్కులు "పరా, పశ్యంతి, మధ్యమ, వైఖరి" అని నాల్గువిధములు. భక్తి జ్ఞానయోగకర్మమార్గములలో దైవమును జేరఁదలచినవారెల్లరు, పైవాక్కులకుఁ జెందిన పద్ధతులను బాటించవలసినదే. అందునను జ్ఞానులుధ్యానమగ్నులైనపుడుఁ పశ్యన్తీవాక్ప్రకాశకులై ఇడాపింగళాసుషుమ్నానాడులలో సూర్యనాడిననుసరించి, అంతర్లోకమున, ఆదిత్యరూపమును పరిలోకింతురు. ఆనందింతురు.

"గో+ప" అనుపదమునకు వజ్రముతో రక్షించువాఁడనియు నర్థము గలదు. అపుడు 'గోప'పదమునకు ఇంద్రుడనియర్థము చెప్పవలసియున్నది. వజ్రము ఇంద్రునియాయుధమగుటయే, అందులకుఁ గారణము. ముల్లోకములకును ముక్కోటిదేవతలకును, ప్రభువగు ఇంద్రుఁడు దివమునుండి, భూలోకవాసులకు హితమగు నాహారమునొసగు సస్యములనుపోషించుటకై వర్షము కురిపించును. వర్షముచేఁ బెరుగుసస్యములపూవులందుఁ జంద్రకిరణములవలి అమృతముపడుటచేతనే అవిగింజకట్టును. ఆ గింజలు సూర్యకిరణప్రసారముచే గట్టిపడిధాన్యములగును. అవియేజీవులకాహారముఅగును. అప్పుడింద్రునిపాలన సక్రమమగును. అందుచే ఇంద్రుడు తనసస్యరక్షణక్రియకు సాయపడుటకై తనసహచరుఁడైన మండలస్థాదిత్యునిఁజూచును.

"గో+ప" పదమునకు దిక్కులనుపాలించు దిక్పతులనియునర్థము గలదు. ఇంద్రాగ్నియమ నైఋతివరుణవాయుకుబేరీశానులేకదా! అష్టదిక్పతులు. అందుఁగలయీశానుఁడే ఆదిత్యరూపమున మండలమునుండి రక్షించుచున్నాడు. అతనిని మిగిలినదిక్పతులు చూచుచున్నారు.

"గో+ప" పదమునకు నేత్రము లను రక్షించుకొనువారనియు నర్థము గలదు నేత్రములు జ్యోతీరూపమైన దృష్టికిఆధారములు. జ్యోతిస్స్వరూపుఁడు సూర్యుఁడు. సూర్యచంద్రులనాడులననుసరించి, కాంతినేత్రములందుఁ బ్రసరించును. సూర్యచంద్రాంశువుల ప్రసారము తక్కువైనపుడు దృష్టిలోపము ఏర్పడును. కావునదృష్టినిసంపాదింపఁ గోరువారు ఆదిత్యుని బ్రార్థింతురు. కంటిజబ్బులు ప్రాప్తించినవారు, సూర్యునకుమ్రొక్కులిడి, సూర్యక్షేత్రములను దర్శించుట, భారతీయులకు అనాదిసిద్ధమైన ఆచారమైయున్నది. "చంద్ర సూర్యౌచనేత్రేకర్ణావాశాః" అనుశ్లోకమునఁ బరమాత్మకు సూర్యచంద్రులే నేత్రము లనిగలదు. కావున నేత్రశక్తికధిపతులు, సూర్యచంద్రులు. అందుచే నేత్రరక్షకులు, సూర్యునిజూచి, ప్రార్థించుటయుక్తముగానున్నది. "చంద్రమామనసోజాతః చక్షోస్సూర్యోఅజాయత" అనుపురుషసూక్తమంత్రమును బరిశీలించితిమేని పరమాత్మయొక్క, మనస్సునుండి చంద్రుఁడు, చక్షుస్సునుండి సూర్యుఁడు ఉద్భవించినట్లు తెలియుచున్నది. కావున, నేత్రాధిపతి సూర్యుడే. నేత్రారోగ్యముకోరువారు సూర్యుని బ్రార్థింపవలసినదే.

"గో+ప" అనుపదమునకు "గోభిః = కాంతికిరణైఃపాంతీతి, గోపాః" అనువ్యుత్పత్తిననుసరించి, కాంతికిరణములతో, లోకములను రక్షించు గ్రహములు, నక్షత్రములు, అనియర్థము చెప్పవలసియున్నది. నక్షత్రము లకన్నిటికిని బ్రభువుచంద్రుఁడు. చంద్రాదిగ్రహములకన్నిటికిని అధిపతి సూర్యుఁడు. గ్రహము లకును, నక్షత్రములకును దేజస్సొసగువాడు సూర్యుఁడే గ్రహనక్షత్రము ల గమనము లననుసరించి, జీవుల జీవితము లుల్లసిల్లును. గమనభేదము ననుసరించియే, సకలలోకము ల వృద్ధిక్షయములు జరుగుచుండును. అవియన్నియు, లోకములను గ్రహించి, పట్టియుంచును. కావుననే వానికి "గ్రహములు" అనునామమేర్పడెను. వానికధిపతి సూర్యుఁడు కాన, చంద్రాది గ్రహములు రుద్రరూపాదిత్యుని జూచుచున్నవి.

"గో+ప" అను పదమునకు భూమిని రక్షించువారనియు నర్థము కలదు. ఆ పక్షమున గోప శబ్దమునకు రాజులు అని యర్థము చెప్పవలసి యున్నది. రాజులు తమపాలనలోఁగల భూభాగమందలి సకల జనులు, ఆయురారోగ్యములు గలవారైయుండుటకుఁ బ్రయత్నింతురు. ఆయువునకు ఆరోగ్యమును ఒక కారణమే. అట్టి యారోగ్యము నొసగువాఁడు భాస్కరుఁడని "ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్" అను సూక్తివలన దెలియుచున్నది. అందుచే రాజులు నిత్యము సూర్యుని ఆరాధించుచు, సూర్యుని దర్శింతురు. సూర్య దర్శన నమస్కారములద్వారా, ఆరోగ్యప్రాప్తి జరుగునని "సౌరారుణ" మంత్రములవలనఁ దెలియుచున్నది.

"గో+ప" శబ్దమునకు జలమును గాపాడువాఁడనియు నర్థముగలదు. అనగా జలాధిదేవత వరుణదేవుఁడని యర్థము. అతడు సకల జీవరాసులకు ఆహారమగు నీటిని, సూర్యుఁడు తన వేడి కిరణములచే ఆవిరిచేసి, పీల్చకుండ నుండుటకై సూర్యుని వీక్షించి ప్రార్థించును. ఒకవేళ తన వేడిమిచే నీరు ఇంకినను, మఱల వర్షింపజేయువాడు ఆ సూర్యుఁడే. కావున అతనిని వరుణుఁడు ఈక్షించి, వర్షింపజేయవలసినదిగా ప్రార్థించును. నీటిని వర్షించు పర్జన్యునిలోఁగల ధూమజ్యోతిస్సలిలమరుత్తులనెడి నాల్గుభాగములలోనున్న జ్యోతిస్సు సూర్యునిదే. సూర్యుడే పృథివీజల హరుఁడు. పృథివీజలదాత. కాన అతఁడు ఈక్షింపఁబడును.

"ఆపోవా ఇదగ్ంసర్వం, విశ్వాభూతాన్యాపః, ప్రాణావాఆపః, పశవఆపోఽన్నమాపోఽమృతమాపస్సమ్రాడాపో, విరాడాప, స్స్వరాడాప, శ్ఛందాగ్‌ష్యాపో, జ్యోతీగ్‌ష్యాపో, యజూగ్‌ష్యాప, స్సత్యమాప, స్సర్వా దేవతా ఆపో, భూర్భువస్సువరాపఓమ్"

అను మంత్రమును బరిశీలించినచో ఆపః = జలమే ఈసమస్త ప్రకృతి. జలమే సకల ప్రాణులు, జలమే ప్రాణములు. జలమే పశువులు. జలమే అన్నము.

జలమే అమృతము . జలమే సమ్రాట్ అనగా జీవుఁడు. జలమే స్వరాట్టు అగు ఇంద్రుడు. జలమే ఛందస్సులు అనగా వేదములు. జలమే తేజస్సులు. జలమే అదిత్య శరీరమైన యజస్సులు. జలమే సత్యమైన పరబ్రహ్మ. జలమే సకల దేవతలు. జలమే భూర్భువస్సువములనెడి లోకములు. జలమే ఓంకారము (ప్రణవము); అని తెలియుచున్నది. అట్టి జలమూ అదిత్యుఁడే. జలదాతయు నాదిత్యుఁడే. అదిత్యుఁడొకవేళ తన తీవ్ర కిరణములతో జలమంతటిని హరించెనేని, తననుదాను భక్షించు కొనుటయేకాదు, తన మూలమున బ్రకృతికంతటికిని నాశమేర్పడును.

అంతేకాదు, సకల ప్రాణులకు, అమృతాశనులైన ఇంద్రాది దేవతలకు వేదములకు, తేజస్సులకు, భూరాదిలోకములకు, ఓంకార స్వరూపునకును నాశమేర్పడి, ప్రళయమేర్పడును అట్టి మహాప్రళయ మేర్పడకుండనుండుటకై, గోపశబ్దవాచ్యులైన ఇంద్రాదులెల్లరును అదిత్యునీక్షించుచు, గాపాడుమని ప్రార్థింతురు. అట్టిచో సామాన్యులైన ఉదహార్యులాలోకించి, ప్రార్థించుటలో వింతయేమున్నది.

మహాదేవ స్వరూపుఁడైన సూర్యుని మహిమనెఱిగి, అతని నీక్షించి, పూజించుటలో అందఱును గోపాలకసదృశులే; అని తెలుపుటకై విశ్వమందలి భూతములెల్ల ఈభగవంతుని సూర్యరూప రుద్రుని జూచిరని చెప్పఁబడినది. అంతేకాదు, శ్రుత్యాదులచే సైతము తెలియరాని మహిమగల సూర్యుని బ్రత్యక్షముగా నందఱును జర్మచక్షుస్సులతోడనే చూచుచున్నారు. ప్రత్యక్షను భూయమానుఁడైన అతఁడుమమ్ములను సుఖపెట్టుగాక. కొందఱు అస్తమయము నొందు సూర్యుని జూచుచున్నారని వివరించి చెప్పుచున్నారు. ఉదయకాలపు సూర్యుఁడువలె, అస్తమయ సూర్యుఁడును జగదుపకారకుఁడు కావలెనని కోరుచు, అతనివలని యుపకారములను, ఇందు బ్రదర్శింపమొదలిడి, గోపాలురు అదిత్యుని జూచుచున్నారని చెప్పిరి.

వారేకాదు, గోవులు గ్రామ నగరములను జేరు సమయమును నిరీక్షించుచు, ఉదకవాహికలుకూడ అస్తమయాదిత్యునిఁ జూచుచున్నారు. సూర్యుఁడస్తమించిన పిమ్మట ఉదకము తేరాదు; అని నిషిద్ధశాస్త్రము కలదు. కాన సూర్యాస్తమయమునకుఁబూర్వమే నీటిని దేవలయును. మృగ పక్షి వరాహాదులు కూడ గృహగమన సమయమాసన్నమాయెనో, లేదోయని సకల భూతములును అస్తమయ సూర్యుని వీక్షించుచుండెను. ద్విజులును అగ్నిహోత్ర సంధ్యావందనకాలమ్ము నరించినవారై అస్తమయసూర్యుని నిరీక్షించుచున్నారు.

"నేక్షేతోద్యన్తమాదిత్యం నాస్తంయంతంకదాచన" అను శాస్త్రవచనమున ఉదయాస్తమయాదిత్యునిఁ జూడరాదనియే చెప్పఁబడెను. చూచినచోఁ బ్రమాదము వాటిల్లును. అట్టి ప్రమాదము వాటిల్లకుండ, పాపము సంభవించకుండ కాపాడి, సకలజీవులకు ఉపస్థానఫలము నొసగవయ్యా, తండ్రీ! అని ప్రార్థించవలెను. అందులకే మంత్రమున "మృడయ" సుఖమూ చేకూర్పుము; అను పదముపయోగింపఁబడెను.

ఉపాసనావిధి — ఫలము :—

పై రెండు మంత్రములను ఏకాంతమున ఐదునారు దినములు నిరంతరము జపించవలెను. పైరెండు మంత్రముల జపముచే అనావృష్టి సమయమందునను, వర్షము కురియును. ఆరుద్రకార్తి యారంభమునను, ఒకప్పుడు ఆర్ద్రాకార్త్యంతమువరకును బంచసిద్ధులైన విప్రులచే జపము చేయించవలెను. వారికి ఉష్ణీషమును (తలపాగను) సూక్ష్మవస్త్ర, కంఠాభరణ, కర్ణాభరణ, కరాలంకారాదుల నొసంగవలెను. తిలతండులయవలను, దధిమధుఘృతములతోఁ దడిపి, 100వేలసార్లు హోమము చేయవలెను. ఇట్లు జపహోమాదుల నాచరించినచోఁదప్పక కుంభవృష్టి కురియును. మెడబంటి నీటిలోనిల్చి, పైరెండు మంత్రములను బఠించుచు, దోసిళ్ళతో నీళ్ళను ఆదిత్యునిదిక్కు చిమ్మవలెను. పంచసిద్ధులైన విప్రులతో నొకడు జపముచేయుచుండగా, క్షీర

ములోఁ దడిపిన వేతస సమిధలను నల్గురు హోమయు చేయవలెను. ఇట్లు 11 దినములు దీక్షచేసి, తుదిదినమున, ఎనిమిదివేలు ఎఱ్ఱదామర పూలతో రుద్రుని ప్రత్యేకముగాఁ బూజింపవలెను -ఈ యాగము పూర్తియగువరకు అగ్నిని భద్రముగా నుంచవలెను. ఇట్లాచరించినచోఁ జివరిదినమున మహా వృష్టి కురియును. 10వేల వేతస పుష్పములతో హోమముచేసి, "ఉద్యన్నమ స్తంయంతమ్" అను మంత్రముతో సూర్యోపస్థానముచేసినచో సూర్యుఁడు కోరిన వరమొసంగును. దినమునకు 8వేలు చొప్పున, 9 దినములు జపించి, తేనెలోఁదడిపిన జపాపుష్పములను, 21వేలు హోమము చేసినచో సూర్యుఁడు సంవత్సరముపాటు కోరిన కోరికలనొసంగును. వాఁడు చతుర్వేది కులమున జన్మించును.

ధ్యానము :-

శ్లో॥ *మండలాంతరగతం హిరణ్మయం।*
భ్రాజమానవపుషం శుచిస్మితం।
చండదీధితిమఖండవిగ్రహం।
చింతయేన్ముని సహస్రసేవితమ్॥

తాత్పర్యము :-

ఇందు మహాదేవుఁడు సూర్యమూర్తిగా ధ్యానింపఁబడుచుండెను. అతఁడు సూర్యమండలాంతర్గతుఁడై యుండెను. అతని శరీరము సువర్ణచ్ఛాయతో మెఱయుచుండెను. తెల్లని చిఱునవ్వు కాంతి ముఖమునుండి తొణికిసలాడు చుండెను. అతని కిరణములు చాల తీవ్రముగా నుండెను. అతని విగ్రహము అఖండమై యుండెను. వేలకొలది మునులు అతనిని సేవించుచుండిరి. అట్టి సూర్యరూప రుద్రుని ధ్యానించవలెను.

విశేషము :—

"అసౌయోఽవసర్పతి" అను పదములచేఁ దెలియునర్థమే "మండలాంతరగతమ్" అను పదముచే సూచింపఁబడెను. మొదటి మంత్రమందలి "తామ్ర, అరుణ, బభ్రు" అనుపదములచే వ్యక్తమగు వర్ణవిశేషములే "హిరణ్మయం, భ్రాజమానవపుషం, చండదీధితిమ్" అను పదములచే వ్యక్తములగుచున్నవి. "గోపాః, ఉదహార్యః, విశ్వాభూతాని" అనుపదములచే వ్యక్తమగు విషయములే "మునిసహస్ర సేవితమ్" అను పదముచే సూచింపఁబడెను. సూర్యుని సేవించువారు, చూచెడి వారలందఱును, మునులు, మునితుల్యులేయని తెలిసికొనవలసియున్నది. "రుద్రా అభితోదిక్షు" అను పదముచే వ్యక్తమగు భానుని మహిమయే "అఖండ విగ్రహమ్" అను పదముచే సూచింపఁబడెను. "హేడ ఈమహే, హృదయాతినః" అను పదములందలి భావమే "చింతయేత్" అను పదముచే సూచింపఁబడెను.

పైరెండు మంత్రముల సారాంశము ఈ శ్లోకమున సువ్యక్తమగుచున్న కారణమున ఇది మంత్రతుల్యము, జపార్హమునాయెను.

9వ మంత్రము :

నమోఅస్తు నీలగ్రీవాయ సహస్రాక్షాయమీఢుషే।
అథో యేఅస్యసత్వానో ఽహంతేభ్యోఽకరంనమః॥

అర్థము :—

సహస్రాక్షాయ = ఇంద్రమూర్తి ధారణముచే వేయికన్నుల వాఁడైన; నీలగ్రీవాయ = శివునకు; నమోఅస్తు = నమస్కారమగుగాక. పర్జన్యరూపధారియై; మీఢుషే = వృష్టికర్తయై సుఖమొసగు శివునకు; నమః = నమస్కారము; అథః = అంతేకాదు; యే = ఏవి; అస్య = ఈరుద్రునియొక్క; సత్వానః = భృత్యరూపములైన ప్రాణులుకలవో; తేభ్యః = వానికి; అహం = నేను; నమః = నమస్కారము; అకరం = చేయుచున్నాను.

తాత్పర్యము :-

సా. భా :— పూర్వమంత్రములందుఁ జెప్పినట్లు నీలగ్రీవుఁడైన రుద్రుఁడే, ఇంద్రరూప ధారణమున సహస్రాక్షుఁడాయెను. అతఁడే పర్జన్య మూర్తి ధారణముచే "మీఢ్వాన్" అనగా వృష్టికర్త అయెను. . అట్టి . ఇంద్ర పర్జన్య రూపధారియైన శివునకు నా నమస్కారములు అందునుగాక. అంతే కాదు, రుద్రుని సత్వానులు అనగా భృత్యులైన ప్రాణులు అందఱికిని నేను నమస్కరించుచున్నాను.

భ.భా. భాష్యము :— ఈ మంత్రమునకు, ఋషి, దేవతయు, శంభుఁడే. అనుష్టుప్పు ఛందస్సు.

నీలకంఠుఁడు సూర్యరూపమునఁ బ్రత్యక్షమైనట్లు పైరెండు మంత్రములందును వివరింపఁబడెను. ఈమంత్రమున నీలగ్రీవుఁడు సహస్రాక్షుఁడైనట్లు (ఇంద్రుడైనట్లు) చెప్పఁబడెను. సహస్రాక్షుఁడనగా వేయికన్నులుకలవాఁడనియే కాదు. పరబ్రహ్మయని యర్థము. పరమపురుషుఁడు అక్షరపరబ్రహ్మ. అతఁడు తొల్త జలభూతమును సృష్టించినట్లు "అపఏవససర్జాదౌతాసువీర్యమథా సృజత్"। తదండమభవద్దైమమ్" అను సూక్తివలన దెలియుచున్నది. అనగా బరబ్రహ్మ తాను సృష్టించిన నీటిలోఁ దన వీర్యమునువేయగానది, హిరణ్మయమైన బ్రహ్మాండమాయెను అని తెలియుచున్నది. అదియే అండాండ పిండాండ బ్రహ్మాండములలో మొదటిది. అందుఁ బరమాత్మ, తనశక్తిని బహువిధముల దన మాయా ప్రభావముచేఁ బ్రదర్శించెను. అదియే ప్రకృతి విలసనము. ఈ విషయమే

సహస్రశీర్షాపురుషః సహస్రాక్షస్సహస్రపాత్।
సభూమింవిశ్వతో వృత్వా అత్యతిష్ఠద్దశాంగుళమ్॥

అను పురుషసూక్తమంత్రమునఁ బ్రదర్శింపఁబడెను. అనగా బ్రహ్మనిర్మితమైన పదునాల్గు భువనములను బ్రహ్మయే ఆవరించియుండెను. అతడే బహు నేత్రములఁ జూచుచుండెను. అదియే అతని సహస్రాక్ష స్వరూపము. ఆ పరబ్రహ్మయే అశ్వత్థరూపుఁడై ఆవరించియున్నాడు.

ఊర్ధ్వమూలమధశ్శాఖమశ్వత్థం ప్రాహురవ్యయమ్" అను గీతాసూక్తిలోఁ, బైవిషయమే చక్కగా నిరూపింపఁబడెను. నిజమారయఁ బరమాత్మకు రూపము లేదు. అతఁడు శబ్దస్పర్శాదిరహితుఁడు, అను నీ విషయము "నరూపమస్యే హతథోపలభ్యతే" "అశబ్దమస్పర్శమరూపమవ్యయమ్" అను గీతాసూక్తుల వలనఁ దెలియుచున్నది,

అయినను అప్పరమాత్మ ఆత్మనిర్మితబ్రహ్మాండమున, సృష్టిస్థితిలయ కార్యనిర్వహణకై త్రిమూర్తులను ఆత్మశక్తితోఁ బ్రతిష్ఠించి, వారిసృష్టిలోగల పదునాల్గుభువనములలోనివగు స్వర్గమర్త్యపాతాళలోకములయాధిపత్యమును, ఆత్మశక్తిసంపన్నుఁడైన ఇంద్రునకప్పగించెను. ఆయింద్రుఁడే ఈ మంత్రమునఁ బేర్కొనఁ బడినసహస్రాక్షుడు. అతఁడు పరబ్రహ్మముఖమునుండి ప్రాదుర్భవించినట్లు

"ముఖాదింద్రశ్చాగ్నిశ్చ ప్రాణాద్వాయురజాయత"

అను పురుషసూక్తమంత్రమువలనఁ దెలియుచున్నది. సరే రుద్రుఁడే సహస్రాక్షుఁ డనుటలో నంతరార్థమేమన?

పరాత్పరుఁడైన పరమశివుడు జీవులకాదిత్యరూపుఁడైకానవచ్చి, ఆరోగ్యమునొసగుచున్నాడు. ఆరోగ్యవంతులైన జీవులకు, అన్నమును ఐశ్వర్యము నొసఁగి, రక్షింపవలసిన బాధ్యత పరమశివునదేకదా! పరమశివుడు అవాఙ్మనస గోచరుడుకదా! జ్ఞానులకుదక్క అందటికిని గానరాడుకదా! ఎట్లు? అందుచేతనే ఆతడు ఇంద్రరూపముదాల్చి, జీవకోటికి ఐశ్వరమును, అన్నమును, గ్రమశిక్షణనొసగి రక్షించుచున్నాడు. "ఇది = పరమైశ్వర్యే" అను ధాతువునుండిపుట్టిన ఇంద్రపదమునకుఁ బరమైశ్వర్యసంపన్నుఁడనియర్థము. అట్టి యింద్రుఁడే సహస్రాక్షుఁడై వేయికన్నులతోఁగాంచుచు జీవులను గ్రమశిక్షణలోనిడి కాపాడుచు,ఐశ్వర్యమొసఁగుచున్నాడు."ఐశ్వర్యమీశ్వరాదిచ్ఛేత్" అను సూక్తిననుసరించి, జీవులకునైశ్వర్యమునొసఁగువాఁడు ఈశ్వరుఁడు. ఆయీశ్వరుఁడే తనయైశ్వర్యదానశక్తిని ఇంద్రునిలోఁ బ్రవేశపెట్టి, వానిచే జీవులకిప్పించుచున్నాడు.

పరమశివునిముఖమునుండియేకదా ఇంద్రాగ్నులజన్మ. ముఖము జ్ఞానేంద్రియశక్తిసంపన్నము. శ్రవణశక్త్యాధారమైన శ్రవణము, దర్శనశక్తికాధారమైననేత్రము, ఆఘ్రాణశక్తికాధారమైనఘ్రాణము, వాక్ఛక్తికాధారమైన జిహ్వయునుముఖమునందేగలవు. ఆ సమష్టిశక్తులన్నియును బ్రహ్మాముఖవినిర్గతుఁడైన ఇంద్రునిలోఁగలవు. కావుననే సహస్రాక్షుఁడైన ఇంద్రునిలోఁ దనశక్తినిమిడ్చి, ఇంద్రరూపమున శివుఁడు లోకములను గాపాడుచున్నాడు. కావున నీలగ్రీవుఁడైన సహస్రాక్షునకు భక్తులైన జీవులు నమస్కరించుచున్నారని ఇందలి యంతరార్థము.

"ఇంద్రంనరో నేమధితాహవంతే।

యత్పార్యాయునయతే ధియస్తాః"

అను శ్రుతిని బరిశీలించినచో నరులెల్లరు అన్నార్థులై ఇంద్రునిగూర్చియజ్ఞములు హోమములుచేయగా ఇంద్రుఁడానందించి, పర్జన్యుఁడై (మేఘుఁడై) వర్షము కురిపించుచున్నాడని దెలియుచున్నది.

శ్లో॥ "దుదోహగాం సయజ్ఞాయ, సస్యాయమఘవాదివం।

సంపద్వినిమయేనోభౌ దధతుర్భువనద్వయమ్"

అను కాళిదాససూక్తిని బరిశీలించినచో నృపాలుఁడు ఇంద్రప్రీతికై, భూమి యందలి, సారమైన వస్తువులు గ్రహించి, యజ్ఞముచేయగా, ఇంద్రుఁడు ఆహారమొసగు సస్యములయభివృద్ధికై వర్షముకురిపించుచున్నాడు. ఇరువురును తమ సంపదను మార్చుకొనుచున్నారు.

శ్లో॥ దేవాన్ భావయతానేన, తేదేవాభావయంతువః।

పరస్పరం భావయంతః శ్రేయఃపరమవాప్స్యథ॥

మానవులు యజ్ఞాదులచే దేవతలను గౌరవింపగా వారు జలసంపద నొసంగికాపాడుచున్నారు. అన్యోన్యము ఆదరించుకొనుచు గొప్పశ్రేయస్సును బొందుదురుగాక; అని గీతాసూక్తిలో సైతము పై విషయమే ప్రదర్శింపఁబడెను. పై విషయములనుబట్టి. రుద్రశక్తిసంపన్నుఁడైన ఇంద్రుఁడే అన్నదాత యని తెలియుచున్నది.

సృష్టిలో స్థితిస్థాపకుఁడు విష్ణువు. లయకారకుఁడు శివుఁడు. పరికింపగా వీరు ఇరువురును ఒకటే. కావున వీరిరువురియంశలును ఇంద్రునితోఁగలవు. కావున ఇంద్రార్థకమైన వాసవపదము హరిపరముగా విష్ణుసహస్రమందలి "వసవోవాసవోహరిః"అను సూక్తిలో ఉదహరింపఁబడెను. "అహల్యాయై జార————గౌతమబ్రువాణ" అను శ్రుతిని బరిశీలించినచో, అహల్య భూరూపధారిణియైన అదితియనియు, ఇంద్రుఁడు అదిత్యరూపుఁడైన పరమాత్మ యనియు, ఇంద్రునకు జారత్వమేలేదనియు ఁదెలియుచున్నది తన భార్య యగు అహల్యను ప్రేమించుటచే అహల్యాపతియగు గౌతముఁడు ఆగ్రహించి, ఇంద్రుని శపించెననియు, శాపవశమున, ఇంద్రుని శరీరమున, స్త్రీ మూత్ర ద్వారములే సహస్రాక్షులుగా నేర్పడిగానవచ్చుచున్నవనియును బురాణగాథచేఁ దెలియుచున్నది. దానిని బరిశీలించినచోఁ బరబ్రహ్మ శక్తిసంపన్నులైన మహా మహులకును ఇంద్రాదులకును బాపపరిహారకములగు శిక్ష లనుభవింపకతప్ప దనియును దెలియుచున్నది. వ్యభిచారదోష సంపన్నుఁడైనను ఇంద్రుఁడు రుద్రాంశ సంపన్నుడగుట చేతనే త్రిలోక పూజ్యుఁడైనట్లు దీనివలనఁ దెలియు చున్నది. నీలగ్రీవుఁడు ఇంద్రమూర్తినివలెఁ బర్జన్యమూర్తిని సైతము స్వీకరించెను. అందు మూలమున "మీఢుషే" అనుపదము ఇందు ప్రయో గింపఁబడెను. "మీఢ్వాన్" అనగా సృష్టికర్త పర్జన్యుఁడు (మేఘుఁడని) యర్థము. పర్జన్యుఁడు వృష్టిద్వారా భూములను దడిపి, సస్యపోషకమగు సారమొసగుచున్నాడు. అట్టిసారమొసగబట్టి భూములు పక్కగాబండి, జీవులకు

దగినయన్నమునొసంగుచున్నవి. రుద్రశక్తి ఇంద్రునిద్వారా పర్జన్యునిలోఁ గలదను విషయము "పర్జన్యాయప్రజాయత, దివస్పుత్రాయమీఢుషే" అను శ్రుతివలనఁ దెలియుచున్నది. అంతేకాదు.

"యాభిరాదిత్యస్తపతిరశ్మిభిస్తాభిః పర్జన్యోవర్షతి।
పర్జన్యేనౌషధివనస్పతయః ప్రజాయంత। ఓషధివనస్పతిభిరన్నమ్॥

అను మంత్రార్థమును బరిశీలించితిమేని పై విషయము స్పష్టమగును ఎట్లన?

రుద్రాంశగల ఆదిత్యుఁడు తనకిరణములతో భూమిని దపింపఁజేసి, తేమనుగొనగాదానితోఁ బర్జన్యమేర్పడుచున్నది, అదివర్షించుచున్నది. పర్జన్యుని వలననే ఓషధివనస్పతులు జన్మించుచున్నవి. వానినుండి అన్నము లభించుచున్నది.

"అన్నాద్భవన్తి భూతాని పర్జన్యాదన్నసంభవః। యజ్ఞాద్భవతిపర్జన్యః" అను గీతాసూక్తియుఁ బైవిషయమునే ప్రకటించుచున్నది. పర్జన్యుఁడు శివశక్తి సంపన్నుఁడేకాదు. విష్ణుశక్తిసంపన్నుఁడుకూడ. కాబట్టే విష్ణుసహస్రమున పర్జన్యః పావకోఽనలః" అనుసూక్తిలోఁ బర్జన్యపదము విష్ణు పరముగా బ్రయోగింపబడెను. పరికింపగా శివకేశవులు ఒక్కటియేయని తెలియుచున్నది.

రుద్రరూపపర్జన్యుఁడు జగద్యోనియగు ప్రకృతిలోఁ దనవీర్యమును వర్షించి, పురుషరూపమున గర్భములనుధరించి, పోషించి, రక్షించుచున్నాడు "గర్భఃకుక్షిస్థజంతౌచ" అను సూక్తివలన గర్భపదమునకుఁ గుక్షిస్థ జంతువని యర్థమున్నట్లు తెలియుచున్నది.

శ్లో॥ మమయోనిర్మహద్బ్రహ్మ తస్మిన్ గర్భందధామ్యహం।
సంభవస్సర్వభూతానాంతతోభవతి భారత॥

అను గీతాసూక్తిలో, భారత! నా యోని మహద్బ్రహ్మము. అందు నేను గర్భమును ధరించితిని. దానినుండి సర్వభూతములును సంభవించుచున్నవని కృష్ణభగవానుఁడు చెప్పెను. ఇందుఁగల "అహం" శబ్దమునకు నేను అనగా శివకేశవరూపమగు పరబ్రహ్మయని యర్థము. ఆ పరబ్రహ్మయే సూర్యుఁడు; ఇంద్రుఁడు; పర్జన్యుఁడునై కానవచ్చుచున్నాడు. కార్యరూపజగత్తును నడుపుచున్నాడని తెలియుచున్నది.

"ఒక సూర్యుండు సమస్త జీవులకుఁదానొక్కొక్కడై తోచు పో
లికనే దేవుఁడు సర్వకాలము మహాలీలన్ నిజోత్పన్న జఁ
న్యకదంబంబుల హృత్సరోరుహములన్ నానాథానూనరూ
పకుఁడై యొప్పుచునుండునట్టి హరినే ప్రార్థింతు శుద్ధుండనై"

అను పోతన్నగారి పద్యమును బరిశీలించినచో ఒకే సూర్యుఁడు తటాకాద్యుపాధుల భేదముచే అనేకవిధముల గోచరించును. అట్లే అందఱి పాపములను హరించు హరిలేక హరుండు ఆయా భక్తుల హృత్కమలములందు అనేక రూపుఁడై గోచరించునని తెలియుచున్నది. ఆ హరియే ఈహరుఁడు. ఈహరుడొక్కడేయైనను ఆయా కార్యనిర్వహణావసరముల ననుసరించి, ఉపాధిభేదము లచే సూర్యుఁడుగా, ఇంద్రుఁడుగా పర్జన్యుఁడుగా భక్తులకు గోచరించుచుండెను.

అంతేకాదు, శివునను సరించి పెక్కుభూతగణములు కలవు. అవియే ప్రమథ గణములు. అవన్నియును శివునను సరించియే యుండును. శివుడు సూర్యరూపుఁడైనపుడు సూర్యానుచరములైన కిరణములు, గ్రహగణములును అతని ననుసరించియుండును. అట్లే శివుడు సహస్రాక్షరూపుఁడైనపుడు, ఇంద్రానుచరులు దేవగణములుగానుండి అతని ననుసరించుచున్నారు. అట్లె శివుడు పర్జన్యరూపుఁడగునపుడు, అతని అనుచరులు మేఘగణములై అతని ననుసరించియుందురు. అందుచే భక్తులు శివుని, అతని ప్రమథగణములను నమస్కరింతురు. అటులనే జీవకోటి సూర్యుని గ్రహగణములను ఆరోగ్యము గోరియు; ఇంద్రుని దేవగణములను,

ఐశ్వర్యమును, అన్నమునఁగోరియు; పర్జన్యుని, మేఘ బృందమును జలమును గోరియు, నమస్కరింతురు. కావున మహాదేవ! నీవు ఇంద్రరూపుఁడవై ఐశ్వర్యమును, అన్నమును ఒసగి కాపాడుము తండ్రీ! నీవు పర్జన్యుడవై జల మొసగి రక్షింపుము; అని భక్తులు ప్రార్థింతురు.

ఉపాసనావిధి — ఫలము :—

ఉపాసకుఁడు పై మంత్రమును ఐదునైదుదినములు హవిష్యాశియై జపించవలెను. శివసమీపమున ఆలయముయొక్క పశ్చిమద్వారమున అరత్ని మాత్రకుండమున అగ్నిలో అర్కపుష్పములతో అమావాస్యమొదలు, పది దినములు ప్రతిదినము సహస్రహోమముచేయవలెను. అపుడు ఘృతపాయసము సమర్పించువానికి సర్వార్థ సిద్ధిజరుగును. పుత్రకాములు 5 దినములు దీక్షబూని, పై మంత్రమును, శివాలయమునందో, నదీతీరము ననో, గోశాలయందో జపించవలెను.

దేవాలయమున దేవోపరిభాగముననో, కుంభమునందో ఆవాహన మొనర్చి, దానికిఁ బశ్చిమభాగమున అగ్నిని బ్రతిష్ఠించి, అందుజమ్మిపుల్లలనో, జమ్మియాకులనో, దధిమధుఘృతములతోఁ దడిపి, ప్రతిదినము, పదునొకండు వేలు హోమముచేయవలెను. పిమ్మట మూడుదినము లో, ఐదుదినములో దీక్షబూని, ప్రతిదినము ఎనిమిదివేలో, నాల్గువేలో, ఎనిమిదివందలో, తామర పూవులనుగాని, మారేడిపత్రినిగాని, మహాదేవుని శిరస్సున సమర్పించవలెను. ఇట్లాచరించిన పిమ్మట, తుదిదినమునఁ గొన్నివందలమంది బ్రాహ్మణులకు భోజనముపెట్టవలెను. విశేషముగా ద్రవ్యత్యాగముచేయవలెను. రుద్రరూపులైన పదునొకండుగురు విప్రులకు భోజనముపెట్టి, వారికి దక్షిణనొసంగి, దేవసన్నిధిని ఆచార్యునకు భోజనమిడి, పిత్తులునాటినభూమిని దక్షిణగా నొసంగవలెను. ఆ భూమి 72 వందల చ॥మూరలు విస్తీర్ణముగల్గియుండవలెను

ప్రతిదినము పాదనిష్కముపరిమితిగల బంగారమును గూడఁబెట్టివానితోఁ గుండలములనుజేయించి, ఆతనికొసఁగవలెను. ఏకాగ్నికిఁ గాంస్యపాత్రను ఇట్లే ఒసంగవలెను. ఇట్లాచరించినచో, శంభుప్రభావముచేఁ బుత్రకామి పుత్రవంతుఁడగును. ఈ ఫలము 7 జన్మలవరకును బ్రాప్తించును.

ధ్యానము :-

శ్లో॥ శరచ్చంద్రప్రకాశేనవపుషాశీతలద్యుతిం।
ధ్యాయేత్సింహాసనాసీనం ఉమయాసహితం శివమ్॥

తాత్పర్యము :-

మహాదేవుఁడు శుభప్రదుఁడు. ఆతఁడుఉమాసహితుడై, సింహాసనమున గూర్చుండెను. ఆతని శరీరము శరచ్చంద్రునివలె బ్రకాశించుచుండెను. ఆతని శరీరకాంతి చల్లగా నుండెను. అట్టి మహాశివునిధ్యానించవలెను.

విశేషము :—

శివుడు సహస్రాక్షుఁడును, బర్జన్యమూర్తియునై, లోకమునకు అన్నమును జలమును ఒసగి రక్షించుచుండెనని మూలమంత్రమున గలదు. ఆ భావమే ఈశ్లోకమందలి "శరచ్చంద్ర ప్రకాశేనవపుషాశీతలద్యుతిమ్" అను పదములచే సూచింపఁబడెను. ఎట్లన?

శివుడుచంద్రశేఖరధరుఁడు. చంద్రుఁడు ఓషధీశుఁడు. తన కిరణములందలిఅమృతమును సస్యములకందించువాడు. అక్కారణమున సస్యములు సఫలములై జీవులకు అన్నమొసగుచున్నవి. కావున చంద్రుని మూలముననే, జీవులు అన్నాదులగుచున్నారు.

"ఓషధయస్సంవదన్తేసోమేన" అను మంత్రమున చంద్రుని వలననే ఓషధులు పెరుగుచున్నట్లు చెప్పఁబడెను.

అప్సుమేసోమో అబ్రవీదన్తర్విశ్వానిభేషజ।
అగ్నించవిశ్వశంభువమాపశ్చవిశ్వభేషజీః॥

అను మంత్రార్థమును బంశీలించినచో నీటినుండి ఉదయించిన చంద్రుఁడు, విశ్వాన్తరమున విరాజిల్లి, విశ్వసుఖకరమగు అగ్నినిప్రసరింపజేసి, జలమొసగి భూమిని రక్షించుచున్నట్లు తెలియుచున్నది.

పై విషయమునుబట్టి మూలమంత్రార్థమిందు గోచరించుచున్నది. సహస్రాక్షుఁడైన ఇంద్రుఁడేకదా సింహాసనాసీనుఁడై త్రిలోకములనేలుచున్నాడు.

ఆ యిందుిడు సదాశివస్వరూపుఁడనియేకదా మూలమంత్రమునఁగలదు. పాలకుఁడైన రాజువెంట నేగు అనుచరులే శివునిఅనుచరులైన ప్రమథగణములు వారంఱును బ్రకృతిజన్యులు. ప్రకృత్యాశ్రితులే. ఆప్రకృతియే ఉమ. కావున మూలమందలి రెండవపాదమునందలి విషయము "ఉమాసహితం శివమ్" అను శ్లోకము నందలి పదములవలన బ్రస్ఫుటమగుచున్నది. కావున ఈ శ్లోకము మంత్రతుల్యము; జపార్హమునైయున్నది.

10వ మంత్రము :

ప్రముంచధన్వన స్త్వము భయోరార్త్నియోర్జ్యాం।
యాశ్చతే హస్తఇషవః పరాతాభగవోవప॥"

అర్థము:—

హేభగవః = ఓభగవంతుఁడా! పూజావంతుఁడా! మహదైశ్వర్య సంపన్నుఁడా! త్వం = నీవు, ధన్వనః = ధనుస్సుయొక్క, ఉభయోః = రెండు, ఆర్త్నియోః = చివరలందుఁగల, జ్యాం = వింటినారిని, ప్రముంచ = విడుపుము. తే = నీయొక్క, హస్తే = చేతియందు, యాః = ఏ, ఇషవః = బాణములు; వర్తన్తే = కలవో, తాఃఅపి = వానినిగూడ, పరావప = విడిచి పెట్టుము.

తాత్పర్యము :-

సా.భా. :— ఓ భగవంతుడా! నీవు పూజావంతుఁడవు. మహదైశ్వర్య సంపన్నుఁడవు. ఓ రుద్రా! నీవు నీ ధనస్సున రెండు చివరలకుఁగట్టిన త్రాటిని విడువుము. విప్పివేయుము. నీచేతనున్న బాణములను విడిచిపెట్టుము మాపై విడువకుము తండ్రీ! అని శివుని భక్తుడు ప్రార్థించుచున్నాడు.

భ.భా.భా. :— ఇది మొదలు మూడు మంత్రములు అనుష్టుప్పులు. నారదుఁడు ఋషి. రుద్రుఁడు దేవత.

"నమస్తే రుద్రమన్యవ" అను మంత్రము మొదలు, తొమ్మిదిమంత్రములతో ఁగుద్ధుడైన మహాదేవుని, దయావంతు నొనర్చుకొనిన పిమ్మట, అతని క్రోధమును ఉపసంహరించుటకుఁగల కారణములను మొదలిడెను. ఉపసంహారమంత్రములలో మొదటి రెండును ప్రత్యక్షకృతములైన మంత్రములు. మూడవది పరోక్షకృతమైన మంత్రము.

శ్లో॥ ఉత్పత్తించ వినాశంచ భూతానామాగతిం గతిం।

వేత్తి విద్యామవిద్యాంచ సవాచ్యో భగవానితి॥

అను సూక్తిననుసరించి జగదుత్పత్తిని, జగద్వినాశమును, పంచభూతముల ఆవిర్భావమును, ఉపసంహారమును, బ్రాహ్మణుల ఉత్పత్తి వినాశములను, విద్యను, అవిద్యను ఎఱిగినవాఁడే భగవంతుడని తెలియుచున్నది.

1వ మంత్రమున హుంకారమే శివుని ధనుస్సని పేర్కొంటిని. హుంకారము విష్ణుశివాత్మకము. కాన, శివుని చేతియందలి ధనుస్సుకూడ విష్ణుశివాత్మకమన్నమాట. ధనుస్సు చివరలందుఁ గట్టినత్రాడు శివకేశవులకుఁ జెందిన ప్రకృతియన్నమాట. ప్రకృతి సాయము తోడనే పురుషుఁడు బ్రహ్మాండమును, అందలి జీవులను సృష్టించుచున్నాడు.

శ్లో॥ మమయోనిర్మహద్బ్రహ్మతస్మిన్ గర్భందధామ్యహం।
సంభవస్సర్వభూతానాంతతోభవతిభారత!

అను గీతా సూక్తియే, పైవిషయమునకు ప్రమాణము అ ప్రకృతి తనయధీన మునగల జీవులకు, అగామిసంచిత ప్రారబ్ధకర్మల ననుసరించి, సుఖ దుఃఖ ములను, జననమరణములను జేర్చి, వారిచే (అ బాధల) ననుభవింపఁజేయు చున్నది. కావునఁ బ్రకృతి యనగా ఁబ్రకృతిరూపమగు శివధనుస్సు. అందలి త్రాడు జీవులకు భయంకరము , అందుచే భక్తులు - ఓ మహాశివ! నీధనుస్సు చివరలకు ఁగట్టిన త్రాటిని విప్పివేయవయ్యా! అని ప్రార్థించిరి.

శ్లో॥ కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే।
పురుషస్సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే॥

అను గీతాసూక్తిని బరిశీలించినచో సుఖదుఃఖాదికార్యములకుఁ గారణము ప్రకృతియనియు, పురుషులు సుఖదుఃఖ భోక్తలనియు, అందుచే ఁబ్రకృతి జీవ భయంకరయనియు విదితమగును.

ధనుస్సునెక్కిడినచో అది వర్తులాకారమగును. వర్తులము బ్రహ్మాండా కార సూచకము . బ్రహ్మాండము ప్రకృతి పురుషులకలయికచే నేర్పడుచున్నది. అందుఁగల జీవకోటి పురుషశక్తి సంపన్నము . ప్రకృతి వశం గతము. ధను స్సును త్రాటితో వేరుచేసినచో ఁబ్రకృతి పురుషులు వేరుగానుండిరన్నమాట. అపుడు పురుషుని యానతిలేనిదే ప్రకృతి జీవులనేమియుఁజేయలేదు. అందుచే భక్తులు ప్రకృతిని వేరుచేసి, తమను మహాదేవునిలో లీనమొనర్చుకొమ్మని ప్రార్థించుచున్నారు.

శ్లో॥ ఐశ్వర్యస్యసమగ్రస్య ధర్మస్యయశస శ్శ్రియః।
జ్ఞానవైరాగ్యయోశ్చైవ షణ్ణాంభగఇతీరణా॥

అను శ్లోకమును బరిశీలించినచో (1) సమగ్రమగునైశ్వర్యము, (2) ధర్మము (3) యశస్సు (4) శ్రీ (5) జ్ఞానము, (6) వైరాగ్యము, అనునారింటికిని "భగః" అనునామధేయముగలదు. పైయారునుగలవాడే భగవంతుఁడు. అని తెలియును. అతఁడే మహాదేవుఁడు. ఐశ్వర్యమనగాఁ బ్రభుత్వము. సామర్థ్య మన్నమాట. అదియేవిభుత్వము.

నతత్ర సూర్యోభాతినచంద్రతారకౌ।
నేమావిద్యుతోభాంతికుతోఽయమగ్నిః।
తమేవభాంతమను భాతిసర్వం।
తస్యభాసాసర్వమిదంవిభాతి॥

అను శ్రుతినిబరిశీలించినచో, సూర్యుఁడును, చంద్రుఁడును, విద్యుత్తు, అగ్నియును, స్వయముగాఁ బ్రకాశింపఁజాలవు. స్వయంప్రకాశమానుఁడైన పరబ్రహ్మననుసరించి, సర్వమును బ్రకాశించుచున్నది. ఆ పరమాత్మతేజస్సుచేతనే ఈసకలమును బ్రకాశించుచున్నది. కావున భగవంతుఁడు తన తేజస్సుతో, సమస్తమును అదుపులోనుంచఁగలసమర్థుఁడు కాన విభుఁడాయెను

శ్లో॥ "అహంసర్వస్యప్రభవః మత్తస్సర్వంప్రవర్తతే।
శ్లో "అహమాదిర్హిదేవానాం మహర్షీణాంచసర్వశః"

వైరాగ్యముకలవాఁడు భగవంతుఁడు. రాగమనగాఁగోరిక. అదిలేనివాడు విరాగి. వానిధర్మమే వైరాగ్యము. కాంతాకనకములందలి యభిలాషయేరాగము. అది లేనివాఁడు సాక్షాత్తుభర్గుఁ డొక్కడే.

శ్లో॥ "వేధాద్వేధా భ్రమంచక్రే కాంతాసు కనకేషుచ।
తాసుతేష్వప్యనాసక్తః సాక్షాత్ భర్గః నరాకృతిః॥

అను మహాకవిసూక్తియుఁ బైవిషయమునే ప్రకటించుచున్నది. ఎట్లన?

భగవంతుఁడు జీవులకుఁ గాంతాకనకములందను రాగము కల్గియుండుట యను రెండుభ్రమలను, శక్తియందు రజత భ్రాంతివంటివానిని సృష్టించెను. ఈ రెండుభ్రమలును లేక అనగాఁ గాంతాకనకములందు రాగములేకయుండు వాడు సాక్షాత్తుగాఁ బరమశివుఁడొక్కడేయని వర్ణించెను.

కావున భగవంతుఁడైన శివుడు తప్పుమార్గమునఁ బడిన జీవులకు భయము కల్గించుటకై ధనువుచేతఁ దాల్చియెక్కిడెను. సన్మార్గపరులైన భక్తులు తమనట్టి శిక్షలనుండి తప్పించవలసినదిగాఁ బ్రార్థించుచు ధనువుచివరలందలి త్రాటిని విడదీయుమనిప్రార్థించిరి.

అంతటితో ఊరుకొనక భక్తులు పరమశివా! నీచేతనున్న బాణములను విడిచిపెట్టుము. మాపైఁ బ్రయోగింపకుమని ప్రార్థించిరి. కారణమేమన?

మొదటిమంత్రార్థమున సోముఁడును విష్ణువును శివుని శరంబులని పేర్కొనఁబడెను. సోముఁడు ఓషధీశుఁడు, అన్నదాత. విష్ణువుజగద్రక్షకుఁడు. శివునకాగ్రహము కలిగినచో, శివశరంబులైనసోమునకును, విష్ణువునకును ఆగ్రహము కల్గును. సోముఁడాగ్రహించినచో, ఓషధులు, తద్ద్వారా అన్నమును జీవులకు లభింపవు. అందుచే జీవులన్నహీనులై బాధపడుదురు. అట్లుసోముఁడాగ్రహించినట్లు, అతఁడు స్వేచ్ఛాసంచారమొనర్చిరక్షించునట్లును జేయుటకై శరరూపసోముని విడువుమని భక్తులు పరమశివుని బ్రార్థించిరి. విష్ణువాగ్రహించి, ఉపేక్షించెనేని, దుష్టశక్తులైన రాక్షసులు, అసురసంపద యును విజృంభించి, లోకములను బీడింతురు. వారెనడంచి లోకములను రక్షించుటకై పరమశివా! నారాయణుని బ్రోత్సహించి, విడువుముతండ్రీ! యని భక్తులు శివుని బ్రార్థించిరి.

11వ మంత్రము :

"అవతత్యధనుస్త్వగ్ం సహస్రాక్షశతేషుధే।
నిశీర్య శల్యానాంముఖా శివోనస్సుమనాభవ॥

అర్థము:—

హేసహస్రాక్ష = ఇంద్రరూపుఁడవైన ఓ రుద్రుఁడా! శత+ఇషుధే = వందలకొలది అమ్ములపొదులుకలవాఁడా! ధనుః = ధనుస్సును, అవతత్య = దించి, అనగావింటిత్రాటినుండివేరుచేసి, శల్యానాం = బాణములయొక్క, ముఖా = ముఖములను, జివరలను, లోహములతోఁ జేసిన బాణముల అగ్రములను, నిశీర్య = అంపపొదులలోనుంచి, నిరుపయోగములఁ గావించి, నః = మాపట్ల, సుమనాః = అనుగ్రహయుక్తుఁడవై, శివః = శాంతుఁడవు, భవ = కమ్ము.

తాత్పర్యము :-

సా. భా. :— ఓరుద్రా! ఇంద్రరూపుఁడవైన నీకు వేయి కన్నులు కలవు. నీకువందలకొలఁదిగా అమ్ములపొదులుకలవు. నీవువింటిత్రాటినివిప్పి, బాణముల అయోముఖములను (ఇనుపచివరను) అంపపొదులలోనుంచి, మాపట్ల అనుగ్రహయుక్తుఁడవుకమ్ము. శివుఁడవు, అనగా, శాంతుఁడవు అగుము.

భ. భా. బా. :— రుద్రుఁడు ఇంద్రుఁడైనకారణమున సహస్రాక్షుఁడాయెను. కామోద్రేకుఁడైన యింద్రుఁడంతటివాఁడు గౌతమశాపగ్రస్తుఁడై, మూత్రావయవసదృశమైన సహస్రాక్షులు కల్గియుండెనని పురాణగాధకలదు. దానినిబట్టి భగవంతుఁడైనను దుష్కర్మఫలమనుభవింపక తప్పదని తెలియుచున్నది. కర్మఫలహముఁడైన శివుఁడైనను గర్మఫలమనుభవించకతప్పదు.

అల్పులైనచోఁ బాపకర్మానుభవార్థములైన శిక్షలనెన్నిటినైన అనుభవించవలసినదే; యని ఋజువుసేయుటకే, శివుఁడింద్రుఁడై తన కర్మఫలమనుభవించినట్లు తెలియఁజెప్పెను. ఇందలి విశేషమేమన?

అక్షపదమునకు ఇంద్రియమని యర్థముకలదు. సహస్రాక్షుఁ డనగా సహస్రేంద్రియుఁడునియర్థము సహస్రకోటి జీవరాసులును శివస్వరూపములే. అతని యణువులే. కాన శివుఁడు సహస్రాక్షుఁడాయెను.

"సహస్ర శీర్షందేవం విశ్వాక్షంవిశ్వశంభువం।"
"సహస్ర శీర్షాపురుషః సహస్రాక్షస్సహస్రపాత్"

అను మంత్రములుపై విషయమునకుఁ బ్రమాణములు. అంతేకాదు.

శ్లో॥ "యథాకాశస్థితో నిత్యం వాయుస్సర్వత్రగోమహాన్
తథాసర్వాణిభూతాని మత్స్థానీత్యుపధారయ।"

అను గీతాసూక్తిని బరిశీలించినచో ఒకేవాయువు అంతటను వ్యాపించినట్లు ఒకే బ్రహ్మవస్తువు అన్నింటియందునుగలదు. అన్నిభూతములు నాతనిలోఁ గలవు అని తెలియుచున్నది. కావున సకలభూతముల అక్షులును (కనులును) అతని యక్షులేకాన శివుఁడు సహస్రాక్షుడాయెను.

శ్లో॥ "సర్వతఃపాణిపాదంతత్సర్వతోఽక్షిశిరోముఖం।
సర్వతః శ్రుతిమల్లోకే సర్వమావృత్యతిష్ఠతి"

అను గీతాసూక్తియును, అంతటను భగవంతుని పాణిపాదములు, అక్షులు, శిరస్సులు, ముఖములు, మున్నగునవి గలవనియును. భగవంతుఁడంతటను వ్యాపించియుండెననియును జెప్పుచున్నది. కాన శివుఁడు సహస్రాక్షుఁడని చెప్పవచ్చును.

శ్లో॥ "సహస్రమూర్ధా విశ్వాత్మా సహస్రాక్షస్సహస్రపాత్"

అను విష్ణుసహస్రసూక్తియును ఈవిషయమునే వ్యక్తముసేయుచున్నది.

ఓరుద్రా! నీవు శతేషుధులుగలవాఁడవు. అని భక్తులు ప్రశంసించిరి. ఇందలి విశేషమేమన?

పరమశివునకుఁ బెక్కుఇషుధులుగలవు. ఇషుధులనగా అంపపొదులు పెక్కుకలవని తెలియుచున్నది. ఈ రుద్రమునందే చిట్టచివరనుగల "సహస్రాణి సహస్రధాబాహువోస్తవ హేతయః" అను మంత్రమును బరిశీలించినచో శివునకుఁగల బాహువులు రెండేఅయినను, వానియందుఁ గలయాయుధములు మాత్రము, సహస్రసంఖ్యాకములని తెలియుచున్నది. బాణములును, ఆయుధములేకాన, వానినిదాచుటకవసరమగు తూణములును శతసంఖ్యాకములై యుండును. కావున "శతేషుధే" అని సంబోధించుటయుక్తముగా నున్నది.

"క్షోణీరథో హరిశరో మేరుధన్వాంబుధీషుధిః" అను అమరసూక్తినిబట్టి, మహాశివునకుఁ ద్రిపురాసురసంహారసందర్భమున, సముద్రము అంపపొదిగా నున్నట్లు తెలియుచున్నది. అసాధారణ శూరులును, బహువరసంపన్నులునగు, ముువ్వురురక్కసులను, మూఁడుపట్టణములను ఏకకాలమున ధ్వంసమొనర్చుటకు, జగదేకవీరుఁడైన శివునకు, సకలదేవతలును, సహాయులుగానుండిరి. అట్టిరక్కసులను, సంహరింప, అసంఖ్యాకాయుధములును, నిష్ఫలములుకాగా నారాయణుఁడు, శరముకావలసివచ్చెను. నారమనకు జీవకోటికి, అయనుఁడు నారాయణుఁడు. అట్టినారాయణరూప శరధారణమునకు సముద్రుఁడుతప్ప, మరొకడు, బాణకోశముగానుండఁ జాలఁడు. నారాయణునిలో, ముక్కోటి జీవరాసులుగలవు. అవన్నియును త్రిపురాసురసంహారసమయమున, నారాయణాంశసంపన్నములైన శరములగుటచే, అవిదాచుటకువలయు ఇషుధులును, శతసంఖ్యాకములాయెను. అంతేకాదు. ఇంకొకవిశేషమేమన?

పరబ్రహ్మయొక్క ప్రథమసృష్టిపంచభూతాత్మకమైన జలము. అదియే ప్రకృతి. ఆ ప్రకృతి మధ్యమున, ఇద్దఱుదేవులుగలరు. వారేజీవాత్మ పరమాత్మలు. వారు హృదయాకాశముననుండిరి. వారిలోఁ బరమాత్మచే ఈ సృష్టిగావింపఁబడినది. అను నీ విషయము.

శ్లో॥ "అపోఽథఅద్భ్యః సలిలస్యమధ్యేఉభౌదేవౌ

అను సనత్సుజాతీయ సూక్తివలనఁ దెలియుచున్నది. పై విషయము "ద్వాసుపర్ణా, సయుజాసఖాయా, సమానం వృక్షం పరిషస్వజాథే" అను శ్రుతి వలన సైతము తెలియుచున్నది. పైశ్రుతిలో రెండు పక్షులు, ఒక వృక్షమును ఆశ్రయించియున్నవని చెప్పఁబడెను. ఆ పక్షులే జీవాత్మ పరమాత్మలు. ఆవృక్షమే సలిలరూపమైన ప్రకృతి. వీనినిబట్టి తెలియునదేమనగా!

"శతేషుధే" అను పదములోఁ బేర్కొనిన శివుని ఇషుధి (అంపపొది) సముద్రము. అదియే జలభూతము. అదియే ప్రకృతి. అందున్న జీవులే శతసంఖ్యాకములైన ఇషువులు. పంచ భూతములే ఇషుధులును. అట్టి ఇషువులతో నిండిన ఇషుధులను జేతఁదాల్చిన మహాశివుఁడే పరబ్రహ్మ అను విషయము పైసంబోధనచేఁ దెలియుచున్నది. ఇంతేకాదు

శతంచైకాచహృదయస్యనాడ్యః।
తాసాంమూర్ధానమభినిస్సృతైకా।
తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి
విష్వఙ్ఙన్యాఉత్క్రమణేభవన్తి॥

అను శ్రుతిలోఁ జెప్పఁబడిన విషయమే, "శతేషుధే" అను పదముచే స్ఫురించుచున్నది, ఎట్లన? "ఇళా, పింగళా, సుషుమ్నా" యన్నగునామములతోనున్న నూటయొక్కనాడులు హృదయమునుజేరుచున్నవి. వానిలో సుషుమ్నానాడి. పరమాత్మకునిలయమైన మూర్ధమును జేరుచున్నది. దానిని యోగమార్గమున, ధ్యానమార్గమున, దపోమార్గమునఁ జూచినవారు మోక్షమును బొందుదురు. చూడనివారుపునర్జన్మపతితులగుదురు. అని పై శ్రుతియొక్కభావము.

ఇందలిహృదయము దహరాకాశము. దానికాధారముప్రకృతి అదియే జలము ఆ జలమే ఇందలి "ఇషుధి" పదముచేసూచింపఁబడినది. హృదయమును జేరు ఇళాపింగళానాడులే సూర్యచంద్రులు. వానినుండి యేర్పడిన జీవులే మిగిలిననాడులు చంద్రుఁడే. శివుని శరము; అని మొదటిమంత్రమునఁ జెప్పియుంటిని. ఆజీవులే మంత్రమున "నాడీ"పదముచేతను, "శతేషువులు" అను పదముచేతను సూచింపఁబడుచున్నారు. అట్టి జీవరూపశరములకు నిలయమే ఇషుధి. అదియే సముద్రము. ప్రకృతియును అదియే శివుని అంపపొది. ఆ విషయమెఱిగినవాఁడే అమృతత్వమును బొందును.

"అవతత్యధనుః" అను పదమునకు ధనస్సును వింటిత్రాటితో వేరు జేసియనియర్థము. ఇటవింటిచే బురుషుఁడు, వింటిత్రాటిచేఁ బ్రకృతి సూచింపఁబడుచున్నారు. ప్రకృతిపురుషులకలయికచేతనే సృష్టియేర్పడును. వారువేర్వేరుగానున్నచోఁ బురుషుఁడు యోగనిద్రలోనుండును. జీవులన్నియుఁ బరమాణువులై వానిలో నిమిడియుండును. జీవులు పురుషునిలో నిమిడియుండుటమే తాదాత్మ్యముక్తి. అదియేసాయుజ్యముక్తి. అట్టిముక్తిని, దయను, ఒసఁగవలసినదిగా భక్తులు మహాదేవుని బ్రార్థించుచున్నారన్నమాట. పరమశివ! నీ శరములముఖములను గుంఠితములు (వాడిలేనివిగా) గావింపుము. నీ శరములను అంపపొదిలోనుంచుము. అని భక్తులు ప్రార్థించిరి. ఇందలి విశేషమేమన?

శివునిశరము సోమాత్మకమని చెప్పియుంటినిగదా! సోముఁడు సముద్రోద్భవుఁడు. ఓషధీశుఁడు. అతఁడు శరముగానున్నచో దానిని శివుఁడు సంహారసమయమున నుపయోగించును సోమాత్మకశరము జీవులనుగడ్డ కట్టించి, హతమార్చును. దానినుపసంహరించి, అంపపొదిలోజేర్చి, భక్తుల మగుమమ్ములను గాపాడుమని ప్రార్థించిరి.

అంతేకాదు. శివునిశరము నారాయణాత్మకముకూడ. నారాయణుఁడు జీవకోటికి, నిలయము. అతఁడు శరము గానుండి, సంహారకర్మకుపయోగింపఁ బడినచో, జీవకోటియంతయు నశించునన్నమాట. నారాయణుడు అనగా జల రాశినిలయముగాఁ గలవాడనియు నర్థముగలదు. జలరాశిప్రకృతి. ప్రకృతి నిలయముగాఁ గలవాడు, జగన్నాటక సూత్రధారియైన పురుషుఁడన్నమాట. నారమునకు, జలరాశికి అయనుఁడు అనగా నిలయము అనునర్థముచెప్పినచోఁ బ్రకృతికి అధారుఁడైన పురుషుడనియుఁ దెలియును అట్టినారాయణుని సంహార కర్మలో శరముగా నుపయోగించినచో, జలప్రళయమేర్పడి, ప్రకృతియే ధ్వంసమైనచో బ్రహ్మాండమేలేదన్నమాట. అట్టిప్రమాదమేర్పడనీయక, పరమ శివా! నారాయణాస్త్రాది నీ శరములను అంపపొదిలోనుంచి, కాపాడుము తండ్రీ! అని భక్తులు ప్రార్థించిరన్నమాట.

మహాదేవా! నీవుశివుఁడవు. అనగా శాంతుఁడవు. "నతితిక్షాసమమస్తి సాధనమ్" అనునార్యోక్తినిబట్టి శాంతముతో సరియగుసాధనము ఇంకొకటి లేదు. సద్గుణములలో, శాంతమేప్రధానము. కావుననే విప్రలక్షణములను గూర్చిచెప్పునపుడు.

శ్లో॥ "శమోదమస్తపశ్శౌచం క్షాంతిరార్జవమేవచ।
జ్ఞానంవిజ్ఞానమాస్తిక్యం బ్రహ్మకర్మస్వభావజమ్"

అను గీతాసూక్తిలో శమమునే తొల్త మహావిష్ణువు పేర్కొనెను. శమమే లేకున్నచో మిగిలిన దమాదులు విప్రునకుఁ జేకూరవు. విప్రులకేకాదు, బ్రహ్మర్షులకైనను శమమే ముఖ్యము. శమమనగా "మనో బుద్ధి చిత్తాహంకారములనెడి అంతఃకరణ చతుష్టయ విజయము. అట్టి శమసంపన్నులలో నీవగ్రేసరుడవు. కావుననే దుష్ట సంహారమొనర్చి, శాంతము స్థాపించగలవాఁడవైతివి. శమదమాదిషట్కసంపత్తికి మూలమైన శమమునకు, నీవు నిలయమన్నమాట అందుచేతనే శివుడన్నమాట నీకు సార్థకమైనది. కావుననే కాంతా కనకములను జయించిన వాఁడవు, నీవొక్కడవే; అను ఘనతనార్జించితివి.

> శ్లో॥ వేధాద్వేధా భ్రమంచక్రే కాంతాసుకనకేషుచ।
> తాసుతేష్వప్యనాసక్తః సాక్షాద్భర్గః॥

అని ఒక మహాకవి, నిన్నుగొనియాడెను. దీనిననుసరించియే

> తనకోపము తన శత్రువు
> తన శాంతము తనకు రక్ష దయచుట్టంబౌ।
> తన సంతోషము స్వర్గము।
> తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ.

అని సుమతీ శతకకర్తయు పేర్కొనెను.

"శమప్రధానేషు తపోవనేషు" అను సూక్తిలో తపోవనములు, శమప్రధానములని, శ్రీ కాళిదాస మహాకవి పేర్కొనెను.

శ్లో॥ "ప్రశమాభరణం పరాక్రమస్సనయాపాదితసిద్ధిభూషణః"

అను సూక్తిలో భారవికవి, పరాక్రమమునకు శమము ఆభరణమగుటయేకాక, ఘనతనుగూడ చేకూర్చునని చెప్పెను. "శమస్తపో, దమస్తపః శాంతంతపః" అను శ్రుతిలో శమమును, దమమును, శాంతమును తపస్సులుగాఁ పేర్కొనెను. శమములేనిదే, శాంతము ప్రాప్తించదుకదా! అట్టి శమగుణసంపన్నులకు, నీవు మార్గదర్శివి.

అంతేకాదు. "శామ్యతిపరమానందరూపత్వాన్నిర్వికారోభవతీతిశివః" అను వ్యుత్పత్తిననుసరించి, చూచినచో (బరమానందరూపుఁడగుటచే, నిర్వికారు డైనవాఁడే శివుఁడని తెలియుచున్నది.

"సత్+చిత్+ఆనందము" అనువానిలో ఆనందము బ్రహ్మ స్వరూపము అనుటకు "ఆనందో బ్రహ్మేతివిజానాత్" అను శ్రుతియే ప్రమాణము పరమానందుఁడగుటచేతనే, శివుడు నిర్వికారుఁడై, ధీరుఁడై, శాంతినిజేకూర్చుచు శాంతుడాయెను.

"వికారహేతౌసతివిక్రియంతే।
యేషానంచేతాంసి। తఏవధీరాః॥"

అను సూక్తిలోఁజెప్పినట్లు, నిర్వికారుడే ధీరుడన్నమాట. అట్టి నిర్వికారాగ్ర గణ్యుఁడగుటచేతనే మహాదేవుడు శివుడాయెను. గంగయను భార్య శిరముపై నుండుట, త్రిపురసుందరి పార్వతి అర్ధదేహమందుండుటయును వికార హేతువులే. అయినను శివునిచిత్తము చలింపలేదు. అదియే అతనిలోని ఘనత. అందుచేతనే శివుడు నిర్వికారుఁడును, శాంతుఁడు నాయెను. శివుని శాంత గుణమే "శమ్" అను పదమునమాత్రలలో నిరూపింపబడెను. శివుని రూపాంతరులైనందుననే, మిత్రుడు, వరుణుడు, ఇంద్రుడు, అర్యమ్నుడు, బృహస్పతియును శాంతులైరనియును, వారు జీవులకు, శాంతిదాతలు, సుఖ కరులు కావలెననియును, "శంనోమిత్రః శంవరుణః, శంనోభవత్వర్యమా, శన్నఇంద్రో బృహస్పతిః" అను శాంతి శ్రుతిలో (బేర్కొనబడెను.

"శారతే సజ్జనమనాంస్యస్మిన్నితివా శివః" అను వ్యుత్పత్తిననుసరించి చూచినచో, సజ్జనమనస్సులు, ఈ మహాదేవునియందు, శయనించును; అనగా లగ్నమై యుండును. అందుచే శివుడాయెనని దెలియుచున్నది.

"సత్+జనులు=సజ్జనులు" సద్భావమును, సాధుభావమును, ప్రశస్త కర్మలను, యజ్ఞదాన తపస్సులను "సత్" అందురు.

శ్లో॥ సద్భావేసాధుభావేచసదిత్యేతత్ ప్రయుజ్యతే।
ప్రశస్తేకర్మణితథాసచ్ఛబ్దః పార్థయుచ్యతే।
యజ్ఞేతపసిదానేచస్థితిస్సదితిచోచ్యతే॥

అను గీతాసూక్తులే అందులకు ప్రమాణము.

"సత్" అనగాఁ బరబ్రహ్మ; సద్భావమనగా బ్రహ్మత్వము అనియర్థము సద్భావమును బొందిన జ్ఞానులు సజ్జనులన్నమాట. బ్రహ్మజ్ఞానుల మనస్సులు సత్పదార్థమైన శివునియందు లగ్నమైయుండుట సహజమేకదా!

సాధుభావము కలవాడు, ప్రశస్తకర్మలాచరించువాడు యజ్ఞదానతపస్సులాచరించువాఁడును, సజ్జనుడే యగును. ప్రశస్తకర్మలు, యజ్ఞదాన తపస్సులును, బ్రహ్మత్వ ప్రాప్తికి సాధనములు. నిష్కామముగా వానినాచరించువాడు, బ్రహ్మజ్ఞాని, సజ్జనుడన్నమాట అట్టివారి మనస్సులు, సత్పదార్థమైన శివునియందుండుట సహజమేకదా! కావున పరమశివా! నీవు శాంతుడవై మాకు శాంతిని జేకూర్పుము మమ్ము సజ్జనులుగామార్చి, మామనస్సులను నీయందు లగ్నమొనర్చుకొని "శివ" యను నీనామమును సార్థకము కానిమ్ము తండ్రీ! యని భక్తులు ప్రార్థింపఁదొడగిరి.

అంతేకాదు, సాధుభావముగలవారే సాధువులు, సజ్జనులు సజ్జనుల సాధుభావము, ప్రియప్రాయమైన ప్రవృత్తిచేతను,వినయమధురవాక్కులచేతను సహజముగాఁగల్యాణకరమైన మతిచేతను, నిందావిరహితమైన పరిచయము చేతను, ప్రత్యక్ష పరోక్షములందుమార్పులేని నిర్వ్యాజప్రేమచేతను వ్యక్తమగునని

శ్లో॥ ప్రియప్రాయావృత్తిర్వినయమధురోవాచినియమః।
ప్రకృత్యాకల్యాణీమతిరనవగీతః పరిచయః॥
పురోవాపశ్చాద్వాతదిదమవిపర్యాసితరసం।
రహస్యం సాధూనామనుపధి, విశుద్ధం విజయతే॥

అను భవభూతి మహాకవి సూక్తివలన దెలియుచున్నది కావున మహాశివా! మామనస్సెల్లపుడును నీయందే లగ్నమగునట్లు గావింపుము తండ్రీ! యని భక్తులు ప్రార్థింపదొడగిరి.

"శేతేసజ్జనమనసీతివాశివః" అను వ్యుత్పత్తిననుసరించి, చూచినచో, సజ్జనులైన మార్కండేయాదుల మనస్సులలో నీవెల్లప్పుడు నుండుదువు; అని తెలియుచున్నది కావున మా మనస్సులలో నుండుము తండ్రీ! అనిప్రార్థించిరి.

"శివం = కల్యాణం, తద్యోగాద్వాశివః" శివమనగా గల్యాణము. కల్యాణ యోగమువలన, శివుడాయెనని పై వ్యుత్పత్తివలన దెలియుచున్నది.

"కారణగుణాః కార్యేసంక్రామన్తి" అను న్యాయముననుసరించి, సృష్టి కారణమైన నీయొక్క కల్యాణగుణము నీచే సృష్టింపబడి, నీకార్యములైన జీవులకు సంక్రమించునుగాక. నీ ప్రసాదముచే, నీ భక్తులమగు మాకు గల్యాణము కల్గుగాకయని, భక్తులు శివుని బ్రార్థించిరి. సజ్జనులైన నీ భక్తులు కావించు అచారములను, లోపములున్నను, క్షమించి, శాంతుడవై, నాభక్తులే యీ జీవులని తలంచి, జీవులమగు మాపట్ల, అనుగ్రహయుక్తుడవుకమ్ము. ఇట్లు మాచే బ్రార్థింపబడిన నీవు, శివా! సుమనస్కుడవై భయహేతువులైన, ధనురాదుల నుపసంహరించి, మమ్ములను నిర్భయులగావించి, కాపాడుము తండ్రీ!

"భయకృద్భయనాశనః"అను విష్ణుసహస్రసూక్తిననుసరించి, మహాశివా! నీవే భయము కల్గించువాడవు. నీవే భయనాశనుడవునుగదా! కావున భక్తులమైన మమ్ము, నిర్భయులగావించుటకై నీధనురాదుల నుపసంహరింపుము తండ్రీ! యని భక్తులు శివుని బ్రార్థించిరి.

"సుష్ఠుమన్యతఇతిసుమనాః" అను వ్యుత్పత్తిననుసరించి, మహాదేవా! నీ భక్తులు అయురారోగ్య సంపన్నులై, సుష్ఠుగానున్నట్లు తలంచుము.

"శోభనం మనోయస్య సః సుమనాః" అను వ్యుత్పత్తిననుసరించి, శంభో! నీ భక్తులమగు మాపట్ల, శోభనమైన మనస్సు కలవాఁడవు అగుము; అని భక్తులు శివుని ప్రార్థించిరి.

12వ మంత్రము :

విజ్యంధనుః కపర్దినో విశల్యో బాణవాగ్ంఉత।
అనేశన్నస్యేషవ ఆభురస్య నిషంగధిః॥

అర్థము :—

కపర్దినః = జటాజూటముగల శివునియొక్క, ధనుః = ధనుస్సు, విజ్యం = విగతమైన వింటిత్రాడుకలది; అస్తు = అగుగాక; ఉత = అంతేకాదు తే = నీయొక్క; బాణవాన్ = బాణములుగల అంపపొది; విశల్యః = బాణములులేనిది; అస్తు = అగుగాక; అస్య = ఈ రుద్రునియొక్క; ఇషవః = బాణములు, అంపపొదిలోనుంచుటచే; అనేశన్ = సంపుటకసమర్థములు, అగుగాక; అస్య = ఈరుద్రునియొక్క; నిషంగధిః = అంపపొది, ఆభురస్తు = బాణవహనమనెడి చిన్నపనిచేయుటకుమాత్రమే సమర్థము అగుగాక నిషంగధిః = కత్తులుదాచు ఒర; ఆభురస్తు = కత్తులు మోయుటకుమాత్రమే సమర్థమగుగాక.

తాత్పర్యము :-

సా. భాష్యము :— ఓ రుద్రా! నీవు జటాజూటధారివి. నీవు నీధనుస్సును వింటిత్రాడు లేనిదిగాఁజేయుము. అంతేకాదు, బాణములను అంపపొదిలో దాచి, ఆయంపపొదిని బైటికిఁగానరానిదిగా ఁజేయుము. రుద్రా! నీ బాణములు అంపపొదిలో దాచుటచే, సంహారకక్రియకు అసమర్థములు అగుగాక ఏయమ్ములపొది, బాణములు మోయుటకేతప్ప, బాణాకర్షణ యోగ్యము

కాకుండుగాక. నీ ఖడ్గకోశము (కత్తుఒరయొర) ఖడ్గమును మోయుటకేతప్ప, ఖడ్గాకర్షణమునకు మాత్రము అసమర్థము అగుగాక.

భ.భా.భా. :— పరమాత్మ శివస్వరూపుఁడు. పరమాత్మ నివాసము సహస్రారము. ఆ సహస్రారమునకుఁగల ఆచ్ఛాదనమే జటాజూటరూపమున, బాహ్య ప్రపంచమునకుఁగానవచ్చుచున్నది. ఆయాచ్ఛాదనమే మాయ. అది శివుని చెంతనున్నను అతని ఆకళించుకొనలేదు. మాయ శివునేకాదు; విష్ణువును సైతము అంటలేదు. ఈవిషయమునే పోతనామాత్యుడు—

"పుట్టువులేనినీకభవ! పుట్టుట క్రీడయకాకపుట్టుటే।
యెట్టనుడున్భవాదిదశలెల్లను జీవునియందవిద్యదాఁ।
జుట్టుచునుండుఁగాని, నిను జుట్టునదింబలెఁజెంతనుండియున్।
జుట్టగలేమి, తత్క్రియలఁజొక్కనియొక్కటిఁగంటిమీశ్వరా॥"

అను శ్రీకృష్ణ జననఘట్టమందలి పద్యమున వివరించెను కాన ఇట "కపర్ది" పదముచే, మాయను జటాజూటరూపమున, బాహ్యముగా నుంచినవాఁడని తెలిసికొనవలసియున్నది.

ఓ పరమశివా। నీ ధనుస్సు "వి+జ్య" అనగా వింటి త్రాడులేనిది అగుగాక; అని భక్తులు ప్రార్థించిరి. అట్లనుటకు కారణమేమో పరిశీలించవలసియున్నది. పరికింపగా శివవిష్ణువు లిరువురును ఒక్కటేకాని, వేరుకాదు. త్రిమూర్తులలో శివుడు సంహారకర్త కాగా, విష్ణువు స్థితికారుఁడాయెను. వీరు ఇరువురును మాయారహితులే కావలెను గాని, మాయాసహితులు కారాదు. శివుని మాయయే శివధనుస్సునందలి త్రాడు. అది శివుని చేతనున్నచో అతని దృష్టిపథమునున్నవారిపై దాని ప్రభావము ప్రసరించును. అందుచే జీవులట్లు ప్రార్థించిరి. మాయ, జటాజూటము, వింటిత్రాడు, మున్నగు రూపములతో నున్నది. అది సృష్ట్యారంభమున జలరూపముననున్నది. ఇచ్ఛా, క్రియాజ్ఞాన శక్తులు, లక్ష్మీ సరస్వతీ పార్వతులును మాయారూపాంతరములే. శివకేశములు

మాయా సహితులైరేని సృష్టికంతటికిని ప్రమాదము వాటిల్లును సృష్టికి ప్రమాదమేర్పడినచో, సృష్టిలోనేకల భక్తులకును ప్రమాదము వాటిల్లును. మాయవలన వచ్చిన ప్రమాదములే, జీవులకుఁగల జనన మరణములు. అవే కాదు, ఆధ్యాత్మికాది భౌతికాధి దైవిక దుఃఖములుకూడ మాయాకల్పితములే. వాటినుండి తప్పించుకొనుటకే భక్తులిట్లు ప్రార్థించిరి.

అంతేకాదు, మహాదేవా! నీబాణవంతమును అనగా అమ్ములపొదిని, శత్రుసంహారమునకై, బాణములతో నింపియుంచితివి. ఇపుడు నీయెదుటనున్న వారము భక్తులము. భక్తరక్షణమేకదా నీ పరమ కర్తవ్యము. అందుచే భక్తుల మగు మమ్ములను గాపాడు సమయమున మాత్రము నీ బాణాల సంచిలో శల్యములు (బాణములు) లేకుండఁజేయుము ఇట్లు ప్రార్థించుటచే, భక్తుల స్వార్థపరత్వముగోచరింపునేమో? భక్తులందఱును జ్ఞానులుకాన నిష్కాము లును, నిర్భీకులునైయుండుటేకదా! సమంజసము. భక్తులెంత జ్ఞానులైనను రుద్రుని యిషుధిలో బాణములుండుట భయహేతువేకదా! అందువలన ఆ భక్తులు, ఆత్మరక్షణతోఁ బాటు, సృష్టిరక్షణము సైతము ముఖ్యమని తలంచి, ఇషుధులను, శల్యహీనములుగానుంచుమని, శివునిఁబ్రార్థించిరి. శివధనుస్సు మేరువు శివుని యిషుధి అంబుధి (సముద్రము) మేరువు ధననిలయము. దానిని మాయారూపమగు త్రాటితోఁ గట్టినచో అది జీవులకు హానికరమేయగునుగాని, ధనదముకానేరదు. అందుచే ధనుస్సును జ్యాహీనము గావింపుమని, భక్తులు ప్రార్థించిరి అట్లే శివుని యిషుధియగు సముద్రమును విశల్యముగా (బాణహీన ముగా) నుంచుమనిరి. అట్లుకోరుటలో అంతరార్థమేమోపరికింతుము.నార.

సముద్రము జలనిధికదా! అది జలభూతము. "అపఏవససర్జాదౌ" అను సూక్తిచే, అదియే పరమాత్మయొక్క తొలిసృష్టియని తెలియుచున్నది. దాని నుండి పంచభూతాదులేర్పడినవి. అందుసంధింపఁబడినశరముసారాయణాత్మ కము. నారాయణావతారమేకదా శ్రీరాముఁడు. అతడు సముద్రముపై,శరము

సంధింప, సముద్రుడు భీతుఁడై, రక్షింపుమని వేడగా, ఆ సముద్రుని సలహా ననుసరించియే, శ్రీరాముఁడు అమోఘమైన తన బాణమును రాక్షసావాసమైన తావున విడిచెను. దీనిచే గ్రహింపవలసినదేమనగా, నారాయణ రూపశరము అమోఘము. అది సముద్రునేకాదు. సృష్టినే తారుమారు సేయును. సముద్రము ప్రకృతిస్వరూపము. అది శివాత్మికయైన లక్ష్మీదేవికి జన్మభూమి. అదియే మేఘములద్వారా జగములకు జీవనాధారమైన జీవనమును (నీటిని) ఒసంగజేయునది. కావున దానికిఁ బ్రమాదమేర్పడినచో, అది జీవనహీనమైనచో, జగములన్నియును జీవనహీనములు (నీరులేనివి) అగును. అందుచే భక్తులు, శివుని యిషుధిని శల్యహీనముగావింపుమని శివునిఁ బ్రార్థించిరి.

పరికింపగా "అపోఽథఅద్భ్యః" అను సూక్తిచే జలమే ప్రకృతియని తెలియుచున్నది. ఆ జలమునకునిధియైన సముద్రము "యదాగమాస్తద్గుణీభూతాః తద్గ్రహణేనగృహ్యన్తే" అనున్యాయముచే జలభూతమేమాయెను. అంతేకాదు. "ఆపోవాఇదగ్ం సర్వం, విశ్వాభూతాన్యాపః ప్రాణావా ఆపః, పశవఆపోఽన్నమాపోఽమృతమాపస్సమ్రాడాపో, విరాడాపస్స్వరాడాపశ్ఛందాగ్ంష్యాపో, జ్యోతీగ్ంష్యాపో, యజూగ్ంష్యాపస్సత్యమాప, స్సర్వాదేవతాఆపో భూర్భువస్సువరాపఓమ్ "అను మంత్రమును బరిశీలించినచో జలమే సకల విశ్వస్వరూపము; జలమే జీవులు; జలమే ప్రాణములు; జలమే వేదములున్నగునవి. అట్టి జలమునకు నిధియైనసముద్రము, లక్ష్మీనారాయణులనివాసము. అదినారాయణాస్త్రాది శల్యములకు ఆలవాలమైనచో అవి సంహారకములగును. కాన వానిమూలమున శివుని యిషుధియైన సముద్రమునకును వినాశమేర్పడినచో, జలభూతవినిర్గతమగు సృష్టికే వినాశమేర్పడును. అట్టిప్రమాదమువాటిల్లకుండుటకై, భక్తులు, మహాదేవుని, అతనియంపపొదిని, విశల్యముగావింపుమనికోరిరి.

మహాదేవుని స్వభూతములైన ఇషువులు శాంతించుఁగాక! మహేశుని ఇషుధిలోఁగల బాణములు, అంపపొదికంటె విభిన్నమైన స్థలముననెచటనైన

అదృశ్యములైయుండుఁగాక. అట్లైననేకాని ఇషుధికి విశల్యత్వము ప్రాప్తింపదు కదా! ఇందలియంతరార్థమేమన!

"అణోరణీయాన్ మహతో మహీయాన్" అను శ్రుతిలోఁ జెప్పినట్లు పరమేశ్వరుఁడును, నారాయణుఁడును అణువుకంటె అణుస్వరూపులు. మహత్తుకంటె మహీయాంసులు. అణువులు లోకకల్యాణమునకువలె, లోక వినాశమునకును హేతువులే. వానిలోఁ బరమేశ్వరశక్తి యిమిడియున్నది. అందుచే అవినశించుటయో, కానరాకుండుటయో మంచిది. అట్లైన లోకకల్యాణము జరుగును గాన భక్తులు అట్లు ప్రార్థించిరి.

నిషంగధిపదమునకు అంపపొదియనియేకాదు ఖడ్గకోశమనియు నర్థము కలదు. ఎట్లన?

"నితరాం, నియమేనవా, కోశేసజ్జత ఇతి నిషంగః = ఖడ్గః; సనిధీయతే యత్రనిషంగధిః" అనువ్యుత్పత్తిననుసరించి, మిక్కిలినియమపూర్వకముగాఁ గోశమునందుండు కారణమున, ఖడ్గమునకు నిషంగము అను నామమువాటిల్లెను అదియుండుకోశమునకు నిషంగధియనిపేరు. ఖడ్గకోశమందలి ఖడ్గము కూడ కానరాకుండయుండవలసినదిగా భక్తులుకోరిరి. కారణమేమన?

మహాశివుని మహాయుధములలోఁ పినాకము త్రిశూలమును బ్రసిద్ధములు ఈ మంత్రమున ధనుర్బాణములు, అమ్ములపొది, అనుమూఁడును మూఁడు పాదములలోఁ జేర్కొనఁబడినవి. నాల్గవపాదమున నిషంగధిపదముచే, ఖడ్గమును, ఖడ్గకోశమును జేర్కొనఁబడినవి. పైవ్యుత్పత్తిచే ఖడ్గకోశమను నర్థముచేకూరినది.

"నిషజ్జతేకోశే" అనువ్యుత్పత్తిననుసరించి "నిష" పదమునకు "గధిన్" ప్రత్యయముచేరగా నేర్పడిన, నిషంగధిపదమునకు, ఒరయందుండు ఖడ్గము అను నామము వాటిల్లినది. ఖడ్గకోశము "అభూః = ఖడ్గహీనమైయుండుఁగాక" యనియు; ఖడ్గము "అభుః = స్వ్యానశక్తిరలది అగుగాక" యనియుఁ, బైపాదమునకు అర్థములు లభించినవి.

"అ+ఈషత్, భవతీతి, అభుః = అభవనమ్" అనివ్యుత్పత్తి. ఖడ్గధార ణమే నిషంగధికి అనగా ఖడ్గకోశమునకు స్వభావము. ఖడ్గమున్నచో ఖడ్గకోశము పుష్కలమేయగును. ఖడ్గములేకున్నచో ఖడ్గకోశము అభువు అనగా నిష్ఫలమేఅగును. అట్టేనిషంగధి అనగా ఖడ్గము, అభువు అనగాఁ గుంఠిత ప్రభావము (మహిమలేనిది అగుగాకయని యర్థము.)

ఇపుడు ఇందలి యంతరార్థమును గమనింపవలసియున్నది. శివాయుధములలో ఖండపరశువు ఒకటికలదు. కాని ఖడ్గమున్నట్లుకానరాదు. శివాయుధప్రశంసాఘట్టమున ఖడ్గకోశమునకు, ఖడ్గమునకును, ప్రశస్తియేలేదు విష్ణు ఖడ్గమునకుఁ బ్రశస్తికలదు. కాన ఇట ఖడ్గప్రసంగముచే శివకేశవాభేద నిరూపణమే ముఖ్యమన్నమాట. అందుచేతనే శివాయుధములతోఁబాటు, విష్ణ్వాయుధములును, భక్తులపట్ల ప్రకృతి స్థాపనపట్ల అనుకూలములుగా నుండవలెనే కాని, సంహారకరములు కారాదు; అన్నదే భక్తుల కోరిక. ఇట్లు ఖడ్గముచే విష్ణ్వాయుధములన్నియును సూచింపఁబడును.

విష్ణువు ఖడ్గమునకు నందకమని పేరు. "కౌమోదకీగదా, ఖడ్గోనందకః" అను అమరసూక్తిచేఁబై విషయము తెలియుచున్నది. విష్ణుఖడ్గము శత్రుసంహారకమైనను, భక్తులను మాత్రము ఆనందపఱచును. కావుననే దానికి "నందకము" అను నామము సార్థకమైనది. దేవతల యాయుధములలో, గద, ఖడ్గము, అనునవి క్రోధగుణ సూచకములు. అవి శూన్యములు కావలెననుటచే, భగవంతుడు భక్తులపట్ల, క్రోధశూన్యుఁడగుటతోఁబాటు, భక్తులను భగవన్మహిమచే క్రోధశూన్యులుగా నుండువలెనన్నదే యిందలి యంతరార్థము. కారణమేమన? "క్రోధఏకోమహాన్ శత్రుః" అను సూక్తిచే, అరిషడ్వర్గములో క్రోధము మహాప్రమాదకరమని దెలియుచున్నది. అట్టి ప్రమాదము తమకు లేకుండుటకే భక్తులు పై విధమున ప్రార్థించిరి.

ఉపాసనావిధి — తత్ఫలము :—

"...బంధనః" అను పై మంత్రము మహాశివుని క్రోధోపసంహారక మంత్రములలో మూడవది. ఇదిపరోక్షకృతము. జపిత ఆత్మసంశోధన మొనర్చుకొని కృచ్ఛ్రవ్రతమాచరించి, నవదినములు జపించినచో సిద్ధుడగును. యుద్ధకాలములో భూపతి యాయుధములను పై మంత్రములతో అభిమంత్రించి, కుశకంటకములను వేయిసార్లు హోమముచేయవలెను. దానివలన యుద్ధోపనీతులైన శత్రువులు క్షీణింతురు.

(1) ధ్యానము :-

శ్లో॥ *ఉద్యద్భాస్కరకోటి ప్రకాశమాదీప్త దహన మూర్ధానం।*
భీషణభుజంగభూషం ధ్యాయేద్వివిధాయుధం రుద్రమ్॥

తాత్పర్యము :—

మహారుద్రుడు ఉదయకాలకోటి సూర్యసమానతేజస్కుడు. ప్రజ్వలత్ఫాలాగ్ని శిరస్కుడు. భయంకరనాగభూషణుడు. వివిధాయుధశాలి. అట్టి మహాశివుని ధ్యానించవలెను.

(2) ధ్యానము :-

శ్లో॥ *రుద్రంసురనియన్తారం శూలఖట్వాంగధారిణం।*
జ్వాలామాలావృతంధ్యాయేత్ భక్తానామభయప్రదమ్॥

తాత్పర్యము :—

మహారుద్రుడు దేవతలకునియన్త. ఆతడు త్రిశూలమును, ఖట్వాంగమును చేతధాల్చెను. ఆతడు జ్వాలామాలావృతదేహుడై యుండెను. ఆతడు భక్తులకు అభయప్రదుడు, అట్టి మహాశివుని ధ్యానించవలెను.

1 వ శ్లో॥ విశేషము

11 వ మంత్రమునందలి "భగవః" అను పదమందలి యంతరార్థము పై ప్రథమాధ్యాయశ్లోకమునందలి "ఆదీప్తదహనమూర్ధానమ్" అనుపదముచే సూచింపఁబడినది. ఎట్లన?

"ముఖాదింద్రశ్చాగ్నిశ్చ ప్రాణాద్వాయురజాయత"

అను శ్రుతినిబరిశీలించినచో విరాట్ స్వరూపుని ముఖమునుండి ఇంద్రాగ్నులు జన్మించినట్లు తెలియుచున్నది.

"అగ్నిర్మూర్ధా, దివఃకకుత్పతిః" అను శ్రుతివలన విరాట్ స్వరూపుని మూర్ధయే అగ్నియైనట్లుతెలియుచున్నది. ఇంద్రాగ్నులజన్మకారణుఁడును, అగ్ని మూర్ధముగా (శిరస్సుగా) గల పరబ్రహ్మయే విరాట్ స్వరూపుడు. అయా దివిరాట్టే, భగవంతుఁడు. పై మూఁడుశ్రుతులందలి ముఖ్యవిషయము ననుసరించియే రుద్రుఁడు" ఆదీప్తదహనమూర్ధానుఁడుగా వర్ణింపఁబడెను.

11 వ మంత్రమునందలి "సహస్రాక్ష" పదమునకు సహస్రసంఖ్యాక మైన కిరణముల ప్రసారముగల సూర్యుఁడనియు నర్థముకలదు. ఆ సహస్రాక్ష పదమందలి యంతరార్థమే, "ఉద్యద్భాస్కరకోటిప్రకాశ" పదముచే అభి వ్యక్తమగుచున్నది.

"ఉభయోరార్త్ని యోర్జ్యామ్" విజ్యంధనుఃకపర్దినః

అను పదములందలి యంతరార్థమే "భీషణభుజంగభూషమ్ వివిధాయుధం" అను విశేషణములచే సూచింపఁబడుచున్నది. ఎట్లన?

త్రిపురాసురసంహారసమయమున, శివునిశరముగా హరియును, ధను వుగా మేరువును, ధనుఃకోటినిబద్ధమైన త్రాడుగా, ఆదిశేషుఁడును, సమకూర్పఁ బడి, శివునిసంగ్రామమునకు, సాయపడిరి. ఆ శివునివింటిత్రాడే ఆదిశేషుఁడను సర్పరాజు. భుజగము (సర్పము) శివునిమేని భూషణము. అన్నాగము కడు భీషణము. అట్టి భీషణభుజంగములెన్నియో, శివునకు భూషణములుగాఁగలవు. వానివలన జీవులకు అపమృత్యువుకలుగఁ గూడదనియే భక్తుల ప్రార్థనము.

2వ శో॥ విశేషము :—

"సహస్రాక్ష", "శతేషుధే" అను సంబుద్ధ పదములలో సహస్రాక్ష పదము గలదు. సహస్రాక్షుడనగా = తేజఃపుంజమైన సూర్యుఁడనియర్థము. రుద్రుఁడు అనగా = తేజఃపుంజమనియే అర్థము. కాన మంత్రమందలి సహస్రాక్ష పదమునకుమారుగా "రుద్ర" అను పదము శ్లోకమునఁగూర్చబడెను. రుద్రుడు సురనియన్త. ఇంద్రాదులైన సురులను, జగద్రక్షణాదికార్యములు ఆచరింప నియమించువాడు నాతఁడే. తనయనుచరులును, స్వనియోజితులునగు సురులను, బీడించునసురులను సంహరించుటకే, మహాదేవుడు, తనచేత ధనుర్బాణాదులనుదాల్చెను. మూలమంత్రములలోఁ బేర్కొనఁబడిన ధనుర్బాణాదులకోవకుఁ జెందినవే శూలఖట్వాంగాదులు. రుద్రుఁడే సహస్రాక్షుఁడు;అనగా సూర్యుఁడు. ఆ సూర్యుఁడు జ్వాలామాలావృతుఁడు. ఆ పదమే శ్లోకమున, శివునకు విశేషణముగాఁ బేర్కొనఁబడెను. భక్తులు తమకు అభయ ప్రదానము సేయుమనియు, అందులకై ధనుర్బాణాదులను ఉపసంహరింపుమనియు, పైమూఁడుమంత్రములలో శివుని బ్రార్థించిరి. ఆప్రార్థనమే ధ్యానశ్లోకమునందలి "భక్తానామభయప్రదమ్" అనుపదముచేసూచింపఁ బడినది. అందుచేపైమూఁడు మంత్రములకుమారుగా, ఈరెండు ధ్యానశ్లోకములును, జపార్థములైయున్నవి.

13వ మంత్రము :

"యాతే హేతిర్మీఢుష్టమ హస్తేబభూవతే ధనుః।
తయాస్మాన్ విశ్వతస్త్వమ యక్ష్మయాపరిభుజ॥"

అర్థము :—

హేమీఢుష్టమ! = అందఱికోరికలను అధికముగాఁ దీర్చు శివుఁడా! యా,తే, హేతిః = ఏ నీయాయుధము ఖడ్గాదిరూపమునఁగలదో; తే = నీ యొక్క, హస్తే = చేతియందు, యద్ధనుః = ఏధనస్సు,బభూవ = కలదో;

త్వమ్ = నీవు, అయక్ష్మయా = ఉపద్రవములుకావింపని, తయా = ఆయా యుధముచే, ఆ దనుస్సుచే, అస్మాన్ = మమ్ములను, విశ్వతః = అంతటను, అన్నివిధముల, పరిభ్భుజ = పరిపాలించుము.

తాత్పర్యము :-

సా. భాష్యము:- ఓ రుద్రా! నీవుమీఢుష్టముడవు, అనగా అతిశయముగా అందఱికోర్కెలను దీర్చువాఁడ వన్నమాట. అయ్యా! నీవు సూర్యేంద్ర పర్జన్యుల రూపముననున్నవాఁడవుకదా! కావున సకలకామములను, అభివర్షించువాఁడవనుటలో సందియమేమున్నది. నీ చేతులలో ఖడ్గాదిరూపములైన యాయుధములును, ధనుస్సునుగలవుకదా! అవి మాపట్ల, అయక్ష్మలు. అనుపద్రవకారులు అవుగాత. వానిసాయమున, నీవు మమ్ములను, అన్ని విధములఁ బరిపాలించుము.

భ. భా. భాష్యము:- ఇదిమొదలు మూఁడు మంత్రములును అనుష్టుప్పులు. ఋషియును, దేవతయును భగవంతుఁడగు శివుడే.

పరమశివా! మాకెన్నియోకామములుగలవు. వానిలో ముఖ్యమైనవి (1) ఆరోగ్యము, (2) ఆహారము, (3) జలము, (4) బలము, (5) ఐశ్వర్యము, విద్య, ఇట్లెన్నియోకావలెనని కోరికలు, మాకు గలవు. వానిలో ఆరోగ్యమును సూర్యరూపుడవై యొసగుచున్నావు. తద్ద్వారాబలముచేకూరును. ఆహారమును, ఇంద్రరూపు డవైయొసగుచున్నావు. అదియును బలవర్ధకమే కదా! జలమును బర్జన్యరూపుడవై యొసగుచున్నావు. నీవేయీశ్వరు డవు; కాన ఐశ్వర్యమును, దక్షిణామూర్తివై విద్యలను ఒసగుచున్నావు.

"మమయోనిర్మహద్బ్రహ్మ, తస్మిన్ గర్భందధామ్యహమ్"

అను గీతాసూక్తిననుసరించి, నీయోనియేమహద్బ్రహ్మయని అందుగర్భమ్మును అనగా కుక్షిస్థజంతుకోటిని ధరించి దానికి జీవమొసగుచున్నావు. మహానుభావుఁడవునీవేయని తెలియుచున్నది.

ఈయనువాకమందలి, 6, 7, 8, 9, మంత్రములనుబట్టి, సకల (మూల) దేవతాస్వరూపుడవై, సర్వులకు, సకలకామ్యములను, అభివర్షించుచున్నావని తెలియుచున్నది.

పరమేశ్వరా! నీచేతిలో ఖడ్గాద్యాయుధములు కలవు. అవన్నియును దేవతాస్వరూపములే నీచేతనున్న ధనుస్సు ఒకప్పుడు సోమాత్మకము. ఒకప్పుడు విష్ణ్వాత్మకము నీయాయుధములెల్లదేవతాత్మకములే. అన్నవిషయము క్రిందటి మంత్రములలో నిరూపింపఁబడియేయున్నది. అవన్నియును భక్తులనుగూర్చి ఆరోగహేతువులేయగుగాక. ఏమన?

నీయాయుధములన్నియును దేవతాత్మకములని చెప్పఁబడెనుగదా! ఆ దేవతలెల్లరును నీయంశలేకదా! కావనసకల దేవతాస్వరూపుఁడవైననీవు, నీ భక్తులకు ఏరోగములును వాటిల్లనీయక కాపాడుము. రోగములకు ఆయుధాఘాతములవలె జీవులదురితములును హేతువులే కావున మా దురితములను దొలగించియు, మాలోఁ బాపపుఁదలంపులు కలుగనీయకయును, మమ్ములను గాపాడుము.

"భయకృద్భయనాశనః" అను విష్ణుసహస్రసూక్తిచే, నీవేభయంకరుఁడవు; భయనాశనుఁడవనియును తెలియుచున్నది.

శ్లో॥ కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే।
పురుషస్సుఖదుఃఖానాంభోక్తృత్వే హేతురుచ్యతే॥

అను గీతాసూక్తిని పరిశీలించినచో, నీనుండిబైటఁబడిన ప్రకృతియే, కార్యకారణకర్తృత్వము విషయమై హేతువనియు, జీవుడు సుఖదుఃఖభోక్తృత్వమునకు, (సుఖదుఃఖానుభవమునకు) హేతువనియును దెలియుచున్నది జీవులమగు మేమెల్లరము, నీ ప్రకృతిమూలమనసృష్టింపఁబడినవారమే. ప్రకృతి నీనుండి వెలసినదే. కావున నీవు సర్వప్రకారముల, నీప్రకృతివిలసితములైన పంచభూతములనుండి, మాకు రోగములుకాని, ప్రమాదములుకాని, వాటిల్లకుండఁ జేసి, కాపాడుము తండ్రీ! అంతేకాదు. కేవలము, మమ్ములనేకాదు. మా ప్రార్థనచే, మాపుత్రులను పౌత్రులను సైతము కాపాడుము.

"హేతి" పదమునకు, ఆయుధము, హింస, అను రెండు అర్థములు కలవు. నీ ధనుస్సు, హింసార్థసాధనము, అందుచే నీవలనఁగాని, నీధనుస్సు వలనఁగాని మాకు హింసజరుగనీయక, రక్షింపుము; అని భక్తులు పరమేశ్వరుని ప్రార్థించిరి.

14 వ మంత్రము

నమస్తే అస్త్వాయుధాయా ఽనాతతాయ ధృష్ణవే।
ఉభాభ్యాముత తే నమో బాహుభ్యాంతవధన్వనే"

అర్థము:—

హే రుద్ర! = ఓ రుద్రుఁడా!, అనాతతాయ = ధనుస్సునబంధింపబడని కారణమున ప్రసరింపఁజేయఁబడినట్టియు, ధృష్ణవే = స్వరూపముచేతనే చంప సమర్థమైనట్టి, తే = నీయొక్క, ఆయుధాయ = ఆయుధమునకు, నమోఽస్తు = నమస్కారమగు గాక, ఉత = అంతేకాదు. తే = నీయొక్క, ఉభాభ్యాం = రెండు, బాహుభ్యాం = భుజములకు, నమః = నమస్కారము, అస్తు = అగు గాక. తవ = నీయొక్క, ధన్వనే = ధనుస్సునకు, నమోఽస్తు = నమస్కారమగు గాక.

తాత్పర్యము :-

సా. భాష్యము: ఓరుద్రా! బాణరూపమగు నీయాయుధమునకు, నమస్కారము. ధనుస్సంధానము లేనికారణమున, నీబాణము ప్రసారితముఁకాలేదు అయ్యా! నీబాణస్వరూపము గాంచినచో, అది శత్రుసంహారమునకు, మిక్కిలి సమర్థవంతమై, కానవచ్చుచున్నది. మమ్ములను బాధింపకుండుటకై, తొల్త దానికి నమస్కరించితిమి. మహాదేవా! నీయుభయబాహువులకును, నమస్కరించుచున్నాను. అంతేకాదు. నీధనుస్సునకు సైతము, ఇదిగో నానమస్కారము అని భక్తులు ప్రార్థించిరి

భ. భా. భా:- ప్రథమానువాకమందలి పదునైదు మంత్రములలో, మొదటిమంత్రమున శివుని ధనుర్బాణములకు బాహువులకును, నమస్కారములు సమర్పించఁబడెను పిమ్మట ధనుఃప్రభావము, శివశరీరప్రభావమును 2, 3, మంత్రములలో వర్ణింపఁబడెను. 4 వ మంత్రమున, శివధనుస్సు శాంతింపఁబడెను 5 వ మంత్రమున శివప్రార్థన. 6 వ మంత్రమున శివుడు వైద్యుడుగానుండి, చేయవలసినపని వివరింప బడెను 7, 8, మంత్రములందు శివుడే సూర్యుడనియు, సూర్యకిరణములనియు, నిరూపింప బడెను. పిమ్మట వానిని గోపులు ప్రార్థించుట, నిరూపింప బడెను. 9 వ మంత్రమున, శివుడు సహస్రాక్షుడుగాఁ బర్జన్యుడుగా బేర్కొన బడెను. 10 వ మంత్రమున ధనుర్బాణములను, వీడవలసినదిగా బేర్కొనెను. 11 వ మంత్రమున, శివుఁడు సుమనస్కుఁడుగా నుండవలెనని ప్రార్థింపఁబడెను. 12, 13. మంత్రములందు ధనుర్బాణములను అంపపొదిని, శాంతముగానుంచి, కాపాడవలసినదిగా, భక్తులు ప్రార్థించిరి ‹10 వ మంత్రముమొదలు, తుదిమంత్రమువరకు, ఉపసంహారమంత్రములు 14, 15 మంత్రములందు, ధనుర్బాణములను, పసుపట్ల ఉపసంహరింపవలసినదిగా భక్తులు శివుని ప్రార్థింపఁదొడగిరి.

మహాదేవా! నీవువేరు. నీయాయుధములువేరు; అనునట్లుకనఁబడుచున్నారు. కాని, "ఆశ్రయాశ్రయిణోరభేదః" అను న్యాయమునననుసరించి, చూచినచో, నీవు ఆయుధములకు, ఆశ్రయముగానున్నావు. ఆయుధములు ఆశ్రయములుగానున్నవి. నీపింటియందలి బాణము, శ్రీహరియేకదా! పరికింపఁగా మీ యిరువురికిని భేదమేలేదు.

శ్లో॥ "శివాయవిష్ణురూపాయ శివరూపాయవిష్ణవే।
శివస్యహృదయంవిష్ణుః విష్ణోశ్చహృదయగ్ంశివః॥
యథాశివమయోవిష్ణురేవం విష్ణుమయశ్శివః।
యథాస్తరం నపశ్యామి తథామేస్వస్తిరాయుషి॥

అను సూక్తియుఁ బైవిషయమునే, స్పష్టపఱచుచున్నది. ఎట్లనఁ? శివుఁడును సర్వవ్యాపకుఁడేకాన విష్ణురూపుఁడే విష్ణువును, శివంకరుఁడే కానశివరూపుఁడే ఇద్దఱిహృదయములునొక్కటే. కావుననే శివకేశవులకు అన్తరము (భేదము) లేదు. ఆ విషయమెఱిగియే పరమశివా! నీతోఁబాటు నీయాయుధమైన బాణమును, విష్ణుస్వరూపమగుటచే, దానికిని నమస్కారము సమర్పింపఁబడెను. భక్తులయందుమాపట్ల కృపాళుఁడవై, బాణమును ధనుస్సున సంధింపవైతివి. అందుచే నీ బాణము, అనాతతము అనగా అప్రసారితము అయెను. శివకేశవుల సంహారశక్తి భక్తులపట్ల ప్రసారితముకాదని దీనివలనఁ దెలియుచున్నది.

కాని శివునివలె శివుని బాణమును (విష్ణురూపము) కాన, ఆసురసంపద నడంచుటకుఁ బ్రగల్భమే. అదియే "ధృష్ణవే" అను పదముచే, సూచింపఁబడినది ఇందలి వింతయేమన?

దైవీసంపద, అసురసంపదయైన "దంభము, దర్పము, అభిమానము, క్రోధము" మున్నగునవి, సర్వులందును సమానముగనేయుండును. ఈ యాసురసంపద మిక్కుటమైనచో, సాత్త్వికులైన భక్తులుకూడ చెడిపోవుదురు అందుచేతనే భక్తులు, తమలోదాగియున్న అసురసంపదను శివబాణమైన శ్రీహరిద్వారా సంహరింపఁజేయుమని, అనగాఁదొలగించుమని, శివునిఁ బ్రార్థించిరి. ఓశివా! గదాదులైన నీయాయుధములన్నియును, గోడపైవ్రాసిన సర్పాదులవలె నుండవలెనని అర్థించిరి.

పిమ్మట శివుని బాహుద్వయమును నమస్కరించిరి కారణమేమన?

శివుఁడు విరాట్స్వరూపుఁడు. అతని బాహువులనుండే పరిపాలనా సమర్థులైనరాజులు ప్రభవించిరి. అని"బాహూ రాజన్యఃకృతః"అనుపురుషసూక్త మంత్రముచేఁ దెలియుచున్నది. అనగా శివుని బాహువులకుఁ బరిపాలనా సామర్థ్యము కలదన్నమాట. అట్టి బాహుబలమును భక్తులనుగాపాడుటలో, వినియోగించవలసినదిగాఁ బ్రార్థించుచు, భక్తులు శివుని బాహువులకును నమస్సులు

సమర్పించిరి. అందుచే శివుని దక్షిణబాహువు, భక్తరక్షణసమర్థమై, ఉత్తర బాహువు, మార్కండేయాదులను భక్తులను ఉత్తమలోకములకుఁజేర్చి, (ఉత్ + తరము = ఉత్తరము) అనగాఁ దరింపజేసినదాయెను.

పిమ్మట భక్తులు ప్రధానమైన శివధనుస్సును నమస్కరించిరి. కేవల ధనుస్సునకు నమస్కారమేల? అందేమైన గొప్పతనముండవలెనుగదా! అదేమోపరిశీలింతము.

శివుని ధనుస్సునకు అజగవమని పేరు. "అ + జ + గవము "అ" అనగా బ్రహ్మ. "జ" అనగా బుట్టినది. "గవము'' అనగా ఆధారమైనభూమి, అనగాఁ బరబ్రహ్మనుండి, ఏర్పడిన శక్తిరూపమైనప్రకృతికి ఆధారమైనవాఁడు పురుషుడు. అతఁడే శివుఁడు అతనివికారమే ధనుస్సు. అనగాఁ బురుషుఁడైన పరబ్రహ్మస్వరూపమే శివునివిల్లు అన్నమాట. (లేదా) "అజామేకాంలోహిత శుక్లకృష్ణాం" అను శ్రుతిలోఁ జెప్పినట్లు "అజకు" అనగాశక్తికి ఆధారమైన పురుషుఁడన్నమాట. ఇందలి విశేషమేమన?

శివునివింటిబద్ద, శివశక్తికలది. దానిత్రాడు సర్వరూపమైన ప్రకృతి. అట్టి శివశక్తులకలయిక, కలది కావుననే దానియందు విష్ణువు బాణరూపమున నుండుటచేతనే, దాని యాఘాతమునకుఁ దాళఁజాలక త్రిపురాసురుఁడు నశించెను. లేకున్నవాఁడునశింపడు. శివధనుస్సులో అంతటి ప్రభావముకలదు కావుననే శాంతిస్థాపనకై దానికి భక్తులు నమస్కారములు సమర్పించిరి. అని తెలిసికొనవలసియున్నది.

15 వ మంత్రము

"పరితే ధన్వనో హేతిరస్మాన్ వృణక్తువిశ్వతః॥

అథో య ఇషుధిస్తవాఽఽరే అస్మన్నిధేహి తమ్॥

అర్థము:-

హేరుద్ర = ఓశివుఁడా! తే = నీయొక్క, ధన్వనః = ధనుస్సునకుఁ జెందిన, హేతిః = బాణాదిరూపమైన ఆయుధము, అస్మాన్ = మమ్ములను, విశ్వతః = అన్నివిధముల, పరివృణక్తు = విడుచునుగాక. అథః = అంతేకాదు, తవ = నీయొక్క, యః = ఏ, ఇషుధిః = అంపపొదికలదో, తం = దానిని. అస్మదారే = మాకంటెదూరముగా, నిధేహి = ఉంచుము.

తాత్పర్యము :-

సా. భాష్యము: ఓరుద్రా! నీ ధనుస్సునకుఁ జెందినబాణములు శల్యరూపాయుధములు, మాపట్ల వినియోగింపక, దూరముగా, విడనాడుదువుగాక మమ్ములను బాధింపకుముతంత్రీ! ఇంతేకాదు. నీయంపపొదిని మాకంటె దూరముగా నుంచుము.

భ. భా. భా. :- హేతియనగాహననసాధనము.ఒక్కొక్క దేవతహనన సాధనము ఒక్కొక్కవిధముగానుండును. ఇందుఁ బేర్కొనఁబడిన, శివుని హననసాధనము ధనుస్సు. దానికిఁ బినాకమను నామముకలదు. పినాకము స్వర్గమునుగానరానీయక, కప్పియుంచి, ఇంద్రాదులను, శత్రువులబారినుండి రక్షించును ఇంద్రుఁడు ముజ్జగములకును ప్రభువు. అతనియనుచరులైన దేవతలగణములే, దయా, హింసా, సహితాదులు. దేవదేవాధిపతుల దయా ప్రభావమువలననే, సకలలోకజీవులకును దైవీసంపద చేకూరును. త్రిలోకాధిపతియైన ఇంద్రునకు, రాక్షసప్రమాదమువాటిల్లినచో, భూలోకవాసులకు అతఁడు, సకాలపర్షణాదులనొసగి, రక్షింపఁజాలఁడు. అందుచే శివుఁడు, తన పినాకముతో దుష్టశక్తులను సంహరించి, స్వర్గమును, స్వర్లోకవాసులను, వారియండను నివసించు భూలోకవాసులనుగాపాడును. అట్టి దుష్టసంహారకమగు పినాకమును, భక్తులపట్లఁ, ప్రవర్తింపనీయక, దూరముగా నుంచవలసినదిగా, భక్తులు, పరమశివుని ప్రార్థించిరి.

భక్తులమగుమమ్మేకాదు. మా పుత్రపౌత్రాదులను సైతము నీయా యుధములు దూరముగానుండి, రక్షించుననుగాక. మహాదేవా! నీయాయుధము లలో, ధనుస్సు, బాణము త్రిశూలము, ముఖ్యములు నీధనస్సామేరువు. అది ధననిలయము. అది భక్తులకవసరమగు ధనమునొసగునుగాక. నీ బాణములలో నొకటి సోమరూపము. వేరొకటి విష్ణురూపము. అవి ఓషధులను, తద్ద్వారా అన్నమును ఒసగియును, మఱొకటి శత్రుసంహారముగావించియును, భక్తులను రక్షించుఁగాత. మహాశివా! నీయిషుధి (అంపపొది) సముద్రము. అదిగత్నా కరము. భయంకరబాణములకు నిలయము. అది శత్రుసమూహముపై, బాణ ములను జిమ్ముచు, భక్తుల, బాహ్యాంతరశత్రువులను సంహరింపఁజేసి, భక్తు లనుగాపాడునుగాక అని భక్తులు పరమశివుని, ఆతని ఆయుధములను, స్తుతించి వానినుండి రక్షణనుబడయగోరిరి.

ఉపాసనావిధి —

10, 11, 12 మంత్రములకువలె ఈమూఁడు మంత్రములకును, ఉపా సనావిధి నిర్ణయింపఁబడెను.

వేయేసివత్తులను ఒకకట్టగాఁగట్టి, దానినొకదీపముగను, అట్టిదీపములను ఐదునొకండింటిని, తైలముతో సహా, ఒక కుండములోనుంచవలెను. వాని కగ్నిసంధానమొనర్చి, అందు రుద్రుని యావాహనమొనర్చి, పూజించవలెను. రుద్రునితోఁ బాటులోకపాలురను సైతము, ఆరాధించవలెను. ఇట్లు ఏడు దిన ములు, దీపారాధనమొనర్చి, ప్రతిదినము వేలకొలదిగా జపముగావించవలెను. దీపములందు దైవమునారోపించి, సేనానాయకుడు సైన్యములను నడిపించ వలెను. ఆ దీపములనుగాంచిన శత్రువులునశింతురు. శత్రురాజులు ఓడి పోవుదురు. ఈ ప్రక్రియనుగావించిన విప్రులను చక్కగా సత్కరించవలెను.

రాజకార్యసిద్ధికి నగరమునందును, దేవాలయములందును జప హోమాదులను జేయించి, పిమ్మటను శివునిధ్యానించవలెను.

ధ్యానము :-

శ్లో॥ ప్రణమదమర లోకమౌళిమాలాకుసుమ,
రజోరుణపాదపద్మయుగ్మం।
అనవరతమనుస్మరేద్భవాన్యాసహజగతాం।
పితరం పినాకపాణిమ్॥

తాత్పర్యము :-

ప్రతిదినము భక్తుఁడు భవానీసహితుఁడును, జగత్తులకుఁ బితయునగు పినాకపాణిని స్మరించవలెను. పినాకపాణియైన పరమేశ్వరుని పాదపద్మములకు, అమరలోకము నిరంతరము ప్రణమిల్లుచుండును. అపుడు వారిమౌళులందలి పూలమాలలోఁగల కుసుమములందలి రజస్సు పరమేశ్వరుని పాదపద్మములపైఁ బడును. అందుచే అవి అరుణవర్ణమువైయుండును అట్టివరము శివుని నిరతము ధ్యానించవలెను.

విశేషము :—

పై శ్లోకమందలి "పినాకపాణి" పదము మహాదేవుని హస్తంగతములైన, ధనుర్బాణబాణాసనాదులను స్ఫురింపఁజేయును. పైమూఁడు మంత్రములందలి హేతిః, అయుధాయ, ధన్వనే, ఇషుధిః "అనుపదములచే వ్యక్తమగు విషయమునే వ్యక్తము చేయుచున్నవి.

13 వ. మంత్రమందలి, మీఢుష్టమ "పదముచే మహాదేవుఁడు, సకలలోకకామాభివర్షకుఁడనియు, "అయక్ష్మయా, పరిభ్భుజ" అను పదములచే, మహాశివుడు సకలప్రాణులను నీరోగులఁగావించి, రక్షించువాఁడనియుఁ దెలియుచున్నది.

14 వ మంత్రమందలి "ధృష్ణవే" అను పదముచే, మహాశంకరుడు శత్రుభయంకరుఁడై ప్రజారక్షకుఁడగు చున్నాడని తెలియుచున్నది.

15 వ మంత్రమందలి "అరేఅస్మన్ని ధేహితమ్" అనుపదములచే,మహాదేవుడు, తనయాయుధములను, భక్తులకు, దూరముగానుంచి, రక్షించువాఁడని తెలియుచున్నది.

పై మూఁడు మంత్రములందలి ప్రధానవిషయములు, ఈశ్లోకమందలి "జగతాంపితరమ్" అను పదములచే, సువ్యక్తములగు చున్నవి, ఎట్లన?

లోకమునఁ బితయేకదా తన పిల్లలను నిరోగులఁగావించి, శత్రువుల బారినుండికాపాడును. అట్టి తండ్రిలోకులకు మహాదేవుఁడేకదా! కావునఁ బై మూఁడు మంత్రములను చూడఁగా, మంత్రార్థగుంఫితమైన యీ శ్లోకము జపార్హమని తెలియుచున్నది.

ఇట్లు శ్రీ విద్యారణ్యులవారిచేతను, శ్రీ భట్టభాస్కరా
చార్యులవారిచేతను, వ్రాయఁబడిన భాష్యముల
ననుసరించి, తెలికిచెర్ల రాజేశ్వరశర్మచే,
విశేషవిషయసహితముగా వ్రాయఁ
బడిన రుద్రప్రశ్నప్రథమాను
వాకాంధ్ర వివరణ
సంపూర్ణము.

శ్రీ రుద్రాభిషేకమాహాత్మ్యమున ప్రథమానువాక నామవివరణము

(1)

(1) కర్మపరము గ(2) శివపరముగ (3) విష్ణుపరముగ (4) శాక్తాద్వైతములకనుగుణముగ (5) బీజాక్షరసంపుటిపరముగ ఐదు అర్థములతో వ్రాయఁబడిన నామసంపుటిగల గ్రంథభాగము. 5 వ అర్థమున విజ్ఞానశాస్త్ర విషయములు సూచింపఁబడును.

పైన వ్రాయబడిన ప్రథమానువాకమందలి పదునైదు మంత్రములందును (1) రుద్రః (2) మృడః (3) గిరిశన్తః (4) గిరిత్రః (5) గిరిశః (6) అధివక్తా (7) ప్రథమః (8) దైవ్యః (9) భిషక్ (10) తామ్రః (11) అరుణః(12) బభ్రుః (13) సుమంగళః (14) నీలగ్రీవః (15) సహస్రాక్షః (16)శివః (17) కపర్దీ అను నామములుకలవు వీనికి శివపరముగా, విష్ణుపరముగా శాక్తాద్వైతపరముగా, బీజాక్షర సంపుటిపరముగాఁ బ్రతినామమునకును నాల్గు అర్థములుకలవు. యజ్ఞపరమగునర్థము తొల్త వ్రాయఁబడెను. వీనిలో బీజాక్షరముల కలయికచే లభించు విశేషశక్తులను గమనించవలసియున్నది.

శివ + విష్ణుః— *(1) రుద్రః* = "రుద్రోబహుశిరాబభ్రుః"

విష్ణుసహస్రసూక్తిలోగల పై మూఁడు నామములును విష్ణుపరములే.

(1) రోదయతీతి రుద్రః

(2) రుదం రాతి = దదాతీతి రుద్రః

(3) రుత్ = దుఃఖం, దుఃఖకారణం వా ద్రావయతీతి రుద్రః,
"తస్మాచ్ఛివః పరమకారణ "మితి లింగపురాణవచనాత్.

(4) రుతౌ = నాదాంతే ద్రవతీతి రుద్రః.

(5) రుత్యా = వేదరూపయా ద్రావయతీతి రుద్రః.

(6) రుత్యా = ప్రణవరూపయా స్వాత్మానం ప్రాపయతీతి రుద్రః.
అని అనేకవిధములుగా రుద్రపదమునకు వ్యుత్పత్త్యర్థములు కలవు. పై అర్థములను బరిశీలించినచో రుద్రనామము శివకేశవుల కిరువురకిని జెల్లునని తెలియుచున్నది. ఎట్లన?

(1) శివుఁడు:- లయకారుఁడు; దుష్టరాక్షససంహర్త కావున అందఱిని రోదయతి = ఏడిపించుచుండును. అందుచే శివుఁడు రుద్రుఁడాయెను.

విష్ణువు:- స్థితికారుఁడు; దశావతారములందేకాక అనేకావతారములలో మధుకైటభాదులను, రావణాదులను, దుష్టశక్తులను సంహరించి, వారిని, వారివారిని ఏడిపించి, శిష్టులను రక్షించెను. కావున విష్ణువును రుద్రుఁడాయెను.

(2) "రుదం = సంసారదుఃఖం, రాతి = దదాతీతిరుద్రః
అను వ్యుత్పత్తినిగమనించినచో, జీవులకు సంసారదుఃఖమునొసఁగుటలోఁ గర్తృత్వము శివకేశవుల కిరువురకును సమానమే ఇరువురును విరాట్ స్వరూపులే. కాన శివకేశవులకిరువురకును "రుద్ర" అను నామము వర్తించునని తెలియుచున్నది.

(3) "రుదం = సంసారదుఃఖంద్రావయతీతిరుద్రః
అను వ్యుత్పత్త్యర్థమును బరిశీలించినచో, గజేంద్రుఁడుకుచేలుఁడు, అంబరీషుఁడు మున్నగువారి సంసారకష్టములను బాపిన విష్ణువునకును; కాంచీపురవాసియగు శివబ్రాహ్మణుఁడు, ద్రవిడరాజాస్థానకవియగు నక్కీరుఁడు, చిరుతొండనంబి, అర్జునుఁడు, మున్నగువారి సంసారకష్టములను బాపిన శివునకును "రుద్ర" అను నామముసమముగనే వర్తించుననుట నిర్వివాదాంశము

(4) "రుత్ = నాదాంతే, ద్రవతీతిరుద్రః"
అను వ్యుత్పత్తినిఁ బరిశీలించినచో శివకేశవులిరువురును భక్తుల ప్రణవనాదాంతమున ఆనందసాగరమగ్నులై ద్రవింతురు. అంతేకాదు. సంగీతనాదాంతమున ద్రవించుటయును ఇరువురకుసమానమే. విష్ణువు, తుంబురుని, సంగీతమున

అధిగమింపయత్నించిన నారదుని యొక్క సంగీతనాదముచే ద్రవించియలరెను. సంగీతయుక్తతాండవమున, ఢక్కానాదమున శివుఁడు ద్రవించెనన్న సంగతి చదువరులకెల్ల సువిదితమేకదా!

(5) "రుత్యా = వేదరూపయాద్రావయతీతిరుద్రః"

వేదమనగఁ బరమాత్మ శివకేశవులిరువురును బరమాత్మస్వరూపులే పరమాత్మచే బ్రహ్మాండమున నియోజితులైనవారే. వారిరువురును వేదరూపరుతిచే బ్రహ్మాండమును ద్రవింపఁజేయువారే, కాన రుద్రపదముచే శివకేశవులిరువురును బోధింపఁబడుచున్నారన్నమాట.

(6) "రుత్యా = ప్రణవరూపయాస్వాత్మానంప్రాపయతీతి రుద్రః"

రుతియనగాఁ బ్రణవము. ఓంకారము (అ+ఉ+మ్) పరబ్రహ్మస్వరూపము. త్రిమూర్త్యాత్మకము. అదిపరమాత్మనే జీవరూపమునఁ బదునాల్గు భువనంబుల వెలయింపఁజేయుచున్నది. అదియే సకలచేతనాచేతనములకును ధృతినొసఁగుచున్నది. అదియే సకలవస్తువులశరీరము.దానిరూపాన్తరమేప్రకృతి."స్వభావస్తు ప్రవర్తతే" అను గీతాసూక్తిలో అదియే స్వభావపదముచేఁ బేర్కొనఁబడినది. ప్రకృత్యావృతమే, సకలబ్రహ్మాండము. త్రిమూర్తులలో శివకేశవులిరువురును గలరు. వారిరువురును బ్రణవరూపరుతిచే, స్వాత్మను అంతటను జేర్చువారే. కాన రుద్రనామము శివకేశవులకిరువురకును జెల్లును.

విష్ణుసూరి భాష్యము:—

శివుఁడు రుజను, సంసారమును దొలగించును సంసారక్లేశములు కల్గించి, జీవులను పీడిపించును. అందుచే శివునకు రుద్రనామమువాటిల్లెను.

బీజాక్షరసంపుటి:—

"రుద్ర" అనునామమున "ర్+ఉ+ద్+ర+అ" అని ఐదక్షరములు కలవు. ఇవి పంచ భూతములకును బంచ[illegible] జిహ్వ[illegible] అష

ANNA CHARYA KALA MANDIRAM
TIRUPATI.
No.......Lit.............
2912
LIBRARY

(6) రుత్యా = ప్రణవరూపయా స్వాత్మానం ప్రాపయతీతి రుద్రః.
అని అనేకవిధములుగా రుద్రపదమునకు వ్యుత్పత్త్యర్థములుకలవు. పై ఆర ర్థములను బరిశీలించినచో రుద్రనామము శివకేశవుల కిరువురికిని జెల్లునని తెలియుచున్నది. ఎట్లన?

(1) శివుఁడు:- లయకారుఁడు; దుష్టరాక్షససంహర్త కావున అందఱిని రోదయతి = ఏడిపించుచుండును. అందుచే శివుఁడు రుద్రుఁడాయెను.

విష్ణువు:- స్థితికారుఁడు; దశావతారములందేకాక అనేకావతారములలో మధుకైటభాదులను, రావణాదులను, దుష్టశక్తులను సంహరించి, వారిని, వారివారిని ఏడిపించి, శిష్టులను రక్షించెను. కావున విష్ణువును రుద్రుఁడాయెను.

(2) "రుదం = సంసారదుఃఖం, రాతి = దదాతీతిరుద్రః
అను వ్యుత్పత్తినిగమనించినచో, జీవులకు సంసారదుఃఖమునొసఁగుటలోఁ గర్తృత్వము శివకేశవుల కిరువురకును సమానమే ఇరువురును విరాట్ స్వరూపులే. కాన శివకేశవులకిరువురకును "రుద్ర" అను నామము వర్తించునని తెలియుచున్నది.

(3) "రుదం = సంసారదుఃఖంద్రావయతీతిరుద్రః
అను వ్యుత్పత్త్యర్థమును బరిశీలించినచో, గజేంద్రుఁడుకుచేలుఁడు, అంబరీషుఁడు మున్నగువారి సంసారకష్టములను బాపిన విష్ణువునకును; కాంచీపురవాసియగు శివబ్రాహ్మణుఁడు, ద్రవిడరాజాస్థానకవియగు నక్కీరుఁడు, చిరుతొండనంబి, అర్జునుఁడు, మున్నగువారి సంసారకష్టములను బాపిన శివునకును "రుద్ర" అను నామమనపమునగనే వర్తించుననుట నిర్వివాదాంశము

(4) "రుతా = నాదాంతే, ద్రవతీతిరుద్రః"
అను వ్యుత్పత్తినిఁ బరిశీలించినచో శివకేశవులిరువురను భక్తుల ప్రణవనాదాంతమున ఆనందసాగరమగ్నులై ద్రవింతురు. అంతేకాదు. సంగీతనాదాంతమున ద్రవించుటయును ఇరువురకుసమానమే. విష్ణువు, తుంబురుని, సంగీతమున